# పరిశుద్ధ జీవితము యొక్క అభ్యాసము మరియు సిద్ధాంతము

## కాపరుల యొక్క ప్రపంచ తరగతి కొరకైన

### కోర్సు యొక్క మార్గదర్శి

### క్రీస్తు కేంద్రమైన, శిక్షణ, అన్ని స్థలములలో

రాన్‌డాల్ మెక్ ఎల్‌వైన్

కాపీరైట్ 2017 కాపరుల ప్రపంచ తరగతి
ఐ.ఎస్.బి.ఎన్. 978-1-943953-23-3

పరీక్షించు పేజీలు తప్ప అన్ని అధికారములు భద్రం చేయబడినాయి. ఈ పుస్తకముల యొక్క ఏ భాగమైనను ఎస్. జి. సి. అనుమతిలేకుండా ప్రింటింగ్ గాని కాపీ రైట్ గాని రికార్డింగ్ గాని లేదా ఇంకా ఏవిధమైనను తిరిగి పంపిణీ చేయకూడదు, ఎస్. జి. సి అంగ్ల కరికులమ్ యొక్క అమ్మకాలు మమ్ములను ఇతర భాషల్లోకి తర్జుమా చేసి ప్రపంచమంతటా పంపిణీ చేయుటకు ప్రోత్సహిచినాయి. ఎస్.జి.సిని కలవాలన్న లేక ఈ ధర్మనమునకు విరాళాలు ఇవ్వాలనుకుంటే కాపరుల ప్రపంచ తరగతిని సంప్రదించగలరు.

ఇదికాకుండా వేరే ఏవిదముగా కూడా తెలియజేయవచ్చు, లేఖనముల కొటేషన్స్ అన్నియూ ఇ.ఎస్.వి బైబిల్ కాపీరైట్ 2001 క్రాస్ వే గుడ్‌న్యూస్ పబ్లికేషర్స్ మినిస్ట్రీస్ అనుమతితో ఉపయోగించుకోవచ్చు. అధికారమంతయూ భద్రం చేయబడినది.

షేర్ ముయ్యర్ చేత కవర్ డిజైన్ చేయబడింది.

ప్రచురణ
కంట్రీ విన్నెస్, ఐ.ఎన్.సి
11013 కంట్రీ వెన్నిస్ రోడ్
ఫో ఆల్స్ ఇన్ 47581

## పరిశుద్ధ జీవితముయొక్క అభ్యాసము మరియు సిద్ధాంతము

## విషయ సూచిక యొక్క పట్టిక


**పరిశుద్ధత యొక్క అందం** పాఠం - 1

పరిశుద్ధత కలిగి యుండుట అనగానేమి?

దేవుని వ్యక్తిత్వంలో పరిద్ధత యొక్క అందం చూడగలం

దేవుని వాస్తవమైన సృష్టిలో పరిశుద్ధత యొక్క అందమును చూడగలం

దేవుని ప్రజలకొరకైన ప్రణళికలో పరిశుద్ధత యొక్క అందమును చూడగలం

పరిశుద్ధత కలిగి యుండుట అనగా అర్థం ఏమిటి?

అతను ఆ రహస్యమును కనుగొన్నాడు - "సామ్యూల్ కబూ మోరీస్"

**పరిశుద్ధత అనగా సంబంధము "దేవునితో నడచుట"** పాఠం - 2

అబ్రహాము దేవునితో నడచిన వ్యక్తి

పంచగ్రంధములలో పరిశుద్ధత దేవునితో నడచుట

అభ్యసనములో పరిశుద్ధత: దేవునితో నడచుట ఆయనతో సంబంధం కలిగి యుండుట

ఆమె ఆ రహస్యమును కనుగొన్నది - ఫ్రాన్సిస్ రిడ్లి హవెర్‌గల్

**పరిశుద్ధత అనేది మానవునిలో దేవుని పోలిక** పాఠం - 3

మోషే : వెలిగే ముఖమును కలిగిన వ్యక్తి

పరిశుద్ధత అనేది మానవునిలో దేవుని పోలిక

పరిశుద్ధత అనగా అభ్యసనములో : పరిశుద్ధత మరియు వ్యక్తిత్వము

అతను ఆ రహస్యమును కనుగొన్నాడు - ఫ్రాంక్ క్రోస్‌లీ

**పరిశుద్ధత అనగా ప్రత్యేకత "పరిశుద్ధ స్థలము"** పాఠం - 4

మోషే: పరిశుద్ధ స్థలముపై నిలబడిన వ్యక్తి

పరిశుద్ధత అనగా ప్రత్యేకించబడుట

పరిశుద్ధముగా ఉండుట అనగా పాపమునుండి వేరగుట

పరిశుద్ధముగా ఉండుట అనగా దేవుని కొరకు ప్రత్యేకించబడుట

అభ్యసనములో పరిశుద్ధత : లోకముతో ఉండుట కాదు గాని లోకములో ఉండుట

వారు ఆ రహస్యమును కనుగొన్నారు : కౌంట్ జింన్ జెన్ డ్రోఫ్ మరియు మోరావియన్స్

**పరిశుద్ధత అనగా చెదరిపోని మనస్సు "పరిపూర్ణమైనది"** పాఠం - 5

కాలేబు : చెదరిపోని మనస్సు కలిగిన వ్యక్తి

పరిపూర్ణమైన మనస్సు చెదరిపోని మనస్సు

చెదరిపోయిన మనస్సులు చెదరిపోని మనస్సులు

అభ్యాసము పరిశుద్ధత : పరిశుద్ధత మనస్సులో ప్రారంభమౌతుంది

అతను ఆ రహస్యమును కనుగొన్నాడు : జార్జ్ ముల్లర్

**పరిశుద్ధత అనగా నీతిమత్వం** పాఠం - 6

యెహెజ్కేలు : భవిషత్ కొరకు దేవుని ప్రణాళికను చూసిన వ్యక్తి

ప్రవక్తల యొక్క సమస్య : ఇశ్రాయేలీయులు నీతిమంతులు కాదు
ఉద్యోగము మరియు సాంప్రదాయములకు మించినది పరిశుద్ధత
పరిశుద్ధత అనగా నీతి
అభ్యాసములోని పరిశుద్ధత : పరిశుద్ధతలోని నైతికత
అతను ఆ రహస్యమును కనుగొన్నాడు : చియ్యూనే సంఘీర

**పరిశుద్ధత అనగా దేవునిని ప్రేమించుట** పాఠం - 7
యోబు : దేవునిని ప్రేమించిన వ్యక్తి
కావ్యగ్రంధములలో పరిశుద్ధత - దేవునిని ప్రేమించుట
సువార్తలలో పరిశుద్ధత - దేవునిని ప్రేమించుట
అభ్యాసములో పరిశుద్ధత - నేను ఎవరిని ప్రేమిచాలి?
అతను ఆ రహస్యాన్ని కనుగొన్నాడు - జాన్ సంగ్

**పరిశుద్ధత అనగా నీ పొరుగు వానిని ప్రేమించుట** పాఠం - 8
యేసు : పరిపూర్ణమైన (నిజమైన) ప్రేమకు నిదర్శనం
యేసుప్రభువుని ప్రపంచములో పరిశుద్ధత
యేసుప్రభువుని జీవితం పరిశుద్ధతకు మాదిరి
సువార్తలలో పరిశుద్ధత : ఏవిధముగా ధర్మశాస్త్రము ప్రేమను నెరవేర్చగలదు?
ఆమె ఆ రహస్యాన్ని కనుగొన్నది - ఎస్తేర్ ఆన్ కిమ్

**ఆత్మయొక్క పరిపూర్ణతలో పరిశుద్ధజీవితం జీవించవచ్చు** పాఠం - 9
పేతురు : కదిలెడి రాయి గొప్పబండగా మారుట
పరిశుద్ధాత్మ మరియు పెంతెకోస్తు
ఆదిమ సంఘములో పరిశుద్ధత : ఆత్మయొక్క పరిపూర్ణతలో జీవితం
ఈ దినాలలో పరిశుద్ధత : ఆత్మలో జీవించినట్లయితే మాత్రమే పరిశుద్ధంగా జీవించగలం
అభ్యాసములో పరిశుద్ధత : పరిశుద్ధ జీవితము యొక్క వ్యక్తిత్వములు
వారు ఆ రహస్యమును కనుగొన్నారు - జోనాలాన్ మరియు రోసాలిండ్ నోఫోర్త్

**పరిశుద్ధత అనేది క్రీస్తువలె ఉండుట** పాఠం - 10
క్రీస్తు మనస్సుతో జీవించుట
ఎఫెస్సులో ఉన్న వర్తమానము : క్రైస్తవులందరూ పరిశుద్ధులై ఉండాలి
పరిశుద్ధత అనేది క్రీస్తువలె ఉండుట
పరిశుద్ధ జీవితము : మీరు పరిశుద్ధులు, పరిశుద్ధతను కోరుకొనండి
నేను ఏవిధంగా పరిశుద్ధ జీవితాన్ని జీవించాలి? నేను కాదు, క్రీస్తే!
అభ్యాసములో పరిశుద్ధత : విజయవంతమైన జీవితమును జీవించుట
అతను ఆ రహస్యమును కనుగొన్నాడు - హడ్సన్ టేలర్

**పరిశుద్ధత అనగా దేవునితో విడిపోని అనుబంధం** పాఠం - 11
యోహాను : దేవుని ప్రణాళిక యొక్క నెరవేర్పును చూసిన వ్యక్తి
పరిపూర్ణ లేక నిజమైన ప్రపంచం

పరిశుద్ధత అనగా దేవునితో విడిపోని సంబంధం
అభ్యసములో పరిశుద్ధత : నేను ఎప్పుడైనా పరిశుద్ధతను అనుభవించకపోయినట్లయితే
ఆమె ఆ రహస్యాన్ని కనుగొన్నది - ఫాన్ని క్రోస్‌లీ

**పరిశుద్ధజీవితం సాధ్యమేనా?** **పాఠం - 12**

పౌలు : పరిశుద్ధతను కలిగి ఉన్న వ్యక్తి
పరిశుద్ధ జీవితం సాధ్యమేనా?
పరిశుద్ధ హృదయం నీ కొరకేనా?
పరిశుద్ధతకు మార్గం
పరిశుద్ధ జీవితమును కలిగి ఉండుటకు 10 కార్యాచరణ దారులు
నీవు ఆ రహస్యమును కనుగొన్నావా?

# పాఠం - 1

## పరిశుద్ధత యొక్క అందము

**పాఠము యొక్క లక్ష్యములు : -**

ఈ పాఠము యొక్క ముగింపు వరకు ఈ క్రింద ఇవ్వబడినవిధముగా విధ్యార్ధి ఉండాలి :

1. దేవుని పరిశుద్ధత యొక్క అందమును మరియు మనలను పరిశుద్ధులుగా చేయుటకు ఆయన కలిగియున్న ప్రణాళికను మనము పొగడగలగాలి.

2. పరిశుద్ధతలను గూర్చిన తప్పుడు అభిప్రాయములను విసర్జించాలి. మరియు బైబిల్ పరమైన పరిశుద్ధతను కనుగొనాలి.

3. పరిశుద్ధత అనగా ఏమిటో నూతన విశ్వాసికి తెలియజేసే విధముగా ఉండాలి.

4. 1పేతురు. 1:14-16 వచనములను కంఠస్తం చేసి ఉండాలి.

**పరిచయము :**

పరిశుద్ధత అనేది బైబిల్ యొక్క కేంద్ర అంశమై యున్నది. లేఖనములలో దేవుడు తానెవరో చూపించుకున్నాడు ఆయన పరిశుద్ధ దేవుడు. మనము ఎవరిమిగా ఆయన కృపను బట్టి మారాలో ఆయన తెలియజేసినాడు, మనము పరిశుద్ధ జనముగా ఉండగలము.

ప్రతీ నిజమైన విశ్వాసి పరిశుద్ధత కోసం ఆకలి లేక దప్పికగొంటాడు. దేవుని పిల్లలముగా మనము ఆయన వలే ఉండుటకు ప్రయాసపడాలి. విచారకరమైన విషయం ఏమంటే ఈ ఆధునిక సంఘం వారు పరిశుద్ధత అనేది అసాధ్యం అని నేర్పిస్తూ వచ్చారు. క్రీస్తువలే మాట్లాడుటకు బదులు అనేకమంది క్రైస్తవులు తమ పాపపు జీవితమును బట్టి ఓడిపోయినవారిగా మాట్లాడుచున్నారు, జయించిన క్రైస్తవ జీవితమునకు బదులు అనేక మంది పాపమును సమర్ధించువారిగా మారిపోయినారు.

100 సం॥రాలకు ముందు "జాన్ హైడ్" అనే మిషనరీ భారతదేశమునకు వచ్చి ఈవిధంగా చెప్పినాడు - పరిశుద్ధత అనే ఉజ్జీవం మనకు ఈ దినాల్లో కావాలి అని చెప్పినాడు. అది గనుక వాస్తవమైతే ఈ 21వ శతాబ్దం పాపపూరితమై ఉన్నది అని ప్రతీ ఒక్కరూ గ్రహించాలి.

పరిశుద్ధత అనేది దేవునికి అత్యంత ప్రాముఖ్యమైనది, అయితే మనము ఈవిధంగా అడగాలి, పరిశుద్ధంగా ఉ ండుట అనగా నేమి? లేఖనములలో పరిశుద్ధతను గూర్చి ఆజ్ఞాపించుచుండగా మనము పరిశుద్ధముగా జీవించగలమా? అని అడగాలి.

ఈ కోర్సులో "నేను పరిశుద్ధుడను గనుక మీరు పరిశుద్ధులై ఉండెదరు" అని దేవుడు చెప్పిన మాటకు అర్ధమేమిటో మీరు నేర్చుకుంటారు, బైబిల్‌లో మనము పరిశుద్ధతను గూర్చి అర్ధం చేసుకున్నట్లుగా పరిశుద్ధ జీవితం అనేది ప్రతీ క్రైస్తవునకు సాధ్యమౌతుంది, ఈ పాఠములన్నియూ మూడు అంశములను కలిగి ఉంటాయి.

1. మనము బైబిల్ పదములైన "పరిశుద్ధత" "పవిత్రత" మరియు పరిపూర్ణత అనువాటిని గూర్చి చదువుతాము ఈ భాగము "బైబిల్ వేదాంతము".

2. పరిశుద్ధ జీవితము యొక్క అభ్యాసముతో కూడిన అంశములను చదువుతాము. క్రీస్తు వలే ఉన్న ఆత్మ, పవిత్రమైన మనస్సు పరిశుద్ధ జీవితమును గూర్చి బైబిల్ ఏమి బోధిస్తుందో మనము నేర్చుకుంటాము.

3. పరిశుద్ధ జీవితమును ప్రదర్శించే ఒక క్రైస్తవుని జీవితాన్ని మనము చూస్తాము పరిశుద్ధత కలిగిన వ్యక్తి తన దైయనందిన జీవితములో ఏవిధంగా ప్రవర్తిస్తాడో మనము చూస్తాము.

- ఈ పాఠములోనికి కొనసాగుటకు ముందు ఈ క్రింద ఇవ్వబడిన లేఖనములను జాగ్రత్తగా చదువండి. మరియు ప్రశ్నలను చర్చించండి, ఇవి మనము పాఠములో చదువబోయే కొన్ని విషయాలను పరిచయం చేస్తాయి.

**లేవి. 19:2 -** ఈ లేఖనం ప్రకారం ఇశ్రాయేలీయులు ఎందుకు పరిశుద్ధంగా ఉండాలి.

**1పేతు. 1:15,16 -** ఏవిధమైన ప్రవర్తన విశ్వాసులు కలిగి ఉండాలి?

**1కొరిం. 6:9:11 :-** ఈ వాక్య భాగము ప్రకారం కొరింథీ సంఘమువారి యొక్క కొన్ని తప్పులు ఏమిటి?

- ఈ వాక్యం ప్రకారం ఎవరి పేరున కొరింథీయులు తుడిచివేయబడినారు.

- నీతిమంతులగుట, పవిత్రులగుట (పరిశుద్ధముగా చేయబడుట) 11 వచనం ప్రకారం త్రిత్వములో ఏ వ్యక్తి ద్వారా వారిని పరిశుద్ధపరచబడాలి.

- పవిత్రపరచబడిన ఈ కొరింథీయులు చెడుతనముతో జీవిస్తున్నారని నీవు ఎందుకు అలోచిస్తున్నావు?

**హెబ్రీ 12:14 -** ఈ వాక్యభాగం ప్రకారం, క్రైస్తవులు దేవునిని చూడాలంటే వారు కలిగియుండవలసిన రెండు ప్రాముఖ్యమైన వ్యక్తిత్వాలు ఏమిటి?

**1థెస్స 4:3-8 -** ఏ పాపములనుండి దూరంగా వెళ్ళిపోమని దేవుడు ప్రతీ క్రైస్తవునిని పిలచుచున్నాడు.

- దేవుడు తన ప్రజలను దేనికోసం పిలచుచున్నాడు?

**ప్రక 20:6** - మొదటి పునరుత్థానములో పాల్గొన్నవారి ఆత్మీయ వ్యక్తిత్వం ఏమిటి?

## పరిశుద్ధత యొక్క అందము

ఎప్పుడైతే ఒక వ్యక్తి పరిశుద్ధత అనే పదమును నిర్వచిస్తాడో, అ సమయంలో నీ మనస్సులోనికి ఒక మంచి ఆలోచన (పాసిటివ్) కలుగుతుందా? లేక తప్పుడు (నెగిటివ్) ఆలోచన కలుగుతుందా? ఎందుకు?

ఒక మిషనరీ ఆఫ్రికా ప్రధానిని కలిసినప్పుడు - ఆ ప్రధాని ఈవిధంగా అడిగినాడు, క్రైస్తవుడు అనగానేమి? ఆ మాటకు మిషనరీ ఈవిధంగా జవాబిచ్చినాడు- ఒక క్రైస్తవుడు తన శత్రువుల మందను దొంగిలించడు, ఒక క్రైస్తవుడు తన శత్రువుని భార్యను తీసుకొని వెళ్ళిపోడు, మరియు తన శత్రువుని హతమార్చడు.

అప్పుడు ఆ ప్రధాని ఈవిధంగా అన్నాడు, నాకు అర్థమైంది అంటే ఒక క్రైస్తవుడు ముసలివ్యక్తి వలే ఉండాలి. అంటే నేను యౌవనప్రాయములో ఉన్నప్పుడు నాశత్రువులను కొట్టి అతని మందను, అతని భార్యను తీసుకొనిపోయినాను,కాని ఇప్పుడు నేను ముసలివాడిని కాబట్టి నా శత్రువును కొట్టలేను కాబట్టి నేను క్రైస్తవుడ్ని అని చెప్పినాడు, విచారమేమిటంటే ఈవిధంగానే పరిశుద్ధ జీవితమును కూడా పైన తెలిపిన విధంగానే తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. పరిశుద్ధలేఖనములలో చెప్పబడినట్టు పరిశుద్ధ జీవితముయొక్క అందమును పోగొట్టుకుంటున్నారు.

### పరిశుద్ధతను గూర్చిన తప్పుడు అభిప్రాయములు :-

బైబిల్ లోని దేవుడు పరిశుద్ధుడు,కాబట్టి ఆయన ప్రజలు తప్పనిసరిగా పరిశుద్ధులై యుండాలి.ఈ వర్తమానము బైబిల్లో కేంద్రమై యున్నది, ఏది ఏమైనా పరిశుద్ధతను గూర్చి అనేకమైన తప్పుడు అభిప్రాయములు లేకనమ్మకాలు ఉన్నాయి.

కొంతమంది ఈవిధముగా అనుకుంటున్నారు, <u>కొంతమంది మాత్రమే పరిశుద్ధులుగా ఉండగలరు</u> వారు క్రైస్తవులను రెండు గ్రూపులుగా విభజిస్తారు. మొదటి గ్రూపువారు, వారి నమ్మకాలలో క్రైస్తవులు, వారు క్రీస్తును తమ సొంత రక్షకునిగా అంగీకరిస్తారు, కాని నిజంగా వారు క్రియలలో, వ్యక్తిత్వములలో దేవునికి ఆయన మాటకు లోబడరు; రెండవ గ్రూపువారు, తమ ఆలోచనలను ఉన్నతమైన స్థాయిలోకి వారు వెళుతుంటారు, యాజకులు, కాపరులు,ఈ ఆలోచనప్రకారం కొంతమంది మాత్రమే పరిశుద్ధంగా ఉంటారు.

మరికొంతమంది ఏమనుకుంటున్నారంటే, "మనము చనిపోయిన తరువాత పరిశుద్ధులుగా ఉంటాము" అని అనుకుంటారు. దేవుని ఉద్దేశమును మనము నెరవేర్చలేము అని అంటారు అయితే దానిని మనం చనిపోయిన తరువాత జరుగుతుంది అని చెప్పుకుంటారు, ఈ నమ్మకమును బట్టి మరణం అనేది మన శత్రువు కాదు, మన మిత్రుడు, చిట్ట

చివరకు మనము దేవుని చిత్తమును తన ప్రజలకొరకు నెరవేర్చగలము.

మరికొంతమంది ఏమనుకుంటారంటే, నియమాలు పాటించుటద్వారా పరిశుద్ధులుగా మారవచ్చు. వారి నమ్మకం ఏమంటే వస్త్రములు ధరించు తీరు, ఏమి చేయకూడదు, ఏమి చేయాలి అనే పద్ధతులను పాటించుట మీద ఆధారపడుతుంది అని అనుకుంటారు, పరిశుద్ధత అనేది బాహ్యాపరమైనది కాదు అనిగాని, మనస్సు రూపాంతరము పొందుట అనిగాని అనుకోరు.

మరికొంతమంది ఏమనుకుంటారు అంటే, ఒక పరిశుద్ధుడుగా ఉన్నాడు అని అనుకొనుటకు నిధర్శనం- ఆ వ్యక్తి భాషలు మాట్లాడుతూ అద్భుతములు చేస్తున్నట్లయితే ఆవ్యక్తి పరిశుద్ధుడు. వీరు ఆ వ్యక్తియొక్క పరిశుద్ధ జీవితమును చూడరు, కాని సూచక క్రియలను, అద్భుతాలను బట్టి కొలుస్తారు.

చివరిగా మరికొంతమంది అనుకొను విషయం ఏమంటే - "పరిశుద్ధత అనేది అసాధ్యం" పరిశుద్ధత అనేది మన శక్తి కొలది చేయుటకు దేవుడు మనకు ఇచ్చిన సవాలు వంటిది అని నమ్ముతారు, ఈ ప్రపంచములో ఇది జరగని పని, ఈ నమ్మకముతో పరిశుద్ధముగా ఉండుటను ఎవ్వరూ నెరవేర్చలేరు.

ఏది ఏమైన పరిశుద్ధముగా ఉండాలి అనే ఆజ్ఞ యొక్క ఉద్దేశమునకు మనము లోబడాలి. దేవుడు మంచి తండ్రియైయున్నాడు, ఆయన కృపను బట్టి మనము చేయలేని దానిని ఆయన ఎన్నడూ మనకు చెప్పడు, పరిశుద్ధులముగా ఉండుటకే మనలను సృష్టించాడు, మన సొంత శక్తితో పరిశుద్ధమైన మనస్సు కలిగి యుండుట అసాధ్యము కాని దేవుని శక్తిని బట్టి ప్రతీ విశ్వాసి పరిశుద్దులుగా ఉండుట సాధ్యం. పరిశుద్ధత అనేది దేవుని కృపను బట్టి కలుగుతుంది గాని మన ప్రయత్నమును బట్టికాదు.

నీవు పరిచర్య చేయుచున్న ప్రదేశములో నీవు ఎదుర్కొను సాధారణమైన పరిశుద్ధతనున గూర్చినన తప్పుడు తోచన ఏమిటి? నీ సమాజంలో పరిశుద్ధతను అందమైనదిగా చూస్తున్నారా?

**బైబిల్‌లో ఉన్న పరిశుద్ధత యొక్క ఆకారము :-**

పరిశుద్ధను గూర్చిన తప్పుడు ఆలోచనలను ఇప్పటివరకు మనము చూసినాము, దేవుని పిల్లలకు పరిశుద్ధతను కలిగియుండుట సాధ్యమని బైబిల్ చెపుతుంది. బైబిల్‌లో ఉన్న పరిశుద్ధతను గూర్చిన విషయమును గూర్చి ఆలోచించినట్లయితే ఒక్కటి కూడా చెడ్డదిగా మనకు కనపడదు, అవి అందముగాను ఆకర్షణీయముగాను ఉంటాయి.

**దేవునియొక్క పరిశుద్ధమైన స్వభావము అందమైనదియు మరియు మహిమగలదిగా ఉన్నది :-**

- ఆలయములో ఉన్న పరికరములు పరిశుద్ధమైనవి, అందమైనవి,

- ప్రజలను దేవునియొద్దకు ఆకర్షించునట్లు ఇశ్రాయేలీయులను పరిశుద్ధజనముగా పిలచుకున్నాడు. ఆమె పరిశుద్ధత ప్రజలను ఆకర్షించింది. అది వారిని దూరముగా నెట్టివేయలేదు.

- సంఘము పరిశుద్ధ జనముగా పిలువబడింది, పెండ్లికుమారునికొరకు సిద్ధపడుచున్న అందమైన పెండ్లికుమార్తెగా ఉండాలి.

ఈ ఆకారాన్ని ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి, నిజమైన అందము దూషించబడేది, భయపడేదికాదు, అని బైబిల్ చెపుతున్నది. దానికి బదులుగా మన పరలోకపు తండ్రియొక్క ప్రేమగల కానుక, మనము పరిశుద్ధతఅనగానేమిటో చూసినట్లయితే మనము పరిశుద్ధమైన మనస్సుకొరకు పరిశుద్ధమైన జీవితం కొరకు ఆసక్తి చూపుతాము,పరిశుద్ధత అనేది ప్రేమగల తండ్రియొద్దనుండి కలిగిన అందమైన కానుక.

**దేవుని యొక్క అసలైన సృష్టిలో పరిశుద్ధతయొక్క అందమును చూడగలము :-**

దేవుడు పరిపూర్ణమైన లోకమును సృష్టించినాడు.

ఏదేనులో అందమైన ఒక తోటను చూడగలము, నీవు ఎన్నడు తినని మధురమైన ఫలములను గూర్చి ఆలోచించుము, ఏదోనులో ఉన్న ఫలములు ఎంతో మధురముగా ఉన్నాయి, నీవు ఎన్నడూ చూడను అందమైన పూవ్వులను చూడుము, దేవుడు పరిపూర్ణమైన ప్రపంచమును సృష్టించినాడు, ఏ పాపప్రభావములేని ప్రపంచము, ఆయన ఎలాంటి ఏడ్పు , బాధ ,

కన్నీరు లేని అందమైన ప్రపంచమును చేసినాడు.

అంతకన్నా ప్రాముఖ్యమైన విషయము ఏమనగా మానవునికి దేవునికి చాలా దగ్గరసంబంధము కలిగి ఉండునట్లు దేవుడు మానవున్ని చేసినాడు. ప్రతీరోజు దేవుడు ఆదాము, హవ్వలను దర్శించేవాడు, వేరే ఏ జీవికి ఈ సదావకాశం లేదు, దేవుడు మానవున్ని తనతో దగ్గర సంబంధము కలిగి ఉండుటకే సృష్టించుకున్నాడు. ఏదేను తోటలో మానవుడు, దేవుడు పరిపూర్ణమైన సమాధానమును కలిగిఉన్నారు.

♦ **దేవుని పరిపూర్ణమైన ప్రపంచమును సాతానుడు చెడగొట్టినాడు.**

సాతానుడు ఈ పరిపూర్ణమైన ప్రపంచమును చెడగొట్టు లక్ష్యమును కలిగిఉన్నాడు. దేవుడు చేసిన సమస్తమును సాతానుడు అసహించుకుంటున్నాడు, వాడు దేవునిపై మానవునికి ఉన్న ప్రేమ, నమ్మకమును పాడుచేయుటకు పాడుచేయుచున్నాడు.

సాతాను మానవున్ని నేరుగా చెడగొట్టలేదు, దేవుని స్వారూప్యములో పరిశుద్దముగా మానవున్ని సృష్టించినాడని సాతానుకు తెలుసు. మానవునిలోని దేవుని పరిశుద్ధ స్వారూప్యమును చెడగొట్టుటకు సాతానుడు పూనుకున్నాడుమానవుడు దేవుడు ఎవ్వరూ విడగొట్టలేని సంబందమును కలిగి ఉన్నారు, అయితే పాపద్వారా శోదించి మానవున్ని పడగొట్టటానికి సాతానుడు ప్రణాళిక కలిగిఉన్నాడు.

సాతానుడు సర్ప రూపములో హవ్వదగ్గరకు వచ్చి, దేవుని ఆజ్ఞను సాతానుడు ప్రశ్నించినాడు.

తాను ఇలా అడిగినాడు, నిజంగా దేవుడు ఈవిధంగాచెప్పినాడా? నీవు ఈ తోటలో ఏఫలమునైనా తినవద్దు అని చెప్పినాడా? సాతాను దేవుని మంచితనము మీద అనుమానమును కలిగిస్తుంది, అయితే హవ్వ ఈవిధముగా సమాధానమిచ్చింది, మేము ఈ తోటలోని ఏఫలమునైనా తినవచ్చు, కాని తోట మద్యలో ఉన్న చెట్టు ఫలమును మాత్రము తినకూడదు, ముట్టుకోకూడదు, ఎందుకనగా నీవు ఆ ఫలము తినుదినమును మేము చనిపోతాము.

ఆదాము హవ్వలకు మంచిని దూరముగా ఉంచినాడని ఆ సర్పము దేవునిని దూషించింది, ఆ సర్పము ఈవిధంగా చెప్పింది నీవు చావనే చావవు, ఈ ఫలము తినుదినమున నీ కనులు తెరువబడతాయని, మంచి చెడులు తెలిసి నీవు దేవతల వలే ఉంటావని దేవునికి తెలుసు, ఆ సర్పము గర్వించునట్లు హవ్వను ప్రేరేపించింది, "నీవు దేవతవలే ఉంటాంవు."

హవ్వ ఆ ఫలమును తిని ఆదాముకు కూడా ఇచ్చింది, ఆదాము హవ్వలకు తెలుసు వారు దేవుని నియమమును మీరినారని, ఎప్పుడైతే దేవుడు ఆ తోటలోనికి వచ్చినాడో, వారు అవమానముతో దాగుకొనియున్నారు, దేవునికి మానవుని మద్య ఉన్న దగ్గర సంబంధము చెడిపోయింది.

♦ **దేవుడు తన సృషిని విడచి పెట్టలేదు**

వారి పాపము కారణముగా దేవుడు ఆదామును హవ్వను ఆతోటలోనుండి వెళ్ళగొట్టినాడు. పాపము దేవునికి మానవుని మధ్యఉన్న సంభంధమును చెడగొట్టినది. పాపమనేది మానవునిలో దేవుని యొక్క స్వభావమును పోగొట్టింది. కానిప్రేమను బట్టి దేవుడు మానవున్ని భయంకరమైన స్దితిలో వదిలి పెట్టలేదు, దేవుడు ఒక వేళ చెప్పి

ఉండవచ్చు ఆదామా నీవు ఈ సమస్యకు కారణమయినావు, ఇది నీ సమస్య నేను వెళ్ళిపోతున్నాను, దీనికి బదులు ప్రేమగ దేవుడు ఈ లోకములో ఒక భాగమై మన పాపములకు విమోచన అనుగ్రహించినాడు.

ఈ విమోచన క్షమాపణకు దారితీసింది. దేవునికి మరియు పడిపోయిన మానవునికి మధ్యఉన్న సంభంధమును కలిగి ఉండుటకు దేవుడు ఒక మార్గమును సిద్ధ పరచినాడు. సంఘము ఎల్లప్పుడు బోధిస్తుంటుంది, పాపులుదేవుని దృష్టిలో నీతిమంతులుగా చేయబడినారు. శిలువ వలన మన పాపమును తీర్చబడినాయి.

ఇది ఒక ఆశ్చర్యకరమైన వార్త, కాని కొన్ని సంఘము దేవుని విమోచన యొక్క మరియొక భాగమును మరచిపోవుచున్నది. ఈ దేవుని విమోచన క్షమాపణ అనుగ్రహించుట మాత్రమే కాక తిరిగి సంబంధమును చేకూర్చుతుంది. దేవుని పోలిక మరలా తిరిగి మానవునికి వచ్చు మార్గమును ఏర్పాటుచేసినాడు.

నీవు పాపము యొక్క శిక్షనుండి విడిపించబడినావు గాని పాపము యొక్క శక్తినుండి విడిపించబడలేదు అని చెప్పే విషయములో దేవుడు సంతృప్తిగా లేడు. దేవుడు పరిశుద్దులుగా చేయుటకు మార్గమును ఏర్పాటుచేసినాడుదేవుడు తోటలో పరిశుద్దులతో నడచినాడు, ఆయన పాపులతో నడువలేడు, దేవుడు తన ప్రజలతో సంబంధంకలిగి

ఉండాలని కోరుకుంటున్నాడు. కాబట్టి ఆయన మనలను పరిశుద్దులుగా చేయుటకు మార్గమును ఏర్పాటు చేసినాడు.

లేఖనములన్నిటిని మనము పరిశీలించినట్లయితే, ఎవరితోనైతే తాను సంబంధమును కలిగి ఉండాలను కుంటున్నాడో వారిని పరిశుద్ద పరచు పనిలో ఉన్నట్లు మనము చూడగలము, మీరు పాపము చేయుచుండగా నేను నా కన్నులుమూసుకొని మీరు నీతిమంతులు వలే అనుకుంటాను అని దేవుడు చెప్పుటలేదు. దానికి బదులుగా దేవుడు తన ప్రజలను పరిశుద్దులుగా చేస్తానని చెప్పినాడు.

" నీవు నీ దేవుడైన యెహోవా ఆజ్ఞలను ననుసరించి ఆయన మార్గములలో నడచుకొనిన యెడల యెహోవా నీకు ప్రమాణము చేసియున్నట్లు ఆయన తనకు ప్రతిష్ఠిత జనముగా నిన్న స్థాపించును." (ద్వితి. 28:9)

" పరిశుద్ద ప్రజలనియు యెహోవా విమోచించిన వారనియు వారికి పేరు పెట్టబడును. యెరుషలేమా, ఆశింపదగినదానవనియు, విసర్జింపబడని పట్టణమనియు నీకు పేరుకలుగును. ( యెష. 62:12)

**దేవుని వ్యక్తిత్వములో పరిశుద్దత యొక్క అందమును చూడగలము**

మానవుడు పడిపోయినాడు కాబట్టి పరిశుద్దతగా ఉండలేడు, మనము త్వరగా దేవుని పరిశుద్ద వ్యక్తిత్వమును గూర్చి మరచిపోతాము, దేవుడు తన పోలికలో మానవున్ని చేసినాడు, ఇప్పుడు దేవున్ని మన పోలికలో చేసుకున్నాము, స్వార్ధముతో, మత్సరముతో, మరియు గర్వముతో....

తల్లిని చంపి దేవుడుగా మారిన మర్దూక్ కధను బబులోని దేశమువారు చెపుతుంటారు, గ్రీసు దేశస్తుడు, అనేక మర్మాలు ఉన్న జీయోస్ కధను గూర్చి చెపుతుంటారు. రోమా దేశము వారు బచ్చూస్ అనే వ్యక్తి యొక్క కథచెపుతుంటారు. ఈ దేవుళ్ళు తాగుబోతులుగా ఉన్నారు. ఈ దేవుళ్ళందరూ పరిశుద్దులు కారు, ఈ దేవుళ్లను పూజించేవారు వారివలేనే ఉంటారు. అబద్దములాడేవారు, దొంగతనము చేయవారు,వారి దేవుడు మోసం చేసినట్లే మోసంచేసేవారు, పాపపూరితమైన వ్యక్తిలు పాపపూరితమైన దేవుళ్ళను తయారుచేయుచున్నారు, ఈ దేవుళ్ళు మన పాపములు కొనసాగిస్తున్నారు మనము కూడా మనము పూజించే దేవుళ్ళవలే అయినారు.

యెహోవా ఈ అబద్దప్రవక్త వలే ఉన్న దేవుడు కాదు, దేవుడు పరిశుద్దుడై ఉన్నాడు, లేఖనాలు పదే పదే దేవునియొక్క పరిశుద్దతను గూర్చి సాక్ష్యమిస్తున్నాయి. ఎర్రసముద్రమును దాటిన తరువాత ఇశ్రాయేలీయులు పరిశుద్దుడైన దేవున్ని ఘనపరచినారు. వారు ఈవిధంగా చెప్పినారు నీలాంటి దేవతలందిరిలో నీలాంటి దేవుడు ఎవరున్నారు? నీలాంటి పరిశుద్ద దేవుడెవరున్నారు?

కీర్తనాకారుడు ఈవిధంగా పాడుతున్నాడు. నా దేవా నేను కూడా నీ సత్యమును బట్టి స్వరమండలవాయిద్యముతో నిన్ను స్తుతించెదను ఇశ్రాయేలు పరిశుద్ద దేవా, సితారాతో నిన్ను కీర్తించెదను. ( కీర్త. 71:22)

దేవుడు పరిశుద్దుడని ప్రవక్తలు సాక్ష్యమిచ్చినారు, కీర్తనాకారుడు వలే ఆయన పరిశుద్దుడు అని పిలిచినారుయెషయా ఇశ్రాయేలీయుల పరిశుద్దుడు అని 26సార్లు పిలచినారు, నిత్యత్వములోనికి హెచ్చింపబడిన పరిశుద్దుడైన వానినియెషయా ఘనపరచినాడు. పరిశుద్దత అనేది దేవునికి ఉండవలసిన ప్రాముఖ్యమైన వ్యక్తిత్వము, దేవుడు ఎల్లప్పుడు పరిశుద్దతనే కోరుకుంటాడు, ఆయన కూడా కలిగిఉంటాడు. హబకుక్కు ప్రవక్త కూడా దేవునిని పరిశుద్దడైనవానిగా చూసినాడు, ప్రవక్తలకు తెలుసు దేవుడు పరిశుద్దుడు అని.

పరలోకము దేవుని పరిశుద్దతను ఘనపరుస్తుంది, సెరాపులు సర్వశక్తిగల దేవుడు పరిశుద్దుడు పరిశుద్దుడు పరిశుద్దుడు అని పాడుతున్నారు. ప్రకటన గ్రంధకర్తయైన యోహాను భక్తుడు నాలుగు జీవులు ఈవిధముగాదేవునిని ఘనపరచుట చూచినాడు, భూత వర్తమాన భవిషత్కాలాలలో ఉండు సర్వాదికారియు దేవుడునగు ప్రభువు పరిశుద్దుడు పరిశుద్దుడు పరిశుద్దుడు అని మానక రాత్రింబగళ్ళు చెప్పుచుండును. (ప్రక 4:8)

**తన ప్రజకొరకు దేవుడు కలిగియున్న ప్రణాళికలో పరిశుద్ధత యొక్క అందమును చూడగలము**

పరిశుద్ధుడైన దేవుడు తనతో సంబంధము కలిగియుండుటకు మానవులను సృష్టించినాడు, కాని మన పాపములు దేవునినుండి వేరుచేసినాయి, ఏది ఏమైనా తనతో సంబంధము కలిగియుండుటకు గురి కలిగి ఉన్నాడు. పరిశుద్ధులైన ప్రజలు మాత్రమే పరిశుద్ధుడైన దేవుని సన్నిధిలో జీవించగలరు కాబట్టి, మనలను పరిశుద్ధులుగా చేయు మార్గమును చేసినాడు. పరిశుద్ధులు కానివారికి పరిశుద్ధత అనగా ఏమిటో నేర్పినాడు, రెండు విధానాలు ఉన్నాయి.

మొదటిగా, దేవుని యొక్క స్వభావమును మానవునికి నేర్పినాడు, మర్డాక్ , జయూస్ లయద బచ్చూస్ శక్తివంతులే గాని అపవిత్రులు, దేవుడు తనను తాను శక్తివంతుడుగాను, పరిశుద్ధుడుగాను ప్రత్యక్ష్యపరచుకున్నాడు.

రెండవదిగా, దేవుడు పరిశుద్ధుల వ్యక్తిత్వమును మానవులకు నేర్పినాడు. నేను పరిశుద్ధుడనై యున్న లాగుమీరును పరిశుద్ధులై యుండెదరు, దేవుడు పరిశుద్ధుడు గనుక ప్రజలు కూడా పరిశుద్ధులుగా ఉండాలి.

యెషయా పాపపూరితమైన దేశము విషయమై ఈ విధముగా ప్రవచించినాడు, పాపము దేవుని ప్రజల యొక్క అందమును చెడగొట్టింది. దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయులు వారి స్థితినుండి పడిపోయినారు కాబట్టి వారు సిగ్గునొంది చెరకు కొనిపోబడినారు. ఆమె అందముగా ఇకలేదు, ఆమె బానిసగా మారిపోయింది, కాని యెషయా ప్రవక్త ముందగానే ఇశ్రాయేలీయుల నీతి వారిముందర వెలుగువలే నడచుట చూచినాడు. ఆరోజు ఇశ్రాయేలీయులు ఆ భూమిలో అందమైన కిరీటమును కలిగిఉంటారు.

పరిశుద్ధతను గూర్చి తప్పుగా అర్థంచేసుకొనిన వారు కొన్ని సార్లు దానిని స్వాతంత్ర్యముగా చెప్పుకొనుచూ వచ్చారు, ఇది బైబిల్ పరమైన పరిశుద్ధత కాదు. దీనికి బదులుగా దేవుని అందమైన పరిశుద్ధతను చూపిస్తుంటాము. పరిశుద్ధత అనేది సంతోషముతో దేవునితో మంచి సంబంధము కలిగి జీవించు స్వాతంత్ర్యమును కలిగిఉంటారు. బైబిల్లో పరిశుద్ధత అనేది, సంతోషము మరియు అందముతో ఉన్నది.

బైబిల్లో దేవుడు తన పరిశుద్ధ స్వభావమును ప్రత్యక్షపరచుకున్నాడు. దేవుడు తన ప్రజలకు పరిశుద్ధముగా ఏవిధంగా జీవించాలో నేర్పించినాడు. దానికన్నా ప్రాముఖ్యమైన విషయము ఏమనగా మనము దేని నిమిత్తము పిలువబడినామో అవిదంగా ఉండుటకు శక్తిని అనుగ్రహిస్తాడు. తన కృపద్వారా దేవుడు మనలను పరిశుద్ధులుగా చేయగలడుదేవుడు తన పిల్లలలో పాపమును సహించలేడు. దానికి బదులుగా ఆయన మనలను పరిశుద్ధులుగా చేస్తాడు. పరిశుద్ధుడైన దేవుడు పరిశుద్ధమైన ప్రజలతో సంబంధము కలిగిఉండుటకు ఇష్టపడుతుంటాడు.

**పరిశుద్ధముగా ఉండుట అనగా అర్థమేమిటి?**

ఆయన వాక్యము ద్వారా పరిశుద్ధముగా ఉండుట అనగా ఏమిటో తన ప్రజలకు నేర్పిస్తున్నాడు. దేవుడు వారికి పరిశుద్ధతను గూర్చి భోదింప మొదలు పెట్టినప్పుడు వారికి పరిశుద్ధత గూర్చి అసలు ఏమీ తెలియదు, వారు ఎన్నడు పరిశుద్ధ దేవునిని గాని పరిశుద్ధ ప్రజలను గాని చూడలేదు. ఒక చిన్న పిల్లవానికి భాషనేర్పినట్లు వారికి పరిశుద్ధతను గూర్చి నేర్పినాడు.

మనము పిల్లవానికి బోధించినట్లు ఒక కుర్చీని చూపించి ఇది కుర్చీ అనిచెపితే దానిని ఆవిదముగానే నేర్చుకుంటాడు, కారు అని చెపితే కారునుగా, క్రమక్రమముగా నేర్చుకుంటాడు. ఆ మాటలకు అర్థము నేర్చుకుంటూ ఉంటాడు, అదేవిధముగా ప్రేమను తన తల్లి యొద్దనుండి అనుభవిస్తూ నేర్చుకుంటాడు. పరిశుద్ధత అనే మాటను బైబిల్నుండి చూసినప్పుడు, ఈవిదంగా చూస్తాము.

◆ **పరిశుద్ధత అనగా దేవునితో దగ్గర సంబంధమును కలిగి ఉండుట**

ఆదికాండములో పరిశుద్ధులు ( హనోకు, అబ్రహాము) దేవునితో దగ్గర సంభంధమును కలిగి ఉన్నారు, వారుతమ జీవితాన్ని పరిశుద్ధమైనదిగా చూపించుచూ దేవునితో దగ్గర సంబంధమును కలిగి ఉన్నారు. పరిశుద్ధముగా ఉండే వ్యక్తి దేవునితో దగ్గరసంబంధము కలిగి ఉండే వ్యక్తిగా దేవుడు ప్రత్యక్షపరచినాడు.

◆ **పరిశుద్ధత అనగా దేవుని వక్తిత్వమును ప్రతిబింభించుట**

పరిశుద్ధత అనేది మానవుని స్వాభావసిద్ధమైన వ్యక్తిత్వము కాదు, పరిశుద్ధత అనేది దేవుని వ్యక్తిత్వము అయిఉన్నది. ఇశ్రాయేలీయులు పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడినారు ఎందుకనగా వారి ప్రభువు పరిశుద్ధుడు కాబట్టి పరిశుద్ధముగా ఉండుట అనగా మన జీవితాల ద్వారా దేవుని పోలికను ప్రతిబింభించుట, పరిశుద్ధులముగా ఉండుట అనగా దేవునిని పోలి ఉండుట.

♦ **పరిశుద్ధత అనగా దేవుని కొరకు ప్రత్యేకించబడుట.**

బైబిల్ లో మొదటిసారిగా పరిశుద్ధత అనేమాట వాడింది దేనిని సూచిస్తుందంటే, దేవుని ప్రత్యేక ఉద్దేశము కొరకు ఒక దినమును ప్రత్యేకపరచుకున్నాడు. విశ్రాంతి దినము పరిశుద్ధ దినము, అది మిగిలిన ఆరు రోజులనుండి ప్రత్యేకించబడింది. ఒక చిన్న పిల్లవానికి కుర్చీని చూపించి కుర్చీ అని చెప్పినట్లు ఒక దినమును ప్రత్యేకపరచి దానివైపున చూపించి అది పరిశుద్ధమైనది అని చెప్పినాడు.

♦ **పరిశుద్ధత అనగా విడిపోని మనస్సు కలిగి ఉండుట**

చారిత్రిక పుస్తకములలో దేవుడు పరిపూర్ణమైనది అనే మాట విడిపోని మనస్సు కలిగిన వారిని దృష్టిలో ఉంచుకొని నిర్వచించబడినది. పరిశుద్ధత అనగా ఒకే మనస్సు కలిగి దేవునికి ప్రతిష్టించుకొనుట. పరిశుద్ధ హృదయము మాత్రమే విడిపోని మనస్సుతో ప్రేమించ గలదు.

♦ **పరిశుద్ధత అనగా నీతిగల జీవితమును జీవించుట.**

ఆలయాలలో ఆరాదిస్తూ, అర్పణలు అర్పించువారికి ప్రవక్తలు ఈవిధంగా బోధించినారు. ప్రవక్తలు ఈవిధంగా చెప్పినారు- ఆచారాలు ఆచరించింది ఇక చాలును, పరిశుద్ధముగా జీవించుట అనగా దేవుని యెదుట మరియు ఇతరుల ఎదుట నీతిగా జీవించుట, మరియు కనికరము కలిగి, ప్రేమతో న్యాయముగా వినయముతో దేవునికి దగ్గరగా నడచుచుంటారు.

♦ **పరిశుద్ధత అనగా పరిపూర్ణమైన ప్రేమ దేవుని పట్ల మరియు పొరుగువారి పట్ల కలిగి ఉండుట.**

యేసుప్రభువుని జీవితములో దేవుని పరిశుద్ధత యొక్క సంపూర్ణ పరిశుద్ధతను సువార్తలలో దేవుడు వ్యక్తపరచినాడు. యేసుప్రభువునికి తన తండ్రి చిత్తానికి లోబడే పరిశుద్ధమైన హృదయము కలిగి ఉన్నాడు. ఇతరులకు తన పరిపూర్ణ చూపించు చేతులను యేసుప్రభువు కలిగియున్నాడు. పరిశుద్ధత అనగా మన పూర్ణహృదయముతో దేవునిని, పొరుగువారిని తనను వలే ప్రేమించుట.

♦ **పరిశుద్ధత అనగా పరిశుద్ధాత్మ పరిపూర్ణతలో జీవించుట.**

అపోస్తులుల కార్యములలో దేవుని ఆత్మతో నింపబడిన విశ్వాసులను ఉదాహరణగా చూడవచ్చు, పరిశుద్ధాత్మ శక్తి చేత, వారు పరిశుద్ధ జీవితాన్ని జీవిస్తున్నారు. మనము పరిశుద్ధాత్మ దేవుని పరిపూర్ణతలో జీవిస్తున్నట్లయితే పరిశుద్ధులముగా ఉండగలము.

♦ **పరిశుద్ధత అనగా క్రీస్తును పోలి జీవించుట**

యేసుప్రభువు పరిశుద్ధమైన హృదయము, చేతులు కలిగి ఉండుటకు మంచి మాదిరిగా ఉన్నాడు. సాధారణ విశ్వాసికూడా క్రీస్తును పోలినడచుటకు సాధ్యము అని ఎఫెస్సీయులకు వ్రాసిన పత్రికలో వ్రాయబడియున్నది. ప్రతిదినము పవిత్రమైన జీవితము జీవించు ఆచరణాత్మకమైన సూచనలను ఎఫెస్సీయులకు వ్రాసిన పత్రిక తెలియజేయుచున్నది. ఈ పత్రిక క్రీస్తువలే జీవించుట ఎట్లో నేర్పుతుంది.

♦ **దేవునిని చూచుటకు పరిశుద్ధత మనలను సిద్ధపరచుచున్నది.**

ఏదేనులో, దేవుడు ఒక తోటను పరిశుద్ధ ప్రజలు దేవునితో కలసి నడచుటకు ఏర్పాటుచేసియున్నాడు. పాపము వలన మనము ఆ తోటనుండి త్రోలివేయబడినాము, కాని దేవుడు తన ప్రణాళిక విషయమును విడచిపెట్టలేదు, ఒకానొక రోజున దేవుని ప్రజలు ఆయను ముఖాముఖీగా చూస్తారు. పాపులు ఎవ్వరూ ఆయన ముఖమును చూడలేరు, అయితే తన సన్నిధిలో నివసించే కొంతమంది ప్రజలను దేవుడు ఏర్పాటుచేసుకొనుచున్నారు. ఇదే దేవుడు తన ప్రజలకొరకు

ఉంచిన దేవుని ప్రణాళిక..

## ఆయన ఆ రహస్యమును కనుగొనినాడు

## సామూయేల్ కబూ మోరీస్

1873లో సమూయేల్ మోరీస్ లిబేరియాస్‌లో జన్మించినాడు, పశ్చిమ ఆఫ్రికా ప్రిన్స్ కబూ ఆ జాతిలో ప్రథముడు, ఎప్పుడైతే తన తండ్రి యుద్ధములో ఓడిపోయినాడో కబూ విడింపపబడుటకు పట్టుకున్నాడు, ఒక రోజు కబూ మెరిసే లైట్‌ను చూసినప్పుడు ఆ వెలుగులో నుండి ఒక శబ్దము ఈవిధంగా చెప్పింది "పరిగెత్తు" తనను కట్టినా త్రాళ్ళు తెగి క్రిందపడిపోయినాయి. కబూ ఒక అడవిలోనికి పారిపోయినాడు. తాను ఆ అడవిలోగుండా మోన్రోవియా అనే పట్టణము వచ్చువరకు నడచినాడు, ఆ పట్టణములో ఒక వ్యక్తి తనను చర్చికి రమ్మని పిలచినాడు, ఎప్పుడైతే తాను చర్చిలోనికి వెళ్ళినాడో అక్కడి పరిచారకుడు పౌలు భక్తుని యొక్క మారుమనస్సును గూర్చి చెప్పుచున్నాడు. ఆమె ఆకాశమునుండి ఒక గొప్పవెలుగు నుండి ఒక స్వరము వచ్చింది అని చెప్పింది. తాను ఆ అడవిలో వినిన స్వరమే అని గ్రహించినాడు, వెంటనే తాను యేసుప్రభువును అంగీకరించి సమూయేలు మోరీస్‌గా బాప్తీస్మము పొందినాడు.



తరువాత రెండు సం॥రాలలో తాను బైబిల్ చదువుచుండగా తన సొంత ఖర్చులు నిమిత్తము రంగులు వేసేవాడు. తాను ప్రత్యేకముగా పరిశుద్ధాత్మ శక్తిని గూర్చి మరియు పరిశుద్ధాత్మను గూర్చియు నేర్చుకొనుచున్నాడు.ఆ పరిచారకురాలు పరిశుద్ధాత్మను గూర్చి తనకు తెలిసినంతమట్టుకు తాను చెప్పుతానని చెప్పినది. నీ ఉపాధ్యాయులు ఎవరు? మోరీస్ అడిగినాడు. ఆమె పరిశుద్ధతను గూర్చి బోదించే బోధకుడు, అతని పేరు స్టీఫెన్ మోరీట్. డబ్బులు గాని రవాణా సౌకర్యమేమీ లేకున్ననూ అమెరికా వెళ్ళుటకు మోరీస్ సముద్ర తీరమునకు వెళ్ళెను, తాను పరిశుద్ధాత్మ శక్తిలో జీవించుట అంటే ఏమిటో నేర్చుకొనుటకు గురికలిగి ఉన్నాడు.

ఓడకోసం చూచుచూ ఆ బీచ్ లోనే నిద్రపోయినాడు. ఎప్పుడైతే ఓడ వచ్చిందో అమెరికాకు తీసుకు వెళ్ళమని ఆ ఓడ అధికారిని అడిగినాడు, ఆ ఓడ కెప్టెన్ తిరస్కరించినాడు, అయితే కొద్దిసేపు తరువాత, తన దగ్గర ఉన్న ఇద్దరు పారిపోయినారు, న్యూయార్క్ వెళ్ళుటకు పనిని చేయు విషయములో మార్చుకొనుటకు రాగలవా అని అని అడిగానారు, ఆ ఓడలో మోరీస్‌కు అతి భయంకరమైన పనిని అప్పగించినారు, ఏది ఏమైనా సమూయేల్ మోరీస్ వారిపట్ల క్రీస్తుప్రేమను చూపినాడు, అంతలో న్యూయార్క్ వచ్చింది. కెప్టెన్ మరియు ఎక్కువ మంది పనివారు మారుమనస్సు పొందినారు,

ఎప్పుడైతే న్యూయార్క్ చేరుకున్నాడో అక్కడ స్టీఫెన్ మారిట్‌ను చూసినాడు, పరిచర్య మరియు పరిశుద్ధాత్మను గూర్చి నేర్చుకొనుటకు ఎంత ఆసక్తితో ఉన్నాడో చెప్పినాడు. అయితే ఆ సాయంత్రం స్టీఫెన్‌కు మీటింగ్ ఉన్నందున సామియేల్‌ను విడచి వెళ్ళినాడు. మీటింగ్ ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చేసరికి సమూయేల్ ఒక ఆరాధనను నడిపించుట చూసినాడు. అది అమెరికాలో అతని మొట్టమొదటి మీటింగ్. ఆసమయములో సమూయేల్ దాదాపు 20 మందిని క్రీస్తులోనికి నడిపించినాడు.

స్టీఫెన్ మోరీట్ మంచిగా సువార్త పరిచర్య లిబెరియాలో చేయుటకు సమూయేలును టైలర్ యూనివర్సిటిలో చదువుకు పంపినాడు. మోరీస్ ఏ డబ్బులు లేకుండా చదువుకొనుటకు కేవలం దేవుని మీద ఆధారపడి ఇండేనా కాలేజీలో చేరినాడు, తన ప్రెసిడెంట్‌కు ఈవిధంగా విన్నపము చేసినాడు - ఎవరికి అక్కరలేని ఒక రూమును నాకు ఇవ్వండి, రాత్రిసమయాలలో తన పరలోకపు తండ్రితో మాట్లాడుకొనుట ద్వారా ఆ కాలేజీ అంతటినే కాక ఆ చుట్టు ప్రక్కల ఉన్న సంఘలనన్నిటిని ప్రభావితం చేసినాడు.

మోరీస్ తిరిగి లిబిరియాకు వచ్చుటకు ప్రయత్నించినాడు కాని, దేవుడు అతని పట్ల మరియొక ప్రణాళికను కలిగి ఉన్నాడు. టైలర్ యూనివర్సిటిలో చేరిన రెండుసంత్సరాలలో నిమోనియాతో చనిపోయినాడు. అతను కేవలం ఇరవై



Image: "Samuel Morris", Samuel Morris: A Spirit Filled Life (1921), retrieved from https://commons.wikimedia.org/wiki/File:JORDAN-READ-MERITT(1921)_Samuel_Morris._A_Spirit_Filled_Life.jpg, public domain.

సంత్సరాలు మాత్రమే, కాని అతను దేవుని ప్రణాళిక విషయములో సమాధానము కలిగి ఉన్నాడు. సమూయేల్ మోరీస్ తన యూనివర్సిటీ ప్రెసిడెంట్ తో ఈవిదముగా చెప్పినాడు, ఇది నాపని కాదు, దేవునిది, నేను నాపనిని ముగించినాను, ఆఫ్రికాలో నాకన్నా మంచిగా పనిచేసేవారిని దేవుడు పంపిస్తాడు.

మోరీస్ జీవితం అనేకమందిని ప్రభావితం చేసింది, అతని సమాధికార్యక్రమానికి అనేకమంది బారులు తీరినారు. మోరీస్‌తో చదువుకొనిన అనేకమంది విధ్యార్ధులు కబూకు గుర్తుగా పరిచర్యనిమిత్తం ఆఫ్రికాకు వెళ్ళినారు. ఆయూనివర్సిటీ ప్రెసిడెంట్ ఈ విధముగా చెప్పినాడు, టేలర్ యూనిర్సిటికి సమూయేలు దేవుడు పంపిన పరిచారకుడు, తానుఅనుకున్నాడు పరిచర్యకొరకు తన్ను తాను సిద్ధపరచుకొనుటకు వచ్చినాడు అని అనుకున్నాడు, కాని దానికి బదులుగా టైలర్ యూనివర్సిటీని ప్రపంచమంతట పరిచర్యకొరకు సిద్దపరచుటకొరకు దేవుడు పంపినాడు. దేవునియందు సాధారణ విశ్వాసము కలిగి ఉన్నప్పటికి, ఎందరైతే మోరీస్‌ను కలిసినారో వారందరూ తన జీవితం ద్వారా ప్రభావితం అయినవారే, ఈదినమున సమూయేల్ మోరీస్ ఫోర్ట్ వేన్ జ్ఞాపకార్ధముగా ఒక ప్రతిజ్ఞ ఇచ్చినాడు; దానిని ఇండేనా వారు చదువుతున్నారు.

సమూయేల్ మోరీస్

1873 - 1893

ప్రిన్స్ కబూ

స్వస్థలం : పశ్చిమ ఆఫ్రికా

పేరుపొందిన క్రైస్తవ దైవజనులు

సాధారణ విశ్వాసము యొక్క అపోస్తులుడు

ఆత్మ నింపుదల కలిగిన దైవజనులు

సమూయేలు యొక్క చిన్న జీవితము మనకు నేర్పిస్తున్న విషయము ఏమనగా ప్రతీ సాధారణ విశ్వాసి ఆత్మచేత నింపబడిన జీవితమును గడుపవచ్చు. పరిశుద్దమైన హృదయము, పరిశుద్దమైన జీవితము ప్రతీ విశ్వాసి కలిగి ఉండాలి.

**ముగింపు : పరిశుద్ధ దేవుడు తన ప్రజలను పరిశుద్దులుగా ఉండుమని పిలుచుచున్నాడు**

20వ శతాబ్దములో డాక్టర్ . జాన్ స్టాట్ ఒక గొప్ప సువార్తికుడు, అయన యొక్క చివరి వర్తమానము ఆయన ప్రజలలో దేవుని యొక్క శక్తి అనే అంశము పై బోదించినాడు. మనము విశ్వాసము ద్వారా కృపచేత రక్షించబడినాము, మనము మరణమునుండి జీవములోనికి తీసుకురాబడ్డాము, ఎందుకు? దేవుడు మనలను తన కుమారుడైన యేసుప్రభువు వలే చేయుటకు జీవింపజేసియున్నాడు. డాక్టర్. స్టాట్ ఈవిధంగా చెప్పినాడు, దేవుని ఉద్దేశము ఏమనగా తన ప్రజలలో దేవుని స్వారూప్యములోనికి మార్చుట.

క్రొత్తనిబంధనలోని 3 అంశాలు దేవునితో కలసి ఉండుటకు క్రీస్తువలే ఏ విధంగా ఎదగాలో చూపుతున్నాయి. ఈ అంశాలు ఒక విశ్వాసిలో పరిశుద్దత ఎంత ప్రాముఖ్యమో తెలియజేయుచున్నాయి.

♦ రోమా 8: 29 లో మనము చూసినట్లయితే దేవుడు తన పిల్లలకోసం కలిగి ఉన్న ఉద్దేశమును చూడగలము.

*ఆయనకు ఉన్న భవిషత్ జ్ఞానమును బట్టి ఆయన వలే ఎవరు మారతారో ఆయన ఎరిగియున్నాడు, తన కుమారుడు అనేక సహోదరులలో జేష్టుడగునట్లు ఎరిగియున్నాడు.*

దేవుని నిత్యఉద్దేశము ఏమనగా మనము దేవుని పోలికలోనికి మారిపోవాలి. మొదటినుండి దేవుడు మనలను క్రీస్తుపోలికలోనికి మార్చుటకే ఉద్దేశమును కలిగి యున్నాడు. రోమా 8:28లో ఈ విధంగా వాగ్దానము వ్రాయబడియున్నది, ...ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారకి మేలుకలుగుటకే సమస్తమును సమకూడి జరుగు తున్నవిఈ వాగ్దానము ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి, ఏమిటి ఆయన సంకల్పము? దేవుడు తన కుమారుని వలే మరియు పరిశుద్దులుగామనలను మార్చుటకు, ఉద్దేశమును కలిగి ఉన్నాడు.

కొలస్సీ సంఘములో దేవుడు గొప్ప మార్పు కలిగించినట్లు పౌలు భక్తుడు తెలియజేయుచున్నాడు. " మరియు గతకాలమందు దేవునికి దూరస్థులును మీ దుష్క్రియలవలన మీ మనస్సులో విరోధభావముగలవారునై యుండిన మిమ్మును కూడా తన సన్నిధిని పరిశుద్ధులుగాను నిర్దోషులుగాను, నిరపరాధులుగాను, నిలువబెట్టుటకు ఆయన మాంసయుక్తమైన దేహమందు మరణమువలన ఇప్పుడు మిమ్మును సమాధానపరచెను. (కొలస్సి 1:21,22). మీరు దేవున్ని నమ్ముకున్నారు, ఇక మీరు నిత్యరాజ్యములో చేరవచ్చు అని వట్టిగా పౌలుభక్తుడు చెప్పలేదు. అది మంచి వర్తమానమే, కాని అది పూర్తి సువార్త కాదు, మీరు దేవుని చేత విమోచించబడినారు కాబట్టి మీరు పరిశుద్ధులు. దేవుడు తన పిల్లలను ఏ దోషము లేనివారిగాను, పరిశుద్ధులుగా ఉండుట దేవుని చిత్తము.

♦ 2కొరిం. 3:18 ఈ వచనాన్ని చూసినట్లయితే ఈ దినాలలోవిశ్వాసిలో దేవుని ఉద్దేశము ఏవిధముగా నెరవేరుతుందో చూడండి.

" మన మందరము ముసుకులేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దమువలే ప్రతిఫలింపజేయుచూ మహిమనుండి అధికమహిమ పొందుచూ ప్రభువగు ఆత్మచేత (లేక ఆత్మయగు ప్రభువు చేత) ఆ పోలికగా మార్చబడుచున్నాము." ( 2కొరిం. 3:18)

పరిశుద్ధాత్మ శక్తి చేత మనము మహిమనుండి అధిక మహిమకు చేరుతున్నాము, తన పిల్లలు పరిశుద్ధాత్మ శక్తి చేత మార్పుచెందుటే దేవుని ఉద్దేశము అయి ఉన్నది. దినదినము మనము క్రీస్తువలే మార్పుచెందుతున్నాము.

♦ 1 యోహా. 3:2 ఈ వచనము దేవుని అంతిమ ఉద్దేశము యొక్క నెరవేర్పును చూస్తాము

"ప్రియులారా మనము ఇప్పుడు దేవుని పిల్లలమై యున్నాము, మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము." ( 1 యోహా. 3:2).

దేవుని పిల్లలముగా దేవుడు మనలను చూసినప్పుడు ఆయన ఉద్దేశము మనలో నెరవేరి ఉంటుంది. ఇది మనము పరిశుద్ధతలో ఎదుగు విషయములో అవగాహన కలిగిస్తుంది. ప్రతీ దినము అధికముగా క్రీస్తుపోలికలోనికి మార్చబడుచున్నాము.

మనము క్రీస్తు వలే మారుటను అధికముగా చూచుచున్నప్పుడు దేవుని నిత్య ఉద్దేశానికి సహాయపడుతున్నాము. పరిశుద్ధత అనేది ప్రతీ విశ్వాసిలో దేవుని నిత్య ఉద్దేశమై ఉన్నది. దేవుని పిల్లలముగా మనలో ఈ దేవుని ఉద్దేశము నెరవేరునట్లు చూసుకోవాలి.

**పాఠము ఒక్క పేజీలో ...**

**పరిశుద్ధత యొక్క అందము**

√ దేవుని యొక్క వాస్తవమైన సృష్టిలో దేవుని పరిశుద్ధత యొక్క అందమును చూస్తాము. పాపము లేకుండా దేవుడు పరిపూర్ణమైన ప్రపంచమును చేసినాడు

√ దేవుని యొక్క స్వభావములో పరిశుద్ధత యొక్క అందమును చూడగలము.

√ దేవుని ప్రజల కొరకైన దేవుని ప్రణాళికలో పరిశుద్ధత యొక్క అందమును చూడగలము. మానవుని స్వభావము పాపము చెడగొట్టినప్పటికి పరిశుద్ధలైన తన ప్రజలవిషయములో దేవుడు తన ప్రణాళికను వదులుకోలేదు. పరిశుద్ధ దేవునికి మరియు పడిపోయిన మానవునికి తిరిగి సంబంధమును కలుపుటకు దేవుడు నేర్పిన విషయములు ఏవనగా....

1) దేవుడు ఏ విధమైన పరిశుద్ధుడుగా ఉన్నాడు

2) పరిశుద్ధుడైన వ్యక్తి ఏవిధంగా ఉన్నాడు

√ పరిశుద్ధతను గూర్చి తప్పుడు అభిప్రాయములు ఉన్నాయి. అవి ఏవనగా.....

1) కొంతమంది మాత్రమే పరిశుద్ధులుగా ఉండగలరు.

2) ఇతరులనుండి వేరై జీవించుట వలన మనము పరిశుద్ధులుముగా ఉంటాము.

3) మనము చనిపోయినతరువాతే మనము పరిశుద్ధులముగా ఉంటాము.

4) కొన్ని నియమములు పాటించుట వలననే మనము పరిశుద్ధులముగా ఉండగలము

5) కొన్ని భాషల వరము లేక అధ్భుతాలు చేయు వరము ఉన్నప్పుడు వారు పరిశుద్ధులుముగా గుర్తించవచ్చు.

6) పరిశుద్ధత అసాధ్యము

√ పరిశుద్ధతను గూర్చిన సత్యము చాలా సులువుగా ఉంటుంది, పరిశుద్ధముగా ఉండుట అనగా అర్థం ఇదే.....

1) పరిశుద్ధతగా ఉండుట అనగా దేవునితో దగ్గర లేక సన్నిహిత సంబంధం కలిగి యుండు.

2) పరిశుద్ధతగా ఉండుట అనగా దేవుని వ్యక్తిత్వమును ప్రతిబింబించుట

3) పరిశుద్ధతగా ఉండుట అనగా దేవునికొరకు ప్రత్యేకించబడుట

4) పరిశుద్ధతగా ఉండుట అనగా విడిపోని లేక చెదరిపోని మనస్సును కలిగి ఉండుట

5) పరిశుద్ధతగా ఉండుట అనగా నీతి గల జీవితాన్ని జీవించుట

6) పరిశుద్ధతగా ఉండుట అనగా దేవుని యందు పొరుగువారియందు పరిపూర్ణమైన ప్రేమను కలిగిఉండుట

7) పరిశుద్ధతగా ఉండుట అనగా పరిశుద్ధాత్మ నింపుదలలో జీవించుట

8) పరిశుద్ధతగా ఉండుట అనగా క్రీస్తువలే ఉండుట

9) పరిశుద్ధత దేవునిని చూచుటకు మనలను సిద్ధపరుస్తుంటుంది.

√ విశ్వాసిలో పరిశుద్ధత యొక్క ప్రాముఖ్యతను గూర్చి క్రొత్తనిబంధన 3 అంశాల ద్వారా తెలియజేయుచున్నది,

1) రోమా 8:29 - దేవుని నిత్య ఉద్దేశము క్రీస్తు యొ్క స్వారూపములో మార్చుట

2) 2కొరిం. 3:18 - దినదినము మనము క్రీస్తువలే మారుచుండుట వలన మన జీవితములో దేవుని ఉద్దేశము నెరవేర్చబడుతుంది.

3) 1యోహా. 3:2 - దేవుని యొక్క ప్రణాళిక నెరవేర్చబడుట, మనము దేవునిని చూసినప్పుడు ఉన్నపాటునే ఆయనను చూస్తాము.

**పాఠము యొక్క ఎసైన్మెంట్**

1. నూతన క్రైస్తవుడు లేక విశ్వాసి మీకు ఈవిధంగా చెప్పాడనుకోండి - దేవుడు పరిశుద్ధుడనై యున్న ప్రకారము మీరును పరిశుద్ధులై యుండుడి అన్న మాటను మనము వాక్యములో చదువుతున్నాము, అది అసాధ్యము దీని అర్థం ఏమిటి? ఒక్క పేజీ ఈ నూతన విశ్వాసి కొరకు వ్యాసమును వ్రాయుము. మరియొక తరగతిలోనికి ప్రతీ విద్యార్థి దీని జవాబును చదువుకొని రావాలి. తరగతిలో దీనికి జవాబు చెప్పుటకు విధ్యార్థులకు సమయమును ఇవ్వాలి.

2) 1పేతు. 1:14-16 వాక్యమును ఉటంకిస్తూ తరువాత తరగతిని ప్రారంభించుము.

3) ఈ కోర్సు చివరి తరగతి యొక్క ప్రాజక్ట్ లో కలుపబడుతుంది. ఇప్పటినుండే ఈ ప్రాజెక్ట్ పైన పనిచేయుట ప్రారంభించాలి. 202 పేజీకి త్రిప్పి చూసినప్పుడు ఈ ప్రాజెక్ట్‌యొక్క పూర్తి వివరాలు చూడవచ్చు.

# పాఠం - 2

# పరిశుద్ధత అనేది సంబంధము

## "దేవునితో నడచుట"

**పాఠము యొక్క లక్ష్యములు :**

ఈ పాఠము ముగిసే సరికి విద్యార్థులు ఈ క్రింద ఇవ్వబడిన విధంగా ఉండాలి :

1. తన ప్రజలతో సంబంధం కలిగిఉండుటకు ఆయన అనుగ్రహించుచున్న ఈవుల విషయమై ఆ దేవునిని పొగిడేవారిగా మారాలి.

2. మానవుని ప్రయత్నముతో కాక దేవునితో సంబంధం కలిగి ఉండుటను బట్టి మనము పరిశుద్ధులమని గుర్తెరగాలి

3. అనుదినము దేవునితో సంబంధం కట్టుకొనుటకు దేవునితో సమయమును గడుపుటకు తన్ను తాను సమర్పించుకోవాలి.

4. ఇతరులు కూడా దేవునితో సంబందం కలిగి ఉండునట్లు వారికి సహాయపడవలెను.

5. 1యోహా. 1:6,7 వాక్యభాగమును కంఠస్తం చేయవలెను

**<u>అబ్రహాము : దేవునితో నడచిన వ్యక్తి</u>**

నీవు 75 సం॥రాలుగా విగ్రహాలను తయారుచేస్తూ ఉండగా అకస్మత్తుగా నిజమైన దేవుడే నీతో మాట్లాడినప్పుడు నీ స్పందన ఎలా ఉంటుందో ఒక్కసారి ఊహించండి.

దేవుడు అబ్రహాముతో " ..నీవు లేచి నీ దేశమునుండియు నీ బంధువుల యొద్దనుండియు నీ తండ్రి యింటి నుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్ళుము (ఆది.12:1),

అబ్రహాము దేవుని నమ్మి ఊరు నుండి హారానుకు మరియు హారాను నుండి కానానుకు దేవున్ని వెంబడించెను. దేవుని ఆజ్ఞను లోబడి అబ్రహాము దాదాపు 1000 మైళ్ళు ప్రయాణము చేసినాడు.

అసాధ్యమైన వాగ్దానాలను అబ్రహాము నమ్మెను, శారా పిల్లలను కనకుండునట్లు ఆమె గర్భము ఉడికి పోయినప్పటికి దేవుడు తనకు ఒక కుమారున్ని ఇస్తాడు అని నమ్మినాడు, తనకు కానానులో ఏ సొంత భూమి లేనప్పటికి వాగ్దానము చేసిన భూమిని కూడా దేవుడు ఇస్తాడని నమ్మినాడు, తనకు పిల్లలు లేనప్పటికి దేవుడు తనను గొప్ప జనముగా చేస్తాడని నమ్మినాడు.

అబ్రహాము అన్య సమాజమునకు చెందినవ్యక్తి, "దేవుని స్నేహితునిగా పిలువబడినాడు", దేవునితో నడచినాడు (యాకో.2:23).

♦ ఈ సమయములో నీ తరగతిలో ఉన్న ముగ్గురిని దేవునితో వారు నడచిన సాక్ష్యమును పంచుకోమని అడుగుము, ఈ నడక ఏవిధముగా మొదలైంది? దేవునితో నీవు నడచిన సమయంలో నీవు నేర్చుకొనిని పాఠములు ఏమిటి?

**<u>పంచగ్రంథాలలోని పరిశుద్ధత : దేవునితో నడచుట :</u>**

పరిశుద్ధ జనము దేవునితో నడుస్తారు : వారు దేవునితో గడుపుటకు సమయాన్ని వెచ్చిస్తారు, దేవునితో నడుస్తారు, <u>"పరిశుద్ధతగా ఉండుట అనగా దేవునితో నడచుచూ దేవునితో దగ్గర సంబంధమును కలిగిఉండుట"</u>

దేవుడు ఏదేను తోటలో ఆదాము హవ్వలతో నడచినాడు,వారు పాపము చేసిన తరువాత ఆ సంబంధమును పోగొట్టుకున్నారు, ఆదాము, హవ్వలు దేవుని యొద్దనుండి త్రోసివేయబడినారు, పాపము అనేది మానవున్ని దేవునినుండి వేరు చేసింది.

పాపము అనేది దేవునితో ఉన్న సంబంధమును తెంచివేస్తుంది, అదేవిధముగా ప్రజలమధ్య సహవాసమును కూడా

చెడగొడుతుంది, ఆదాము హవ్వపై ఫిర్యాదు చేసినాడు, పాపములో ఆదాము హవ్వ పంచుకున్నారు. కాని పాపము వారి మధ్య సంబంధమును చెడగొట్టింది, దేవుడు తన పిల్లల విషయమై కలిగియున్న లక్ష్యము ఏమంటే వారు ఆ దేవునితో మరియు ఒకరితో ఒకరు సమాధానమును కలిగి యుండుటయే! అయితే సాతాను యొక్క లక్ష్యం ఏమంటే దేవునితోను మరియు ఇతరులతో ఉన్న మంచి సంబంధమును నాశనం చేయుటయే!

పాపమనేది దేవునికి మరియు మానవునికి మధ్య సంబంధమును చెడగొట్టింది, అయితే దేవుడు ఈ సంబంధమును మరలా కలిగి ఉండుటకు ఒక మార్గమును ఏర్పరచినాడు, పరిశుద్ధమైన దేవునితో సంబంధమును కొనసాగించుటకు ఒక బలిని అనుగ్రహించినాడు, మనము మన ప్రయత్నముల ద్వారా పరిశుద్ధులము కాలేము, ఆ పరిశుద్ధ దేవునితో సహవాసం కలిగియుండుటను బట్టియే మనము కూడా పరిశుద్ధులముగా మారతాము.

పాతనిబంధన అంతయూ దేవునితో నడచిన పరిశుద్ధులను మాదురులుగా చూడగలము. పాపమును బట్టి అందమైన తోటలో వారు నడువలేకపోయారు, పాపపూరితమైన లోకంలో ఉండియే మానవులు దేవునితో నడచుచున్నారు, పాపపు లోకంలో ఉన్నప్పటికి దేవునితో నడచుట సాధ్యమైతుంది అదియే పరిశుద్ధత.

♦ <u>దేవునితో నడవాలి అంటే వ్యక్తిగత క్రమము ఉండాలి.</u>

దేవునితో దగ్గరగా నడవాలంటే పాపపు కోర్కెలకు స్వస్థి చెప్పుటకు వ్యక్తిగత క్రమము అవసరమైయున్నది. జలప్రళయమునకు ముందు పాపపు లోకములో "హానోకు దేవునితో నడచెను" (ఆది. 5:24). హానోకు వ్యక్తిగత క్రమము గలవాడై పాపము చేయుటను "వద్దు" అనుకున్నాడు.

పొరుగువారికి వచ్చినట్లు శోధనలు హానోకుకు కూడా వచ్చినాయి, అయితే హానోకు దేవునితో సంబంధం కలిగి ఉంటున్నాడు కాబట్టి ఆ శోధనలపై అధికారము కలిగిఉన్నాయి, ఇతరులు ఈ విధంగా చెప్పినారు, ఇది ఎంతో మధురముగా ఉన్నది, దీనిని నేను ఆనందిస్తాను, అయితే హానోకు ఈ విధంగా అన్నాడు, ఇది నా శరీరముకు మధురముగా ఉన్నది, నాదేవునికి అసహ్యముగా ఉన్నది, నా యొక్క భౌతికమైన కోర్కెలను కొరకు నా దేవునితో సంబంధమును దూరము చేసుకోను. వ్యక్తిగత క్రమమును కలిగి ఉండుటను బట్టి మాత్రమే పరిశుద్ధులము కాము, దేవుని కృప మాత్రమే మనలన పవిత్రులనుగా చేస్తుంది, మనము దేవుని కృపను బట్టి పరిశుద్ధులముగా చేయబడినాము, కృప ఉన్నది కాబట్టి వ్యక్తిగత క్రమము అవసరము లేదు అనికాదు.

డల్లాస్ విలార్డ్ ఈ విధంగా వ్రాసినాడు : ప్రయత్నించుటను కృప అడ్డుకోదు, దేవునితో కృప సంపాదించుటకు ప్రయత్నించుటను వ్యతిరేకిస్తుంది, అయితే ప్రయత్నము అనేది కృప యొక్క ఫలితముగా వస్తుంది. మన ప్రయత్నము దేవుని కృపను సంపాదించలేదు, ఆయన కృప యొక్క సంతోషరమైన ఫలితమే ప్రయత్నము. దేవునిని మన ప్రయత్నముల ద్వారా సంతోషపెట్టలేము, కాని మనము వ్యక్తిగత క్రమము యొక్క అవసరతను గుర్తించాము.

♦ <u>దేవునితో నడవాలి అంటే లోబడుట ఎంతో అవసరము</u>

తానెన్నడు చూడను ప్రదేశముకు వెళ్ళుటకు దేవుడు అబ్రహామును పిలచినాడు, కాబట్టి దేవుడు చెప్పినట్లు అబ్రహాము వెళ్ళినాడు, దేవునికి లోబడిన జీవితంతో అబ్రహాము దేవునితో నడచినాడు. (ఆది. 12:4) పరిశుద్ధమైన హృదయము లోబడే హృదయము. తాను స్వాస్థ్యముగా ప్రదేశమును పొందుకొనునట్లు విశ్వాసముతో అబ్రహాము లోబడినాడు.

అబ్రహాము కానానుకు వెళ్ళుటకు దేవుడు ఎలాంటి మార్గము యొక్క అనవాలు ఇవ్వలేదు, ప్రయాణము యొక్క ప్రణాళికలు ఏమి ఇవ్వలేదు, తనను వెంబడించమని మాత్రమే అబ్రహాముతో చెప్పినాడు, అబ్రహాము లోబడినాడు, దేవునితో నడవాలంటే లోబడుట అవసరము, పరిశుద్ధ జీవితమునకు లోబడుట అనే వ్యక్తిత్వము అవసరము.

♦ <u>దేవునితో నడచుట అనేది విశ్వాసములో ఎందుగుటతో కూడుకున్నది.</u>

ఎప్పుడైతే అబ్రహాము తన యింటిని విడచినాడో, దేవుని వాగ్దానమునకు ఎలాంటి ఆధారము లేదు, విశ్వాసముతోనే అబ్రహాము దేవునిని వెంబడించినాడు, ఎప్పుడైతే మనము దేవునితో నడుస్తుంటామో, దేవునిమీద సంపూర్తిగా ఆధారపడుట నేర్చుకుంటాము, ఆయనతో మనము నడచుచున్న కొలది విశ్వాసములో పాతుకుపోతాము, అబ్రహాముకు ఇది ఎంతో

ప్రముఖ్యమైనది ఎందుకనగా తాను తన యింటిని విడచినప్పుడు అది అతనికి గొప్ప పరీక్షగా ఉండిపోయింది.

కానానులో తన కుమారుడైన ఇస్సాకును బలి ఇవ్వమని దేవుడు అబ్రహాముతో చెప్పినాడు, నీవు గొప్ప జనమునకు తండ్రివిగా ఉంటావు అని దేవుడు వాగ్దానము చేసినాడు, అనేక సం॥రాల తరువాత అబ్రహాము శారాలు కలసి ఒక కుమారుని కనినారు, ఇప్పుడు ఆ కుమారున్ని బలి ఇవ్వమని దేవుడు అడుగుతున్నాడు, హెబ్రీ పత్రిక రచయిత ఈ విధముగా వ్రాయుచున్నాడు విశ్వాసమును బట్టి అబ్రహాము తన కుమారున్ని బలిగా ఇచ్చెను. (హెబ్రి.11: 8).

ఎందుకనగా అబ్రహాము దేవునితో నడచిన వ్యక్తి, అతడు దేవునిని నమ్మెను, తనకు దేవుని ఆజ్ఞలు పూర్తిగా అర్థంకాకపోయినప్పటికి దేవునిని నమ్మెను. విశ్వాసములో ఎదుగునట్లు దేవునితో మంచి సంబంధము కలిగి ఆయనతో నడచినాడు. దేవునితో నడచుచున్నప్పుడు ఆయనపై విశ్వాసము అవసరమై యున్నది. మనము ఎప్పుడైతే దేవునితో నడచినామో, మన కష్టపరిస్థితులలో కూడా ఆయనను నమ్ముతాము, మనలో మంచిని జరిగించుటకు దేవునికి మనము అవకాశమిస్తాము

అ పద్ధతి లేఖనములన్నిటిలోనూ చూడగలము, అనుకోని శ్రమల ద్వారా యోబు దేవునిని నమ్మాలి అని నేర్చుకున్నాడు. చెరలో ఉండి కష్టాలలో నుండి మంచిని ఇస్తానని యిర్మియా దేవుని యొద్దనుండి వాగ్దానము తీసుకొచ్చాడు. తన శరీరములో ముల్లు ఉండుటను బట్టి శ్రమను అనుభవిస్తూ తన బలహీనతలలో దేవుని శక్తిని అనుభవిస్తూ "నీ కృప (దేవుని) నాకు చాలును" అనే సత్యాన్ని నేర్చుకున్నాడు. (2కొరిం. 12:9).

అబ్రహాము యొక్క జీవితము మరియు ఇతర బైబిల్‌లోని దేవుని ప్రజల చరిత్రను మనము చూచినట్లయితే దేవునితో నడచుట అనేది ఆయన ఆజ్ఞలకు పూర్తిగా లోబడుట మరియు ఆయన వాగ్దానములను పూర్తిగా నమ్ముట అవసరం. మనము ఆయనతో నడుచుచున్న కొలది మన విశ్వాసము క్రమముగా ఎదుగుతుంది.

♦ <u>దేవునితో నడచుట అనేది ఆయనతో ప్రత్యేక సంబంధమును కలిగి యుండుట.</u>

నడచుట అనేది లేఖనాలలో ఒక సాధారణ విషయమై యున్నది, విచారకరమైన విషయము ఏమంటే ఇశ్రాయేలీయుల దేవునితో నడచుటకు బదులు పాపముతో నడచినారు, ఇశ్రాయేలీయుల రాజులు అనేకమంది పాపములో నడచినారు, వారు పాపముతో సంబంధమును కట్టుకున్నారు, అబియా అనే వ్యక్తి తన తండ్రి నడచినట్లు అన్ని విధములైన పాపములలో నడచినాడు, (1రాజు. 15:3). మరియు ఇతర రాజులు కూడా తమ తండ్రులు నడచినట్లు దేవునితో కాక పాపములోనే నడచినారు, వారు దేవునితో నడువక పాపలోనే వారు కట్టబడినారు.

దేవునితో నడచుట అనేది ఆయనతో ఒక ప్రత్యేకమైన సంబంధమును కలిగి యుండుట వంటిది, దేవుడు రోషముగల దేవుడు, నీవు ఒకే సమయములో దేవునితోను పాపముతోను నడువలేవు, కీర్తనాకారుడు ఈ విధంగా అడుగుచున్నాడు, ప్రభువా నీ గుడారములలో అతిథిగా ఉండదగినవాడెవడు? నీ పరిశుద్ధ పర్వతము మీద నివసింపదగినవాడెవడు? " యదార్థమై ప్రవర్తన కలిగి నీతిని అనుసరించుచు, హృదయపూర్వకముగా నిజము పలుకువాడే, అట్టివాడు తన నాలుకతో కొండెములాడడు, తన చెలికానికి కీడుచేయడు, తన పొరుగువాని మీద నింద మోపడు (కీర్త. 15:1-3),

మలాకీ ఈవిధముగా అన్నాడు, మీ మాటల చేత మీరు యెహోవాను ఆయాసపెట్టుచూ, దేనిచేత ఆయనను ఆయాసపెట్టుచున్నామని అడుగుచున్నారే దుర్మార్గులు యెహోవా దృష్టికి మంచివారు, వారియందు ఆయన సంతోషపడును లేక న్యాయకర్తయగు దేవుడు ఏమాయెను అని చెప్పుకొనుట చేతనే మీరాయనను ఆయాసపెట్టుచున్నారు అని మలాకీ సమాధానమిచ్చాడు, ఇశ్రాయేలీయులు పాపము చేయుచూనే దేవుని స్నేహమును కోరుకొనుచున్నారు, దీనికి మలకీ వారికి అగ్ని వలే తీర్పు వారిమీదికి వస్తుందని హెచ్చరించినాడు, ఆ దినమున పాపము చేయువారు గడ్డిని పోలినవారిగా ఉంటారు, (మలా. 4:1) పరిశుద్ధ దేవుడు పాపమును సహించలేడు.

దేవుని ధర్మశాస్త్రముకు లోబడుటకు బదులు ఇతర దేశములవారు చేయుచున్నట్లు పాపము చేయుటను బట్టి దేవుడు ఇశ్రాయేలీయులపై దోషారోపణను చేసినాడు, " అప్పుడు మీ చుట్టు నున్న అన్యజనుల విధుల నాచరించుచు మీరు ఎవని కట్టడల ననుసరింపక మానితిరో, ఎవని విధులను ఆచరింపకపోతిరో, ఆ యెహోవానగు నేనే ఆయనని మీరు తెలిసికొందురు. (యెహె 11:12). ఇశ్రాయేలీయులు పాపములోను పాపపు త్రోవలో నడుస్తూనే అదే సమయములోదేవుని

త్రోవలో నడచుట సాధ్యముకాదు. వారు దేవుని ప్రజలైనప్పటికి వారు పాపములో నడచినప్పుడు దేవుడు వారిశిక్షించినాడు, వారు పాపములో నడచుచూ దేవునితో నడువలేకపోయినారు.

**అభ్యాసములో పరిశుద్ధత : దేవునితో నడచుట అనగా దేవునితో సంబంధము కలిగి నడచుచుండుట**

మనము దేవునితో నడచుచున్న కొలది ఆయనతో మన సంబందము పెరుగుతుంది. ద్వితియోపదేశకాండములో మోషే భక్తుడు దేవునితో నడచుట అంటే ఏమిటో ఒక ఆకారాన్ని ఇచ్చినాడు, అదేమనగా ఇశ్రాయేలు ప్రజలు నిత్యము దేవుని ధర్మశాస్త్రమును తమ పిల్లలకు బోధించాలి.

నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ యింట కూర్చొండునప్పుడును త్రోవను నడచుచున్నప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటిని గూర్చి మాట్లాడవలెను, సూచనగా వాటిని నీ చేతికి కట్టుకొనవలెను(ద్వితి.6:7).

దేవునితో నడిచే వ్యక్తి దేవునితో సంబంధమును నిరంతరము పెట్టుకొనుటను కొనసాగిస్తాడు, సంఘజీవితము అని సాధారణ జీవితము అనే తేడా ఏమీ లేదు, పరిశుద్ధులు అనేవారు సంఘములో మాత్రమే సేవచేయు ఆదివారపుక్రైస్తవులు కాదు, పరిశుద్ధులు అనేవారు ఎల్లప్పుడు దేవుని యొక్క సంబంధములో ఎదుగుతూ ఉంటారు.

ఇశ్రాయేలీయులు ఎప్పుడైతే దేవునితో సంబంధం కలిగియుండుటలో ఓడిపోయారో, వారు వెంటనే వేరే దేవుళ్ళను వెంబడించువారుగా మారిపోయారు, సలోమోను ఎప్పుడైతే దేవునితో సంబంధం కలిగి ఉండుటలో నిర్లక్ష్యం చేస్తువచ్చినాడో వారి భార్యలు పూజించే దేవుళ్ళలో పడిపోయినాడు.

ఆదిమ సంఘము కూడా ఈ ప్రమాధముకు గురికావలసి వచ్చింది, ఎఫెస్సులో ఉన్న సంఘము పౌలు భక్తుని చేత ఒక ప్రత్యేకమైన ఉజ్జీవముతో ప్రారంభించబడింది, కొన్ని దినాలు అపోస్తులుడైన యోహాను ఆ సంఘములో కొన్నిదినాలు కాపరిగా పనిచేసినాడు, యేసుప్రభువు తల్లి ఆ ఎఫెస్సు పట్టణములో జీవించింది, వారికి సువార్తను గూర్చిన స్వచ్ఛమైన జ్ఞానము ఉన్నది, కాని ఒక్క తరము తరువాతే యోహాను భక్తుడు ఈ హెచ్చరికను తీసుకువచ్చినాడు - అయితేనీ మీద ఒక తప్పు మోపవలసి యున్నది, "నీవు నీ మొదటి ప్రేమను విడచితివి, నీవు ఎక్కడనుండి పడిపోతివో జ్ఞాపకముచేసుకొని మరలా ఆ మొదటి క్రియలను చేయుము"(ప్రక. 7:4).

ఏమి జరిగింది? వారి మొదటి ప్రేమను నిలబెట్టుకొనుటయందు ఆసక్తిని కోల్పోయినారు, వారి ప్రేమలో చల్లబడిపోయినారు, దేవునితో సంబంధమును కొనసాగించుటలో ఓడిపోయినారు.

ఈలాంటి విషయాలను మనము మానవ సంబంధములలో చూడవచ్చు, ఒక అందమైన స్త్రీని పెండ్లిచేసుకొని, వివాహ సర్టిఫికెట్‌ను గోడకు తగిలించుకొని రోజూ చూస్తూ ఏనాడు తన భార్యతో కొంత సమయమును కూడాగడుపకుండుటను ఒక్కసారి ఊహిచుకోండి, వారి వివాహము ఆరోగ్యకరమైనదేనా? లేదు, ఆరోగ్యకరమైన వివాహమును కట్టుకొనుట అనేది సర్టిఫికెట్ కన్నా ఎక్కువైనది. వారి ఆరోగ్యకరమైన వివాహము వారిరువురి మధ్య సంబంధము పెరుగుటపై ఆధారపడి ఉంటుంది.

అదేవిధముగా మన ప్రేమకూడా మన దేవునిపై ఎల్లప్పుడూ పెరుగుతూనే ఉండాలి, దేవునితో నడచుట అనగా ఎల్లప్పుడు ఆయనతో సమయమును గడుపుట, ఆయనతతో సంబంధములో ఎదుగుట ఇదే పరిశుద్ధతలో ఎదుగుట అని అంటారు.

నడచుట అనేది ఎల్లపుడూ ఉండే ప్రక్రియ, ఇది దేవునితో సంబంధము నిత్యము కొనసాగించుటతో కూడున్నది. ఒక్కసారి దేవునికి సమర్పించుకొనుట చేతనే ఆ ప్రక్రియలో ముగింపు రాదు, పరిశుద్ధత అనేది దేవునితో కలసినడుచుటను కలిగిఉంటుంది. దేవునితో మన నడక అనేది తిరిగి జన్మించుటతో ప్రారంభమై దేవునిని ముఖాముఖి చూచువరకు కొనసాగుతుంది. పరిశుద్ధమైన జీవితం అనేది దేవునితో కొనసాగే సంబంధమై యున్నది.

ఆత్మీయ జీవితం అనేది ఆయనతో సంబంధం కలిగి ఉండుటపై ఆధారపడుతుంది అని యేసుప్రభువు తన శిష్యులతో చెప్పినాడు.

నాయందు నిలచియుండుడి, మీయందు నేను నిలచియుందును, తీగె ద్రాక్షావల్లిలో నిలచియుంటేనేగాని తనంతట

తాను ఏలాగు ఫలింపదో, అలాగే నాయందు నిలచియుంటేనే గాని, మీరును ఫలింపరు, ద్రాక్షావల్లి నేను తీగెలు మీరు, ఎవడు నాయందు నిలచియుండునో, నేను ఎవనియందు నిలచియుండునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరు ఏమియూ చేయలేరు (యోహా. 15:4,5).

దేవునితో సంబంధమును గూర్చి కొంచెం మార్పుచెందిన క్రైస్తవులు పాపుల ప్రార్ధన వలే ఆలోచిస్తుంటారు, అయితే బైబిల్ పరమైన జీవితం చాలా వ్యత్యాసముగా ఉంటుంది, మన జీవితము ఆ ద్రాక్షవల్లితో ఉంటే ఆ ద్రాక్షావల్లితో మన ఆత్మీయ సంబంధం (జీవితం) మెరుగుపడుతుంది, ఎప్పుడైతే తీగె ఆ ద్రాక్షావల్లినుండి వేరైపోతుందో వెంటనే ఆ తీగె చనిపోతుంది.

దేవునితో మనము కలసి నడవాలంటే ఆయనతో మన సమయము గడపాలి, నీవు ఒకరితో కలసి నడవాలంటే అతనితో తప్పక సమయమును గడపాల్సిందే, కొన్నిసార్లు వారు తమ వ్యాపారనిమిత్తమైన మంచి అవకాశాలు, సంతోష సమయాలు దేవునితో సమయమును గడుపుటకు విడచిపెడుతుంటారు. ఎందుకంటే వారు దేవునితో సంబంధకలిగిఉండుట కన్నా మరి ముఖ్యమైనది ఏమీ లేదని అనుకుంటారు. మరియ కూడా యేసుప్రభువుని పాదముల యొద్దూర్చోన్నది, పరిశుద్ధులు దేవునితో సమయమును గడుపుటకు ఇష్టపడుతుంటారు.

దేవునితో సమయమును గడుపుటకు వారు ప్రాధాన్యతను ఇస్తారు, లేఖనములను చదువుట ప్రార్ధించుట అనేది వేరే ఇతర విషయాలకన్నా ప్రాముఖ్యముగా వారు ఎంచుతారు, ఆ తరుణంలో పరిచర్య చేయుటకన్నా దేవునితో ఎక్కువ సమయాన్ని కేటాయించుతారు, యేసుప్రభువు కూడా తాను పరిచర్యలోనికి వెళ్ళకముందు పెందలకడనే తండ్రితో (తండ్రితో మాట్లాడుకొనుటకు) వెళుతుంటాడు, కాబట్టి వీరు దేవునితో గడుపుట అనేది తమ అలవాటుగా చేసుకుంటారు.

దేవునితో నడచుట అనగా ఆయన అడుగుజాడలలో నడచుట అని పరిశుద్ధులు తెలుసుకుంటారు. వారు ఆయన నాయకత్వములో చాలా చురుకుగా ఉన్నారు, ~~ఈ~~ పని పాపపూరితమైనదా అని ఏనాడు వారు అడుగలేదు, ఇది దేవునికి దగ్గరడా నన్ను ఆకర్షిస్తుందా? వారు అన్నివిధాలుగా దేవునిని సంతోషపెట్టాలి అని అనుకుంటారు, ఎందుకంటే పరిశుద్ధులు పరిశుద్ధ హృదయాలు కలిగి ఉంటారు, పాపము నుండి వారి చేతులను శుభ్రముగా ఉంచుకుంటారు, దేవునితో సంబందం కలిగి ఉండాలంటే ఆయనను ఆయాసపెట్టే ప్రతీ ఒక్కటీ వదులుకోవాలని అర్ధంచేసుకుంటారు.

**♦ ద్రాక్షావల్లితో లోతైన సంబందం కలిగి ఉండుటకు ఏమేమి మార్గాలన అభివృద్ధి చేసుకోవాలి? దేవుని సంబందమును సవాలు చేసే మూడింటిని వ్రాయుము.**

### ఆమె ఆ రహస్యమును కనుగొన్నది

### ఫ్రాన్సిస్ రిడ్లి హవేర్‌గల్ (1836-1879)



ఫ్రాన్సిస్ హవేర్‌గల్ యొక్క తండ్రి ఇంగ్లాండులోని ఒక సంఘములో కాపరిగా ఉన్నాడు. ఫ్రాన్సిస్ తన 14వ సం॥లోనే క్రీస్తుకు సాక్షిగా ఉన్నది, మిగిలిన తన జీవితమంతయూ దేవునితో నడచుట ప్రారంబించింది, దేవుడు వాడుకొను పాత్రగా నన్ను చేసుకోమని ఆమె వ్రాసింది, కొన్ని సార్లు ఆయన ప్రేమను గూర్చి వ్రాయాలనుకున్నప్పుడు మాటలుకూడా చాలవు అని అనిపించింది, అయినప్పటికి ఆయనకు దగ్గరగా ఉండాలని అనుకుంది. ఇది సిద్ధాంతమును తెలిసికొనుటకాదు గాని దేవునితో ఉండుట, ఇది ఆమెను దేవునియొద్దకు ఆకర్షించి ఆయనతో ఉండునట్లు చేయును.

1873 లో ఆమె తన పాపములన్నిటినుండి విమోచించబడినది అని సాక్ష్యమిచ్చినది, దేవుని శక్తిగల ఆత్మ చేత ఎల్లప్పుడూ పవిత్రపరచబడుచూనే ఉంటాను, దేవునితో నడచుటకు తనను ఆటంకపరచినది ఏదీ లేదు, ఆమె తన్ను తాను సమర్పించుకొని చేసిన ప్రార్ధనే మంచి కీర్తనలుగా ఉండిపోయినాయి, నా జీవితాన్ని తీసుకొని నీకొరకు వాడుకో!!

హవేర్‌గల్ దేవునికి పూర్తిగా సమర్పించుకుంది, దీనినే దేవునితో నడచుట అని అంటారు, హవేర్‌గల్ తన



Image: "Frances Ridley Havergal", Christmas Sunshine with Love and Light for the New Year (1886), retrieved from https://commons.wikimedia.org/wiki/File:Frances_Ridley_Havergal.jpg, public domain.

జీవితమంతయూ దేవునితో నడచిన తరువాత తన చివరి మాటలు అందమైన పరలోక ద్వారములు నాకు దగ్గరగా ఉన్నది నేను ధన్యకరమైన విశ్రాంతిని పొందుకొనుచున్నాను, తన సహోదరుడు తన మొఖము పై ఈవిధంగా వ్రాసినాడు, తాను దేవునితో మాట్లాడిఉండినట్లయితే ఎంతో సంతోషము. సహో. హవేర్‌గల్ దేవునితో నడచింది, ఆమె పరిశుద్ధురాలు, దేవునితో నడచుట అనేది బైబిల్ కాలములో మాత్రమే కాదు, ఈదినము కూడా నీవు దేవునితో నడచుచూ పరిశుద్ధముగా ఉండవచ్చు.

# పాఠము - 3

# పరిశుద్ధత అనేది మానవునిలోని దేవుని పోలిక

**పాఠము యొక్క లక్ష్యము :**

ఈ పాఠము ముగిసే సరికి విద్యార్థులు ఈ క్రింద ఇవ్వబడిన విధంగా ఉండాలి :

1. మానవునిలో దేవుని పోలికను మరలా తిరిగి తీసుకువచ్చే దేవుని ప్రణాళికను పొగడగలగాలి
2. మనలో ఆయన పోలికను తీసుకువచ్చే విధానమును గ్రహించాలి
3. తన పోలికలోనికి మనలను మార్చుచున్నప్పుడు ఆయన చేయు పనిని మనలో చేయనివ్వాలి
4. 2కొరిం. 3:17:18 వాక్యభాగమును కంఠస్థం చేయాలి

**మోషే : ప్రకాశించు ముఖమును కలిగిన వ్యక్తి :**

ఫరో యొక్క రాజభవనములో పెరుగు రోజులు మోషే జీవితములో ఎంతో గొప్పవి, తాను ప్రపంచములోనే అనేకమంది శక్తి, అధికారము గల వ్యక్తులను పరిచయం చేసుకొనియుండవచ్చు, కాని ఈ దినం ఆ గొప్ప వ్యక్తుల కన్నా గొప్ప వ్యక్తియైన అబ్రహాము, ఇస్సాకు, యాకోబు దేవున్ని మోషే కలుసుకున్నాడు,

మోషే మండుచున్న పొదలోనుండి దేవునితో మాట్లాడినాడు, ఫరో యొక్క సైన్యమును దేవుడు ఎర్రసముద్రములో నాశనము చేయుట చూసినాడు, అయితే ఆ దినమున ఎర్రసముద్రముల దగ్గర కన్నా, మండుచున్న పొద దగ్గరకన్నా మరి దగ్గరగా దేవునిని మోషే చూసినాడు,

ఈ దినమున మోషే దేవుని సన్నిధిలో ఉన్నాడు, మోషేకు ఒకే ఒక విన్నపం ఉన్నది, నీ యొక్క మహిమను చూపించు, అయితే దేవుడు అది సాధ్యము కాదని చెప్పినాడు, " నీవు నాముఖమును చూడలేవు, ఏ నరుడు నన్ను చూసి బ్రతుకలేడు," కాని దేవుడు మోషే పట్ల సంతోషాన్ని కలిగియున్నాడు, " మరియు ఇదిగో నా సమీపమున ఒక స్థలమున్నది, నీవు ఆబండ మీద నిలువవలెను నా మహిమ నిన్ను దాటి వెళ్ళుచుండగా ఆ బండ సందులలో నిన్ను ఉంచి నిన్ను దాటి వెళ్ళువరకు నా చేతితో నిన్ను కప్పెదను, నేను న చెయ్యి తీసినతరువాత నా వెనుక పార్శ్యమును చూచెదవు కాని నా ముఖము నీకు కనబడదని మోషేతో చెప్పెను. (నిర్గ. 33:17-23).

మోషే దేవునియొక్క మహిమలో కొంత భాగము మాత్రమే చూచినాడు, కాని ఎప్పుడైతే ఆ స్థలమునుండి తిరిగి వచ్చినాడో ఆతని ముఖము ప్రకాశించుతున్నది, మోషే దేవుని సన్నిధిలో ఉన్న ప్రతీసారి, అతని ముఖము ప్రకాశించుచున్నది, తిరిగి మరలా దేవునితో మాట్లాడుటకు వెళ్ళువరకు అతని ముఖము మీద వస్త్రమును కప్పుకోవలసివస్తుంది, మోషేముఖము దేవుని మహిమను ప్రతిబింబిస్తుంది, మోషే ప్రకాశవంతమైన ముఖమును కలిగి ఉన్నవాడు,

మనము దేవుని పోలికలో సృష్టించబడినవారము,మనము దేవుని మహిమను చూపించవలసినవారమై ఉన్నాము, పాపము మానవునిలోని దేవునిపోలికను చెడగొట్టినప్పటికి, దేవుడు మరలా తిరిగి దానిని ప్రతీ విశ్వాసిలో సంపాదించుటకు కోరుకుంటున్నాడు, పరిశుద్ధతగా ఉండుట అనగా మన పరలోకపు తండ్రి వలె ఉండుట, దేవుడు తన ప్రజలలో తన పోలికను సంపాదించు ఉద్దేశమును కలిగి ఉన్నాడు.

**పరిశుద్ధత అనేది మానవునిలో దేవుని పోలిక :**

**♦ పరిశుద్ధతకు మాదిరిగా ఉన్న ఒక క్రైస్తవున్ని గూర్చి ఆలోచించుము, ఆవ్యక్తిలో మన పరలోకపు తండ్రి వ్యక్తిత్వాలు ఏమి ఉన్నాయి?**

దేవుడు పరిశుద్ధ దేవుడని పంచగ్రంధాలు చూపిస్తున్నాయి, ఎందుకంటే దేవుడు పరిశుద్ధుడు కాబట్టి, తన ప్రజలు కూడా పరిశుద్ధులుగా ఉండాలని పిలుపు నిస్తున్నాడు, మనము మన పరలోకపు తండ్రి వలే ఉండుటకు పిలువబడినాము. పరిశుద్ధులుగా ఉండుటకే సృషించబడినాము, తన వలె తన పిల్లలను చేయుట దేవుని ఉద్దేశమై ఉన్నది. ఒకత్రిత్వాకారమును

కలిగియుండుట అనగా ఆ వ్యక్తివలె ఉండుట. మనము దేవుని పోలికలో సృష్టించబడినాము. అనగా దేవుని ముఖము కలిగి ఉండుట అని అర్థంకాదు, మన వ్యక్తిత్వాలు ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించాలి. మనము ఒక వ్యక్తి ముఖమును ప్రతిబింబించునట్లు దేవుని పోలికను అద్దములో ప్రతిబించుటకు సృష్టించబడినాము. మనము దేవుని ముఖమును ప్రతిబింబించుటకే చేయబడినాము. దేవుడు పరిశుద్ధుడును, పవిత్రముగా ఉండినట్లు మనము కూడా పవిత్రముగాను పరిశుద్ధముగా ఉండుటకు చేయబడినాము.

దేవుడు తన పిల్లలను పరిశుద్ధముగా ఎందుకు ఉండాలని ఆజ్ఞాపించుచున్నాడు? ఎందుకంటే "నేను పరిశుద్ధుడను గనుక మీరును పరిశుద్ధులై ఉండాలి"

**♦ మనము దేవుని పోలికలో సృష్టించబడినాము**

దేవుని సృష్టి కథలో మానవుడు చివరకు దేవునిపోలికలోనికి మార్చబడతాడు, దేవుడు సృష్టించినది అంతయూ మంచిది, కాని మానవుడు మాత్రము దేవునిపోలికలో సృష్టించబడినాడు,(ఆది. 1:27) దేవుడు మనవుని మహిమ కిరీటమును దరింపజేసియున్నాడు. (కీర్త. 8:5) పౌలు బక్తుడు ఈ విధంగా వ్రాస్తున్నాడు, మానవుడు దేవుని పోలికలోనుమహిమతో ఉన్నాడు. (1కొరిం.11:7) మనము ఆయన పోలికను ప్రతిబించించువారముగా ఉన్నాము.

**♦ మానవునిలోని దేవుని పోలికను తాను పడిపోయినప్పుడు పోగొట్టుకున్నాడు**

పాపమనేది మానవునిలోని దేవునిపోలికను చెడగొట్టింది. ఆదికాండము 1 అద్యాయములో దేవునిపోలికలో మానవున్ని చేసినాడు, ఆదికాండము 6వ అద్యాయంలో శారీరకంగా మానవులందరూ భూమిమీద తమ మార్గములు చెడగొట్టుకున్నారు. మానవుడు దేవునినుండి దూరముగా వెళ్ళిపోయినాడు, నరుని హృదయములోని తలంపులన్నియూ బాల్యమునుండి కేవలం చెడ్డవి. (ఆది 6:12), మానవుని సృష్టిలో దేవుని మహిమను అవమానముగా మార్చినాడు. దేవునినుండి అబద్ద దేవుళ్ళ వైపునకు తిరుగుచుండుటను అలంకారభాషలో చెప్పినాడు,

మానవుడు పడిపోయినప్పుడు దేవుని మహిమను అపవిత్ర దేవుళ్ళకు మార్చినారు, దీనికి ప్రతిగా దేవుడు

...దేవుడు తుచ్చమైన అభిలాషలకు వారిని అప్పగించెను

...స్వభావికవిరుద్ధమైన ధర్మమునకు అప్పగించెను

...భ్రష్టమనస్సుకు వారిని అప్పగించెను

ఇవి అన్నియూ వారి పతనముకను ప్రతిఫలముగా వచ్చెను, పాపమును బట్టి వారి మహిమ అవమానముగా మారెను, దేవుని పోలిక చెడిపోయింది.

**♦ దేవుని పోలిక తన ప్రజలలో తిరిగి విమోచించినాడు**

దేవుడు మానవున్ని అవమానములో విడచిపెట్టలేదు, బలుల ద్వారా పాపమునకు వెలచెల్లించి మానవుని సంబంధము దేవునితో తిరిగి తీసుకువచ్చాడు, పాపమునకు వెలచెల్లించుట కన్నా దేవుని ఉద్దేశము ఎంతో గొప్పది, దేవుడు తానుపరిశుద్ధుడై యున్నలాగున తన ప్రజలు పవిత్రముగా ఉండాలని కోరుకుంటున్నాడు.

మనలను దేవునిపోలికలోకి మార్చుటయే ఆయన ఉద్దేశము, పాపము యొక్క ఫలితాన్ని చెడిపివేసి మరలా దేవుని మహిమను చూపించాలి. ఇది బైబిల్ యొక్క కేంద్ర వర్తమానాలలో ఒకటి.

♦ మనము దేవుని పోలికలో చేయబడినాము (ఆది.1,2 అద్యా॥)

♦ పాపము వలన మానవునిలోని దేవునిపోలిక పాడైపోయినది (ఆది 3)

♦ ఆది.3:15లో దేవుని వాగ్దానము పారలోకమునుండి వచ్చి తిరిగి దేవుని పోలికను తీసుకువస్తున్నది.

యోహానులో ఈ విధంగా వ్రాయబడింది, మనము ఆయనలో అంటుకట్టబడినట్లయితే ఆయన రాకడలో మనము సిగ్గుపడక ధైర్యముగా ఉంటాము, మనము రూపాతరము పొందుటను బట్టి తిరిగి మరలా పడిపోయినప్పుడు పోగొట్టుకొనిన ఆయన పోలికను పొదుకుంటాము. మన అవమానము చెడిపివేయబడినది, ఆయనను మనము ధైర్యముగా ఎదుర్కోంటాము మనము దేవుని పోలికలో ఎదుగుచున్నప్పుడు దేవుడు పరిశుద్ధుడైయున్నలాగున మనము పరిశుద్ధులై యుంటాము.

♦ **దేవునియొక్క పోలికను చూపించుటకు ఇశ్రాయేలీయులు పిలువబడినారు**

పరిశుద్ధులుగా ఉండుటకే దేవుడు ఇశ్రాయేలీయులను పిలచినాడు. ఇశ్రాయేలీయులలో ఆయన పోలికను తిరిగి తీసుకువచ్చుటయే దేవుని ఉద్దేశము, ఇతర దేశాలవారికి తన ప్రతినిధులుగా ఉండుటకు ఇశ్రాయేలీయులను ఏర్పరచుకున్నాడు, ఇతర దేశాలవారికి పరిశుద్ధ స్వభావమును చూపించుటకు దేవుడు ఇశ్రాయేలీయులను ఏర్పరచుకున్నాడు.

దేవుని రాజ్యయాజకులుగా ఉండుటకు ఇశ్రాయేలీయులను పిలిచినాడు, మీరు నాకు రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధజనముగా ఉంటారు(1పేతు. 2:9), యాజకుల పని ఏమంటే దేవుని ప్రతినిధిగా తన ప్రజలకు ఉంటాడు, ఆయన పరిచర్య దేశానికే దేవుని ప్రతినిధిగా ఉండుట, ఇతర దేశాలవారికి తన పరిశుద్ధ వ్యక్తిత్వాన్ని తెలియజేయుటకు ఇశ్రాయేలీయులను పిలచుకున్నాడు. ఈ పనిని పూర్తిచేయుటకు ఇశ్రాయేలీయులు తప్పక పరిశుద్ధులుగా ఉండాలి.

ఇశ్రాయేలీయులు ఎప్పుడైతే దేవునికి నమ్మకముగా ఉంటారో, వారు దేవుని పరిశుద్ధ స్వభావమును ప్రతిబింబిస్తుంటారు. వారు దేవుని పరిశుద్ధతను తెలిపే అద్దముగా ఉంటారు, ఎప్పుడైతే వారు విగ్రహాలవైపు తిరుగుతారో, వారు ఆ విగ్రహాల పాపపు స్వభావమును ప్రతిస్పందిస్తారు. వారు విగ్రహాల పాపపు స్వభావమునకు అద్దముగా ఉంటారు. దేవుని వలే ఉండుటకు వారు ఎప్పుడైతే ఒడిపోతారో, అప్పుడే వారు లోకములో చేయవలసిన దేవుని పనిలో ఓడిపోయినవారుగా ఉంటారు.

♦ **దేవునియొక్క పోలికను చూపించుటకు సంఘము పిలువబడినది**

నూతన నిబంధనలో సంఘము దేవుని పరిశుద్ధ జనముగా ఉండుటకు పిలువబడినది. దేవునిని ప్రతిబింబించే రాజులైన యాజకులుగా ఉండుటకు పిలువబడినది.

"అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలచినవాని గుణాతిశయములను ప్రచురము చేయునిమిత్తము ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధజనమునై యున్నారు" (1పేతు. 2:9).

దేవుని వ్యక్తిత్వమును చూపించుటకు ఏవిధంగానైతే ఇశ్రాయేలీయులను ఎన్నుకున్నాడో అదేవిధముగా చీకటిలోనుండి వెలుగులోనికి ఏవిధంగా మనలను పిలిచినాడో ఇతరులకు తెలియజేయుటకు దేవుడు సంఘమును ఎన్నుకున్నాడు. దేవునిని ఎరుగనివారికి తన స్వభావమును గూర్చి తెలియజేయుటకు సంఘమును ఏర్పరచుకున్నాడు. దీనిని చేయుటకు సంఘము దేవుని వ్యక్తిత్వమును ప్రతిబింబించాలి. సంఘము తన పనిని పూర్తిచేయుటకు పరిశుద్ధత కలిగినదై యుండాలి.

ఎప్పుడైతే సంఘము దేవునికి నమ్మకముగా ఉంటుందో అప్పుడు సంఘము దేవునిని పోలిఉంటుంది, దేవుని పరిశుద్ధ స్వభావమును ప్రతిబింబిస్తుంది, ఎప్పుడైతే సంఘము తన పేరుకొరకైన విగ్రహాలవైపునకు మరలుతుందో, అధికారము, ధనము సంఘముకూడా విగ్రహంను పోలియుంటుంది, అది తన అబద్ధ దేవుళ్ళ పాపపు స్వభావమును అనుసరిస్తుంది. ఎప్పుడైతే సంఘము దేవుని వలే ఉండుటలో ఓడిపోతుందో, లోకంలో తన పనివిషయంలో ఓడిపోయినట్లే.

♦ **ప్రతీ విశ్వాసిలో దేవుని పోలిక విమోచించబడినది**

మనము మన పరలోకపు తండ్రిని పోలియుండుటకు సృష్టించబడినాము. మనము దేవుని పోలికలో సృష్టించబడినాము, అయితే పాపములో పడిపోయినప్పుడు దేవునిపోలిక మానవునిలో పాడైపోయింది, దేవునిపోలిక ఇంకా ఉన్నది కాని పాపము చేత అది మూయబడినది.

చైనాలో ఒక వ్యక్తి శిల్పములకోసం త్రవ్వి దానిని బయటకు తీసినాడని అనుకోండి అది మొదటిగా ఎంతో మట్టితో కప్పబడి ఉంటుంది కాబటి దానిని అందమైనదిగా చూడలేము, కాబట్టి దానిని బయటపారవేసినప్పుడు అది విలువలేనిదిగా కనబడుతుంది, అయితే నిపుణునికి తెలుసు దాని వెనుక మంచి అందమైన సంపదతో కూడిన బొమ్మ దాగిఉన్నదని.

పాపములో పడిపోవుటను బట్టి దేవుని పోలిక చెడిపోయినదని అనుకోండి, ఆ దేవుని పోలిక పాపముతోకూడిన మట్టితో పూడ్చివేయబడింది. కాని దేవుడు తన పోలికను మనలో మరలా విమోచించినాడు. క్రీస్తులో మనలను ముందుగా ఎరిగినవాడు ఆయన స్వారూప్యములో ఉన్నట్లు చూచుచున్నాడు. యేసుప్రభువు తన తండ్రి వలే ఉన్నట్లు మనముకూడా

మన పరలోక తండ్రి వలే ఉన్నాము. పరిశుద్ధత అనేది దేవునిపోలిక ఆ పోలిక మానవునిలో మరలా విమోచించబడినది.

మైకెల్ఏంజెలోస్ పైటా అనే శిల్పం ఇటలీలో అతి ప్రఖ్యాతి గాంచిన శిల్పం, 1972 సం॥లో మతిస్థిమితం లేని వ్యక్తి ఒక బళ్ళెమును తీసుకొని ఆ శిల్పమును పాడుచేసినాడు, అయితే పనివారు మరలా దానిని యదాస్థితికి తీసుకురావటానికి నెలలు కష్టపడినారు, ఎందుకనగా ఆ దేశంవారికి ఆ శిల్పం అంత విలువైనది, వారు ఎంతో జాగ్రత్తగా కష్టపడి తిరిగి దానిని యదాస్థితికి తీసుకొని వచ్చినారు, ఇప్పుడు మనము ఈ శిల్పమును చూసినట్లయితే దానిని బాగుచేసినట్లు ఏమి అనుకోము, ఈ కళాకారుడు ఆ శిల్పమును వాస్తవమైన యధాస్థితికి తీసుకువచ్చినాడు.

పాపము అనేది దేవుని గొప్ప సృష్టిని చెడగొట్టింది, మానవునిలోని దేవుని పోలికను పాపము పాడుచేసింది, ఎందుకరేట దేవునికి మానవుడు ఎంతో విలువైనవాడు కాబట్టి, తాను మరలా తిరిగి తనపోలికలోకి మానవున్ని తీసుకువచ్చుటకు పూనుకున్నాడు. పడిపోయిన దినమునుండి ఇప్పటి వరకు మానవులందరిని తన పోలికలోకి తీసుకువచ్చుటకు కార్యమును జరిగిస్తున్నాడు. దేవుని అందమైన పోలికను మానవునిలోనికి తీసుకువచ్చుటయే దేవుని లక్ష్యం.

అనేకమంది దేవుని సువార్తను పరిపూర్ణముగా అర్ధంచేసుకోలేకపోతున్నారు, సువార్త యొక్క విధానము ఏమనగా:

1.నేను పాపిని, 2. దేవుడు నన్ను రక్షించినాడు, 3. ఇప్పుడు నేను పరలోకమునకు వెళతాను.

ఇది సువార్త: కాని ఇది సంపూర్ణ సువార్త కాదు, సువార్త యొక్క మంచి అనేది దేవుని ఉద్దేశములో కనుగొనగలము

1. నేను పాపిని, 2. దేవుడు నన్ను రక్షించినాడు, 3. దేవుడు ఇప్పుడు తన పోలికను నాలో విమోచించుచున్నాడు

4. పరలోకంలో నేను దేవుని వలే ఉంటాను, ఎందుకంటే నేను దేవున్ని ఉన్నపాటున చూస్తాను, తన ప్రజల విషయమై దేవుని ఉద్దేశము నెరవేరుతుంది.

దేవుడు తన వలే మార్చుటకు నిన్ను రక్షించుట అనేది ఎంతో అద్భుతం కాదా? ఇది పరిశుద్ధ జీవితం యొక్క అందమైయున్నది. పరిశుద్ధులముగా మనము దేవునిపోలికలోనికి చేయబడినాము.

దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తునుండి విడిపించినాడు ఎందుకనగా ఆయన వారిమధ్య మంచి సంబంధము కలిగి నివసించు ఉద్దేశమును కలిగియున్నాడు. కానాను వారి వలే జీవించుటకు దేవుడు ఇశ్రాయేలీయులను వదిలి పెట్టలేదు. దేవుని వలే ఉండుటకు వారిని కాపాడినాడు.

అదేవిధముగా మనము కూడా దేవునితో దగ్గర సంబంధం కలిగి తన పోలికలో నివసించుటకు మనలను రక్షించినాడ మనలను పాపమునుండి రక్షించింది ఆయన పరిశుద్ధుడై యున్నప్రకారము మనము కూడా పరిశుద్ధులమై యుండి ఆయనను ప్రతిబింబించాలిని కోరుకుంటున్నాడు.

**అభ్యాసములో పరిశుద్ధత : పరిశుద్ధత మరియు వ్యక్తిత్వము**

పరిశుద్ధులైనవారు ఒక ప్రత్యేక వ్యక్తిత్వాన్ని కలిగియుంటారు అని కొంతమంది అనుకుంటుంటారు. ఈ ప్రశ్నకు జవాబు కొరకు ఈ పాఠము యొక్క ప్రారంభములో ఇవ్వబడిన ప్రశ్నను చూద్దాము, నీకు మాదిరిగా ఉన్న ఒక వ్యక్తిలో నీవు చూచు దేవుని వ్యక్తిత్వములు ఏమిటి? నీవు వారిని మనము పొందుకొను కష్టాలలో వారు పొందుకొన్నప్పుడు వారిని ఏవిధంగా నిర్వచిస్తావు?

ఏది ఏమైనా మనము క్రొత్తనిబంధనను మనము చదివినట్లయితే, పెతెకోస్తు నాడు అన్నివిధముల వ్యక్తిత్వాలను మనము చూడవచ్చు, అన్ని రకముల వారు ఆత్మతో నింపబడినారు, ఆ పెంతెకోస్తు దినము తరువాత ఆత్మను పొందుకున్నవారు వెంటనే ఒక క్రొత్త వ్యక్తుల వలే మారిపోలేదు, దానికి బదులుగా వారి సాధారణ వ్యక్తిత్వములద్వారానే దేవుడు ఒక క్రొత్త మార్గములో వారిలో పనిచేసి తన ఉద్దేశమును నెరవేర్చుకున్నాడు.

తోమా వెంటనే వెలిగిపోలేదు, అనుమానపు మనిషి అతని మరణమగున సమయానికి అతనియొక్క వ్యక్తిత్వము మారిపోయింది, సీమోను పేతురు వెంటనే మంచివాడిలా మారిపోలేదు, పెంతెకోస్తు తరువాత కూడా పేతురు పరిపూర్ణమైన వ్యక్తిగా మారుటకు క్రీస్తును పరిపూర్ణంగా తెలిసుకొనుటకు కొంతకాలము పట్టింది.

దేవుడు మనలో ప్రతీ ఒక్కరిని ఒక ప్రత్యేకతతో సృష్టించినాడు, పవిత్రపరచుట అనేది ఈ వ్యక్తిత్వాన్ని ఏవిధంగావు

కదపలేదు, దానికి బదులుగా దేవునికి సమర్పించులాగున చేస్తుంది. మన వ్యక్తిత్వంద్వారా ఆయన పోలిక ప్రతిబింబిస్తుంది.

**♦ మన వ్యక్తిత్వముల ద్వారా దేవుని పోలిక ప్రకాశించుట సాధ్యమౌతుంది**

మన అనుదిన జీవితంలో ఇది ఎలాగు ఉంటుంది? ఏ రీతిలో ఉన్నవారు దేవునికి పూర్తిగా తమ్ముతాము సమర్పించుకొని ఏ వ్యక్తిత్వములోనే ఉంటారు. ఒక సిగ్గుపడే వ్యక్తి జనసమూహమును చూసి సిగ్గుపడుతూనే ఉంటాడు. ఏదిఏమైనా ఈ రెండు విషయాలలో పవిత్రపరచిన వ్యక్తి తనలోని కఠిన స్థితి కలిగి దేవునిని ప్రతిస్పందించని దానిని దేవునికి సమర్పించుకుంటారు. ఒక ఉదాహరణను ఇవ్వనివ్వండి.

పాస్టర్ జార్జ్ మరియు పాస్టర్ మార్క్ వారు బలమైన వ్యక్తిత్వం కలవారు, వారిద్దరికి బలమైన నమ్మకాలు ఉన్నాయి, వారిద్దరూ మంచిగా మాట్లాడువారు, వారు మంచిగా వాదించగలరు, వారిద్దరూ నాయకత్వపు స్థానములో ఉన్నారు, వారిద్దరూ బలమైన నమ్మకాలతో ఉన్నారు కాబట్టి కొన్నిసార్లు కొంతమందిని వారి మాటలద్వారా అభ్యంతరములు చెపుతుంటారు.

నాకుతెలుసు పాస్టర్. జార్జ్ తన జీవితపు చివరిగడియలలో ఉన్నాడు, అతను నాకు ఈవిధంగా చెప్పినాడు, నేను ఎన్నడూ ఎవ్వరికి క్షమాపణ చెప్పలేదు, ఇతరులు నన్ను అపార్ధము చేసుకున్నప్పటికి నాకు తెలుసు నేను సరిగానే ఉన్నానని, ఒక వేళ జార్జిగారి మనస్సు యదార్ధమైనదే కావచ్చు, తాను కాపరిగా చేసిన సంఘాలలోని ప్రజలు కొన్నిసార్లు బాధపడినారు, ఆయన తన వ్యక్తిత్వము ద్వారా దేవుని వ్యక్తిత్వాన్ని తన స్వభావము ద్వారా చూపించనివ్వలేదు.

పాస్టర్ మర్క్ కూడా మంచి నాయకుడే! ఏదిఏమైనా మార్క్ దేవుని పోలికను ప్రతిబింబించటం అంటే ఏమిటో నేర్చుకున్నాడు, తాను "నన్ను క్షమించండి" అని చెప్పుట నేర్చుకున్నాడు, నేను దానిని బలంగా చెపుతాను, ఈ న్యాయముతో కూడిన దయను కలిగిఉండుట నేర్చుకున్నాడు, పాస్టర్ మార్క్ సంఘ విశ్వాసులు అయననుగూర్చి ఒక మంచి సాక్ష్యమును అనగా మా పాస్టర్ గారు మమ్ములను యేసుప్రభువు వలే చూసినాడు అని చెప్పినారు.

పరిశుద్దత నీ వ్యక్తిత్వ విధానాన్ని కదిలించలేదు, పరిశుద్ధత నిన్ను పరిశుద్ధాత్మదేవుని స్వరమును వినుటకు సున్నితము చేయదు, ఎప్పుడైతే పరిశుద్ధాత్మదేవుడు క్షమాపణ అడుగమని చెపుతాడో అప్పుడు నీవు బలంగా ఉంటావు.

ఇతరుల కన్నులను విడిచిపెట్టే వ్యక్తిత్వం నీకు ఉన్నట్లయితే, బయటకు వెళ్ళి వెలుగును ప్రేమిచే వ్యక్తిగా పరిశుద్ధాత్మ దేవుడు చేయడు, దేవుడు చెప్పినప్పుడు నీ ప్రతీ ఆయాసమును ప్రక్కనపెట్టివేస్తావు, " ఈ పరిస్థితులలో నడిపించుట ఆపివేయాలి.

**<u>ఉదాహరణ 1 : తినుట</u>**

ఆకలి అనేది సాధారణ విషయము, "దేవుని మహిమార్ధమై" తినుట సాధ్యము, ఆకలిని చంపుటకు ఆత్మీయంగా దేనిని అబ్యాసము చేయవలసిన అవసరం లేదు,

ఏదిఏమైనా అనేకమందిలో ఈ ఆకలి అనే విషయాన్ని సాతానుడు చెడుగా చేసినాడు, ఆకలి తీర్చుకొనుటకు అవసరమైనది తీసుకొనుటకు బదులు శరీరక సంతోషము కొరకు తినుచుంటున్నారు, ఈ శరీరక సంతోషము కొరకు మితిమీరి తినుట అనేది పాపముగా మారిపోయినది.

**<u>ఉదాహరణ 2 : సున్నితత్వము</u>**

ఎవరెట్ కెట్టెల్ ఒక కఠినమైన ఉదాహరణను ఇస్తున్నాడు, బాధపడుటకు, కష్టపడుటకు ప్రతీ వ్యక్తిలో ఒక పరిమితి వరకు సాధారణ భావోద్రేకాలు ఉంటాయి, ఇది సాధారణమైనది మరియు అది పాపము కాదు, ఏదిఏమైనా ఈ సున్నితత్వమును వ్యక్తిగత విచారమునకు దారితీసినట్లయితే, అది మెల్లగా ఎదిగి వ్యక్తిగత అహంకారానికి దారి తీయబడి దేవుని పనిచేయకుండుటకు, దేవుని వ్యక్తిత్వాన్ని ఇతరులకు ప్రతిబింబించనీయ్యకుండా మన సామర్ధ్యాన్ని పరిమితిచేస్తాయి.

మరలా బావోద్రేకాలతో కూడిన సున్నితత్వము ఇతరులకు మాటలలోను క్రియలలోను మితి మీరి ప్రవర్తిస్తుంటాము, దానికి బదులు మనకు కలిగిన గాయాలలో సరియైన విధంగా స్పందిచుటకు మన భావోద్రేకాలను దేవునికి సమర్పించవలెను.

**<u>ఉదాహరణ 4 : నాలుక</u>**

ఒక వేళ ఇది ఒక కష్టతరమైన ఉదాహరణ : మనమందరమూ నాలుకను వాడవలసిందే, నా నాలుకను కట్టడి

చేయమని ప్రార్ధన చేయలేము, ఏది ఏమైనా మన నాలుకను అదుపులో ఉంచుకోవలసి ఉన్నది.

ఎల్లప్పుడు తన అభిప్రాయము సరియైనది అని అనే వ్యక్తిని గూర్చి ఉదాహరణ ఇస్తున్నాడు, కాని తన మాటలతో అనేకులను బాధపరుస్తుంటాడు, ఆత్మీయ విషయాలలో కూడా తన యొద్ద ఉన్నవారిని బాధపడు విధముగా మాట్లాడుతుంటాడు, ఆ రాత్రి తన నాలుక ఇతరులను గాయపరుస్తుందని దేవుడు ఒప్పింపజేసినాడు.

ఆ పరిచారకుడు ప్రార్ధించి మరుసటిరోజు ప్రార్ధనాకూడికకు వెళ్ళినాడు, ఆ మీటింగ్‌లో ఆ పరిచారకుడు (కాపరి) ఈ విధంగా చెప్పినాడు, నా సమస్య లిక్కర్ అయితే నేను దానిని తీసి పారవేయుదును కాని నా సమస్య నా నాలుకయైన ఉన్నది, దేవుని మహిమ కొరకు దానిని నేను కోసివేయలేను, కాని నా నాలుకను దేవునికి సమర్పించినాను, పరిశుద్ధుడైన దేవుడు ఆయన మహిమార్ధమై వాడుకుంటాడని విశ్వసిస్తున్నాను.

రెవ. కాటిల్, నాలుక యొక్క రెండు తప్పులను ఎత్తి చూపిస్తున్నాడు:

1. నేను పాపాత్ముడను నేను నా నాలుకను అదుపు చేయలేకపోతున్నాను, నేను ఎల్లప్పుడు నా నాలుకతో పాపము చేయుచూనే ఉన్నాను దేవుని శక్తి నా సమస్యకు పరిష్కారం చేయలేకపోతుంది.

2. దేవుడు నన్ను పరిశుద్ధునిగా చేస్తాడు అని ప్రార్ధిస్తున్నాను, కాబట్టి తప్పకుండా దేవుడు నా నాలుకను అదుపుచేస్తాడు, నన్ను నేను క్రమముగా ఉంచుకొనుటకు ఏమియూ చేయనక్కరలేదు, నేను దేవునిని నమ్ముతున్నాను.

సరియైన జవాబు ఏమనగా నేను నా హృదయాన్ని, నా నాలుకను దేవునికి సమర్పిస్తున్నాను, నా హృదయము పరిశుద్ధమైనదని నాకు తెలుసు అయిననూ నా నాలుకను వాడుటలో నేను శ్రద్ధకలిగి ఉండాలి, మాట్లాడబోయే ముందు నేనే కొంచెం ఆలోచించాలి. ప్రార్ధించుటకు ముందు కొంచెం ఆలోచించాలి, ఒక వేళ నేనే మాట్లాడుటకు ఎక్కువగా తొందరపడినట్లయితే నేను వెంటనే పశ్చాత్తాపపడుటకు నన్ను నేను తగ్గించుకోవాలి. పరిశుద్ధత కలిగిన వ్యక్తి ఎవరినైనా బాధపెట్టినట్లయితే వెంటనే పశ్చాత్తాపపడి తన సహోదరుని ముందు తగ్గింపుతో ఉంటాడు.

♦ **<u>నీకు ఉన్న ప్రమాదకరమైన విషయం ఏమిటి? సాధారణ ఆకలి నిన్ను పాపపు స్వభావములోనికి నడిపిస్తుందేమో ఆలోచించు, ఈ ఆకలి నిన్ను ఏ సందర్భంలోనైనా సమస్యలోనికి తీసుకువెళ్ళే ఉదాహరణను ఇవ్వుము, ఆతరువాత దేవుడు ఎలా ఆ ఆకలి సమస్యనుండి విడిపించాడో వివరించండి :</u>**

♦ **<u>పరిశుద్ధత కలిగిన వ్యక్తి యొక్క వ్యక్తిత్వమును దేవుడు ఏవిధంగా మలుస్తాడు?</u>**

మన జీవితంలో దేవునిని ప్రతిబింబించుటకు వెదకినప్పుడు మనము ఏవిధంగా ఉండాలని దేవుడు కోరుకుంటాడో దేవుడు ఆవిధానంలోకి మనలను మలచుతాడు, కళాకారులు ఏవిధంగానైతే జాగ్రత్తగా ఒక మంచి ఆకారము వచ్చువరకు దానిని చెక్కుతారో అలాగే దేవుడు మనలను తన పోలికను ఇతరులకు ప్రతిబింబిచునట్లు మలచుతాడు.

ఏఏ విధానాలలో దేవుడు మనలను మలచుతాడు? ఈ పాఠముయొక్క ప్రారంభములో మోషే ఏవిధంగా దేవుని ప్రతిబింభాన్ని కలిగియున్నాడో మనము చూసాము, మోషే జీవితాన్ని చూస్తూ దేవుడు మనలను ఏవిధంగా తన పోలికలోకి చెక్కుతాడో చూద్దాము.

ప్రారంభములో మోషే దేవుని పోలికను ప్రతిబింబించలేదు, ఆయన కోపము వలన ఒక వ్యక్తిని చంపినాడు, మరియు దేవుని రాజ్యానికి ఏమి ఉపయోగము లేనివానిగా ఉండిపోయినాడు, ఏదిఏమైనా దేవుడు మోషేను ఈ భూమిపై ఉన్నవారందరిలో సాత్వీకునిగా దేవుడు చేసినాడు, మోషే తొందరగా నిరుత్సాహపడుతుండేవాడు, కాని 40 సం॥రాలు అరణ్యములో తన ప్రజలను నడుపువానిగా చేసినాడు, మోషే వ్యక్తిత్వాన్ని దేవుడు ఏవిధంగా మార్చినాడు?

♦ **<u>తన పిల్లలను రూపాతరంచెందించుటకు దేవుడు తన మాటను ఉపయోగిస్తాడు :</u>**

దేవుడు వాడే అతిప్రాముఖ్యమైన సాధనం ఆయన "మాట", మనము ఆయన మాటలను మన హృదయములో నింపుకున్నప్పుడు ఆయన మనలను నడిపిస్తాడు, దేవుని చేతిలోనుండి మోషే నేరుగా ధర్మశాస్త్రాన్ని పొందుకున్నాడు. అది తన వ్యక్తిత్వమును, ఆలోచనలను మార్చివేసింది.

పరిశుద్ధులందరూ పరిశుద్ధమైన దేవుని వాక్యము గలవారు, దేవుని వాక్యములో వారు దేవుని వ్యక్తిత్వముచూడగలరు,

ఆ వాక్యముద్వారా దేవుని పోలికను ప్రతిబింబించుటను నేర్చుకుంటారు, చరిత్రలో ఉన్న గొప్ప దైవజనులందరూ వాక్యానికి విధ్యార్థులే!!

**♦ తన పిల్లలను రూపాతరంచెందించుటకు కష్టతరమైన పరిస్థితులను ఉపయోగించుకుంటాడు :**

మోషే హంతకుడుగా ఐగుప్తునుండి వచ్చాడు కాబట్టి, ఆరణ్యములో 40సం॥లు గడుపవలసి వచ్చింది, ఆ సమయంలో ఒకవేళ అతను అనుకొని ఉండవచ్చు నేనే నా సమయాన్ని వ్యర్ధంచేస్తున్నానని. ఈ గొర్రెలను కాయుట తప్ప ఇంకా నేను ఏమిచేయలేను అని అనుకొని ఉండవచ్చు, కాని దేవుడు ఆ 40 సం॥లు మంచినాయకునిగా మార్చుతున్నాడు.

పేతురు జీవితంలో ఒక ప్రోత్సాహకరమైన విషయం ఏమంటే యేసుప్రభువు తన శ్రమలను గూర్చి చెపుతున్నప్పుడు పేతురు దానిని తిరస్కరిస్తాడు అప్పుడు యేసుప్రభువు సాతానా నా వెనుకకు పొమ్ము, దేవుని కార్యమునకు నీవు ఆటంకముగా ఉన్నావు అనిచెప్పి పేతురు సాతాను మిమ్ములను జల్లెడ పట్టి జల్లించుటకు ఇష్టపడుతున్నాడు అయితే నేను మీ నమ్మిక తప్పి పోకుండునట్లు ఆ దేవునిని వేడుకున్నాను అని చెప్పాడు. ఆతరువాత పేతురు ఒటమిలోనుండి మంచిని తీసుకవస్తానని యేసుప్రభువు వాగ్దానము చేసినాడు, అయితే నీవు తిరిగి వచ్చిన తరువాత నీ సహోదరులను బలపరచుము, పేతురు యొక్క ఒటమిలోనుండి మంచిగా స్పందించుట్లు దేవుడు వాడుకున్నాడు.

దేవుని పరిశుద్ధులు కష్టపరిస్దితులలో దేవుని సహాయము కొరకు చూస్తారు, వారు రోమా 8:28 ని నమ్ముతారు ఎందుకంటే వారు రోమా 8:29 కొరకు వెతుకుతుంటారు "దేవునిని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలుకలుగుటకై సమస్తము జరుగుచున్నవని ఎరుగుదుము, ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జేష్టుడగు నిమిత్తము ఎవరిని ముందుగా ఎరిగెనో వారు తన కుమారుని సారూప్యముగలవారగుటకు వారిని ముందుగా నిర్ణయించెను".

పరిశుద్ధులకు జరుగునదంతయూ మంచిదికాదు, కాని ఏవేవి జరుగుచున్నవో అవి అన్నియూ దేవుని ఉద్ధేశమును నెరవేర్చుటకే జరుగుచున్నవి, అది తన కుమారుని సారూప్యమును కలుగజేస్తుంది.

**♦ తన పిల్లలను రూపాతరంచెందించుటకు ప్రజలను ఉపయోగించుకుంటాడు :**

ఈ మూడింటిలో ఇది కష్టతరమైనదని భావిస్తున్నాను, దేవుడు తరచుగా ప్రజలను మరియు కఠినమైన ప్రజలను తన పోలికలోనికి మార్చుకొనుటకు వాడుకుంటాడు. మోషే ఎప్పుడైతే తన నాయకత్వపు విషయములో అలసిపోతాడో వెంటనే మరలా తన నాయకత్వములో ఎక్కువ ఫలభరితంగా ఉండుటకు దేవుడు తన మామ అయిన యిత్రోను సలహా ఇచ్చుటలో వాడుకుంటాడు.

మనము మరలా సీమోను పేతురు దగ్గరకు వెళదాము, యోహానుతో సంభాషణ ద్వారా మరియు పౌలుతో సంభాషణ ద్వారా పేతురు ఇంకా ఇంకా దేవుని పోలికలోనికి మారినాడు, అన్యుల యొద్దనుండి తినకూడదు అనే విషయంములో పౌలు వ్యతిరేకించినప్పుడు దేవుని ఆత్మచేత నడిపించబడినాడు, అనుభవము గల అపోస్తులుగా పేతురుకు ఇది కొంచెం ఇబ్బందిగా ఉండవచ్చు, ఎందుకనగా పౌలు భక్తుడు ఇంకా క్రైస్తవులను చంపుతూ ఉండగా పేతురు భక్తుడు క్రీస్తును వెంబడిస్తున్నాడు. కాని పేతురు తనను దేవుని యొద్దకు మరింత దగ్గరకు వచ్చునట్లు , దేవుడు తనను ఏవిధంగా చూడాలనుకుంటున్నాడో అలా రూపాంతరం పొదునట్లు పౌలును వాడుకొనుటకు పేతురు దేవునికి అనుమతినిచ్చినాడు.

పరిశుద్దులైన వారు తాము దేవునిపోలికలోకి వచ్చునట్లు ఇతరులను దేవుడు వాడుకొనుటకు అనుమతిస్తారు, సామెతలలో ఈవిధంగా చెప్పబడియున్నది, ఇనుముచే ఇనుము పదును చేయబడుతుంది, మనుషుని ద్వారా ఒక వ్యక్తి రూపములోనికి తీసుకు వస్తాడు, గొడ్డలి పదును చేయాలంటే మరియొక గొడ్డలిపైన రుద్దాలి, అదేవిధముగా ప్రజలు ఒకరి నొకరు కలుగజేసుకున్నప్పుడు వారి నైపుణ్యత పెరుగుతుంది.

పరిశుద్ధ జీవితం అనేది అనేక ప్రకియలగుండా వెళ్ళునది, అది మన దైనందిన జీవితంలో దేవునిపోలికలోకి మారుట అనేది అనుదినము జరిగే రూపాంతరపు ప్రక్రియ, మనము మన జీవితాన్ని ఆయనకు సమర్పించుకున్నప్పుడు ఆయన దినదినము మనలను తన పోలికలోనికి మారుస్తుంటారు, ఇది అబ్యాసముతో కూడిన పరిశుద్దత.

## ఆతను ఆ రహస్యమును కనుగొన్నాడు
## ఫ్రాంక్ క్రోస్‌లే

పరిశుద్ధ హృదయము అనేది కాపరులకు గాని పరిచారకులకు గాని భద్రపరచినదికాదు, దేవుడు ప్రతీ విశ్వాసిని తన పోలికలోనికి మార్చాలనుకుంటున్నాడు. ఫ్రాంక్ క్రోస్‌లే తన సాధారణ జీవితం ద్వారా దేవునిపోలికను చూపించినాడు

ఫ్రాంక్ క్రోస్‌లే ఒక ప్రసంగీకుడు కాదు, తాను క్రోస్‌లే ఇంజన్స్‌కు అధికారి, తాను శోధనలనుండి చాటున నివసించలేదు, తాను గొప్ప వ్యాపార పట్టణములో నివసించినాడు,

ఫ్రాంక్ క్రోస్‌లే అనే వ్యక్తి 19 వ శతాబ్దంలో ఇంగ్లాండ్ దేశంలోని ఒక ధనవంతుడైన వ్యాపారవేత్త, తాను రక్షణ పొందుకున్న కొద్దికాలముకే రక్షణసైన్యం వారి ద్వాదా ఆయనకు పరిశుద్ధాత్మ దేవునియొక్క రూపాంతర క్రియనుగూర్చి విన్నాడు, వెంటనే తన భార్యతో - ఆ బాలిక దేవున్ని ఎలా తెలుసుకుందో ఆవిధంగానే నేను కూడా తెలుసుకోవాలి అని చెప్పినాడు, ఆ తరువాత రాత్రినుండే తాను దేవున్ని పూర్ణహృదయముతో వెదుకుట ప్రారంబించినాడు.

తన విశ్వాసమును బట్టి దేవుడు తనకు పరిశుద్ధ హృదయమును అనుగ్రహిచిన తరువాత, తాను కూడా ఒక ప్రసంగీకుడు కావాలని వెంటనే రక్షణసైన్యం వారైన జనరల్ విలియంను కలుసుకున్నాడు, కాని ఆ వ్యక్తి జ్ఞానయుక్తంగా జవాబిచ్చినాడు, నీవు వ్యాపారమే చేయమని చెప్పినాడు ఎందుకనగా ఆ వ్యాపారము ద్వారానే ఎక్కువ ఫలభరితముగా సేవచేయవచ్చు అని చెప్పినాడు,

మిస్టర్ క్రోస్‌లే ఈవిధంగా అడిగినాడు - నా అనుదిన జీవితంలో నేను ఏవిధంగా దేవుని పోలికను ఎక్కువగా చూపించగలను? యేసుప్రభువు నా ఉద్యోగస్తులతో ఏవిదంగా వ్యవహరిస్తాడు? తాను తన ఫ్యాక్టరీని ఆ పట్టణములోనే పేద ప్రాంతానికి పేదలకు, అవసరములో ఉన్నవారికి సహాయము చేయుటకు మార్చినాడు, తాను తన ఉద్యోగస్తులందరిని క్రైస్తవ సహోదరుల వలే వ్యవహరించినాడు,

ఫ్రాంక్ క్రోస్‌లే క్రీస్తు వ్యక్తిత్వాన్ని ప్రదర్శించినాడు, ఇతరులతో వ్యవహరించు విషయములో దినదినము క్రోస్‌లే క్రీస్తును ప్రతిబింభిస్తూ వచ్చాడు, తన ప్రతీ కష్టతరమైన పరిస్థితులలో కూడా క్రీస్తును పోలి వ్యవహరిస్తూ ఇతరులనుండి క్రీస్తును కలిగిఉన్నాడన్న సాక్ష్యమును పొందుకున్నాడు.

నేను ఎంత డబ్బును సంపాదించాలి అనేది క్రోస్‌లేకి అంత పెద్ద ప్రశ్నకాదు, తన ప్రాముఖ్యమైన ప్రశ్న ఏమనగా నేను నా పరలోకపు తండ్రిని ప్రతిబింభిస్తున్నానా? ఈ విధంగా క్రోస్‌లే తన చుట్టూ ఉన్నవారికి త్రన ద్వారా క్రీస్తును

చూపించినాడు ఇదే పరిశుద్ధత!!

**హృదయములోనుండి నా దేవునికి స్తోత్రము - చార్లెస్ వెస్లీ**

హృదయములోనుండి నా దేవునికి స్తోత్రము
పాపమునుండి నా హృదయము విడిపించబడింది
నీ రక్తము అనుభవించు ఒక హృదయము
కాబట్టి ఉచితముగా నా కొరకు చిందించెను
విశ్రాంతి పొందిన హృదయం,సమర్పణ,వినయం
నా గొప్ప విమోచనా సింహాసనము,
ఎక్కడైతే క్రీస్తుమాత్రమే వినునట్లు మాట్లాడతాడు
ఎక్కడైతే క్రీస్తు మాత్రమే ఏలుతోడో

వినయము, ప్రేమతో నిండిన హృదయము
నమ్ముట, సత్యము, పవిత్రత
జీవము గాని మరణము గాని ఒక భాగము
క్రీస్తునుండి ఎవరైతే నాలో జీవించుచున్నాడో
ప్రతీ ఆలోచన నూతన పరచబడిన హృదయం
పరిపూర్ణమైన దైవీక ప్రేమ
పరిపూర్ణం, సత్యము,మరియు పవిత్రత, మంచిది
అనుకరణ, ప్రభువు, మృదువుగా

**పాఠము 3 ఒక్క పేజీలో...**

→ పరిశుద్ధత అనగా క్రీస్తు పోలికను ప్రతిబింభించుట

→ మానవుని పతనము ద్వారా అతనిలోని దేవుని పోలిక చెడిపోయింది

→ మానవునిలో దేవుని పోలికను తిరిగి తీసుకువచ్చుట అనేది పరిశుద్ధగ్రంధములో ఒక కేంద్ర అంశమై యున్నది.

→ దేవుని క్రేంద్రమైన ఉద్దేశము మనలో ఆయన పోలికను తీసుకువచ్చుట

→ ఎప్పుడైతే ఇశ్రాయేలీయులు దేవునికి నమ్మకస్తులుగా ఉన్నారో ఆయన తన పోలికను వారికి చూపించినాడు

→ మనలోని దేవుని పోలిక పాపము వలన చెడిపోయింది, ఏదిఏమైనా విశ్వాసిలో దేవుని పని ఇంకా ఎక్కువ చేస్తూనే ఉన్నాడు

→ సువార్త యొక్క మంచి వార్త ఏమనగా

♦ నేను ఇంతకు ముందు పాపిని

♦ దేవుడు నన్ను రక్షించినాడు

♦ దేవుడు తన పోలికను నాలో విమోచిస్తున్నాడు

♦ పరలోకములో నేను ఆయనవలే ఉంటాను, కారణం నేను ఆయనను ముఖాముఖీగా చూస్తాను

→ దేవుడు తన పిల్లలను తన వలే చెక్కే పనిలో ఉన్నాడు, ఆయన వ్యక్తిత్వాన్ని మనలో ఆయన చూపించాలని అనుకున్నాడు. దేవుడు తన మాటను, మన జీవితములోని వివిధ పరిస్థితులను, మరియు ఇతరులను ఉపయోగించుకొని మనలను తన పోలికలోకి మలచుచున్నాడు.

**<u>పాఠము యొక్క ఎసైన్మెట్</u>**

1. 2 లేక 3 పేజీల వ్యాసమును ఈ అంశము పై వ్రాయుము : "నాలో దేవుని పోలిక" ఈ నాలుగు ప్రశ్నలకు జవాబిస్తూ...

♦ నా కుటుంబసభ్యులు నాలో క్రీస్తు పోలికను చూస్తున్నారా?

♦ నా కుటుంబసభ్యులు నాలో క్రీస్తు పోలిక లేనిది ఏమిచూస్తున్నారు?

♦ నా జీవితంలో దేవుని పోలికను ప్రతిబింబించుటకు నేనే ఏవి మూడు అబ్యాసాలుచేయాలి?

♦ ఇప్పుడు నాజీవితంలో దేవుని పోలికను తీసుకు వచ్చుటకు దేవుడు ఏమి పరిస్థితులు లేక ప్రజలను వాడుకుంటున్నాడు?

→ తరువాత తరగతి 2కొరింధీ. 3:17,18 వచన భాగములను ఉటంకిస్తూ ప్రారంబించాలి.

# పాఠము - 4

## పరిశుద్ధత అనగా ప్రత్యేకముగా ఉండుట

**<u>పాఠము యొక్క లక్ష్యము :</u>**

ఈ పాఠము యొక్క చివరిలో విద్యార్థి ఈ క్రింది విధముగా ఉండాలి:

1) ప్రతీ క్రైస్తవుడు పాపమునుండి ప్రత్యేకించబడుటను గ్రహించాలి.

2) దేవుని కొరకు ప్రత్యేకముగా ఉండుటను అవకాశమును బట్టి పొగడాలి.

3) లేఖనపరముగా ప్రత్యేకముగా ఉండుటలో అభ్యాసాత్మకమైన పద్దతులను పెంపొందించుకొనవలెను.

4) 2కొరిం. 6:16-18 వాక్యభాగమును కంఠస్తము చేయుము.

**<u>మోషే : పరిశుద్ధ స్థలములో నిలబడిన వ్యక్తి</u>**

మోషే అరణ్యములో గొర్రెలను మేపుతున్నప్పుడు, ఒక మండుచున్న పొదను చూసినాడు, కాని ఆ పొద కాలిపోవటం లేదు, ఎప్పుడైతే ఆ విచిత్ర ప్రదేశానికి మోషే వెళ్ళినాడో అక్కడు ఆయన" మోషే మోషే" అను ఒక్స్వరమును విన్నాడు. మోషే - చిత్తము ప్రభువా, అని అన్నప్పుడు దేవుడు మోషే - నీవు నిలుచున్న స్థలము పరిశుద్ధ స్థలము నీ చెప్పులను విప్పుమని హెచ్చరించినాడు.

పూర్వకాలంలో పాదరక్షలు విడచుట అనేది గౌరవానికి సూచనగా ఉండేది, ఫరో ముందు ఏ ఒక్కరూ పాదరక్ష లు వేసుకొని తన ముందుకు వెళ్ళేవారు కాదు, ఫరోకన్నా గొప్పవాడైన దేవుడు ఆ దేవుని ముందుకు మోషేళ్ళినాడు కాబట్టి తాను నిలుచున్న స్థలము పరిశుద్ధ స్థలము తప్పక పాదరక్షలు తీసివేయవలసిందే!!

మోషే నిలబడి స్థలము యొక్క ప్రత్యేకత ఏమిటి? ఏ విషయము ఆస్థలమును పరిశుద్ధముగా చేసింది? ఇది పరిశు ద్ధ స్థలమని ఏదైనా ప్రహరీ కట్టినారా? లేక ఏదైనా గుర్తుపెట్టినారా? లేదు, ఇంతకు ముందు మతపరమైన సంఘటనలు ఏమైనా జరిగినాయా? లేదు.

ఆ స్థలము పరిశుద్ధమైనది ఎందుకంటే దేవుడు ఆ అరణ్యములో ఆ భూభాగాన్ని ప్రత్యేకపరచుని పరిశుద్ధమైనదిగా చెప్పినాడు. ఆ భూభాగాన్ని పవిత్రపరచినాడు, ఇది పరిశుద్ధతకు ఉన్న ప్రాముఖ్యతను సూచిస్తుంది, ఆ భూభాగాన్ని దేవుడు ప్రత్యేకపరచినాడు కాబట్టి అది పరిశుద్ధమైనదిగా ఉంది.

కొన్ని సంవత్సరాల తరువాత, దేవుడు మరలా మోషేను సినాయి పర్వతము మీదకు పిలచినాడు, ఆ స్థలాన్ని దేవుడు ప్రత్యేకపరచుకున్నాడు, మోషే దానిని ఎక్కిపోతూ ఇశ్రాయేలు ప్రజలతో ఈ విధంగా చెప్పినాడు,- ఎవ్వరూ ఈ కొండ ఎక్కి పైకిరాకూడదు, కనీసం ఈ కొండను తాకకూడదు, ఎందుకనగా ఈ కొండ పవిత్రమైనది, ఆ కొండ అంతయూ దేవుని సన్నిధితో నిండియున్నది, దేవుని శక్తి కమ్ముకుంది కాబట్టి ఎవ్వరూ దీనిని ముట్టవద్దు, సమీపించవద్దు అని చెప్పినాడు, దీనిని మీరు ముట్టుకున్నట్లయితే మీరు చనిపోతారు, ఈ కొండ దేవుని సొత్తు అయి ఉన్నది, ఈ సన్నిదిలో మోషే నిలబడినాడు.

**<u>పరిశుద్ధత అనేది ప్రత్యేకించబడుట :</u>**

పరిశుద్ధత అనేది దేవుని స్వభావమై యున్నది. "పరిశుద్ధత"అనే ఈ మాట లేఖనాలలో "దేవునికి" సంబందించినదా లేక "దేవుని సొంతమైనది" వాడబడింది. మోషే మండుచున్న పొద సంఘటనలో ఆ భూమి దేవునికి సొంతమైనది కాబట్టి పరిశుద్ధముగా ఉన్నది. <u>" పరిశుద్ధముగా ఉండుట అనగా దేవునికి ప్రత్యేకముగా ఉండుట".</u>ఈ పరిశుద్ధతను గురించి పాతనిబంధన సాధారణ విషయాలనుండి వేరు పరచబడినదిగా అనేకమైన ఉదాహరణలు చూడగలము.

**→ పరిశుద్ధ దినము:**

బైబిల్‌లో మొట్టమొదటి సారిగా పరిశుద్ధత అనే పదమును ఉపయోగించింది వ్యక్తిని ఉద్దేశించికాదు, ఒక దినమును

ఉద్దేశించి చెప్పబడింది. దేవుడు తన ఆరు రోజు సృష్టిని జరిగించిన తరువాత ఏడవ దినమును వేరు పరచి పరిశుద్ధపరచినాడు.

"కాబట్టి దేవుడు ఏడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరచినాడు, ఎందుకనగా దేవుడు తాను చేసిన ఆరు రోజుల సృష్టి అంతటినుండి విశ్రాంతి తీసుకున్నాడు.

ఏడవరోజు ప్రత్యేకించబడిన రోజు అది పరిశుద్ధమైనది, ఇక అది సాధారణ దినముగా ఉండదు, ఇతర దినములనుండి ప్రత్యేకించబడిన దినముగా చేయబడినది అని యెషయి చెపుతున్నాడు, కాబట్టి ఆదినము మన సంతోషాలకొరకు ఏమీ చేయకూడదు ఆ దినమును దేవునిని ఆరాదించుట కొరకు ప్రత్యేకించబడినది.

ఇశ్రాయేలీయుల విశ్వసనీయత తన దేవునికి చూపించబడినది. సబ్బాతును ప్రత్యేకించినట్లు ఇశ్రాయేలీయులను కూడా దేవుడు ప్రత్యేకపరిచినాడు.

"మరియు యెహోవా మోషేతో ఇట్లనెను, నీవు ఇశ్రాయేలీయులతో నిజముగా మీరు నేను నియమించిన విశ్రాంతి దినములను ఆచరించపవలెను, మిమ్మును పరిశుద్ధపరచు యెహోవాను నేనే అని తెలుసుకొనునట్లు అది మీ తరతరములకు నాకును, మీకును గురుతగును" (నిర్గ 31:12,13).

పరిశుద్ధత అనగా దేవునిచేత దేవుని కొరకు ప్రత్యేకించబడినది, దేవుడు సబ్బాతు దినమును, ప్రజతను పవిత్రపరచినాడు.

**పరిశుద్ధమైన వస్తువులు :**

ఇతర స్థలములనుండి వేరుచేయబడిన భూమిని పరిశుద్ధ స్థలము అని అంటారు, మరియు సబ్బాతు దినమును ఇతర దినములనుండి ప్రత్యేకించబడినది, అది దేవునికి సొంతమైనది, దేవుని కొరకు ప్రత్యేకించబడిన ప్రతీ ఒక్కటి పరిశుద్ధమైనది.

యాజకులు ధరించుకొను వస్త్రములు పరిశుద్ధమైనవి, వారు దేవుని చేత నియమాలు పొందినవారుగా ఉన్నారు, వారు దేవునికి సొంతైనవారు, ప్రత్యక్షగుడారము యొద్దకు ప్రజలు తెచ్చు అర్పణలు పరిశుద్ధమైనవి. అవి దేవునికి ప్రత్యేకించబడినవి, యాజకులు దేవునిని ఆరాదించుటకు నూనెను ఉపయోగిస్తారు, నీ తరమంతయూ అభిషేకించబడిన నూనె అని దేవుడు ఆజ్ఞ ఇచ్చినాడు. ఎవరూ ఈ నూనెను వాడకూడదు ఇది దేవుని కొరకు ప్రత్యేకించబడిన నూనె. ప్రత్యక్షగుడారమునకు తెచ్చుటకు ఇశ్రాయేలీయులలో ప్రతీ ఒక్కరు రుసుము చెల్లించవలసియున్నది, దానిని గుడారపు షెకెలు అని అంటారు, ఈ ధనమును సాధారణ ఖర్చులకు వాడతారు. చాలా మంది వేదాంత పండితులు ఈ నాణెములు ఇతర నాణెములకన్నా ప్రత్యేకమైనవిగా తెలుపుచున్నారు. అది పరిశుద్ధమైనది, దేవునికి సొతైనది.

ప్రత్యక్షగుడారములోని ఉపకరణములన్నియూ పరిశుద్ధమైనవి, వేరే ఇతర వస్తువులనుండి ఈ ఉపకరణాలను ప్రత్యేకించమని మోషేతో దేవుడు ఆజ్ఞాపించినాడు. అవి అతిపరిశుద్ధమైనవిగా ఉండునట్లు నీవు వాటిని ప్రతిష్టించుము, వాటిని ముట్టుకొనువారు పరిశుద్ధమగుదురు.

ప్రతీఒక్క వస్తువు పరిశుద్ధమైనదిగా గాని లేక సాధారణమైనదిగా గాని ఉంటుంది. సాధారణమైనది అనగా పాపపూరితమైనది అని కాదు, దేవుని పనికొరకు ఉపయోగించుటకు ప్రత్యేకించబడినది కాదు, ఏ వస్తువు విషయములోనైనా ఇశ్రాయేలీయులు మూడు విధములుగా చూస్తారు .

1) అపవిత్రత - దానిని ఎవరూ ఉపయోగించరు, దేవుని ప్రజలకు కొన్ని పరిదులు ఉంటాయి.

2) పవిత్రత - ఇది సాధారణమైనది, సాధారణంగా వాడుకొనుట.

3) పరిశుద్ధత - ఇది దేవుని పనికొరకు వాడబడుతుంది.ఇది దేవుని సేవార్ధమై మాత్రమే ఉంటుంది.

ఇశ్రాయేలీయులు కానానులో ప్రవేశించుటకు ముందు, చెట్లు నాటుమని దేవుడు వారికి సలహాలు ఇచ్చినాడు.

- మొదటి మూడు సం॥రాలు, ఫలములు మీకు నిషేదించబడతాయి, దానిని మీరు తినకూడదు, అవి అపవిత్రముగా ఉంటాయి

• నాలుగవ సంవత్సరములో ఆ ఫలములు పరిశుద్ధముగా ఉంటాయి, దేవునికి కానుకగా నాలుగవ సం॥రపు ఫలములు పరిశుద్ధమైనవిగా ఉండి, దేవునికి ఉపయోగపడతాయి.

• ఐదవ సం॥రపు ప్రారంభములో నీవు ఈ ఫలములను తినవచ్చు, ఇప్పుడు ఈ ఫలము పరిశుద్ధమైదై సాధారణంగా వాడుకొనుటకు ఇది అనుకూలంగా ఉంటుంది.

♦ పరిశుద్ధ స్థలములు

ప్రత్యక్షగుడారము పరిశుద్ధమైనది ఎందుకనగా ఇది దేవుని కొరకు ఏర్పాటు చేయబడినది. ప్రత్యక్షగుడారములోని ప్రతీ ఒక్కటి దేవునికొరకు ప్రత్యేకించబడినదే! ప్రధానయాజకుడు దేవునిని కలుసుకొను స్థలము అతి పరిశుద్ధ స్థలము. ఆ తరువాత యెరూషలేములోని దేవాలయము దేవుని పనికొరకు ప్రత్యేకించబడినది కాబట్టి అది పరిశుద్ధమైనది. దేవాలయము దేవునికి సొంతమైనది కాబట్టే అది పరిశుద్ధమైనది. ఇశ్రాయేలీయుల పాపమును బట్టి, దేవుని మహిమ ఆలయమును విడచి పోయినట్లు యెహెజ్కేలు తన దర్శనములో చూసినాడు, దేవుని మహిమ వెళ్ళిపోయినతరువాత దేవాలయము పరిశుద్ధమైనది కాదు, క్రీస్తుపూర్వము 63 సం॥లో రోమా జనరల్ పోంపే అతిపరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించి అది ఖాళీగా ఉండుట చూసినాడు, ఎందుకంటే దేవుడు అక్కడు నివసించుటలేదు, ఆ దేవాలయము పరిశుద్ధమైనదిగా ఇక లేదు.

♦ పరిశుద్ధ గోత్రములు

లేవీ గోత్రము దేవునికొరకు ప్రత్యేకించబడినది. ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచిపెట్టిన రాత్రి, ఐగుప్తీయుల ప్రధమ సంతానము చనిపోయెను, గొర్రెపిల్ల రక్తమును తమ గడపకమ్మెలపై చల్లుకొనుటద్వారా ఇశ్రాయేలీయులు ప్రధమ కుమారులందరూ క్షేమముగా ఉన్నారు.

ఇశ్రాయేలీయులు తమ విడుదలను గూర్చి రెండు విధములుగా అర్థం చేసుకుంటారు. మొదటిగా ప్రతీ యూదుల కుటుంబములు ప్రతీ సంవత్సరము పస్కా ను భుజిస్తారు, ఈ భోజనము ఐగుప్తులోనుండి విడిపింపబడుటను జ్ఞాపకము చేసుకొని పండుగ జరుపుకుంటారు.

రెండవదిగా ఇశ్రాయేలీయులు ఈ విడుదలను ఒక నాటకరూపంలో పండుగను జరుపుకుంటారు, వారి ప్రదమ కుమారులను విడిపించినందుకు, దేవుడు ఈ విధంగా ఆజ్ఞాపిస్తున్నాడు,

"ఇశ్రాయేలీయులలో మనుష్యుల యొక్కయు పశువుల యొక్కయు ప్రధమ సంతతి అనగా ప్రతీ తొలి చూలు పిల్లను నాకు ప్రతింష్టించుము; అది నాది అని చెప్పెను.

"ప్రతింష్టించుట'' అనే మాట, హెబ్రీ భాషలోనిది ఇది పవిత్రతగా తర్జుమా చేయబడింది, దీనికి అర్థ ప్రత్యేకించబడినది. ప్రతీ కుటుంబములోని తొలి సంతానము దేవునికి సొంతమైనది, ఇశ్రాయేలంతటిలో లేవీలను తొలి సంతానమునకు ప్రతిగా నా కొరకు ఏర్పాటుచేసుకున్నాను. ఈ గోత్రము ఇశ్రాయేలు దేశములో దేవునికి సేవ చేస్తుంది.

"ఇశ్రాయేలీయులలో నుండి లేవీలను నా వశము చేసికొని యున్నాను, ప్రతీ తొలి చూలియు నాది గనుక లేవీలు నావారై యుందురు, ఐగుప్తులో నేను ప్రతి తొలి చూలును సంహరించిన నాడు, మనుష్యుల తొలిచూలులనేమి, పశువుల తొలి చూలులనేమి, ఇశ్రాయేలీయులలో అన్నిటిని నా కొరకు ప్రతిష్టించుకొంటిని, వారు నావారైయుందురు, నేనే యెహోవాను.'' (సంఖ్యా 3:12,13).

నిర్గమకాండము 29 లో యాజకులను ప్రతిష్టించు విధానమును వివరించినాడు, ఈ అద్యాయములో పరిశుద్ధత అనే మాటను 9సార్లు ఉపయోగించినాడు, లేవీలలో మొదటి సంతానమును ప్రతిష్టించినాడు, ఆ గోత్రమంతయూ దేవునికి సొంతమైనదిగా ఉన్నది.

♦ ఇశ్రాయేలీయుల కొరకు ప్రత్యేకించబడుటను గూర్చిన వర్తమానము ఎదుకు ప్రాముఖ్యముగా ఉన్నది? కొరింధీయులకు, థెస్సలొనీయులకు ఎందుకు ఈ వర్తమానాన్ని గూర్చి ప్రత్యేకముగా చెప్పినాడు?

ఈ వర్తమానము ఈరోజుల్లో ఎందుకు ప్రాముఖ్యము?

ఈ ఉదాహరణలు ( పరిశుద్ధ స్థలములు, పరిశుద్ధ దినములు) పరిశుద్ధముగాను దేవునికి ప్రత్యేకముగా ఉన్నాయి. ఈ దినములలో పరిశుద్ధ జీవితమును గూర్చి అర్థంచేసుకోటానికి సహాయపడుతుంది. పరిశుద్ధుడు దేవునికే ప్రతిష్ఠితమైనవాడు, అతను దేవుని ఉద్దేశము కొరకు ఏర్పాటు చేయబడినవాడు. పరిశుద్ధముగా ఉండుట అనగా పాపమునుండి వేరై దేవునికి ప్రత్యేకించుట.

**పరిశుద్ధముగా ఉండుట అనగా పాపమునుండి వేరై ఉండుట**

దేవుడు పరిశుద్ధుడై యుండులాగున ఆయన ప్రజలు కూడా పరిశుద్ధులుగా ఉండాలి. పాపి పరిశుద్ధుడైన దేవునితో సహవాసము చేయలేడు, పరిశుద్ధులు దేవునికి ఇష్టము లేని వాటినుండి వేరుగా ఉంటారు.

♦ పరిశుద్ధ దేవుడు పాపమును ద్వేషిస్తాడు

దేవుడు జలప్రళయములో తన పరిశుద్ధతను ప్రదర్శించినాడు, దేవుడు ప్రపంచమును మంచిదిగా సృష్టించినాడు, కాని పాపము ఈ సృష్టిని పాడుచేసింది, దేవుడు మానవున్ని చూసినప్పుడు ఆయన దృష్టికి మానవుని హృదయం చెడిపోయింది కనపడినాడు.

" నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయూ ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను. (ఆది 6:5,6)."

నోవా పరిశుద్ధ జీవితము జీవించినాడు కాబట్టి తన కుటుంబముతో పాటు తాను కూడా రక్షించబడెను. నోవా నీతిమంతుడుగా ఉండెను, నోవా దేవునితో నడచెను, తాను పాపమునుండి వేరై జీవించినాడు.

<u>నాదాబును అబీహును శిక్షించుటద్వారా దేవుడు పరిశుద్ధతను ప్రదర్శించెను</u>అహరోను పెద్దకుమారులు దేవుని పని కొరకు ప్రత్యేకించబడినారు, వారు ప్రత్యక్షగుడారము యొక్క పరిశుద్ధతను పాడుచేసినారో దేవునియొద్దనుండి అగ్ని బయలుదేరి వచ్చి వారిని కాల్చివేసింది, వారు దేవుని సముఖములో చనిపోయినారు, లేవీకాండములో అబీహు మరియు నాదాబుల పాపము వ్రాయబడలేదు, కాని నాకు దగ్గరగా ఉన్నవారిని నేను పరిశుద్ధపరుస్తానని దేవుడు చెప్పినాడు, మరియు అందరిముందు నేను మహిమపరచుకుంటాను, దేవుని యాజకులు తప్పనిసరిగా ప్రత్యక్షగుడారమును పరిశుద్ధమైనదిగా చూడాలి. అబీహు నాదాబులు సాదారణంగా ప్రత్యక్షగుడారములో ప్రవర్తించినారు.

<u>మోషేను అహరోను పై తీర్పు తీర్చుటద్వారా దేవుడు తన పరిశుద్ధతను ప్రదర్శించినాడు.</u> మోషే అహరోనులు ఇశ్రాయేలు ప్రజలముందు నన్ను మహిమపరచలేదు కాబట్టి వారు వాగ్దానదేశములోనికి ప్రవేశింపలేదు. నీళ్లు రప్పించుటకు మోషేను బండతో మాట్లాడమని దేవుడు చెప్పినప్పుడు మోషే ఆ బండను కొట్టినాడు, ఇశ్రాయేలు ప్రజలముందు నన్ను మహిమపరచలేదు.

దేవుడు పరిశుద్ధుడు కాబట్టి ఆయన పాపమును నిర్లక్షము చేయడు, ధర్మశాస్త్రములో పదిసార్లు పాపము అనేది దేవునిని దూషించుటగా తెలుపబడింది. పరిశుద్ధ దేవుడు పాపమును ద్వేషించును.

దేవుడు పరిశుద్ధ దేవుడు మరియు ప్రేమగల దేవుడు.మానవుని పాపము సమస్యను సృష్టించింది, పాపితో దేవుడు ఏవిదంగా తన సంబందమను కొనసాగించగలడు? అదే సమయములో పరిశుద్ధతకు ఏవిధంగా విరోదముగా పాపికి ప్రేమను పంచగలడు?

దేవుడు ధర్మశాస్త్రమును తన ప్రజలు పరిశుద్ధముగా జీవిచుటకు ఇచ్చినాడు, ధర్మశాస్త్రమనేది మన జీవితాన్ని కష్టతరముగా చేయుటకు ఇవ్వలేదు. ఇది దేవునితో సరియైన సంబంధము కలిగిఉండుటకు ఇవ్వబడినది. ఈ ధర్మశాస్త్రము పాపమునుండి ప్రత్యేకించబడుటకు ఇవ్వబడినది. దేవుడు పాపమను అసహించుకొనునట్లు దేవుని ప్రజలు పాపమును అసహ్యించుకోవాలి.

దేవునికి ప్రత్యేకముగా ఉండాలంటే పాపమునకు వేరుగా ఉండాలి అని క్రొత్తనిబంధన నేర్పింది, యాకోబు ఈ

విధముగా అడిగినాడు, ఈ లోక స్నేహం దేవునితో వైరం అని మీరెరుగరా? కాబట్టి ఎవరైతే ఈ లోకముతో స్నేహం చేస్తారో వారు దేవునికి విరోదులుగా ఉంటారు, (యాకో 4:4), దేవునికి పాపమునకు స్నేహితునిగా ఉండలేవు, ఒకే సమయములో దేవునితోను పాపముతోను నడువలేవు, పరిశుద్ధ జీవితమునకు పాపమునుండి వేరై ఉండాలి.

దేవుని కృప పాపమును చేయవచ్చు అని చెప్పుతున్నవాళ్ళకు పౌలు భక్తుడు ఈవిధంగా వ్రాస్తున్నాడు, మనము గాని ధర్మశాస్త్రము క్రింద లేకుండా కృప క్రింద ఉన్నాము కాబట్టి పాపము చేయమా? పౌలు ఈవిధంగా సమాధానమిస్తున్నాడు కాదు, దీని అర్ధం అదికాదు, నీవు ఎవరికైనా లోబడితే వారికి నిన్ను నీవు సమర్పించుకోవా? నీవు లోబడువానికి నీవు దాసుడవు కావా? ఇక్కడ రెండిటిని మాత్రమే ఎన్నుకోవాలి....

"నిన్ను నీవు పాపమునకు అప్పగించుకుంటే, నీ అంతము మరణమే"

"నిన్ను నీవు దేవునికి అప్పగించుకుంటే నీ అంతము నీతిని కలిగిఉంటావు"

నీవు ఒకేసారి దేవునికి పాపమునకు నిన్ను నీవు అప్పగించుకోవు, క్రైస్తవులు పాపమునుండి దూరంగా ఉంచబడినారు వారు నీతికి దాసులుగా ఉన్నారు, దేవుని పిల్లలముగా మనము పాపమునకు ప్రత్యేకముగా ఉండాలి.

పౌలు భక్తుడు దీనిని కార్యాసాధనముగా చెప్పుచూ ఇష్టపూర్వకమైన పాపమును విసర్జించండి. " మీ శరీరబలహీనతలను బట్టి మనుష్యరీతిగా మాటలాడుచున్నాను, ఏమనగా అక్రమమైనవి చేయుటకు అపవిత్రతకును, అక్రమమునకును మీ అవయవములు దాసులుగా ఏలాగు అప్పగించితిరో అలాగే పరిశుద్ధత కలుగుటకై యిప్పుడు మీ అవయవములను నీతికి దాసులుగా అప్పగించుడి. (రోమా 6:19)

దేవుని కొరకు జీవిస్తూ పాపముతో సహవాసము చేయుట అసాధ్యము, దేవునికి ప్రత్యేకించబడుటకు పాపమునుండి ప్రత్యేకించబడాలి. దేవునితోను పాపముతోను సంబంధమును కొనసాగించుట చాలా కష్టము.

ఆదాము హవ్వలు పాపము చేసిన తరువాత దేవుని సన్నిధితోనుండి వేరై ఏదేనుతోటలో చెట్లచాటున దాగుకొన్నారు, పాపముతో సాంగత్యము దేవునినుండి వేరుచేసింది.

పాపములో జీవించుటకు రక్షణ అనేది స్వాతంత్ర్యము ఇవ్వదు, రక్షణ అనేది మనలను పాపమునుండి విడిపించుట వలన మనము పరిశుద్దులముగా ఉంటాము. రక్షణయొక్క గురి ఏమనగా ప్రజలందరిని పరిశుద్ధతలోనికి నడిపించుట. దేవుని యొక్క గురి ఏమనగా పాపమునుండి విడిపించి దానినుండి ఎంత సాధ్యమైతే అంత దూరంగా ఉంచి తనకు సాధ్యమైనంత దగ్గరగా సంబంధం కలిగి ఉంచుకొనుట.

తైవాన్ లో నేను ఒక కొండనుండి ప్రయాణము చేయుచున్నాను, దాని ప్రక్కగుండా ఒక నది రోడ్డును అనుకొని ఉన్నది, నేను ఆ డ్రైవర్‌ను ఆ నదికి సాధ్యమైనంత దగ్గరగా పోనివ్వమని అడుగగలనని నీవు అనుకుంటున్నావా? లేదునేను ఒక వేళ చెపితే ఆ నదికి ఎంత దూరంగా వెళితే అంత మంచిది అని చెపుతాను, అదే విధంగా పరిశుద్దుడు పాపమునకు అంత దూరంగా ఉండాలి. జీవితంలోని ప్రతీ విషయములో పరిశుద్దుడు పాపపూరితమైన జీవిత విధానమును విడచిపెట్టాడు, పరిశుద్దుడైనవాడు పాపమునకు సాధ్యమైనంత దూరంగా ఉండి సాధ్యమైనంత దగ్గరగా దేవునికి ఉంటారు.

అపోస్తులుడైన పేతురు ఈ విధంగా చెప్పినాడు, నీవు ఎన్నుకొబడినవ్యక్తివి, రాజులైన యాజకసమూహము, పరిశుద్ధజనమును , ఆయన సొతైన జనమై యున్నారు, దీనిని మనము ఏవిదంగా చేస్తాము? పరిశుద్ధ జీవితము జీవించుట ద్వారా, మనస్సుకు వ్యతిరేకమైన శరీరక క్రియలను విసర్జిస్తాము, అన్యులముందు నీ ప్రవర్తనను గౌరవప్రదముగా చూచుకొనుము, దేవుని పరిశుద్ధ ప్రజలు దేవుని సొత్తు అనే గుర్తు కలిగిఉంటారు, పరిశుద్దులు దేవుని ప్రజలై యున్నారు కాబట్టి వారు పాపమునుండి దూరముగా ఉంటారు, పరిశుద్దులు దేవునికి మాత్రమే సొత్తుగా ఉంటారు.

అనీతిమంతులు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరు అని పౌలు భక్తుడు గుర్తుచేస్తున్నాడు. వీటిలో కొన్నిటిని చెపుతున్నాడు. లైంగిక పాపముచేయువారు, విగ్రహారాదికులు, వ్యబిచారులు, స్వలింగసంపర్కులు, దొంగలు లోభులు, త్రాగుబోతులు, ...దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరు. ఇది మీకు కూడా వర్తిస్తుందని వారికి జ్ఞాపకం చేస్తున్నాడు, కొరిందీ సంఘస్తులు పాపపూరితమైన పరిస్థితులలో పెరిగినారు కాబట్టి ఆ పాప కార్యములనే వారు అనుసరించినారు.

కాని పౌలు భక్తుడు క్రైస్తవులను ఆ స్థితిలో జీవించుటను అసహించుకుంటున్నాడు, అనైతికత, విగ్రహారాధన, వ్యబిచారము, స్వలింగసంపర్కము దొంగతను, మధ్యము త్రాగుట చేయువారు అని పౌలు భక్తుడు చెప్పలేద గాని మీరు కడుగబడినవారు, పవిత్రపరచబడినవారు, దేవుని ఆత్మచేతను యేసుప్రభువుని నామములో కడుగబడినారని చెప్పినాడు.

పౌలు భక్తుడు ఆనందిస్తున్నాడు, నీవు ఏమైయున్నావో ఇక ఆలాగును లేవు,నీవు ఈ పాపములకు బానిసవు కావు, పాపమునుండి వేరై దేవునికి సొత్తైనావు, పరిశుద్ధముగా ఉండుట అనగా పాపమునుండి వేరై దేవునికొరకు ప్రత్యేకించబడుట.

**పరిశుద్ధముగా ఉండుట అనగా దేవునికి ప్రత్యేకించబడుట :**

ఉజ్జియా దేవుని దృష్టికి ఇష్టమైనది చేయు మంచి రాజుగా ఉన్నాడు, తాను దేవునిని వెదకుటకు తన్ను ప్రత్యేకించుకున్నాడు, పిలిస్తీయులకు వ్యతిరేకముగా దేవుడు అతనిని ఏర్పరచుకున్నాడు, రాజకీయంగా ఉజ్జీయా అభివృద్ధి చెందినాడు, తాను యూదా రాజ్యాన్ని చాలా విస్తరింపజేసినాడు కాని బలహీన రాజుల పాలనలో దానిని పోగొట్టుకున్నారు, తన ఔన్నత్యము ఐగుప్తు అంచులవరకు ప్రాకింది, తాను ఎంతో బలవంతుడుగా మారినాడు.

ఉజ్జియా బలవంతుడైన రాజు, కాని తన చరిత్ర విచారముగా ముగిసింది, తాను బలముగా ఉన్నప్పుడు, తాను పడిపోవుటకు ఎంతో గర్వముతో బ్రతికినాడు, తన దేవునికి అపనమ్మకస్తుడుగా ఉన్నాడు.

ఉజ్జీయ ఏవిధంగా అపనమ్మికతో ఉన్నాడు? ఉజ్జీయా మీదకు దేవుడు ఏమి తీర్పును పంపినాడు? రాజు ఆలయములోనికి వెళ్ళి అర్పించుటకు బలిపీఠము యొద్దకు వెళ్ళినాడు, తాను సాధారణమైన స్థలములాగా పరిశుద్ధ స్థలమును చూసి పాడుచేసినాడు, దీనికి ఫలితముగా దేవుడు ఉజ్జీయాకు తీర్పుతీర్చినాడు, తాను మరణిచు వరకు కుష్టువ్యాదితో బాధపడినాడు, కుష్టువానిగా తన గృహమునుండి దూరముగా బ్రతికినాడు, దేవుని గృహమునుండి కూడా త్రోసివేయబడినాడు.

ఉజ్జీయా రాజు హంతకుడు కాదు, దొంగతనము మరియు వ్యబిచారము చేయలేదు, విగ్రహారాధన చేయుట గాని, మాంత్రికులను గాని కలువలేదు, ఉజ్జీయా ప్రత్యేకించబడిన దేవుని నియమాలను పాడుచేసినాడు, తన గర్వము చేత దేవుని పరిశుద్ధ బలిపీఠమును తాకినాడు, గర్వముతో బ్రతికినాడు, తాను తన దేవుడైన దేవునికి అపనమ్మికగాబ్రదికినాడు,

ఉజ్జియా దేవునికి నమ్మకస్తుడుగా లేడు, దేవుని ప్రజలు పాపమునుండి ప్రత్యేకించబడాలి అని ధర్మశాస్త్రము బోదించింది, ఏది ఏమైనా పాపమునుండి వేరైపోవుట మాత్రమే దేవుని ఉద్దేశముకాదు, ఆయనతో సంబందం కలిగియుండుటకే మానవులను దేవుడు సృష్టించినాడు, పరిశుద్ధజీవితము అనగా దేవునికి ప్రత్యేకించబడుట.

దేవుని కోసం ప్రత్యేకించబడిని ప్రజలు వస్తువులను చరిత్రపుస్తకాలలో చూడగలము. తాను మండుచున్న పొద దగ్గర జరిగినట్లు, దేవుడు ఆ స్థలమును ప్రత్యేకపరచి పరిశుద్ధపరచినాడు, దేవుని సైనికుడు యెహొషువాకు ఈవిధంగా చెప్పినాడు, నీ చెప్పులను విప్పుము, నీవు నిలుచున్న స్థలము పరిశుద్ధ స్థలము అనెను.(యెహొ 5:15).

ఇశ్రాయేలీయులు యెరికోను ముట్టడించినప్పుడు,నాశనముచేయుటకు ప్రతిష్టించినే ప్రతీ దానిని నాశనము చేయండి అయితే, వెండి, బంగారము, మరియు ప్రతీ పాత్రలు, ఇత్తడి, ఇనుము అన్నియు దేవునికి పరిశుద్ధముగా ఉన్నాయి. వారు దేవుని నిధులలోకి వెళతారు, యెరికో ప్రాంతములో ఈ పాత్రలు పరిశుద్ధమైనవి కావు, దేవుడు తనకోసం అవి ఏర్పాటు చేసుకున్నప్పుడు అవి పరిశుద్ధముగా మారిపోయినాయి.

లేవీలకు దావీదు ఆజ్ఞ ఇచ్చినాడు, మీరు దేవుని మందసము దానికోసము నేను ఏర్పాటు చేసిన స్థలములోనికి తీసుకొని వచ్చుటకు మిమ్మును మీరు దేవునికి ప్రతిష్టించుకొనండి, దేవుని మందసమును యెరూషలేములోనికి తీసుకు వచ్చుటకు ముందు, లేవీలు దేవుని ఉద్దేశము కొరకు తమ్ము తాము ప్రత్యేకపరచుకున్నారు.

పాపమునుండి వేరగుట మాత్రమే పరిశుద్దుల గురి కాదు, ఇశ్రాయేలీయులు తమ చుట్టూ ఉన్న పాపముచేయు దేశములనుండి వేరై దేవుని సొత్తుగా ఉండుట కొరకు ప్రత్యేకించబడుచున్నారు, దేవాలయమును ప్రతిష్టించచున్నప్పుడు, సలోమోను ప్రార్ధించుచున్నాడు." ప్రభువా నీవు మా పితరులను ఐగుప్తులోనుండి రప్పించునప్పుడు,నీవు నీ దాసుడైన మోషే ద్వారా ప్రమాణమిచ్చి నీ స్వాస్థ్యముగా ఉండునట్లుగా లోకమందున్న జనులందరిలోనుండి వారిని ప్రత్యేకించినావు


కదా! '' (1రాజు 8:53) ఇతర దేశాలనుండి వారిని వేరుగా ఉంచినాడు కాబట్టి వారు దేవునికి సొత్తుగా ఉంటారు, ఇశ్రాయేలీయులు దేవుని వారసత్వముగా ఉన్నారు.

అవిశ్వాసులతో సాగత్యము విషయమై కొరింధీసంఘమునకు హెచ్చరిస్తూ యెషయా లోని వచనాలను పౌలు భక్తుడు ఉటంకిస్తున్నాడు, వారి మధ్యనుండి వేరైపోండి, అని యెహోవా సెలవిచ్చుచున్నాడు, మరియు అపవిత్రమైన పోటితాకవద్దు, ( 1కొరిం 6:17,18) యౌవ్వన క్రైస్తవునిగా పరిశుద్ధతను గూర్చి వర్తమానాలను వినుట జ్ఞాపకము వస్తుంది, వేరగుట ఈ వచనముతో ముగుస్తుంది, బోదకులు ప్రజలకు ఆశక్తితో ఈ విధంగా చెపుతారు, అపవిత్రమైన వాటినుండి వేరైపోండి.

వేరైపోవుట అనే వర్తమానము తరచుగా అపార్ధము చేసుకోబడుతుంది, ఏది ఏమైనా ఈ వచనము అందమైన వాగ్దానముతో ఉంటుంది. నేను మిమ్ములను అంగీకరిస్తున్నాను, మీకు తండ్రిగా ఉంటాను, మీరు నాకు కుమారులును, కుమార్తెలునై యుంటారు అని సర్వశక్తిమంతుడగు ప్రభువు సెలవిచ్చుచున్నాడు.

ప్రతీ అపవిత్రమైన వాటినుండి వేరైపోవుట, మనలను సంతోషపెట్టదు గాని పాపమును విడిచిపెట్టి దేవునితో నడచుట సంతోషాన్ని కలిగిస్తుంది. క్రైస్తవులందరూ పాపమునకు వేరైనట్లయితే అప్పుడు దేవునికి పూర్తిగాచెందినవారగుతారు, పరిశుద్దులు పాపమునకు దూరముగా ఉండుటలో సంతోషిస్తుంటారు ఎందుకంటే వారు పాపమునుండి వేరైనప్పుడు తమ పరలోకమందున్న తండ్రితో దగ్గర సంబందమును కలిగి నడుస్తుంటారు.

ఈ పద్ధతి బట్టలు ధరించుట ఆహారవిషయము యొక్క నియమములో చూడగలము, కొన్ని పదార్ధములు తినవద్దు అని దేవుడు ఎందుకు చెపుతున్నాడు ? ఈ నియమాలు అన్ని దేవుని కోసం ఇశ్రాయేలీయులు ప్రత్యేకముగా ఉన్నారన్న పాఠమును నేర్పుతున్నాయి. ఇది ఇశ్రాయేలీయులు దేవుని జనాంగము అనుటకు గుర్తుగా ఇవ్వబడింది. దేవుడు ఈథింగా చెపుతున్నాడు, " మీరు నా దృష్టికి ఎంతో విలువైనవారు, గౌరవము పొందినవారు, నేను మిమ్మును ప్రేమించుచున్నాను. '' ఏమి దృశ్యము? శిక్షగా ఇశ్రాయేలీయులు దేవుని కొరకు ప్రత్యేకించబడలేదు, వారు గౌరవింపబడుటకు మరియు ప్రేమించబడుటకు ఏర్పాటు చేయబడినారు, వీరు అన్ని జనాంగాలమద్య దేవుని సొత్తైయున్నారు.




పత్యక్షగుడారములో ఈ ఉదాహరణ వాడబడింది, ఈ గుడారము వెలుపల ఆచారపూర్వకముగా వారు అపవిత్రులు అని జ్ఞాపకము చేయబడింది, వీరు అచారపూర్వకముగా లోపల పరిశుద్దులుగా ఉంటున్నారు, ఈ గుడారము మధ్యలో యాజకులు ప్రత్యక్షగుడారములో అర్పణలు అర్పిస్తారు, అతి పరిశుద్ధ స్థలములోనికి ప్రధానయాజకుడు మాత్రమే వెళతాడు, ఈ చిత్రము మనము పాపమునుండి వేరై దేవుని కోసం ప్రత్యేకించబడినవారమని జ్ఞాపకముచేస్తుంది, ఇది దేవుని పరిశుద్ధమైన సన్నిదితో ఉన్న దగ్గర సంబంధమును చూపిస్తుంది.

వేరైపోవుట అనే నియమమును ప్రజలు వెంబడిస్తుండగా, వారు వారి జీవితములోని అన్ని విషయాలలో పరిశుద్ధముగా ఉండుట నేర్చుకున్నాడు.

లేవీకాండము 17-26 వరకు పరిశుద్ధ కోడ్ అని పిలుస్తారు. ఈ కోడ్ ఇశ్రాయేలీయులు ఏవిదంగా పరిశుద్ధముగా జీవించాలో నేర్పిస్తుంది. చిన్న విషయము నుండి పెద్ద పద్ధతుల వరకు ఈ ధర్మశాస్త్రము దేవుని పరిశుద్ధముగా ఉండుటకు ప్రేరేపిస్తుంది, పాపపూరితమైన ఈ లోకములో పరిశుద్ధముగా ఏవిదంగా జీవించాలో ఇశ్రాయేలీయులు నేర్పిస్తారుపాపము నుండి, ఎక్కువ అపవిత్రతనుండి ఏవిధంగా వేరై ఉండాలో కూడా తెలియజేస్తారు, ఐగుప్తులోనుండి తీసుకొచ్చిన మన ప్రభువైన దేవునికి ప్రత్యేకించబడుటను ఇశ్రాయేలీయులు చూపిస్తారు.

లేవీకాండము 20 అద్యాయములో దేవుడు ఈ విధంగా మాట్లాడుచున్నాడు, మీరు నాకు పరిశుద్దులై యుండవలెను, యెహోవా అను నేను పరిశుద్దుడను, మీరు నావారై యుండునట్లు అన్యజనులలోనుండి మిమ్మును ఏర్పరచితిని. (లేవీ 20:26). నేను మిమ్ములను ప్రజలలోనుండి వేరు చేసియున్నాను, ఎందుకు? నీవు నాసొత్తువై యున్నావు, ఇది దేవునిచేత ప్రత్యేకించబడుట.

"ప్రత్యేకించబడుట" అనే లేవి 20:20 లోని ఈ మాట హెబ్రీ మాటలో ఆది 1:4 నుండి దేవుడు వేరుచేసినాడు అను మాటలోకి తర్జుమా చేయబడియున్నది. ఇది చీకటిలోనుండి వెలుగు వేరుచేయబడుటను గూర్చి చెపుతుంది. నీవు వెలుగును చీకటిని కలుపలేవు, ఎందుకంటే అవి ఒకదానికొకటి వ్యతిరేకముగా ఉంటాయి, దేవుడు ఇశ్రాయేలీయులను తమ చుట్టూ ఉన్న పాపపు లోకమునుండి పూర్తిగా వేరుగా ఉండమని చెప్పినాడు,

దేవుడు తన ప్రజలను పాపమునుండి పూర్తిగా వేరై జీవించమని చెపుతున్నాడు, ఎందుకు? కాబట్టి వారు పూర్తిగా దేవునికి సొంతమై యున్నారు, ఈ నియమము చెపుతున్నది ఏమనగా జీవమంతయూ ఆయనకే సొంతము. అన్ని జీవితాలు దేవుని ఆధీనములో ఉన్నాయి. పరిశుద్ధముగా ఉండుట అనగా దేవునికి అన్నివిషయాలలో ప్రత్యేకించబడి ఉండుట. మనము పాపమునుండి వేరైనట్లయితే దేవునికి సొంతము కాగలము.

♦ పాపమునుండి వేరై పోవుట కష్టమా? లేక దేవునికొరకు ప్రత్యేకముగా ఉండుట కష్టమా? ఎందుకు?

**కార్యసాధనలోని పరిశుద్ధత: లోకములో కాని లోకముతో కాదు.**

♦ బైబిల్ పరమైన వేరుపాటు లోకమునుకు సాక్ష్యమిస్తుంది.

యేసుప్రభువు లోకములో ఉన్న తన శిష్యులకొరకు ప్రార్ధించినాడు, కాని లోకముతో ఉండువిషయములో కాదు, దానియేలు తన రాజు ఏర్పాటు చేసిన ఆహారమును తిని తన శరీరమును మలినము చేసుకొనుటకు ఇష్టపడలేదు, చరిత్రంతటిలో ఇశ్రాయేలీయులు పాపమునుండి వేరై పవిత్రముగా ఉండుటకు నిబద్దత కలిగిఉన్నారు, ఇది దేవుని ప్రజలు ఈ లోకానికి సాక్ష్యమిచ్చుటను చూడగలము.

ఇశ్రాయేలీయు దేశము యాజకుల దేశముగా ఉండి వేరే ఇతర దేశాలను దేవుని యొద్దకు నడిపించేవిగా ఉండునట్లు పిలచుకున్నాడు. మిమ్ములను గూర్చిన భయము నాకు కలిగినది, మా గుండెలు కరిగిపోయినాయి, మిమ్మును బట్టి మా హృదయములు జారిపోయినాయి అని రాహాబు చెప్పినది. ఎందుకు? ఎందుకనగా ఇశ్రాయేలీయుల దేశము గొప్ప సైన్యము కలిగిన దేశము ఉన్నదనా? కాదు, ఎందుకంటే ప్రభువైన యెహోవా ఈ దేశమును మీకిచ్చుచున్నాడు, మీ వలన మాకు భయము పుట్టుననియు మీ భయము వలన జనులక దైర్యము చెడెననియు నేనెరుగుదును.(యెహో 2:9). దేవునికి ఎప్పుడైతే ఇశ్రాయేలీయులు ప్రత్యేకించబడినారో అప్పుడే వారు లోకానికి మంచి సాక్ష్యులుగా ఉంటారు.

ఈ పద్దతులను మనము యోసేపు జీవితములో చూడవచ్చు, ఏలగనగా తాను పాపమునుండి దేవునికొరకు తన్నుతాను ప్రత్యేకపరచుకున్నాడు.యోసేపు ఫరో రాజుకు ఒక సాక్షిగా ఉన్నాడు, దేవుని ఆత్మ కలిగిన ఈ లాంటి వ్యక్తిని మనము ఎక్కడైనా కనుగొనగలమా? , ఒక వేళ యోసేపు ఐగుప్తీయుని వలే జీవించినట్లయితే, తనకు ఫరోకు సాక్షిగా ఉండుటకు అవకాశము కలిగేది కాదు, లేక సాక్షిగా ఉండలేడు.

యేసుప్రభువుని శిష్యులు లోకములో ఉండాలే గాని లోకమువారు కాకూడదని ఆయన ప్రార్ధన చేసినాడు.ఈ మాట ఒక వేళ జాగ్రత్తగా నడవాలి అని అనుకునేవారు దీనిని అపార్ధము చేసుకునే అవకాశం ఉంది, లోకములో ఉండుట అనగా అపార్ధం చేసుకోవచ్చు, కాబట్టి దేవుని పిల్లలు తాము పరలోకమార్గములో ఉండగా వారు ఈ శోధనలను సహించాలి.

ఏది ఏమైనా తన శిష్యులు లోకసంబంధులు కానందుకు సంతోషిస్తున్నాడు, యేసుప్రభువు ఈ విధంగా ప్రార్ధించినాడు నీవు నన్ను ఈ లోకములోనికి పంపినట్లు నేను కూడా వారిని ఈ లోకంములోనికి పంపుచున్నాను, తన శిష్యులు చాలా ప్రభావితముగా ఈలోకములో సేవచేయాలని కోరుకున్నాడు, పాపమునుండి వేరుగా జీవించుట ద్వారా ఈ లోకసంబంధులు కాకూడదని యేసుప్రభువు ప్రార్ధించినాడు, ఈ ప్రపంచాన్ని మార్పులోనికి తీసుకువచ్చుట ద్వారా ఆయన పిలుపును నెరవేర్చవచ్చు. దేవుడు చెప్పినట్లుగా మనము ఈ లోకమునకు వెలుగుగాను, ఉప్పుగాను ఉన్నాము.

పరిశుద్ధముగా జీవించుట అనేది ఈ లోకమునకు సాక్ష్యులమని అపోస్తులులకు తెలుసు. ఈలోకములో ఉన్నవారికి సాక్ష్యులుగా ఉండుటకు పేతురు పిలుపునిచ్చాడు, "అన్యజనులు మిమ్మును ఏవిషయములో దుర్మార్గులని దూషింతురో, ఆశజషయములలో వారు మీ సత్క్రియలను చూచి వాటిని దర్శన దినమున దేవని మహిమపరచునట్లు, వారి మద్యను మంచి ప్రవర్తనగలవారై యుండవలెనని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. (1పేతు. 2:12).

క్రేతులోని సంఘనాయకుడైన తీతుకు పౌలుభక్తుడు ఈవిధంగా వ్రాయుచున్నాడు, మన రక్షకుడైన యేసుప్రభువు ఈ ప్రజలు అన్యులచేత చుట్టియున్నారు, దేవుని సత్యము మహిమపరచునట్లు క్రైస్తవులందరూ జీవించాలని చెప్పినాడు, ఈ క్రైస్తవులందరూ పరిశుద్ధముగా జీవించినట్లయితే, వారి ప్రవర్తన ద్వారా సువార్త అన్యజనుల మధ్య మహిమ పరచబడుతుంది. పరిశుద్ధుల ప్రవర్తన ద్వారా సువార్త అనేకులను క్రీస్తు యొద్దకు ఆకర్షిస్తుంది.

పౌలు భక్తుడు పిలిప్పీ భక్తులను దైవీక జీవితం కలిగిఉండుటకు పిలుపునిచ్చినాడు. వారు పాపమునుండి వేరైనవారై ఉంటారు, "మీరు మూర్ఖమైన వక్రజనము మధ్య నిరపరాధులును, నిష్కళంకులును, అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు సణుగులను సంశయములు మాని సమస్తకార్యములను చేయుడి (ఫిలిప్పి 2:14,15).

దేవుని పిల్లలుగా పరిశుద్ధ జీవితాన్ని జీవించాలి, ఈలోకములో జ్యోతుల్లాగా వెలుగవలెను. దేవునియొక్క పిల్లలు ఈ చీకటి లోకములో వెలుగు ప్రకాశింపజేయువారుగా ఉండాలి. పాపమునుండి వేరగుటే గాని రక్షణపొందుటకు న్యాయపరమైన ప్రయత్నము చయకుండా కాదు. పాపమునుండి వేరుపడుట ద్వారా ఈలోకములో ఉప్పుగాను,వెలుగుగాను, ఉండి ఆయన చిత్తమును నెరవేర్చుతాము, పరిశుద్ధమైన చేతులు ఈలోకములో శక్తివంతమైన సాక్ష్యమై యున్నాయి.

♦ వాక్యానుసారమైన వేరుపడుట యొక్క పద్ధతులు

ఈ లోకమునుండి వేరగుట అనగా చాలా మంది ఏమిచేయాలి ఏమిచేయకూడదు అని అనుకుంటారు. కొన్నిసార్లు వేరగుట అనేది కొన్ని నియమాలకు సంబందించినవిగా మారతాయి.చాలా మంది వేరగుట అనగా ఏమి ధరించవద్దు, ఎక్కడికి వెళ్ళకూడదు, ఏ ఏ కార్యక్రమాలకు హాజరుకావద్దు, అనే నిలయాలకు సంబందించినదిగా ఉంటుంది.

పరిశుద్ధులు కొన్ని స్థలాలకు వెళ్ళకూడదు మరియు కొన్నిరకాల దుస్తులు వేసుకొనకూడదు, పరిశుద్ధులు తమ దేవున్ని తమ జీవితంలోని అన్ని విషయాలలో అన్ని విషయాలలో సంతోషపరచాలి. ఏది ఏమైనా పాపమునుండి వేరై దేవునికి ప్రత్యేకించబడుట అనేది ఎన్నో నియమాలకన్నా మించినది.

ఈ నియమాలతో వేరగుటను నిర్వచించుటలో సమస్య ఏమనగా కొన్ని సార్లు కొంత రాజీని బట్టి ఈ నియమాలు మారతాయి, ఒక వ్యక్తి పెట్టిన నియమాలను బట్టి ఆ సంఘము ఏర్పాటుచేయబడుతుంది. అదే విధంగా వేరొక వ్యక్తి ఇంకొన్ని నియమాల ద్వారా ఆ సంఘం ఏర్పాటుచేయబడుతుంది. అయితే ఒక ఉన్నతమైన విషయమేమంటే వాక్యానుసారమైన పద్ధతులను ప్రతీ సంఘములో ప్రతీ సంస్కృతులలో అన్వయించుట మంచిది.

ఒక క్రైస్తవులుగా మన జీవిత విధానము దేవుని వాక్యమునకు లోబడుట ద్వారా మరియు పరిశుద్ధాత్మ దేవుని ప్రేరేపణను బట్టి ప్రభావితముగా ఉండాలి. దేవుని సొత్తుగా ఏర్పాటుచేయబడిన దేవుని ప్రజలను మనము వెదకినట్లయితే మనము ఇష్టపూర్వకముగా దేవుని బోధకు లోబడుతుంటాము.

ఈ ఆధునిక జీవితాలకు దేవుని వాక్యము నేరుగా చెప్పుటలేదు, స్థాపించబడిన పద్దతునలు మనలను నడిపించును. "పరిశుద్ధుని జీవిత విధానము ఏ పద్దతులు నడిపిస్తాయి?

**ఆధునికత యొక్క పద్ధతులు :**

మన ఆధునిక పద్దతులలోని దుస్తులు కాన్వింవండి లేదా మన ప్రవర్తన కానివ్వండి, దేవుని దృష్టికి అసహ్యకరమగా ఉన్నట్లుయితే వాటిని విసర్జించాలి, మన ప్రవర్తను మరియు దుస్తులు దేవునికి మహిమ తెచ్చేవిగా ఉండునట్లు నడిపింపబడాలి.

పరిశుద్ధగ్రంధమంతటిలో దిగంబరత్వము అనేది సిగ్గుతో కూడినది, ఆదాము హవ్వలు పాపము చేసిన తరువాత వారు సిగ్గుపడుతూ వచ్చారు ఎందుకంటే వారు దిగంబరులు అని వారికి తెలిసినది. కాబట్టి వారు ఆకులతో కచ్చడములు చేసుకొనిరి, దేవుడు వారిని తోటలో కలుసుకున్నప్పుడు, ఆయన పూర్తి తోలు వస్త్రములతో వారిని కప్పెను.

మిగిలిన వాక్యమంతయూ దిగంబరత్వము అనగా సిగ్గుకు గుర్తుగా ఉన్నది. దిగంబరత్వాన్ని ప్రవక్తలు దేవుని తీర్పుకు గుర్తుగా చెప్పినారు. ఈ ఆధునిక కాలములో దేవుని పిల్లలముగా మన దుస్తులు దేవునికి మహిమకరముగా ఉండాలి. దేవుని ప్రవక్తల సిగ్గుకు సాదృశ్యమనై దిగంబరత్వము ద్వారా మనము దిగంబరత్వము చేత సిగ్గుతోనిండిపోతాము, మన వస్త్రదారణ దేవుని పరిశుదులు అనే సూచన కనపడాలి.

ఈ ఆధునిక కాలములో సెక్స్ రీతిలో ఉండే దుస్తులకు వేరుగా చెపుతుంది, ఇశ్రాయేలీయు ఈ విధమైన ప్రత్యేకరకమైన దుస్తులను గూర్చి చెప్పబడలేదు, బైబిల్ చెపుతుంది ఏమనగా లింగబేదం తెలియజెప్పునట్లు వస్త్రాలు వేసుకోమని చెపుతుంది. " స్త్రీలు పురుషవేషము వేసికొనకూడదు, పురుషుడు స్త్రీ వేషము వేసికొనకూడదు, ఆలాగు చేయువారందరూ యెహోవాకు హేయులు. (ద్వితీ 22: 5)

క్రొత్తనిబంధనలో మన అలంకారము దేవుని మహిమకరముగా ఉండాలి అని చెపుతుంది, పౌలు భక్తుడు రెండు రకాల అలంకారాలను తెలుపుతున్నాడు.

" మరియు స్త్రీలు అణుకువయు స్వస్థబుద్ధియు గలవారైయుండి,తగుమాత్రపు వస్త్రముల చేతనే గాని జడలతోనైనను ముత్యములతోనైనను మిగుల వెలగల వస్త్రములతో నైననుగాని అలంకరించుకొనక, దైవభక్తి గలవారమని చెప్పుకొను స్త్రీలకు తగినట్లుగా సత్ క్రియలచేత తమ్మును తాము అలంకరించుకొనవలెను.''

(1తిమో. 2: 9,10). పౌలు భక్తుడు ఏవిధమైన వస్త్రములు వేసుకొకూడదో చెప్పుచూ, దైవీవమై స్త్రీలు ఏవిదమైన అలంకారమును కలిగి ఉండాలో చెపుతున్నాడు. ఈలాంటి మంచిపనులతో కూడిన అలంకారమును ధరించుకోవాలి అని చెపుతున్నాడు.

పౌలు భక్తుని బోదలు వెలుపట ఉన్న అలంకారమును లోపల ఉన్న దేవుని ఆత్మ అంకారమునకు మద్య ఉన్న తేడాను వివరిస్తున్నాయి. ఈ భాగములో పౌలు భక్తుడు తిమోతికి వ్రాస్తూ సంఘములో ప్రార్ధనను గూర్చి చెపుతున్నాడు. క్రైస్తవులు ఏవిధంగా ప్రార్ధించాలో తిమోతికి తెలియజేయుచున్నాడు, తాను ప్రతీ వ్యక్తిని గూర్చి ఆలోచన కలిగిఉన్నాడు.

ఎలాంటి గొడవలు, కోపము లేకుండా ప్రార్ధన చేయమని పౌలు భక్తుడు వ్రాస్తున్నాడు, మనము కోపముతోకూడిన ఆత్మతో దేవుని సన్నిదికి ప్రవేశింపరాదు, స్త్రీలు విదేయత కలిగిన మనస్సుతో ప్రార్ధించాలి అని పౌలు భక్తుడు వ్రాస్తున్నాడు, ఈ ప్రవర్తన వస్త్రధారణలో గాని, అలంకారములోగాని ప్రతిబింబిస్తుంది. మనము దేవుని సన్నిధిలోనికి గర్వముతోను, వ్యక్తిగత హెచ్చింపుతో వెళ్ళరాదు, పరిశుద్దులు ఆదునిక ఆత్మతోనే ఉంటారు, దానినే తమ జీవితాలలో అలవర్చుకుంటారు.

పేతురు కూడా బాహ్యంగా కనపడుటను గూర్చి మరియు అంతరంగ ఆత్మను గూర్చి కూడా వ్రాస్తున్నాడు.

"జడలు అల్లుకొనుటయు, బంగారునగలు పెట్టుకొనుటయు, వస్త్రములు దరించుకొనుటయు, వెలుపటి అలంకారములు మీకు అలంకారములుటా ఉండక సాధువైనట్టియు, మృదువైనట్టియునైన గుణములు అక్షయాలంకారముగల మీ హృదయపు అంతరంగ స్వభావము మీకుఅలంకారముటా ఉండవలెను. అదిదేవుని దృష్టికి మిగుల విలువగలది, అటువలే పూర్వము దేవుని ఆశ్రయించిన పరిశుద్ధ స్త్రీలు తమ స్వపురుషులకు లోబడియుండుట చేత తమ్మును తాము అలంకరించుకొనిరి." (1పేతు 3:3-5).

పౌలు వలే పేతురు కూడా రెండురకాల అలంకారాలను గూర్చి మాట్లాడుతున్నాడు, జడలల్లుకొనుట, వెంట్రుకలు విరబోయుట, అధిక బంగారము పెట్టుకొనుట, వస్త్రదారణ, ఈ విధమైన బాహ్య అలంకారాన్ని పేతురు భక్తుడు విసర్జిస్తున్నాడు.ఆ తరువాత అంతరంగ అలంకారము యొక్క సాత్వీకత, మరియు సమాధాన ఆత్మ ఇవి దేవుని దృష్టిలో ఉన్నతమైన వాటిని కలిగి ఉండాలని పేతురు భక్తుడు హెచ్చరిస్తున్నాడు. పరిశుద్దులైనవారు లోకము యెక్క అమోదమును గూర్చి పటించుకోడు గాని దేవుని దృష్టికి శ్రేష్టమైన వాటి కొరకు జాగ్రత్త వహిస్తారు. స్త్రీలు ఈవిధమైన అలంకారముతో దేవుని లో తమ్ము తాము నిరీక్షణ కలిగి ఉంటారు.

క్రైస్తవుల వలే మన కార్యక్రమాలు మనము దేవునికి ప్రత్యేకించబడినావారముగా కనపడవలెను. మన మనస్సులు ఏవిధముగా మనము క్రీస్తువలే మారాలో ఆ విషయములతో నింపబడాలి.

మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో ఏవి మాన్యమైనవో ఏవి నాన్యమైనవో ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటి మీద ద్యాస ఉంచుము. ( ఫిలిప్పీ 4:8)''.

పరిశుద్దుల వలే ప్రతీ విషయములో దేవుడు అధికారము కలిగిఉంటారు. నీవు లేవీ కాండము చదువుతున్నప్పుద, దేవుని దృష్టికి ఇవి అన్నియూ చిన్నవిగానే ఉన్నాయి, ప్రతీదీ తనకు విషయమే, ఇది దేవుడు మన ప్రతీవిషయాలలో

జోక్యంచేసుకునే నియంత కాదు, ఎందుకంటే ఆయన మంచి తండ్రియై యుండి తన పిల్లలను చాలా శ్రద్ధకలిగి వారి ప్రతీ అవసరతలను తీర్చువాడై యున్నాడు, పరలోకమందున్న తండ్రి తన పిల్లలు ఆయనకు అవమానకరముగా ఉండుట ఇష్టముగా ఉండదు, అదేవిధంగా తన పిల్లలు చెడ్డ ఆలోచనలు, పాపపూరితమైన ప్రభావితంచేసే సిరీస్ విషయాలు కలిగిఉండుట పరలోకమందున్న తండ్రికి ఇష్టముండదు. మనము ఆయన సొత్తైన ప్రజలమై యున్నాము. మరియుఆయన మన ప్రతీ అవసరత విషయములో శ్రద్ధ కలిగిఉన్నాడు.

♦ నీ సంస్కృతిలో ఆధునిక పద్ధతులను అన్వయించుము, ఏ ఏ విషయాలలో (వస్త్రధారణ మరియు జీవిత విధానము) ఆధునికత కలిగిన నీ ప్రపంచములో గడుపుటకు ఏలాంటి సవాలులు ఎదుర్కొంటున్నావు?

**నాయకత్వము యొక్క పద్ధతులు :**

నాయకత్వపు పద్ధతులు దేవునికి సొంతమైన వాటిని నిర్ధారిస్తుంది. దేవుని పిల్లలముగా మన డబ్బును దేవుని నామానికి మహిమకరముగా వాడుతాము.

పదునెనిమిదవ శతాబ్దములో కొంతమంది క్రైస్తవులు ఒక వస్త్రధారణను చాలా ఖచ్చితముగా అవలంబించారు, వస్త్రాలపై ఉండే ఏ అలంకారాన్నైనా వారు వ్యతిరేకించారు. మెరిసే గుండీలను కూడా వారు ఏ దుస్తులు మీద ఉరనివ్వలేదు. పురుషులు మెడవరకు లేని దుస్తులు వాడేవారుకాదు, వారు నిండుగా ఉండే వస్త్రాలనే ధరించేవారు, అయినా వారు మంచి ఆధునికమైనవారుగానే కనిపిస్తుంటారు.

ఏది ఏమైనా జాన్‌వెస్లీ గారు బయటకు కనిపించే ఆధునిక దుస్తులపై ఒక వర్తమానమును చెప్పినాడు, దుస్తులు చాలా మంచిగా ఉంటున్నప్పుడు కొంతమంది క్రైస్తవులు నాయకత్వము యొక్క పద్ధతులు మరిచిపోయి లండన్ నుండి పారిస్‌కు అతిఖరీదైన బట్టలు కొనుగోలు చేయుటకు వెళ్ళేవారు. అవును వారు ఖరీదైన బట్టలనే కొనేవారు, వారు ఇతరులకు మేము ధనికులమని కనపరచుకొనులాగునే వాటిని కొనుగోలు చేసేవారు, వారు ఆధునికముగానే ఉన్నారు కాని వారు దేవుని డబ్బును ఖర్చు పెట్టు విషయములో మంచి నాయకులుగా లేరు.

వెస్లీ ఏమనకున్నాడు అంటే లోకమునకు వేరై ఉండుట అనగా దేవుడు ఇచ్చు డబ్బువిషయములో మంచిగా నాయకత్వమును వహించాలి. పరిశుద్ధుడైన వాడు దుస్తులపై ఎక్కువగా డబ్బును ఖర్చుచేయడు, ఆధునిక వస్త్రాలు ధరిస్తు డబ్బును వ్యర్థముచేయకుండుట సాధ్యమే! మన అలంకారము ఖరీదైన వాటితో కూడినదై ఉండకూడదని పౌలు భక్తుడు చెపుతున్నాడు. ( 1తిమో 2:9).

నాయకత్వపు పద్ధతులను పాటించుట అంటే ఎల్లప్పుడు ఏదో ఒకటి కొనుగోలు చేయుటకాదు, కొన్నిసార్లు ఎక్కువగా మన్నిక ఉండే దుస్తులు కొంచెం ఖరీదుగానే ఉంటాయి, కొన్ని సంఘాలు 100 డాలర్లు మిగుల్చుటకు తక్కువలో కొనుగోలు చేసేవారు. వాటిని సరిచేయించుటకు మరి 100 డాలర్లు ఖర్చుపెట్టేవారు, ఇది చాలా పేద నాయకతక్వము.

నాయకత్వపు పద్ధతులు ఈ విధముగా చెపుతున్నాయి, దేవుడు మనకు అప్పగించుచున్న ధనము యొక్కనాయత్వమై యున్నాము, మనము వాటిని చాలా వివేకముతో వాడవలెను.దేవుడు మనకు నాయకత్వము సామర్థ్యాన్ని దేవుడు మనకు అనుగ్రహించినాడు, మనము ఆయన మహిమకోసం వాటిని వాడాలి. మనము ఏది చేసినా ఆయనను మహిమపరచేవారమై ఉండాలి.

♦ *నీ సంస్కృతిలో నాయత్వపు పద్ధతులను అన్వయించుకొనుము, ఏవిధంగా దేవుని ఈవులలో మంచి నాయత్వమును కలిగి ఉంటుంది ?*

**నిగ్రహము యొక్క పద్ధతులు**

ఈ నిగ్రహము యొక్క పద్ధతులు ఏ వస్తువులను అనుమతించకపోవుటలో నిశ్చయత కలిగిఉంటుంది. (కొన్ని మంచి వస్తువులైనా సరే) మన జీవితం పరిధిలో ఉంచుతుంది. మనము నివసిస్తున్న ఈ లోకము వారిమిగా ఉండకుండా ఈ లోకములో ఉంటున్నాము గాని చాలా నిగ్రహముతో ఉండగలము. ఈ లోకములో మనము సంతోషించే అనేక విషయాలు ఉన్నాయి. పరిశుద్ధ జీవితము ఈలోకములో ఉన్నవాటిని పొందు విషయములో నిగ్రహమును కలిగి ఉంటుంది.

ఆహారము ఒక మంచి ఉదాహరణ, ఆకలి అనేది సాధారణమైనది, ఇది పాపముతో కూడినది కాదు, మనము దేవునిని మహిమపరచుటకు తినాలి అని పౌలు భక్తుడు చెపుతున్నాడు. తినుట పాపముకాదు గాని అదుపు లేకుండా తినినట్లయితే నేను దేవుని మహిమార్థమై తినుటలేదు, లోకము స్వయం తృప్తి కోసం తింటుంది, తినుటలో నన్ను నేను అదుపులో లేనట్లయితే నేను లోకముతో ఏకీభవించినవానిగానే ఉంటాను గాని దేవుని మహిమార్థమై కాదు, దీని అర్థం ఏమనగా దేవుడు అనుగ్రహిచుచున్న మంచి ఆహార విషయములో మనము నిగ్రహము అభ్యసనము చేయాలి.

కొరింథీ సంఘస్తులు లైంగికపరమైన వాటిలో పట్టుపడటం మనము గమనిస్తుంటాము ఎందుకంటే వారు దేవుని పిల్లలై ఉండి వారి శరీరమును వారు పట్టించుకోనివారుగా ఉంటున్నారు, వారు చెపుతున్నది ఏమనగా ఆహారము కడుపు కొరకు, అనగా వారి సంస్కృలో వారి శరీరము ఏదికోరుకుంటుందో దానిని వారు అనుమతించేవారు.

పౌలు భక్తుడు కొరింథీ సంఘములోని బోధను ప్రస్తావిస్తూ వారి బోధ వెనుక ఉన్న ఆలోచనలను తిరస్కరిస్తున్నాడు,

“అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని, అన్నియు చేయదగినవి కావు, అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని నేను దేనిచేత లోపరచుకొననొల్లను. భోజనపదార్థములు కడుపు కొరకును, కడుపు భోజనపదార్థముల కొరకును నియమింపబడియున్నవి, దేవుడు దానిని వాటిని నాశనము చేయును. దేహము జారత్వము నిమిత్తము కాదు గానిప్రభువు నిమిత్తమే ప్రభువు దేహము నిమిత్తమే” (1కొరిం 6:12,13). ఇంకా చెపుతూ నీ శరీరము క్రీస్తు యొక్క అవయవములని మీకు తెలియదా? పౌలు భక్తుడు ఈవిధంగా ముగిస్తున్నాడు, నీవు నీసొత్తుకాదు, విలువ పెట్టి కొనబడినవారు, కాబట్టి నీ శరీరముతో దేవునిని మహిమ పరచుడి.

పౌలు యొక్క పద్ధతి ఇది- చేయగలిగినవి అయినను అవి మనలను లోపరచకొనకూడదు, దేవుడే ప్రతీ క్రైస్తవుని జీవితాలపై, శరీరాలపై అధికారము కలిగి ఉంటాడు. మనము చేయు ప్రతీ ఒక్కటీ దేవునికి మహిమ తీసుకురావాలి.దీనికి నిగ్రహము, మరియు వ్యక్తిగత అదుపు అవసరమై యున్నది.

దీనిని మనము మన అనుదిన జీవితంలో ఎలా చూడగలము? వ్యక్తిగత నిగ్రహము దేనిలో అనగా మనము తినువాటియందు మరియు త్రాగువాటియందు, అనగా మన సంతోషపడే విషయాలలోకూడా నిగ్రహము ఉండాలి. పరిశుద్ధునిగా నేను దేని చేత ఏలపడవద్దు, అనగా పరిపూర్ణముగా ఏమి తెలియని వారముగా, సంతోషించుట నాపై అధికారము కలిగిఉంటే అది తప్పు. నిగ్రహము అనే పద్ధతి మన జీవితములోని ప్రతీ విషయములో వ్యక్తిగత అదుపును నేర్పిస్తుంది.

నా వ్యక్తిగత సాక్ష్యమును చెప్పనీయండి......ఇది నా ఒక్కని అనుభవము మాత్రమే, ఇది మీకు మాదిరి కాకపోవచ్చు, ఈ ఉదాహరన వ్యక్తిగత బలహీనతలకు మరియు వ్యక్తిత్వానికి ఈపద్ధతిని చూపిస్తున్నాను,

నేను ఒక కంప్యూటర్‌ను కొన్నాను, దానిలో “టెట్రిస్” అనే ఆట ఉన్నది, ఆ ఆటలో ఎలాంటి తప్పులేదు, ఇది భయంకరమైనది కాదు, మరియు లైంగికసంబంధమైనది కాదు, అది ఒక పజిల్. ఏది ఏమైనా త్వరలోనే నేను ఆ ఆట చేత జయించబడినాను, నేను పనిచేయుటకు కూర్చొన్నప్పుడు, వెంటనే ఆ ఆట ఆడుటకు మొదలు పెట్టేవాడిని, నేను ఈవిధముగా చెపుతున్నాను, నేను నా పనినుండి విశ్రమించి ఆ ఆట ఆడుతున్నాను అని చెపుతుంటాను, మరలా ఏమిచెపుతాను అంటే ఈ ఆటను ముగించనివ్వండి, ఒక గంట తరువాత నేను ఇంకా ఆడతుతూనే ఉంటాను. చివరకు దేవుడు నిగ్రహము అను పద్ధతిని గూర్చి గుర్తు చేస్తాడు. నాకు అన్ని చేయదగినవే కాని నేను వాటివలన జయింపనొల్లను. ఎందుకనగానేను ఆ టెట్రిస్ అనే ఆటను నా కంప్యూటర్ నుండి తీసివేయాలి అని తెలుసుకున్నాను, ఇది వాక్యానుసారమైన నియమమా? కాదు, ఈ ఆటను వాక్యము ఎక్కడ ప్రస్తావించదు, కాని నాకు, నన్ను స్వాదీనపరచుకునే ఆ ఆటను తీసివేయాలని నిగ్రహము కలిగి అనుకొన్నాను.

పద్ధతులు అనేవి నియమములు కాన్న అడ్డుకునేవి, టెట్రిస్ కు వ్యతిరేకముగా వాక్యానుసారమైన నియమములు ఏమీ లేవు, టెట్రిస్ నీ అభిమాన ఆట అయితే, నీ నిమిత్తమై దానిని ఆపివేయకూడదు, కాని నావరకు అది బలహీనతగా మారింది,  మనము పరిశుద్ధముగా జీవించాలి అంటే, మనము దేవునిని అడగాలి, నీకు ఇష్టానుసారమైన జీవితాన్ని ఏలాగు జీవిచాలి ప్రభువా?

*♦ నిగ్రహము అను పద్దతిని నీ సంస్కృతిలో అన్వయించుకొనుము, నీ జీవితం వాక్యానుసారముగా జీవించుటకు ఏ ఏ విషయాలు నీకు సవాలుగా ఉన్నాయి?*

☐ యాజమాన్యం యొక్క పద్దతి

గ్రీకు దేశస్తుడు తండ్రిగా యూదురాలు తల్లిగా ఉన్న కుమారుడు తిమోతి, ఎప్పుడైతే పౌలు, సీల యొక్క మిచర్యా ప్రయాణములో పాల్గొన్నప్పుడు, పరిచర్య ఫలభరితముగా ఉండునిమిత్తము తిమోతీని సున్నతి చేయించుకున్నాడు (అపో. 16:3). అంతకుముందు గ్రీసు దేశములోనుండి మారుమనస్సు పొందిన తీతును సున్నతిచేయించుకొను విషయములో తిరస్కరించినాడు, ఈ పరిస్థితులలో పరిచర్య యొక్క ప్రాముఖ్యతను బట్టి వివిధ రకాలుగా స్పందిస్తున్నాడు,

తీతు విషయములో విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడతాము అను సత్యము విషయమై నిలబడినాడు, ఒక అన్యుడు యూదా ఆచారాలను పాటించుటకు క్రైస్తవ స్వాతంత్ర్యమును తక్కువ చేయకూడదు, తీతు సున్నతి పొందాలి అని విషయములో పౌలు భక్తుడు గట్టిగా నిలబడినాడు, అపోస్తులులకార్యములు 15లో అన్యులలోనుండి రక్షింపబడిన వారికి సున్నతి అవసరము లేదని యెరూషలేము సంఘము సూచించింది.

అపోస్తులులకార్యములు 16వ అద్యాయములో తిమోతీని సున్నతి చేసుకోవాలి పౌలు భక్తుడు చెప్పినాడు, ఎందుకు? రక్షింపబడుటకు కాదు, అన్యజనులలో పరిచర్య ఫలభరితంగా ఉండుటకు సున్నతి చేయించుకొనెను.

√1కొరింథీ. 9:19:23 వరకు చదువుము,

పౌలు భక్తుడు ఈ పద్దతిని కొరింథీ సంఘమునకు కూడా ఉందాహరణగా చెప్పినాడు, సువార్త నిమిత్తము,పౌలు భక్తుడు వాక్యానుసారమైన పద్దతులు జోక్యంకాని ప్రాంతాలలో తాను అర్పణలు అర్పిస్తూ వచ్చినాడు, తాను వాక్యానుసారమైన పద్దతులలో ఏనాడు రాజీపడలేదు, పరిచర్యకోసం మాత్రమే కాక తనకు స్వాతంత్ర్యం ఉందని ఏనాడు అర్పణలుచేయలేదు.

ఇది క్రైస్తవ్యములో ఒక ప్రాముఖ్యమైన పద్దతిని కలిగియున్నది. ఒక పరిస్థితులలో అనుకూలమైనది మరియొక చోట కాకపోవచ్చు, ప్రభావవంతమైన పరిచర్యకొరకై నాయకుడు కొన్ని స్వాతంత్ర్యముకు లోబడవలసి వస్తుంది. అది కూడా ఎవరిని నొప్పించకుండా చేయవలసియున్నది. ఈ విషయాలలో బైబిల్ పరమైన బోధ ఏమిలేదు, కాని వ్యక్తిగతమైఒప్పుదల మరియు సాంప్రదాయమైన అబ్యాసనము కొరకు చేయవలసి వస్తుంది.

గారీ ఆఫ్రికాలో మిషనరీగా ఉన్నాడు. గారీ పూర్తి గడ్డంపెంచుకొని తన దేశములో పెరిగినాడు, ఈ గడ్డం అనేది అధికారానికి, వయస్సుకు గుర్తుగా ఉంటుంది. వారి గోత్రము యొక్క ప్రధాని ఎల్లప్పుడు పొడుగైన గడ్డంను పెంచుకొని ఉంటాడు. గారీ గడ్డం తాను సువార్త పరిచర్యచేస్తున్న ప్రాంతములో ఒక గౌరవాన్ని తీసుకు వస్తుంది. యాజమాన్యము పద్దతులను అనుసరించి పొడవైన గడ్డమును ఉంచుకునేవాడు.

రిక్ ఆసియాలో మిషనరీగా ఉండేవాడు, ఈ గడ్డం పెంచుకొనుట ఒక ప్రత్యేకమైన వ్యక్తిగతంగా తన్ను తాను కనపరచుకొనుట. ఈ దేశమునకు మారిన వెంటనే తన గడ్డం వలన పరిచర్య ఫలభరితముగా లేదని రిక్కు అర్దమైంది. యాజమాన్యం యొక్క పద్దతిని బట్టి తాను గడ్డమును తీసివేసినాడు.

గడ్డం ఉంచుకొనుట తప్పా లేక ఒప్పా? ఈ రెండుకాదు, వీరిద్దరూ యాజమాన్యం యొక్క పద్దతిని నేర్చుకున్నారు దేవుడు నన్ను ఉంచిన ఆ పరిస్థితిలో మంచి పరిష్కారము ఏమిటి?

*♦ నీ చుట్టూ ఉన్న ప్రజలను క్రీస్తు కొరకు సంపాదించునట్లు యాజమాన్యము యొక్క పద్దతి ఏ ఏ విషయాలలో అవసరమో నీవు కనుగొన్నావా?*

☐ భాధ్యత యొక్క పద్దతులు : నేను ఎవరికి జవాబుదారిని.

తరచుగా నా తోటి విధ్యార్థులను అడుగుతుంటాను, నేను మీ హేండ్ బుక్ యొక్క పద్దతులకు ప్రాధ్యాతనివ్వవచ్చా? మేము పద్దతులకు ప్రాధాన్యతనిస్తాము.

లోబడుటకు ఏది సులువుగా ఉంటుంది? అని నేను అడుతాను, దాని నియమము ఈవిధంగా ఉంటుంది, అర్ధరాత్రి లో తప్పక వెలుతురు కావాలి, లేక ఒక పద్దతి ఈవిధంగా చెపుతుంది, నీవు పరిచర్యకొరకు సిద్దపడుచున్నావు, తిరిగి

మరలా మంచిగా ప్రారంబించుటకు త్వరగా పడకమీదకు వెళతావా? మరియు ప్రతీరోజు ఉదయాన్నే నీ తరగతి పై దృష్టిని ఉంచుతావా? విధ్యార్థులు ఎక్కువగా ఆలోచించుటకు సులువైన నియమము కన్నా సరియైన విధముగా ఒక పదతులు అవసరము  అని త్వరగా గ్రహిస్తారు.

పద్దతులు మనము వినవచ్చు, విడిపోవు విషయములో మనము జవాబు నివ్వాలి, నీవు ఈ నియమాన్ని కలిగి ఉండలేవు అదేమనగా- ప్రతీరోజు ఒక గ్రాము ఆహారము నిగ్రహము, ఇంకా అదికముగా తినుట అవుతుంది, నా సొంత అదుపు విషయములో దేవునికి నేను బాధ్యుడుగా ఉంటాను.

ఒక ఆఫీసులో ఉద్యోగము చేయుటకు ఒక వ్యక్తికి మంచి సూట్ కావాలి, ఒక మామూలు నాయకుడు మంచి సూట్ వేసుకొని వేదికపైకి వచ్చినట్లయితే!!

దేవుడు వేరు వేరు ఒప్పుకోలు వేరు వేరు వ్యక్తులకు వారి పరిచర్యను బట్టి అమర్చుతాడు, వారి గతవిధానము పాపము విషయములో కూడా, మనము అందరి వలే ఉండము, మనము అందరిని ఒకేలా చూడలేము, మన సహోదరులు, సహోదరీలు వివిధ రకములైన ఒప్పుకోలు కలిగిఉంటారు, ఇది వాక్య భోధవిషయములో విభేదము రానంతవరకు కొనసాగుతుంది, ఇది బైబిల్‌పరమైన స్వాతంత్ర్యమునకు గుర్తుగా ఉంది.

దీనిని బట్టి నేను రెండు విషయములు జ్ఞాపకముంచుకోవాలి :

1) నేను ఇతర వ్యక్తి యొక్క హృదయముకు తీర్పు తీర్చకూడదు, లోకమునుండి వేరుగా ఉండు విషయములో వారే  దేవునికి జవాబు చెప్పుకుంటారు.

2) నేను జాగ్రత్తగా నా సొంత హృదయమును తీర్పు తీర్చుకోవాలి, నేను లోకమునుండి వేరగు విషయములోనేనే దేవునికి జవాబు చెప్పుకోవాలి.

**వారు ఆ రహస్యమును కనుగొన్నారు.**

**కౌంట్ జిన్‌జెన్‌డార్ఫ్ మరియు మోరావియన్స్**

పదునెనిమిదవ శతాబ్దములో కొంతమంది క్రైస్తవులు మోరావియ పెట్టే హింసలకు తాళలేక జర్మనీకి తప్పించుకొని



పోయినారు, వారు ఉత్తరదిక్కున నికోలస్ ఓన్ జిన్‌జెన్‌డోర్ఫ్ ప్రాంతములో స్థిరపడినారు, ఈయన వారికి నాయకుడుగా ఉన్నాడు, కొన్ని సంవత్సరాలలోనే 300 మంది మోరావియన్స్ ఉత్తరప్రాంతములోని హరన్‌హట్‌లో నివసించినారు.

మోరావియన్స్ నిజమైన పరిశుద్దతకు కట్టుబడియున్నారు. వారు సాధారణమైన వ్యక్తిత్వమును లేఖనాన్ని అనుసరించి జీవిస్తూ వచ్చినారు.వారు జాగ్రత్తగా బైబిల్‌ను ధ్యానిస్తూ , చదువుతూ ప్రార్ధించుటలో తమ్ముతాము సమర్పించుకున్నారు. 1727సంIIలో మోరావియన్స్ 100సంIIలు ప్రతీరోజు 24గంIIలు ప్రార్ధనా మీటింగ్‌ను ప్రారంబించారు.

మోరావియన్స్ సంపూర్తిగా తమ్మును తాము సమర్పించుకున్నారు. ఈ వేరుపడి జీవించు జీవితమునకు కలుగు ఫలితమేమి? దేవుడు వారిని ప్రత్యేకముగా శక్తి వంతముగా వాడుకున్నాడు.

ఇతర క్రైస్తవుల మీద మోరావియన్స్ ప్రభావంచాలా ఉంది, ఈ మోరావియన్ ఒక మిషనరీ, జాన్, చార్లస్ వెస్లీ యొక్క సంభాషణలో పేతురు బోయిలర్ ఒక ప్రాముఖ్యమైన వ్యక్తి. కొన్ని వారముల తరువాత ఆల్డరాగేట్ అనే వీధిపైన జాన్ వెస్లీ రక్షణ యొక్క భద్రత మోరావియన్‌చాపెల్ వద్ద జరిగినది. తాను ఈ దైవీకమైన విశ్వాసుల యొద్దనుండి ఇంకా ఆత్మసంబంధమైన విషయాలు నేర్చుకొనుటకు ప్రయాణము చేసినాడు, వెస్లీనుండి విలియంకేరీ సమర్పణ కలిగిఅనేకమంది విశ్వాసులు మోరావియన్ పరిశుద్దతను ఆశించు విషయములో ప్రభావితం చేయబడినారు.

ప్రపంచమంతయూ మోరావియన్స్ శక్తివంతమైన సువార్తను గూర్చి సాక్ష్యమిచ్చినారు. 1727 లో ప్రారంభమైఆరు నెలలో ప్రార్ధనా కూడికలకు 26 మంది మోరావియన్స్ తమకు తమే ఈ మిషనరీ పరిచర్యకు సహాయపడినారు. విదేశీ



Image: "Portrait of Count Zinzendorf" by J. Archer, The Life of Nicholas Lewis Count Zinzendorf (1838), retrieved from https://commons.wikimedia.org/wiki/File:Portrait_of_Count_Zinzendorf.jpg, public domain.

పరిచర్యను గూర్చి ప్రొటొసెంట్ సంఘాలకు అన్నిటికి తెలుసు, 18వ శతాబ్దములో ఈ ప్రత్యేకించబడిన క్రైస్తవగ్రూపునుండి 300మందికి పైగా మిషనరీలు పంపబడినారు. ఇంతకు ముందున్న ప్రొటోస్టెంట్ మిషనరీలు ఈ మోరావియన్స్ ద్వారాసే పంపబడినారు. వారి ప్రపంచమును మార్చుటకు దేవునికి ఏర్పాటుచేయబడినవారు, దేవుని చేత వాడబడినారు.

**పాఠము 4 ఒక్క పేజీలో ....**

√ పరిశుద్ధత అనగా దేవునికి ప్రత్యేకించబడుట. క్రింద కొన్ని ఉదాహరణలు :

- పరిశుద్ధ దినము
- పరిశుదమైన వస్తువులు
- పరిశుద్ధ స్థలములు
- పరిశుద్ధ జనాంగము

√ పరిశుద్దత అనగా పాపమునుండి వేరగుట, ఎందుకనగా దేవుడు పాపమున ద్వేషిస్తాడు, దేవుని ప్రజలు పాపము ద్వేషిస్తారు.

√ పరిశుద్దత అనగా దేవునికి ప్రత్యేకించబడుట, పాపమునుండి ప్రత్యేకించబడుటకు గల లక్ష్యము ఏమనగా దేవునికి ప్రత్యేకించబడుటకు.

√ పరిశుద్ధముగా జీవించుటలో అభ్యాసము వలన ప్రపంచానికి ఇశ్రాయేలీయులు సాక్ష్యముగా ఉన్నారు, పరిశుద్ధతలో శిక్షణ పొందుకొనుట ద్వారా విశ్వాసులు లోకమునకు సాక్ష్యులుగా ఉంటారు.

బైబిల్ పరమైన ప్రత్యేకత హృదయములో ప్రారంభమగుతుంది.

√ లోకమునుండి వేరగుట యొక్క పద్ధతులు :

- ఆధునిక పద్ధతులు
- అధికారము యొక్క పద్ధతులు
- నిగ్రహము యొక్క పద్ధతులు
- యాజమాన్యం యొక్క పద్ధతులు
- భాద్యత యొక్క పద్ధతులు

**పాఠము యొక్క ఎసైన్మెంట్**

1) నీ సమాజములో ప్రత్యేకముగా ఉండుటకు క్రైస్తవులకు కష్టతరమైనదానిని ఒకటి ఎన్నుకొనుము, ఈ అద్యాయములోని పద్ధతులను ఉపయోగిస్తూ క్రైస్తవులు నీవు ఎన్నుకున్న ఆ విషయమునుంది వారున దేవునికి ఏవిధముగా ప్రత్యేకింపబడగలరో 1లేక 2పేజీల వ్యాసమును వ్రాయుము. 2) కొరింధీ. 6:16-18వచనాలను ఉటంకిస్తూ తరువాత తరగతిని ప్రారంభించవలెను.

# పాఠం - 5

# పరిశుద్ధత అనగా చెదరిపోని మనస్సు

# "పరిపూర్ణమైనది"

**<u>పాఠము యొక్క లక్ష్యములు :</u>**

ఈ పాఠము ముగిసే సరికి విధ్యార్ధి ఈ క్రింద చెప్పబడిన విధముగా ఉండాలి:

1. పాత నిబంధనలోని "పరిపూర్ణత" అనే పదము చెదరిపోని మనస్సును సూచిస్తుందని అర్ధంచేసుకోవలెను
2. విడిపోయే మనస్సు వలన కలిగే ఆత్మీయ అపాయమును అర్ధంచేసుకోవలెను
3. ప్రశ్నించకుండా "అవును" అని చెప్పుచూ దేవునికి లొంగిపోవుట
4. కీర్త. 86:11,12 వచనాలను కంఠస్తం చేయండి

**<u>కాలేబు : చెదరిపోని మనస్సు కలిగిన వ్యక్తిత్వముగలవాడు.</u>**

ఇశ్రాయేలు ప్రజలు వాగ్దానము చేయబడిన కానాకు అతి సమీపముగా ఉన్నారు, దేవుడు వారిని అరణ్యము గుండా 40 సం॥ తీసుకొని వాగ్ధానదేశమునకు దగ్గరగా తీసుకువచ్చినాడు. మోషే ఆ కానాను దేశమును వేగు చూచుటకు కొందరిని పంపగా వారు ఆ దేశమును వేగుచూసి దానిలోని ద్రాక్షాగెల యొక్క పరిమాణమును వివరిస్తూ వచ్చినారు, కాని ఆ కానానీయులతో తమ్మున పోల్చుకుంటే వారి దృష్టి వారు మిడతల వలే ఉన్నాము అని చెప్పినారు.

అయితే వారిలో ఇద్దరు మాత్రమే మంచి వర్తమానమును తీసుకువచ్చినారు. వారే కాలేబు, యెహోషువాలు వీరు ఆ దేశముపై విజయము పొందగలము అనే వర్తమానమును చెప్పినారు. కాలేబు ఈ విధంగా చెప్పినాడు - మనమువెళ్ళి ఆ దేశమును స్వాదీనము చేసుకుందాము, వారిని జయించుటకు మనము చాలును. యెహోషువా కూడా ఈ వర్తమానమేే చెప్పినాడు. ఆ పట్టణ గొప్ప గోడలను మరియు బలవంతులను చూసినారు.

కాని యెహోషువా కాలేబులు ఇతరులు చూసినదానికి వేరుగా చూసినారు. ఇశ్రాయేలీయునలను ఐగుప్తునుండి తీసుకువచ్చిన దేవుడు తమ్మును కానాను చేర్చగలడు అని చూస్తూ వచ్చినారు. వారు ఫరో సైన్యమును, ఎరికో గోడలను కూల్చినది చూసినారు, వారు అబ్రహాము దేవుడు, మోషే దేవునిని చూసినారు, దేవుడు వారిని గూర్చి ఈవిధంగా చ్పెనాడు - "యెహోషువా, కాలేబులు తమ పూర్ణహృదయముతో నన్ను వెంబడించినారు"(సంఖ్యా 14:24).

ఇశ్రాయేలీయులు దేవునిని నమ్మనందున ఆ తరము వారందరిపై కోపపడి వారు చనిపోవువరకు వారిని అరణ్యములో సంచరింపజేసెను.40 సం॥ల తరువాత వారు కానానులో ప్రవేశించినారు, ఇప్పుడు భూభాగాన్ని విభజించే సమయము, కాలేబు 80సం॥రాలు కలవాడై యెహోషువాతో ఈవిధంగా చెప్పినాడు. మోషే నన్ను పంపిన దినమునుండి ఇప్పటికి నేను బలముగానే ఉన్నాను, కాబట్టి నాకు ఇప్పుడు ఆ కొండప్రాంతాలు నాకు ఇమ్ము దేవుడు చెప్పినట్లుగా అక్కడ ఉన్న బలవంతులను నేను తరిమికొట్టెదను. (యెహో. 14:11,12).

కాలేబుకు అలాంటి నమ్మకము ఎక్కడునుండి కలిగినది? "చెదరిపోని మనస్సు" దేవుడు చెప్పినట్లు కాలేబు దేవునిని పూర్ణహృదయముతో వెంబడించినాడను, తాను "చెదరిపోని మనస్సు" కలవాడు.

**<u>పరిపూర్ణమైన మనస్సు చెదరిపోని మనస్సు :</u>**

చారిత్రిక పుస్తకములు చెపుతున్నది ఏమనగా దేవుడు ఏవిధంగా ఉండాలని అనుకున్నాడో ఇశ్రాయేలీయులు ఆవిధంగా ఉండుటలో విఫలమైనారు.వారు దేవుని ప్రణాళికనుండి దూరమై తిరిగినారు, మారుమనస్సు పొందుటకు దేవుడ పిలుపు నిచ్చినాడు. అయితే వారు మారుమనస్సు పొందుటకు బదులు అబద్ద దేవతలవైపుకు తిరిగినారు. వారి విఫలతను బట్టి ఓడిపోయి చెరకు కొనిపోబడినారు, వారు మహిమకు బదులు సిగ్గుపరచబడినారు.

మరియు వారు దేవునియందు అవిశ్వాసమును కలిగియున్నారు, చారిత్రిక పుస్తకములు - ఎంతో మంచి దేవునికి అపనమ్మికతో ఉన్నప్పటికి, కొంతమంది నమ్మకముగా దేవునిని సేవించిన పరిశుద్ధులను గూర్చి చెపుతున్నాయి. యౌవ్వన మోయాబీ స్త్రీలు కూడా దేవునిని వెంబడించినారు (రూతు). చెరలో కూడా (2రాజు) యూదుల యౌవన స్త్రీలు దేవుని పిలుపుకు లోబడి దేవుని ప్రజలను రక్షించింది (ఎస్తేరు), వీరందరూ దేవునిని తమ పూర్ణహృదయముతో దేవునిని వెంబడించారు వీరందరూ పరిశుద్ధులు.

చారిత్రిక పుస్తకాలు చెప్పుచున్నది ఏమనగా పరిశుద్ధత అనగా పూర్ణహృదయముతో యాదార్ధముగా దేవునినిసేవించుట. పరిశుద్ధత అనగా పరిపూర్ణ ప్రదర్శన కాదు. పరిశుద్ధత అనగా "చెదరిపోని మనస్సుతో దేవునిని సేవిచుట".

పరిపూర్ణత అనే మాటకు పాతనిబంధన యొక్క పాత తర్జుమా హీబ్రూలో "షాలేమ్" నుండి తర్జుమా చేయబడినది, ఈ షాలేమ్ అను మాటకు అర్ధం, "సంపూర్ణత" పరిపూర్ణత అనగా సంపూర్ణత- పరిశుద్ధత అనగా సంపూర్ణముగా దేవునికి లోబడుట.

షాలేమ్ అను మాట హీబ్రూ భాషకు మరియొక మాట దగ్గరగా ఉన్నది ఏమనగా షాలోమ్ అనగా సమాధానము, దేవుని ముందు పరిపూర్ణముగా ఉండుట అనగా దేవునితో సంపూర్ణంగా సమాధానముగా ఉండుట.

పరిపూర్ణ హృదయమును కలిగి ఉండుట అనగా పరిపూర్ణ, చెదరని మనస్సు కలిగి యదార్ధతన కలిగియుండుట. చారిత్రిక పుస్తకములలో పరిపూర్ణత లేక చెదరిపోని మనస్సను గూర్చి కొన్ని ఉదాహరణలు చూద్దాము.

**<u>చెదరిపోని ఉద్దేశముతో ఉన్న సైన్యము :</u>**

సౌలు రాజు చనిపోయిన తరువాత ఉత్తరాన ఉన్న సమూహము రాజైన ఇష్బోషేతును వెంబడించింది ఆ సమయములో యూదా అంతయూ దావీదును వెంబడించింది. ఉత్తర గోత్రములకు వ్యతిరేకముగా యూదా రాజైన దావీదు రెండు సం॥రాల పాటు యుద్దము జరిగింది, రెండు సం॥రాల తరువాత ఇష్బోషేతు తన సొంత సైనికుని చేత చంపబడినాడు. ఇశ్రాయేలీయులందరి మీద దావీదునే ఏకగ్రీవంగా రాజుగా ఎన్నుకున్నారు. ఇప్పుడు ఒకేరాజు క్రింద రాజ్యము ఐక్యముగా ఉన్నది.

"ఇశ్రాయేలీయులలో కడమవారందరూ దావీదును రాజుగా చేయుదమని కోరుకొనిరి" (1దినవృ. 12 :38)

పూర్ణ హృదయముతో సైన్యమంత దావీదును రాజుగా చేయుటకు హెబ్రోనుకు (షాలేమ్) వచ్చింది. పాత తర్జుమాలో పరిపూర్ణ హృదయముతో అని ఉంటుంది. పరిపూర్ణత అనగా ఆ సైన్యములో ఎవ్వరూ పాపము చేయనివారు ఉన్నారుఅని కాదు, దీని అర్ధమేమనగా ఆ సైన్యమంతయూ దావీదునకు యదార్ధముగా కట్టుబడి ఉన్నది. వారు ఆ రాజు క్రింద ఐక్యముగా ఉన్నారు. ఈ వచనములో షాలేమ్ అనేది మత పరమైన మాట కాదు, ఇది రాజీయ పదము. షాలేమ్ ఈనగా రాజుతో యదార్ధముగా ఉండుట.

**<u>విరుగగొట్టబడని రాళ్ళతో బలిపీఠమును కట్టుట :</u>**

ఇశ్రాయేలీయు వాగ్దాన దేశములోనికి ప్రవేశించినప్పుడు, యెహోషువా ఏబాలు కొండపైన ఒక బలిపీఠమును నిర్మించినాడు. యెహోషువా ఎలాంటి ఇనుము శబ్ధము లేకుండా విరుగగొట్టబడని రాళ్ళతో ఒక బలిపీఠమును కట్టినాడు. (యెహో. 8:31), విరుగగొట్టబడని అనగా ఒక విధమైన పరిపూర్ణతకు సాదృశ్యముగా ఉన్నది. షాలేమ్ అనగా విడగొట్టబడని అని అర్ధము.

**<u>చెదరిపోని హృదయము :</u>**

ఆలయము యొక్క సమర్పణ, చెదరిపోని మనస్సులతో దేవునిని సేవించుటకు సలోమోను పిలచినాడు. (1రాజు.8:61), "కాబట్టి ఆయన నియమించిన కట్టడలను అనుసరించి నడచుకొనుటకు ఈ దినమందున్నట్లు ఆయన చేసిన నియమములను చేసుకొనుటకు మీ హృదయము మీ దేవుడైన యెహోవా విషయమై సర్వసిద్ధముగా ఉండునుగాక!!

ఇదే మాట దావీదు క్రింద ఐక్యముగా ఉన్న సైన్యము విషయమై వాడబడింది, అదేవిధముగా విరుగగొట్టబడని రాళ్ళ విషయంలో కూడా ఈ మాటే వాడబడింది. దేవునికి నమ్మకమైన వారిగా ఉండుటకు దావీదు పిలచినాడు. ఇశ్రాయేలు

ప్రజలు చెదరిపోని మనస్సును కలిగియున్నారు. వారు వారి ప్రదేశములలో దేవుని ఆజ్ఞలను పాటిస్తూ ఉన్నారు. చెదరిపోని మనస్సుగలవాడు ఇష్టపూర్వకముగా దేవునికి లోబడుతుంటాడు.

**చెదరిపోని హృదయములు మరియు చెదరినిన హృదయములు :**

దేవుడు ఇశ్రాయేలీయులను చెదరని హృదయముతో తనను సేవించుటకు పిలచినాడు అని చరిత్రలో ఉన్న రాజులైన వారు చూపిస్తున్నారు. దేవుడు చెదరిపోని పరిశుద్ధమైన హృదయములు కలవారిని గూర్చి చూస్తున్నాడు.

**రాజైన సొలోమోను : చెదరిపోయిన మనస్సు గలవాడు.**

ఆలయమును సమర్పించునప్పుడు సొలోమోను చెదరిపోని మనస్సుతో దేవునిని సేవిచుటకు పిలచినాడు, విచారమేమిటంటే సొలోమోను తాను ఇచ్చిన సలహాను తానే పాటించలేకపోయినాడు. "సొలోమోను వృద్ధుడైనప్పుడు అతని భార్యలు అతని హృదయమును ఇతర దేవతలతట్టు త్రిప్పగా అతని తండ్రియైన దావీదు హృదయమువలె అతని హృదయము యెహోవా యెడల యదార్థము కాకపోయెను" (1రాజు 11:4).

సొలోమోను హృదయము చెదరిపోయిన మనస్సు కలిగియున్నది, తాను దేవునిని మరియు ఇతర దేవతలను సేవించినాడు, నీవు యెహోవా యెడలను మరియు ఇతర దేవతల యెడలను యదార్థముగా ఉండనేరరు, 1రాజు ల గ్రంధకర్త, సొలోమోను యెహోవా దేవునికి కట్టుబడి యున్నట్లు చెప్పుటలేదు. సొలోమోను దేవుని ఆలయములో క్రమము తప్పకుండా చెదరిపోయిన హృదయముతో బలులను అర్పించుచున్నాడు.

**దావీదు : చెదరిపోని హృదయముగలవాడు .**

1రాజులు 11:4 లో మనము దావీదు మరియు సొలోమోనుల హృదయ విధానములను చూడగలము, దావీదు హృదయము చెదరనిది, సొలోమోను హృదయము చెదరిపోయినది. మనుషులముగా దావీదు యొక్క వ్యబిచారముతో సొలోమోను ఇతర దేవతను పూజింటతో పోల్చుకుంటే అంత చెడ్డదేమీ కాదు అని అనిపిస్తుంది.

మరి ఎందుకు ఈ రచయితే దావీదు యొక్క మనస్సు దేవుని యొదుట పరిపూర్ణమైన యదార్థముగా ఉన్నది అని వ్రాసినాడు?

పాపము విషయమై ప్రవక్త వచ్చి దావీదును హెచ్చరించిన వెంటనే తాను పశ్చాత్తాపపడినాడు, దావీదు తనను తాను సమర్ధించుకోలేదు, నీ యొదుటనే నేను పాపము చేసినానని పశ్చాత్తాపపడినాడు. దావీదు దేవునిని చెదరని మనస్సుతో సేవించినాడు. దావీదు మనస్సు షాలేమ్‌ను, చెదరిపోనిదై యున్నది.

కీర్త 86లో దావీద చెదరిపోని మనస్సును గూర్చి దాహముగొన్నాడు, తనను చంపజూచువారినుండి తప్పించుమని అదే కీర్తనలో ప్రార్థించినాడు, ఈ ప్రార్ధనా మద్యలో నీ నామమునకు బయపడునట్లుగా నా హృదయమును బాగుచేయుము, దావీదు చెదరిపోని మనస్సుకొరకు, పరిపూర్ణమైన మనస్సు కొరకు ప్రార్థించినాడు.

**రాజైన ఆసా : చెదరిపోయిన మనస్సు గలవాడు.**

క్రీ.పూ 910లో యూదారాజ్యానికి ఆసా రాజుగా ఉండినాడు. తాను దేవునికి సమర్పించుకొని, అబద్ధ దేవతల విగ్రహములను పడగొట్టినాడు. విగ్రహారాధన చేయు ఉన్నత స్థలములను తాను పాడుచేసినాడు, ఎప్పుడైతే గొప్ప సైన్యముతో ఇతియోపియా దేశస్థుడైన జనరల్ జేరా యూదాపై పడినప్పుడు అసా దేవుని సహాయము కొరకు వెలుగెత్తి ప్రార్థించినాడు.

దేవుడు ఆసా ప్రార్ధనను ఆలకించినాడు, కాబట్టి దేవుడు ఇతియోపియా వారిని యూదా, మరియు ఆసా రాజు ముందు ఓడిచినాడు, ఆసా దేవునిపై పూర్ణహృదయమును ఉంచగా దేవుడు గొప్ప విజయమును ఇచ్చినాడు.

20సం॥ గడచిన తరువాత అసా క్రొత్త పరీక్షను ఎదుర్కోవలసి వచ్చింది. ఈసారి ఉత్తర గోత్రముల రాజైన బాషా యూదావారిపై యుద్ధమును ప్రకటించినాడు, ఆ సమయములో ఆసా, దేవునిపై విశ్వాసము ఉంచుటకు బదులు సిరియా రాజైన బెన్ హదాద్‌సైన్యముతో ఒప్పందము కుదుర్చుకున్నాడు, ఈ సారిఅసా అన్యదేశ అధికారిపై తన విశ్వాసాన్ని ఉంచినాడు.

దీనికి ప్రతిఫలముగా ప్రవక్తయైన హన్నాని గొప్ప సైన్యముపై తనకు విజయమిచ్చిన దేవునిని గూర్చి ఆసాకు జ్ఞాపకము

చేసినాడు, దేవుని మీద మీద ఆధారపడినప్పుడు దేవుడు నీకు విజయమియ్యలేదా? మరి ఎందుకు ఇప్పుడు దీని ఎందుకు చేశావు? అయన ముందు భయభక్తులు గలవారికి సహాయము చేయుటకై దేవుని కనులు లోకమంతటా సంచారము చేయుచున్నది. దేవునిపై ఆధారపడినప్పుడు ఆసారాజుకు దేవుడు గొప్ప విజయాన్ని ఇచ్చినాడు, కాని ఇప్పుడు సిరియా రాజుపై ఆధారముంచినాడు కాబట్టి ఆ దేవుడు రాబోవు గొప్ప అపాయమునుండి తప్పించబోవటం లేదు, నీ జీవితకాలమంతా యుద్ధాలు తప్పవు అని రాజైన అసాకు ప్రవక్తయైన హన్నాన్ హెచ్చరిక చేసినాడు.

ఆసా పరిపాలనా చివరి దినాలలో ఇంతకు ముందుచేయబడిన వాగ్దానాల నెరవేర్పు నీడగా జరిగినాయి. ఆసాకు తన వృద్ధాప్యములో రోగముతో బాధపడినప్పటికి కూడా ఆసా దేవునిని వెదకలేదు. (2దినవ్ప 16:12).

అసా పరిపాలన ఇతర రాజులుకంటే కొంచె మంచిగానే ఉన్నది, ఆసా యెహోవా ఆరాధనతో ఎప్పడు కలువకపోయినా తన మనస్సు మాత్రం దేవునివైపు తన మనస్సును చెదరిపోనివ్వలేదు. అసా దేవునిని సంపూర్ణముగా విశ్యసించుటలో విఫలమయినాడు, దీనికారణంగా దేవుడు అనుకున్నది సంపూర్తిగా నెరవేర్చలేకపోయినాడు.

ఆసా జీవితము చెదరిపోయిన మనస్సు గలవారికి వచ్చే అపాయము విషయమై సరియైన ఉదాహరణగా చెప్పవచ్చు. మొదటి సంఘటనలో ఆసా దేవునిని పూర్తిగా విశ్వసిస్తాడు, రెండవ సంఘటనలో తాను దేవుని ప్రజలపై అధికారిగా ఉండాలనుకున్నాడు కాని దేవునిని పూర్ణహృదయముతో అంగీకరించలేదు, ఇతర దేశ అధికారులతో ఉండి చెదిరిపోయిన మనస్సును కలిగియున్నాడు.

**<u>రాజైన అమాజ్యా : చెదరిపోయిన మనస్సు గలవాడు.</u>**

అమజ్యా చెదరిపోయిన మనస్సు యొక్క అపాయమును మనకు చూపించుచున్నాడు, అమజ్యా పరిపాలన ఒక గొప్ప వాగ్దానముతో ప్రారంభమైంది, దేవుని దృష్టికి ఏది ఇష్టమో ఆవిధంగా నడచినాడు, మొదట్లో ఆసా వలే మంచిగానే ప్రారంబించినారు,.

ఏది ఏమైనా ఈ ఇద్దరి వృత్తాంతము గొప్ప అపాయమును గూర్చే చెపుతుంది, ఈ గ్రంధరచయిత చెపుతున్నది ఏమనగా దేవుని దృష్టికి మంచిగానే అమజ్యా నడచినాడు, కాని దావీదు వలే పూర్ణహృదయముతో ఉండలేదు, తాను ఉన్నత స్థలములను తీసివేయలేదు, ఎందుకంటే ఈ దేశ ప్రజలు అబద్ధ దేవతలకు బలులు ఇవ్వటం ఇస్తూనే ఉన్నారు, ఈ విధానం దేశాన్నే గొప్ప ఆపత్తులోనికే తీసుకు వెళ్ళింది.

రాజైన ఆసా వలే దేవునిని చెదరిన మనస్సుతో సేవిస్తూ వచ్చినాడు, అమజ్యా పాలించుట మంచిగా ప్రారంబించినప్పటికి, తరువాత ఏదోము దేవతలను సేవించుట ప్రారంబించినాడు, దీనికి తీర్పుగా దేవుడు ఉత్తర రాజ్యాలను పంపి అమజ్యా రాజ్యాన్ని నాశనం చేసారు. తాను చెదరిన మనస్సుగలవాడు గనుక మొదట తాను పొందిన వాగ్దానము చొప్పున నెరవేర్చబడలేదు, మరియు అమజ్యా దేవుని దృష్టిలో పరిపూర్ణంగా లేడు.

**<u>అబ్యాసములో పరిశుద్ధత : పరిశుద్ధత మనస్సులో ప్రారంభమౌతుంది.</u>**

మనస్సు విషయములో అశ్రద్ధ చూపుచూ, బయటకు కనపరచుకొను విషయములో శ్రద్ధ వహిస్తున్న మతనాయకులైన పరిశయులు శాస్త్రులతో యేసుప్రభువు మాట్లాడినాడు," అయ్యో వేషదారులైన పరిశయులారా, శాస్త్రులారా,మీరు పుదీనాలోను సోపులోను జీలకఱలోను పదియవవంతు చెల్లించి ధర్మశాస్త్రములో ప్రధానమైన విషయములను అనగా న్యాయమును కనికరమును విశ్వాసమును విడచిపెట్టితిరి,వాటిని మానక వీటిని చేయవలసి యున్నది, అంధులైన మార్గదర్శకులారా దోమను వడయగట్టి ఒంటెను మింగువారు మీరే (మత్త. 23:23,24),

ఈ మత నాయకులు ధర్మశాస్త్ర ఆచారములను జాగ్రత్తగా పాటిస్తారు,కాని ధర్మశాస్త్రములోని ప్రాముఖ్యమైన వాటిని పాటించరు, యేసుప్రభువు వారి తప్పు మతమును ఖండించినాడు. దోమను వడియగట్టి, ఒంటెను మింగువారు మీరే, పరిశుద్ధత ప్రారంభమైయ్యేది హృదయములోనే!!

.......నేను పరిశుద్ధుడను ఎందుకనగా నేను .................ధరించుకోను

......నేను పరిశుద్ధుడను ఎందుకనగా నేను .................వెళ్ళను

.......నేను పరిశుద్ధుడను ఎందుకనగా నేనే ....................చూడను

నేను పలానది చేసాను కాబట్టి లేక చేయలేదు కాబట్టి నేను నేను పరిశుద్ధుడను అని నీవు అన్నట్లయితే నీవు పరిసయుడవు.పరిసయుడు ఈ విధంగా ప్రార్ధన చేస్తుంటారు- " నేను చోరులును, అన్యాయస్తులును, వ్యబిచారులనైనను ఈ సుంకరివలెనైనను ఉండనందుకు నీకు కృతజ్ఞతస్తుతులు చెల్లించెదను, వారమునకు రెండు మారులు ఉపవాసము చేయుచూ నా సంపాదనంతటిలో పదియవ వంతు చెల్లించుచున్నానని తనలో తాను ప్రార్ధన చేసుకొనెను. (లూకా 18:11,12), ఈ పరిసయులు లోకమునుండి వారు వేరుగా ఉన్నందుకు సంతోషిస్తారు గాని లోకమునుండి వారి హృదయమువేరుగా ఉండి పరిశుద్ధులుగా ఉండరు. మరియు వారిని గూర్చి యేసుప్రభువు ఈవిధంగా చెప్పినాడు, మీరు సున్నము కొట్టిన సమాధులను పోలియున్నారు, అవి వెలుపల శృంగారముగా అగపడును గాని లోపల చచ్చిన వారి యెముకలతోను, సమస్త కల్మషముతోను నిండియున్నది.

**కొలుచుటకు ఏది సులభముగా ఉంటుంది? లోపల కనపడేదా లేక వెలుపట కనపడేదా?**

**తప్పుగా ఉండుట ఏది సులభం? లోపట ఉండుటనా లేక వెలుపట ఉండుటనా?**

**దేనిని మనము ఎక్కువగా శ్రద్ధ వహిస్తాము? లోపల విషయాలనా లేక వెలుపట విషయాలనా?**

**<u>హిజ్కియా నుండి ఒక ఉదాహరణ :</u>**

ఉపదేశించుటకు ధర్మశాస్త్రమునుండి వేరుపడుటకు దేవునికి పరిశుద్ధులు కావలెను, అయితే దేవునికి ఆచారాలు పాటించుటకన్నా తన ప్రజల మనస్సులే ముఖ్యము.

హిజ్కియా కథలో ఈ ఉజ్జీవమైన ఉదాహరణను మనము చూడగలము, దేవాలయములను పరిశుద్ధపరచిన తరువాత హిజ్కియా పస్కాను మరలా స్థాపిచినాడు, ఈ పస్కాను చేయుటకు దేశమంతటికి పిలుపునిచ్చాడు, ఈ పండుగను చేయటకు ఇశ్రాయేలు ప్రజలందరూ వచ్చునట్లు వర్తమానికులను దేశమంతట పంపినాడు, అయితే అనేకమంది వారిని చూసి నవ్వినారు, ఎగతాళి చేసినారు. ఏది ఏమైనా అషేరు యొక్క కొంతమంది, మనెష్షే మరియు జెబులోను వారు తమ్మును తాము తగ్గించుకొని యెరుషలేముకు వచ్చినారు. (2దినవృ. 30:1, 10, 11)

వారు పస్కాపశువులను వధించుచుండగా తమ్మును తాము సమర్పించుకొననివారు లేరు. ఎందుకనగా చాలా కాలమునుండి ఆయలములో ఆరాధన లేకుండాపోయింది, ప్రజలందరూ అపవిత్రులుగా ఉండి పస్కాను ఆచరించని వారిగా ఉన్నారు, యాజకులు ఏమి చేయగలరు? ఆచారపూర్వకంగానైనా వారు పవిత్రులు కానప్పటికి పస్కానుపాటించుటకు దేవుడు అనుమతినిచ్చినాడు కారణం వారు దేవునిని వెదకుచున్నారు, " ఎఫ్రాయిము మనెష్షే ఇశ్శాఖారు జెబులూను దేశములనుండి వచ్చిన జనులలో చాలా మంది తమ్మును తాము ప్రతిష్టించుకొనకయే విధివిరద్ధముగా పస్కాను భుజింపగా హిజ్కియా పరిశుద్ధ స్థలముయుక్క శుద్ధీకరణము చొప్పున తన్ను పవిత్రపరచుకొనకయే తన పితరులదేవుడైన యెహోవాను ఆశ్రయింప మనస్సు నిలుపుకొనిన ప్రతీ వాని నిమిత్తము దయగల యెహోవా ప్రాయశ్చిత్తము చేయుగాక అని ప్రార్ధింపగా, యెహోవా హిజ్కియా చేసిన ప్రార్ధనను అంగీకరించి ప్రజలను స్వస్థపరచెను (2దినవృ. 30:18-20). ప్రజలు ప్రత్యేకముగా ఉండు ఆచారాలను పాటించనప్పటికి దేవుడు చెదరిపోని మనస్సు గలవారి కొరకు చూస్తున్నాడు. దేవునిని వెదకుటకు ప్రత్యేకపరచుకొనిన వారిని దేవుడు చూస్తున్నాడు.

**<u>పరిశుద్ధ ప్రజలు వారి హృదయములను దేవుని కొరకు ప్రతిష్టించుకుంటారు.</u>**

పరిశుద్ధత అనేది దేవునితోనే మొదలౌతుంది, పరిశుద్ధమైన ప్రతీది దేవునిది. దేవుడు సబ్బాతును (విశ్రాంతిదినము) పవిత్రపరచినాడు. మండుచున్న పొదయొక్క స్థలము, ఇశ్రాయేలీయులలో ప్రధమ సంతానము, ప్రత్యక్షగుడారము, బలిపీఠము, మరియు లేవీలు, దేవుడు వీరిని తన కొరకు వేరుపరచుకున్నాడు. దేవుని సన్నిధికొరకు పవిత్రపరచబడినాం.

పరిశుద్ధత దేవునితో ప్రారంభించబడినప్పటికి మనలను కూడా తనకొరకు పవిత్రముగా ఉండుటకు పిలచుచున్నాడు. "నేను మిమ్ములను పవిత్రపరచెదను'' అన్న వాక్యభాగమును మనము చూడవచ్చు. కాబట్టి పవిత్రమపచుట దేవునికార్యమని గుర్తించాలి. ఏదిఏమైనా మానవుని ప్రతిస్పందనగా పరిశుద్ధత అవసరమని పరిశుద్ధ గ్రంధము చెపుతుంది.

నిర్గమ 19 అద్యాయము ఒక ఉదాహరణనిస్తుంది. ప్రజలయొద్దకు వెళ్ళి వారిని ప్రతిష్టించుము అని దేవుడు మోషేతో ఆజ్ఞాపించిగా, మోషే ప్రజలను ప్రతిష్టించినాడు. మోషే దేవుని ఉద్దేశము కొరకు ప్రజలను ప్రత్యేకపరచినాడు.ఆతరువాత దేవునిని సమీపించుటకు యాజకులను పవిత్రపరచుము " యాజకులైనవారు దేవుని పనికొరకు తమ్మును తాము ప్రత్యేకపరచుకొనుడని దేవునిచే ఆజ్ఞ ఇయ్యబడెను. వారు పరిశుద్ధులు, వారు దేవుని కొరకు తమ్మును తాము ప్రత్యేకపరచుకొనుటకు వెళ్ళిరి.

<u>చెదరిపోని మనస్సు రెండు విషయాలలో కలుగజేసుకొనుచున్నది.</u>

1) తన ప్రజలను వేరు పరచమని దేవుని వాగ్దానము " యెహోవానైన నేనే నిన్ను పవిత్రపరచుదును" దేవుడ తన ప్రజలను పవిత్రపరచుదును.

2) దేవుడు తన ప్రజలను ప్రత్యేకపరచుకొనుడని ఆజ్ఞాపించుచున్నాడు. " మిమ్ములను మీరు ప్రతిష్టించుకొనుడి ఎందుకనగా నేను పరిశుద్ధుడను గనుక మీరును పరిశుద్ధులై యుండెదరు.

దేవుని కృపకు ప్రతిస్పందనగా మనలను మనము ప్రతిష్టించుకుంటాము, పరిశుద్ధులైనవారు తమ్మును తాము ప్రతిష్టించుకొనుటకు ఇష్టపడతారు. ఎలాంటి దాపరికములు లేకుండా తమ్మును తాము దేవునికి సమర్పించుకుంటారు.

లేవీ కాడము 20లో ప్రతిష్టించుకొనుడి అను ఆజ్ఞ ఒక వాగ్దానము వెంబడించినది. మిమ్ములను పవిత్రపరచు యెహోవాను నేనే!! హీబ్రూ భాషలో కూడా అదే అర్ధమునిస్తుంది, దీనిని నేను ఈవిధంగా చెప్పుచున్నాను, నిన్ను నీవు ప్రత్యేకించుకో...నేనే దేవుడను నిన్ను ప్రత్యేకించువాడను (లేవీ. 20:7,8).

పవిత్రపరచుట అనేది దేవుని పని మరియు మన స్పందన కూడా ఉండాలి, మన సొంత ప్రయత్నముల ద్వారా పవిత్రులము కాలేము, మరియు కొన్ని సార్లు ఈ విధంగా అంటుంటాము, దేవుడు నన్ను పవిత్రపరచాలి అని అనుకుంటే నా ప్రమేయం లేకుండానే పవిత్రపరుస్తాడు, ఆయనకు మనలను మనము ప్రతిష్టించుకొనుటను ద్వారా ఆయన కృపకు స్పందిస్తాము, చెదరని మనస్సులకన్నియూ ప్రతిష్టించుకొనుట అవసరమైయున్నది.

పరిశుద్ధత అనేది దేవుని చేత ప్రారంబించబడింది, ఆయన మనలను తన కోసం ఫలించుటకే పిలచినాడు.

కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుచున్నాను, ఇట్టి సేవ మీకు యుక్తమైనది (రోమా 12:1) దేవునికి పూర్తిగా సమర్పించుకొనుటకే పిలుపునిస్తున్నాడు. ఎందుకనగా దేవుడు మనలను పరిశుద్ధులుగాచేస్తానని వాగ్దానము చేసినాడు. పరిశుద్ధత అనేది ఆజ్ఞ మరియు వాగ్దానము.

**<u>పరిశుద్ధులు దేవునికి పూర్ణముగా "అవును" అని చెపుతారు</u>**

సలోమోను, అమజ్యా, ఆసా అనువారు చెదరిన మనస్సు వలన కలుగు అపాయమును చూపిస్తున్నారు, చెదరిని మనస్సు తన ప్రజల పట్ల ఉన్న దేవుని అభిప్రాయము కాదు. పరిశుద్ధ మనస్సు చెదరని మనస్సు, చెదరిన మనస్సు కలిగి ఉండుటలో అర్ధం ఏమిటి? సమాధానముతో కూడిన మనస్సు కలిగి ఉండుటలో అర్ధం ఏమిటి?

క్రైస్తవులు దేవుని సేవచేయువారిగా పిలువబడుచున్నారు, సేవకుడు తన యజమానుడు ఏమి చెపితే అదే చేయాలి ఒక మంచి సేవకుడు దీని కోసమే నేను పిలువబడినానా? అని ప్రశ్న వేయడు, మంచి సేవకుడు తన యజమానుడుఏమి చెపితే అది ఇష్టపూర్వకముగా చేస్తాడు, సేవకుని యొక్క పని యజమానుడు ఏమిచెప్పినా "అవును" అనే చెప్పాలి,

అదేవిదంగా చెదరని మనస్సుతో దేవుని సేవచేయుచున్నప్పుడు ఇష్టపూర్వకముగా దేవుని పిలుపునకు "అవును" అని చెప్పాలి. మోషే ఇశ్రాయేలీయులను చెదరని మనస్సుతో సేవచేయమని చెప్పినాడు. " కాబట్టి ఇశ్రాయేలూ, నీ దేవుడైన యెహోవాకు భయపడుము, ఆయన మార్గములన్నిటిలో నడచుచూ ఆయనను ప్రేమించి నీ దేవుడైన యెహోవాను నీ పూర్ణ మనస్సుతోను నీ పూర్ణాత్మతోనూ సేవించి నీ మేలు కొరకు నేడు నేను నీకాజ్ఞాపించు కట్టడలను అను సరించి నడచుకొందునను మాట కాక నీ దేవుడైన యెహోవా నిన్ను మరి ఏమి అడుగుచున్నాడు?

కాలేజీ విధ్యార్థి అయిన ఎలిజబెత్ ఎల్లోత్ తన డైరీలో ఈవిధంగా వ్రాసుకుంది, నా ప్రభువా నిత్యము నేను నీకు

“అవును” అని చెపుతున్నాను, నేను ఏనాడు వెనుకకు తిరిగి కాదు అని చెప్పనియ్యకుము, సిలువ మార్గమును నాముందు సరాళము చేయుము, వేరే ఏటూ వెళ్ళకుండునట్లు నీ పై ప్రేమను కలిగిఉండనిమ్ము. ఎల్లోత్ చెదని మనస్సు కలిగి దేవుని దృష్టిలో పరిపూర్ణముగా ఉన్నది.

సంవత్సరాలుగా ఆ ప్రార్ధనను వెంబడిస్తుంది, ఎల్లోత్ తన జీవితంలో ఎన్నో సవాలులు ఎదుర్కోంది, ఎక్వాడోర్ అనే ప్రాతములో హూవారాని అనే తెగవారికి సువార్త చెపుతున్నప్పుడు ఎల్లోత్ భర్త జిమ్ ఎల్లోత్ 1956లో చంపబడినాడు, ఆ తరువాత ఎలిజబెత్ తన భర్తను ఎవరైతే చంపినారో వారియొద్దకే మిషనరీగా వెళ్ళింది, నిత్యము అవును అని చెప్పిన ఆ వ్యక్తి తన భర్తను చంపిన ప్రాతానికి వెళ్ళగలిగింది.


పరిశుద్ద హృదయము కలిగినవారు మాత్రమే చెదరని మనస్సు కలవారు. పరిశుద్దమైన వ్యక్తులే నిత్యము అవును అని దేవునికి చెపుతారు. దీని అర్ధం పూర్తిగా దేవునికి లోబడుతున్నట్లు. ఎప్పుడైతే పరిశుద్దులకు దేవుని చిత్తు తెలుస్తుందో తాను ఇష్టపూర్వకముగా లోబడతాడు. అతని హృదయము చెదరిపోదు, అతను దేవునికి సొంతమైనవాడు, తానుసంపూర్తిగా దేవునికి లోబడుతుంటాడు.

పరిశుద్దుడైన వ్యక్తి ప్రతి దినము “అవును” అని చెపుతుఉంటాడు ఎలిజబెత్ నిత్యము దేవునికి అవును అని చెప్పిన తరువాత తాను ప్రతీసారి నిర్ణయాలు తీసుకోవలసి వచ్చేది, ఈమె అనేకసార్లు దేవునికి  అవును అని చెపుతూనే ఉండేది, కాని కొంతమంది క్రైస్తవులు ఒక్కసారి చెపితే జీవితాంతం చెప్పినట్లే అని అనుకుంటారు. దీనిని బట్టి భవిషత్తులో కలిగే ప్రతీ పరీక్షలను తీసివేస్తాడు అని అనుకుంటారు. జీవితాంతం ఒకేసారి నిర్ణయం తీసుకోవటం ప్రాముఖ్యమైన విషయమే కాని, కొన్ని సార్లు సాతానుడు పరీక్ష పెట్టుటకు వస్తుంటాడు. కాబట్టి మరలా మరలా దేవునికి అవును అనుచెప్పుతూ నేను దేవుని సొత్తు అని చెపుతుండాలి. ఇది పరిశుద్ధ జీవితానికి చెప్పు అనుదిన అవును అయి ఉన్నది.

## అతను ఆ రహస్యమును కనుగొన్నాడు

## జార్జ్ ముల్లర్

19వ శతాబ్ధంలో జార్జ్ముల్లర్ ఒక గొప్ప క్రైస్తవుడు, తాను ఐదు పెద్ద అనాధాశ్రమము కటి దాదాపు 10,000 మంది పిల్లలకు పైగా పోషిస్తూ వచ్చినాడు,మరియు అనేకమంది మిషనరీలకు,  తన అనాధలకు సహాయము చేయుటకు వేలకొలది డాలర్లను ప్రోత్సహించినాడు, తాను చనిపోయేటప్పటికి 122,000 మంది పిల్లలకు చదువును అందించినాడు, మరియు 20,00,000 చిన్నపిల్లలకు సహాయం చేసినాడు, మరియు 100 మిలియన్ల పుస్తకాలు కరపత్రికలు పంచినాడు. ఇవి అన్నియూ ఏ ఒక్కరిని ఒక్క రూపాయి కూడా అడగకుండా చేసినాడు, తాను దేవున్ని మాత్రమే సహాయము అడుగుటకు నిర్ణయం తీసుకున్నాడు.



అనాధాశ్రమములు కట్టుటకు దేవుడు ముల్లర్ను ఎన్నుకున్నాడు, ముల్లర్ యాభై సెంట్లు తన జేబులో ఉన్నాయి, ముల్లర్ తన సహాయము కొరకు పూర్తిగా దేవునిపై ఆధారపడినాడు, ముల్లర్ తన దగ్గర ఉన్న యాభై సెంట్లను దేవునికి ఇచ్చి తాను పూర్తిగా దేవునిపై ఆనుకున్నాడు, ఆతరువాత ముల్లర్ ఈవిధంగా సాక్ష్యమిచ్చినాడు ఏనాడు పిల్లలు ఒక్కపూట కూడా అన్నము లేకుండా లేరు. దేవుడే వారి ప్రతీ అవసరతను తీర్చినాడు.

ముల్లర్ తన యౌవ్వన ప్రాయములో చాలా చెడ్డజీవితాన్ని జీవించినాడు. తన పదహారవ సం॥ములో జైలుకు కూడా వెళ్ళివచ్చినాడు, ఏది ఏమైనా తన ఇరవై సం॥రములో తన జీవితాన్ని దేవునికి సమర్పించుకున్నాడు, ఆతరువాత ముల్లర్ తన ఆత్మీయజీవితంలో అనేకసార్లు విజయాన్ని చవిచూసినాడు, అదేసమయములో కష్టాలను కూడా ఎదుర్కొన్నాడు. చివరకు తన ఇరవైనాలుగవ సం॥ములో సంపూర్తిగా దేవునికి తన మస్సులో లోబడినాడు. నేను పూర్తిగా దేవునికినాజీవితాన్ని ఇచ్చినాను.

తన 70వ సం॥ములో సువార్త ప్రకటించుటకు బయలుదేరినాడు, తన 70వ సం॥నుండి 85వ సం॥ము మధ్యలో దాదాపు 40 దేశాలులలో పర్యటించి దాదాపు 3,000,000 మందికి సువార్తను అందించినాడు.



Image: "Mr George Muller" by Frank Holmes, George Müller, The Modern Apostle of Faith (1898), retrieved from https://commons.wikimedia.org/wiki/File:Mr_George_Muller.jpg, public domain.

తన చివరి దినాలలో తన పరిచర్య యొక్క రహస్యము ఏమిటి అని జార్జిముల్లర్ ని అడిగినప్పుడు, తాను ఈ విధంగా సమాధానమిచ్చినాడు, నేను నాకోర్కెలకు అభిప్రాయాలకు చనిపోయిన దినమున మరియు నన్ను అంగీకరించినా అంగీకరించకపోయినా, నా స్నేహితులు నాపై తప్పులు మోపినా మోపకపోయినా, అప్పటినుండి దేవుని ఆమోదం కోసం జీవించినాను. జార్జ్ముల్లర్ చెదరని మనస్సు కలిగినవాడు, తాను దేవుని దృష్టిలో పరిపూర్ణముగా

**పాఠము 5 ఒక్క పేజీలో....**

√ పరిశుద్ధముగా ఉండుట అనగా చెదరిపోని మనస్సుతో ఉండుట

√ షాలేము అనే హెబ్రీ పదము అనగా "చెదరిపోని మనస్సు" ఈ మాట షాలోమ్ కు సంబందించినది, దీని అర్ధం "సమాధానము" సంపూర్ణముగా ఉండుటకు లేక చెదరని మనస్సు మరియు యదార్ధమైన మనస్సు కలిగి ఉంటారు.

√ సొలోమోను , ఆసా మరియు అమజ్యా చెదరిన మనస్సు యొక్క అపాయమును గూర్చి చూపుతున్నారు. వీరందరూ దేవునిని సంతోషపెట్టుటలో విఫలమైనారు, కారణం వారు చెదరిన మనస్సు కలవారు.

√ పరిశుద్ధత అనేది మనస్సులో ప్రారంభమౌతుంది, పరిశుద్ధమైన మనస్సు లేక బయటకు వేషదారణగలవారిని గద్దిస్తూ వచ్చారు.

√ మనము దేవునికి పూర్తిగా ప్రతిష్టించుకోవాలి, దేవుడు మనలను పవిత్రపరస్తాడు. దేవుడు తన కృపకు ప్రతిగా తమ్మును తాము ప్రతిష్టించుకోమని పిలుపునిస్తుంటాడు.

√ పరిశుద్ధులైన ప్రజలు తమ ఇష్టపూర్వకముగా సంపూర్తిగా అవును అనిచెపుతుంటారు.

√ మనము నిత్యము అవును అని చెప్పినట్లయితే దినదినము కూడా అవును అనిచెపుతుండవలెను.

**పాఠము ఎసైన్మెంట్**

1) చెదరని మనస్సును గూర్చి ఒక వర్తమానమును తయారుచేయుము, నీవు సొంతగా విషయసూచికను తయారుచేయుము, లేక ఈ క్రంది విషయసూచికను ఉపయోగించుకొనుము,

ఎ) చెదరిన మనస్సుకు ఒక లేఖన ఉదాహరణ

బి) చెదరిన మనస్సుతో జీవించుట వలన కలుగు అపాయము.

సి) చెదరిన మనస్సుకు చికిత్స

2) కీర్త 86: 11,12 వచనాలను ప్రశ్నిస్తూ తరువాత తరగతిని ప్రారంభించవలెను.

## పాఠము - 6

## పరిశుద్ధత అనగా నీతిమత్త్వము

**పాఠము యొక్క లక్ష్యము:**

ఈ పాఠము యొక్క చివరిలో విద్యార్ధి ఈ క్రింద ఇవ్వబడిన విధముగా ఉండాలి.

1) హృదయము యొక్క లోపల ఉన్న నీతి బయట ప్రవర్తనలో అర్ధంకావాలి.

2) అభ్యాసాత్మకమైన నైతిక నిర్ణయాలకు పరిశుద్ధత యొక్క పద్దతులను అన్వయించాలి.

3) నీ వ్యక్తిగత నైతిక విలువలను సరిచూసుకోవాలి

4) మీకా 6:8 వాక్యభాగమును కంఠస్తం చేయుము.

**యెహెజ్కేలు : దేవుని భవిష్యత్ ప్రణాళికను చూచిన వ్యక్తి**

ఇశ్రాయేలు పరిశ్రమైన దేశముగా లేదు, వారు విగ్రహాలను ఆరాదిస్తున్నారు, పేదలను అవమానిస్తున్నారు, విశ్రాంతి దినమును అవమానిస్తున్నారు, దీనిని బట్టి తీర్పుగా వారిని చెరలో నికి పంపించినాడు, దేవుడు బబులోను దేశంవారిని యెషలేము మీదుకు పోవుటకు మరియు యెరుషలేము దేవాలయమును పడగొట్టుటకు అనుమతించినాడు.వారు పాపములనుండి వేరుగా లేరు కాబట్టి దేవుడు వారి ఆరాధనను అంగీకరించటంలేదు,

ఏది ఏమైనా దేవుడు తన ప్రజలకొరకై ఒక ఉద్ధేశమును కలిగి ఉన్నాడు, దేవుడు దేవాలయమును పడగొట్టిన 10 సం॥ల తరువాత దాని భవిషత్తును గూర్చి బబులోను సమీపములో నివసించుచున్న యెహెజ్కేలుకు ఒక దర్శనమును ఇచ్చినాడు.

యెహెజ్కేలు దర్శనములో చెర దినములు సమాప్తమయినాయి. తీర్పు ముగిసింది, దేవుని సన్నిది నూతన పరచబడింది, దేవాలయము దేవుని మహిమతో నింపబడింది, దేవుడు తన ప్రజల బాహ్యనీతినుండి అందరిని పవిత్రపరచినాడు, వారి రాతి గుండెను తొలగించి మాంసపు గుండెను అనుగ్రహించినాడు, తాను తన వాగ్దానమును నెరవేర్చినాడు, నేను నా ఆత్మను నీలో ఉంచెదను, నా ఆజ్ఞలను అనుసరించి నడచునట్లు చేయుదును, ఇశ్రాయేలీయులు హృదయం లోపల మరియు పవిత్రులుగా ఉన్నారు.

ఆలయము ఇతరదేశాలనన్నిటిని దీవెనకరముగా ఉండుట యెహెజ్కేలు తన దర్శనములో చూచినాడు. స్వచ్ఛమైన నీరు ఆ ఆలయములోనుండి మృతసముద్రములో కలయుట చూస్తున్నాడు, చెట్ల ఫలములు, మరియు ఆకులు స్వస్థత కొరకు ఉన్నాయి, ఏదేను యొక్క అందయు తిరిగి పొందుకుంది. ఈ చివరి వాక్యములో మహిమగల మాట ఉన్నది, అది ఏమనగా ఆ సమయమునుండి "ప్రభువు అక్కడు నివసిస్తున్నాడు".(యెహె.48:35)

ప్రజలకొరకైన దేవుని ప్రణాళిక నెరవేరింది, పరిశుద్ధులైన వారు తమ పరిశుద్ధదేవుని సన్నిదిలో నివసిస్తారు.

♦ ఒక వ్యక్తి పరిశుద్ధుడుగా ఉన్నాడు అనుటకు బాహ్య ఆధారాలను చర్చించండి

**ప్రవక్తలయొక్క సమస్య : ఇశ్రాయేలు పవిత్రులు కాదు**

ప్రవక్తలు విరిగిపోయిన నిబంధన బట్టి దేవుని శిక్షను తన ప్రజలపైకి తీసుకు వస్తున్నారు. ప్రవక్తల పుస్తకాలలో కానివ్వడి పంచగ్రంధాలలో కానివ్వడి "పరిశుద్ధత" అనే మాట దేవునికి సంబంధించినదిగా, ఆయన కొరకు ఏర్పరచిదిగా ఉంది. యెరుషలేము మరియు ఆలయము పరిశుద్ధముగా ఉన్నాయి, కారణం అవి దేవునికి సొంతముగా ఉన్నాయి.

**♦ దేవుడు పరిశుద్ధుడు**

"ఇశ్రాయేలీయుల పరిశుద్ధుడు" అని 21 సార్లు యెషయ తన గ్రంధములో రచించినాడు, సెరాపుల పాట "సైన్యములకు అధిపతియగు యెహోవా పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు సర్వలోకము ఆయన మహిమతో

నిండియున్నది, అని గొప్ప స్వరముతో గాన ప్రతిగానములు చేయుచుండిరి.''

దేవుడు తన పరిశుద్ధతను నీతిని కనపరచుకొనువాడు. దేవుడు తన పరిశుద్ధతను ఇతర దేశములకు కనుపరచుకొనుటను యెహెజ్కేలు చూచినాడు. నేను యెహోవానై యున్నానని అన్యజనులు అనేకులు తెలిసికొనునట్లు నేను ఘనత వహించి పరిశుద్ధ పరచుకొని వారి యెదుట నేను తెలియపరచుకొందును. (యెహె.38:23).

దేవుని తీర్పు చెపుతుంది ఆయన పరిశుద్ధుడు అని, ఇశ్రాయేలీయుల పాపమును బట్టి దేవుడు ఆ స్థలమునుండి బయటకు వచ్చాడు అని మీకా హెచ్చరించుచున్నాడు. మరియు భూమిపైకి వచ్చి ప్రతీ ఉన్నత స్థలములపై వ్యవహరిస్తాడు, పరిశుద్ధ దేవుడు పాపమును సహించలేడు కాబట్టి వారిపై తీర్పును ప్రకటించినాడు.

ఇశ్రాయేలీయులను విమోచించుట ద్వారా ఆయన పరిశుద్ధుడు అని మనకు అర్థమౌతుంది. వారు విమోచించబడినది వారు తగినవారు అనికాదు, ఇతర దేశముల మధ్య తన పరిశుద్ధ నామమును బట్టి విమోచించినాడు.

కాబట్టి ఇశ్రాయేలీయులకు ఈ మాట ప్రకటన చేయుము, ప్రభువగు యెహోవా సెలవిచ్చునదేమనగా ఇశ్రాయేలీయులారా, మీనిమిత్తము కాదు గాని, అన్యజనులలో మీచేత దూషణ నొందిన నా పరిశుద్ధనామము నేను చేయబోవు దానిని చేయుదును, అన్యజనులమధ్య మీరు దూషించిన నా ఘనమైన నామము నేను పరిశుద్ధ పరచుకొందును వారి యెదుట మీయందు నేను నన్ను పరిశుద్ధపరచుకొనగా నేను ప్రభువగు యెహోవానని తెలిసికొందురు, ఇదే ప్రభువగు యెహోవా వాక్కు. (యెహే. 36:22,23).

ఇశ్రాయేలీయుల పాపమును బట్టి దేవుడు తన పరిశుద్ధ నామమును సిగ్గు పొందనియ్యడు. ఇతర దేశముల ముందు తన నామము పరిశుద్ధమైనదని తెలియజేయుటకు తిరిగి వచ్చినాడు.

"ప్రభువగు యెహోవా సెలవిచ్చునదేమనగా జనులలో చెదరిపోయిన ఇశ్రాయేలీయులను నేను సమకూర్చి, జనుల సమక్షమున వారి మధ్యను నన్ను నేను పరిశుద్ధ పరచుకొందును. అప్పుడు నా సేవకుడైన యెకోబుకు నేనిచ్చిన తమ దేశములో వారు నివసించెదరు.'' (యెహే.28:25)

ఇది తిరుగులేని వాగ్దానము, ఇశ్రాయేలీయులను విమోచించి తమ గృహములకు తీసుకువచ్చుట ద్వారా దేవుని యొక్క పరిశుద్ధత అర్థమౌతుంది. చెరకు పంపిన ప్రతీ ఒక్కరిలో తన పరిశుద్ధత ఉంటుందని దేవుడు వాగ్దానము చేసినాడు. పరిశుద్ధత దేవునికి సొంతమైనది.

**♦ <u>ఇశ్రాయేలీయులు పరిశుద్ధులు కాదు</u>**

పరిశుద్ధత దేవునికి సొంతమైనది కాబట్టి ఆ పరిశుద్ధుడైన దేవునితో సహవాసము కలిగి ఉన్నట్లయితే మనము పరిశుద్ధులమే! ఇశ్రాయేలీయులు ఇక పరిశుద్ధులు కాదు ఎందుకనగా వారు దేవునికి లోబడి ఆయన నియమములు పాటించుటకు బదులు వారి పాపపు స్వభావమును అనుసరించి జీవించినారు.

నేను యూదానుండి వేరైపోయినాను, కారణం దాని పాపమును బట్టే అని దేవుడు చెపుతున్నాడు. ఇశ్రాయేలు నీతిగా నడచుటకు తిరస్కరించినది కాబట్టి దేవుడు వారిని తిరస్కరించినాడు అని యెషయా గ్రంథములో చెప్పబడింది.

"వారు పట్టు బయటవేయుటకు పనికిరాదు వారు నేసినది ధరించుటకు ఎవరికి వినియోగింపదు వారి క్రియలు పాపపు క్రియలే వారు బలత్కారము చేయువారే, వారి కాళ్ళు పాపము చేయ పరిగెత్తుచున్నవి, నిరపరాధులను చంపుటకు, అవి త్వరపడును, వారి తలంపులు పాపహేతుకమైనవి, తలంపులు పాడును నాశనమును వారి త్రోవలో ఉన్నవి.'' (యెహే.59:6,7)

యిర్మీయాను దేవుడు గద్దిస్తూ ఈ విధంగా చెప్పినాడు, తెల్లని నారబట్టను పూడ్చిపెట్టుము, తెల్లని నారబట్ట పరిశుద్ధతకు సాదృశ్యము, యిర్మీయా ఆ తెల్లని నారబట్ట మురికిని పీల్చునంతమట్టుకు పూడ్చిపెట్టుము అని చెప్పినాడు, ఇది యూదా యొక్క అపవిత్రతకు సాదృశ్యము. దేవుడు వారిని నీతిమంతులుగా ఉండుటకు ఏర్పరచుకున్నాడు, కాని వారు పాపపు జీవితాలను కలిగి ఉన్నారు.

యెహేజ్కేలు గ్రంథములో దేవుడు ఇశ్రాయేలీయులపై నేరారోపణ చేసినాడు, ఎందుకంటే వారు దేవునిపై తిరుగుబాటు

చేసినారు, దేవునికి లోబడి ఉండుటకు బదులు అన్యరాజ్యాలు ఏవిధంగానైతే ఉన్నాయో ఆవిధంగా వీరు ఉన్నారు. “నీవు నా స్థాయికి తగినట్లు జీవించలేదు, మరియు నాకు లోబడలేదు, దానికి బదులు తమ చుట్టూ ఉన్న రాజ్యాలవలే ప్రవర్తిస్తూ వచ్చారు, ఇశ్రాయేలీయులు నీతిమంతులుగా ఉండలేదు.

చెరకాలములో దానియేలు ఇతర దేశాలముందు దేవునిని తన మహిమార్ధమై వారి అవమానమును ఒప్పుకున్నాడు, ఎందుకు?

“ఇశ్రాయేలీయులందరూ నీ ధర్మశాస్త్రము నతిక్రమించి నీ మాట వినక తిరుగుబాటు చేసిరి, మేము పాపము చేసితిమి గనుక నేను శపించెదనని నీవు నా దాసుడగు మోషే ధర్మశాస్త్రమందు ప్రమాణము చేసియున్నట్లుఆ శాపమును మా మీద కుమ్మరించితివి. (దాని. 9:11).

“అయినను మేలునసహ్యించుకొని కీడుచేయ నిష్టపడుదురు, నా జనుల చర్మము నూడదీసి వారి యెముకల మీద మాంసము చీల్చుచుందురు. ”(మీకా 3:2).

హిజ్కియా నుండి వచ్చినవాడే హిజ్కియా, ఇతను యూదాలోని ఒక శక్తి వంతమైన కుటుంబమునుండి వచ్చినవాడే,కాని యూదా నాయకులను వారి పాపముల విషయములో తప్పుపట్టుటకు ఏమాత్రము వెనుకాడలేదు.

“దాని మధ్య దాని అధిపతులను గర్జన చేయు సింహములు, దాని న్యాయాధిపతులు రాత్రియందు తిరుగులాడుచు తెల్లవారువరకు ఎరలో ఏమియూ మిగులకుండా భక్షించు తోడేళ్ళు. దాని ప్రవక్తలు గప్పాలు కొట్టువారు, విశ్వాసఘాతకులు, దాని యాజకులు ధర్మశాస్త్రమును నిరాకరించి ప్రతిష్టిత వస్తువులను అపవిత్ర పరతురు.” (జఫ.3:3,4).

వారి రాజకీయ అధిపతుల దగ్గరనుండి, మతనాయకుల వరకు దేవుని ధర్మశాస్త్రమునకు వ్యతిరేకముగా పాపము చేసినారు, సమస్య ఏమిటి? మత పరమైన ఆచారాలకన్నా ఎక్కువగా దేవుని పరిశుద్ధతను గూర్చి మరచిపోయినారు. నిజమైన ఆరాధన స్థానములో వ్యర్థమైన ఆచారాలను ఉంచినారు.

**<u>పరిశుద్ధత అనేది ఆచారాలు మరియు ఉద్యోగాలకన్నా మిన్నయైనది</u>**

ధర్మశాస్త్రము యొక్క ఒక ఉద్దేశము ఏమనగా ఇశ్రాయేలీయులు దేవుని సొంతమని నేర్పించుట, విచారకరము ఏమంటే ఇశ్రాయేలీయులు త్వరగా ధర్మశాస్త్రము యొక్క అర్థమును మరచిపోయినారు. ప్రజలందరూ ఆచారాలను వెంబడించినారు. కాని వారి హృదయము పరిశుద్ధముగా లేదు. తన పోలికను ప్రకటించుటకు ఏర్పాటుచేసుకున్న జనాంగము ఇప్పుడు అపవిత్రముగా ఉంది. పరిశుద్ధతగా ఉండుట అనగా ప్రవక్తల గ్రంధాలు ఏమి చెపుతున్నాయి అంటే అంతరంగమందు మరియు బాహ్యమందు నీతిగా ఉండుటే. బబులోను చెరకు క్రీ. పూ. 597 సం॥లో యెహెజ్కేలు కొనిపోబడినాడు. యెహెజ్కేలు 30 సం॥రాలు కలిగి ఉన్నప్పుడు దేవుడు దర్శనాల ద్వారా మాట్లాడుట ప్రారంబించినాడు. యూదా నాయకులైన వారు ఉన్నత స్థలములలో విగ్రహాలను ఆరాదించుట చూసినాడు, దేవుడు దేవదూతలకుయెరూషలేము దేవాలయము యొక్క ఆవరణమంతా శవాలతో నిండియుండునంతగా వారిపైకి తీర్పును రప్పించుమని ఆజ్ఞాపించెను. దేవాలయమును దేవుని మహిమ విడచిపెట్టినది. ప్రజలు పరిశుద్ధముగా లేరు కాబట్టి వారి ఆచారాలు నిష్ప్రయోజనమగా మారినాయి.

**<u>పరిశుద్ధజీవితము అనేది ఆచారలకన్నా మిన్నయైనది.</u>**

ఇశ్రాయేలీయులు తాము పరిశుద్ధముగా ఉన్నామని చెప్పుకొనుచున్నారు. కాని ఆమె పాపముతో నిండిన అపవిత్రురాలు. ప్రజలు పరిశుద్ధమైన ఆచారాలను పాటిస్తున్నారు, వారు దేవున్ని మరచిపోయినారు, వారు ఇశ్రాయేలీయుల పరిశుద్ధుని అవమానించినారు, ఆచారాలను మంచిగా పాటించేవారు పాపపు జీవితాన్ని జీవిస్తున్నారు. ఇశ్రాయేలు ప్రజలు పాపపు జీవితాలను జీవిస్తూ మంచి ఆచారాలను పాటించినట్లయితే అవి అర్థంలేనివిగా ఉంటున్నాయి. పరిశుద్ధత అనేది బలులకన్నా, పండుగలకన్నా మిన్నయైనది. దేవుడు ఈ విధంగా అంటున్నాడు - నేను ఇశ్రాయేలీయుల బలులను విసర్జిస్తున్నాను ఎందుకనగా వారు నీతిని అనుసరిచి నడుచుకొనుటలేదు. “మీ నైవేధ్యము వ్యర్థము అది నాకు అసహ్యము పుట్టించు దూపార్పణము దాని నికను తేకుండా అమావాస్యయు , విశ్రాంతిదినమును సమాజకూట ప్రకటనమును జరుగుచున్నవి,

పాపుల గుంపుకూడన ఉత్సవసమాజమును నే నోర్చజాలను మీ అమావాస్య ఉత్సవములును నియామక కాలములును నాకు హేయములు అవి నాకు బాధకరములు వాటిని సహింపలేక విసికియున్నాను. (యెష 1:13,14),

దేవాలయము ముందు నిలబడి యిర్మియా ఈవిధంగా ప్రకటించినాడు, ఈ మోసకరమైన మాటలపై నమ్మకమున ఉంచకండి, ఇది దేవుని ఆలయము, దేవుని ఆలయము, దేవుని ఆలయము. ఈ ఆలయము పరిశుద్ధమైనది కాదు, ఎందుకు? ఎందుకనగా నీవు జరిపించు ఆరాధనలో నీతిలేదు, దేవుడు హెచ్చరిస్తున్నాడు, వారు ఉపవాసము ఉందురు గాని నేను వారి ఆక్రంధన వినను, వారు దహనబలులను, నైవేద్యమును అర్పింతురు గాని నేను వారిని అంగీకరించను, దేవునికి వ్యర్థమైన ఆచారాలకన్నా మించినది కావలెను.

దేవుడు హోషయాకు ఈ విధంగా సెలవిచ్చినాడు, నేను కోరుకున్నది ప్రేమనే గాని బలులను కాదు, దహనబలులు కన్నా దేవునిని గూర్చిన జ్ఞానమునే కోరుకుంటున్నాను, ఇశ్రాయేలీయులు బలులను అర్పిస్తున్నారేగాని దేవుని నిబంధనను మీరినారు, నీతిలేని దహనబలి వ్యర్థమైనది, దేవుడు వారి బలులను లక్ష్యపెట్టక వారి పాపమును బట్టి వారిని శిక్షిస్తాడు. ఎందుకు?

"ఇశ్రాయేలీయులారా యెహోవా మాట ఆలకించుడి, సత్యమును కనికరమును దేవుని గూర్చిన జ్ఞానమును దేశమంద లేకపోవుట చూచి యెహోవా దేశనివాసులతో వ్యాజ్యమాడుచున్నాడు, అబద్ధ సక్ష్యము పలుకుటయు హత్యచేయుటయు దొంగిలించుటయు వ్యబిచరించుటయు వాడుకయ్యెను, జనులు కన్నము వేసెదరు, మానక నరహత్యచేసెదరు.(హోష. 4:1,2).

ఆమోసు అషూరులచేతిలో ఓడిపోయిన వెంటనే ఉత్తర రాజ్యముతో ప్రకటించినాడు, ఇశ్రాయేలీయులు మారుమనస్సు పొందుటకు చివరి అవకాశముగా ఆమోసు ప్రకటించినాడు. ఇశ్రాయేలీయుల పాపమును ఆమోసు ఎదిరించినాడు. దేవుని ప్రజల పాపము వ్యబిచారము విషయమై, సామాజిక ఘోరమైన అన్యాయమును గూర్చి ఆమోసు ప్రవచించినాడు. ధనవంతులైన ఇశ్రాయేలీయులు వారి ధనమును ఉపయోగించి మతపరమైన పండుగలను కొనుట ప్రారంభించినారు, వారి జీవితాలు పాపపూరితముగా ఉన్నాయి కాబట్టి వారి ఆరాధన వ్యర్థమైనదిగా దేవుడు లెక్కించాడు. మరియు దేవుడు ఈవిధంగా చెపుతున్నాడు -

"మీ పండుగ దినములను నేను అసహ్యించుకొనుచున్నాను, వాటిని నీచముగా ఎంచుచున్నాను, మీ వ్రత దినములలో కలుగు వాసనను నేనే ఆఘ్రాణింపనొల్లను, నాకు దహనబలులు నైవేద్యములు అర్పించినను నేను వాటిని అంగీకరింపను. సమాధానబలులు అర్పించు క్రొవ్విన పశువులను నేను చూడను. మీ పాటల ధ్వని నా యొద్దనుండి తొలగనియ్యుడి, మీ స్వరమండలముల నాదము వినుట నాకుమనస్సులేదు." (ఆమో. 5:21-23).

చెర తరువాత యూదా ఆచారాలకు బదులు పూర్తిగా లోబడుటకు ఇష్టపడుతున్నది, క్రీ.పూ 516 సం॥లో ప్రజలు తిరిగి దేవాలయమును నిర్మించుట ప్రారంబించినారు. వారు నీతి కార్యములు చేయుచున్నప్పటికి వారి జీవితాలు పరిశుద్ధముగా లేవు, చనిపోయినవారిని యాజకుడు తాకినందువలన అపరిశుద్ధుడుగా ఉంటాడు అని హగ్గయి జ్ఞాపకము చేయుచున్నాడు. అదే విధముగా అపవిత్రత అనేది ప్రజల పాపములను బట్టి వారు దేవాలయమును అపవిత్రమేయుటతో ఉంటుంది, నీతి లేని ఆచారాలు వ్యర్థమైనవి, పరిశుద్ధత అనేది ఆచారాలకన్నా మిన్నయైనది.

యూదా వారి ఆరాధనను దేవుడు విసర్జించినట్లు మలాకీ చెపుతున్నాడు, నాకు నీలో ఏమి సంతోషము లేదు, అని సైన్యములకు అధిపతియైన ప్రభువు చెపుతున్నాడు, నేను నీ చేతితో చేసిన నైవేద్యమును అంగీకరించను, యూదా వారి పాపములన బట్టి దేవుడు వారి అర్పణలను అంగీకరించుట లేదు.

ప్రవక్తల పుస్తకాలు స్పష్టంగా చెపుతున్నది ఏమనగా, పరిశుద్ధత అనేది ఆచారాలకన్నా మిన్నయైనది, నీతిగా నడుకోని ప్రతి ఒక్కరూ అపవిత్రులే! అపవిత్రమైన చేతులతో మనము దేవునిని ఆరాధించలేము.

**దేవుని నామము యొక్క పని కన్నా పరిశుద్ధ జీవితము మిన్నయైనది :-**

తన పేరును చెప్పుకొను ప్రజలను దేవుడు విసర్జించియున్నాడు. ఎందుకనగా వారు చేయు పాపము ఎంతో ఎక్కువగా

ఉన్నది. క్రొత్తనిబంధనలో యేసుప్రభువు ఈ విధంగా హెచ్చరించినాడు.

"ప్రభువా ప్రభువా అని పిలచుప్రతివాడు పరలోకరాజ్యము ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రిచిత్తము చేయు వాడే ప్రవేశించును, ఆ దినమందు అనేకులు నన్ను చూచి ప్రభువా, ప్రభువా మేము నీ నామమున ప్రవచిచపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు, అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను, అక్రమము చేయువారలారా, నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును." (మత్త. 7:21-23).

పరిశుద్ధత అనేది దేవుని నామమును ప్రవచించుటకన్నా గొప్పది. పరిశుద్ధత అనేది ఒక వ్యక్తిలోని నీతితో కూడిన అంతరంగ స్వభావము. దేవునికి పరిశుద్ధ హృదయము పరిశుద్ధ చేతులు కావలెను.

ఈ దినమును యిర్మియాలో చెప్పబడినట్లు దేవుడు కాపరులను అడుగుతున్నాడు " నీతి తప్పి తన నగరును స్థాపించువానికి శ్రమ న్యాయము తప్పి తన మేడగదులను కట్టించుకొనుచు, జీతమియ్యక తన పొరుగువాచేత ఊరకయే కొలువు చేయించుకొనువానికి శ్రమ." (యిర్మి. 7:13).

ఈ రోజు ఆమోసు యొక్క దినముల వలే, దేవుడు సంఘములో వాయిద్యములు వాయిస్తూ పాపము చేయువారితో మాట్లాడుచున్నాడు. " మీ పాటల ధ్వని నా యొద్దనుండి తొలగనీయ్యుడి, మీ స్వరమండలముల నాదము వినుట నాకు మనస్సు లేదు." (ఆమోసు. 5:23).

ఈ రోజున మీకా దినాలలో వలే వ్యాపారము చేత ప్రజలను మోసము చేయువారితో దేవుడు మాట్లాడుచున్నడు, " మనుష్యుడా యేది ఉత్తమమో అది నీకు తెలియజేయబడియున్నది, న్యాయముగా నడచుకొనుటకు కనికరమును ప్రేమించుటయు దీనమనస్సు కలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు ఇంతే గదా యెహోవా నిన్నడుగుచున్నాడు. (మీకా 5:8).

పరిశుద్ధత అనేది ఆచారాలు ప్రవచనాలకన్నా మిన్నయైనది, ఈ రోజు ప్రవక్తల దినముల వలే దేవుడు నీతిమంతుల ప్రవర్తనను కనిపెట్టి చూచును.

**<u>పరిశుద్ధత అనది నీతిమత్వం :-</u>**

నీతి గల ప్రవర్తనలో పరిశుద్ధ జీవితమును చూడగలము. పరిశుద్ధ జీవితము పరిశుద్ధ చేతులలో చూడవచ్చు. నీతిలేనిజీవితాలు జీవించినంత కాలం ఇశ్రాయేలీయులు పరిశుద్ధ జనముగా వారు ప్రకటించుకోలేకపోయినారు.

ఎందుకనగా దేవుడు నీతి గల దేవుడు, కాబట్టి తన ప్రజలు కూడా నీతిగానే ఉండాలి, దేవుని ప్రజలు తన దేవుని స్వభావమును కలిగి ఉంటారు. ఎవరైతే విగ్రహాలను పూజిస్తారో, ఆ విగ్రహాల నైతికతనే వారు కలిగిఉంటారు. ఎవరైతే యెహోవాను పూజిస్తారో వారు తమ యెహోవా నైతికతను కలిగి ఉంటారు. నీతిగల పరిశుద్ధులన సృష్టించుటయేదేవుని యొక్క ఉద్దేశము.

యెషయా దేవుని వ్యక్తిత్వమును గూర్చి తెలియజేసినాడు. "యెహోవా మహాఘనత నొందియున్నాడు, ఆయన ఉన్నత స్థలములలో నివసించుచు, న్యాయముతోను నీతితోను సియోనును నింపెను" (యెష. 33:5) అదే విధంగా దేవుని సన్నిధిలో నివసించే నీతిగల వ్యక్తిని గూర్చి యెషయా వివరించినాడు.

"నీతిని అనుసరించిన నడచుకొనుచూ, యదార్ధముగా మాట్లాడుచూ నిర్బందనము వలన వచ్చు లాభమను ఉపేక్షించుచు, లంచము పుచ్చుకొనకుండా తన చేతులను మలుపుకొని హత్య యను మాట వినకుండా చెవులను మూసికొని చెడుతనము చూడకుండా తన కన్నులను మూసికొనువాడు, ఉన్నత స్థలమున నివసించును" (యెష 33:15). నీతి కలిగి దేవుని వ్యక్తిత్వమును కలిగిన వ్యక్తి మాత్రమే దేవుని సన్నిధిలో నివసించగలడు.

పరిశుద్ధులు దేవుడు ప్రవర్తించునట్లు ప్రవర్తిస్తారు. పరిశుద్ధ దేవుని వ్యక్తిత్వమును ప్రతిబింబిస్తారు.

**<u>పరిశుద్ధత అనేది అంతరంగములోని నీతి : హృదయము</u>**

నిజమైన నీతి హృదయములో మొదలవుతుంది, వారిలో ఉన్న ఆచారాలు తమ కొరకు చాలవని ప్రవక్తలకు తెలుసు,

హృదయములో నీతిలేని జీవితము వేషధారణ అవుతుంది. నీతి అనేది హృదయములో మొదలవుతుంది.

ఇశ్రాయేలీయులు ధర్మశాస్త్రాన్ని ఇచ్చిన దేవునిని మరియు ధర్మశాస్త్రమును కూడా విసర్జించారు. అవినీతి కూడా హృదయములోనే మొదలవుతుంది. ఇశ్రాయేలీయులు దేవునియొక్క ఆజ్ఞను మీరినారు ఎందుకనగా వారి హృదయము విగ్రహాల వైపుకు తిరిగినది. వారి హృదయము చెడిపోయినట్లుగా దేవుడు చూసినాడు. తిరుగుబాటు మరియు విధేయత ఈ రెండు హృదయములోనే మొదలవుతాయి, దేవుడు యెషయా ద్వారా ఈ విధంగా మాట్లాడినాడు, నా మాట ఆలకించుడి, ధర్మశాస్త్రము మీకుతెలుసు, మీ హృదయములో దేవుని ధర్మశాస్త్రము ఉన్నది,

యెహెజ్కేలు మరియు యిర్మీయా వీరిద్దరూ దేవుని ప్రజలలో దేవుని ధర్మశాస్త్రము నాటు దినమును చూసినారు, ఆ దినముల తరువాత ఇశ్రాయేలు ఇంటివారితో నేను నిబంధనచేయుదును అని ప్రభువు సెలవిచ్చుచున్నాడు. ధర్మశాస్త్రమును వారి హృదయములో ఉంచెదును, నేను వారి హృదయములో వ్రాసెదను, నేను వారికి దేవుడనైయుందును, వారు నా ప్రజలైయుందురు. (యిర్మీ 31:33).

నేను నూతన హృదయమును నూతన ఆత్మను ఇచ్చెదను, వారి రాతి హృదయమును తొలగించిన మాంసపు హృదయమును ఉంచెదను, అప్పుడు వారు నా నియమములను ఉంచుకొని వాటికి లోబడతారు, వాటి ప్రకారం నడచుకుంటారు, వారు నాకు ప్రజలైయుందురు, నేను వారికి దేవుడనై యుందును.

నీతి అనేది హృదయము నుండే పుడుతుంది, బాహ్యంగా కనపరచుకొనుటతో కాక నిజముగా మారుమనస్సు పొందుటకు యోవేలు పిలుపు నిస్తున్నాడు. నిజమైన మారుమనస్సునుండి ఉపవాసము, కన్నీరు వాస్తాయి. "ఇప్పుడైనా మీరు ఉపవాసముండి కన్నీరు విడచుచూ మనఃపూర్వకముగా నాయొద్దకు రండి, ఇదే యెహోవా వాక్కు, మీ దేవుడైన యెహోవా కరుణావాత్సల్యతగలవాడునైయుండి, తాను చేయనుద్దేశించిన కీడును చేయక పశ్చాత్తాపపడును గనుకన మీవస్త్రములను కాక మీ హృదయములను చింపుకొని ఆయన తట్టు తిరుగుడి. (యోవేలు. 2:12,13).

బాహ్య వేషదారణ సరిపోదు నీతి హృదయములో ప్రారంభమగును.

**<u>పరిశుద్ధత అనేది బాహ్య నీతి : చేతులు :-</u>**

ప్రవక్తల గ్రంథములలో నైతిక ప్రవర్తన అనేది పరిశుద్ధముగా ఉన్నాడు అనుటకు కొలబద్ద, నీతి గల స్వభావము లేక వ్యక్తిత్వము పరిశుద్ధతకు అవసరము. మీకా గ్రంథమునుండి ఒక మంచి నిర్వచనము నీతి విషయమై మనము చూడగలము, దేవుడు తన ప్రజలను నుండి ఏమి కోరుకుంటున్నాడో మీకా వివరిస్తున్నాడు.

"మనుష్యుడా ఏది ఉత్తమమో అది నీకు తెలియజేయబడినది, న్యాయముగా నడుకొనుటయు కనికరమును ప్రేమించుటయు , దీనమనస్సు కలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు ఇంతేగదా యెహోవా నిన్ను అడుగుచున్నాడు." (మీకా 6:8).

నీతిగా జీవించుట అనగా అర్ధం ఇదే : కనికరము మరియు న్యాయముగా ఇతరుల విషయములో ఉండుట, మరియు దేవునికి విధేయత కలిగియుండుట, ప్రవక్తల గ్రంధములలో న్యాయము, కనికరము మరియు విదేయతను గూర్చి నీతిమంతుని జీవితము వివరించుతుంది అని వ్రాయబడినది.

<u>నీతి అనగా కనికరముతో న్యాయముగా ఇతరుల విషయములో కలిగియుండుట.</u>

కొంతమంది హృదయును చేతులను విడదీయాలని అనుకుంటారు, వారు ఈవిధంగా చెపుతుంటారు, నా హృదయము పరిశుద్ధముగానే ఉన్నది, కాని నా చేతులు పాపముతో ఉన్నాయి, నేను నా హృదయముతో దేవునిని ప్రేమిస్తాను గాని, నేను నీతిగల జీవితాన్ని జీవించలేకపోతున్నాను. ప్రవక్తల పుస్తకాలు ఈ విడదీయుటను ఒప్పుకోవు,

పరిశుద్ధమైన జీవితము తన క్రియలద్వారా బయటకు వస్తుంది, తన పరిశుద్ధజీవితమునకు ప్రతిఫలముగా నీతిగల ప్రవర్తన బయటకు వస్తుంది, పరిశుద్ధ హృదయము పరిశుద్ధ చేతులను కలిగి ఉంటుంది.

జకర్య ఇతరుల పట్ల సరియైన విధముగా నీతిమంతులు నడుస్తారు అని వివరించబడింది.

"సైన్యములకు అధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు, సత్యమును అనుసరించి తీర్పు తీర్చుడి.

ఒకరియందొకరున కరుణా వాత్సల్యతను కనపరచుకొనుడి, విధవరాండ్రను, తండ్రిలేనివారిని పరదేశులను దరిద్రులను, బాధపెట్టకుడి, మీ హృదయమందు సహోదరులలో ఎవరికిని కీడు చేయదలచుకుడి. (జక. 7:9,10)

దేశము నీతిని మరచిపోయినదని ఆమోసు ప్రకటించినాడు, ఇశ్రాయేలు ప్రజలు న్యాయమును కాలరాసినారు, ఇశ్రాయేలీయులు దేవునినుండి తొలగిపోయినందుకు పరిష్కారము ఏమిటి? న్యాయము నీటివలే, నీతి వరదవలే పారనివ్వ. నీతిని గూర్చిన ఆసక్తి విషయమై యెషయా ఆమోసుతో పంచుకున్నాడు, ఇశ్రాయేలీయులకు ఇచ్చిన మొదటి వర్తమానము వారు నీతిగల జీవితాన్ని కలిగి ఉండాలని.

"మీరు మీ చేతులు చాచునప్పుడు మిమ్మును చూడక నా కన్నులు కప్పుకొందును మీరు బహుగా ప్రార్థనచేసినను నేను వినను మీ చేతులు రక్తముతో నిండియున్నవి, మిమ్మును కడుగుకొనుడి, శుద&ఇధ చేసికొనుడి మీ దుష్క్రియలు నాకు కనబడకుండా వాటిని తొలగింపుడి" (యెష 1: 15,16).

న్యాయమునకు, నీతికొరకు పిలుమని దేవుడు యిర్మియా ద్వారా పిలుపునిస్తున్నాడు

"యెహోవా ఈలాగు ఆజ్ఞాపించుచున్నాడు, మీరు నీతి న్యాయములను అనుసరించి నడుచుకొనుడి, దోచుకొబడినవానిని బాధపెట్టువాని చేతిలోనువడిఆ విడిపించుడి పరదేశులనైనను తండ్రిలేనివారినైనను విధవరాండ్రనైనను బాదింపకుడి వారికి ఉపద్రవము కలుఉజేకుడి ఆ స్థలములో నిరపరాదుల రక్తము చిందింపకుడి" ( యిర్మి. 22:3).

దేవుడు తన ప్రజలకు ఉండవలసిన స్థాయి ఏమనగా న్యాయము, నీతి, కనికరము. తన ప్రజలు నీతిగా నడవాలని తాను నడచినట్లు నడవాలనని దేవుడు కోరుకుంటున్నాడు.

**నీతి అనేది దేవుని పట్ల విధేయత కలిగిఉండుట**

ఇతరులను కనికరముతో న్యాయముతో వ్యవరించుటను దేవుడు తన ప్రజలలో చూడాలి అని అనుకుంటున్నాడు. ఈ వ్యక్తిత్వము తమ పొరుగువారిపై ఉండాలి. తనముందు విధేయత చూపువారిపై దేవుడు తన దృష్టిని ఉంచుతాడు, ఇది దేవుని ముందు మన వ్యక్తిత్వమై ఉండాలి.

యూదా ఉన్నత స్థలములలో విగ్రహాలను పూజించినాడు, తాను మాత్రమే ఉన్నత స్థలములలో నివసించు దేవునిని అని తన్ను తాను తెలియపరచుకున్నాడు.

"ఉన్నతమైన పర్వతములమీద నీ పరుపు వేసికొంటికి బలి అర్పించుటకు అక్కడికి ఎక్కితివి తలుపువెనుకను ద్వారబంధము వెనుకను నీ జ్ఞాపక చిహ్నమును ఉంచితిని, , (15) మహాఘనుడును మహోన్నతుడును పరిశుద్ధస్థలములలో నివసించువాడను అయినను వినయముగలవారి ప్రాణమును ఉజ్జీవింప జేయుటకును నలిగినవారి ప్రాణమును ఉజ్జీవింపచేయుటకును వినయముగలవారియొద్దను దీనమనస్సు గలవారి యొద్దను నివసించుచున్నాను. (యెష 57:7,15).

మేము నిజమైన దేవునిని నిర్మలమైన హృదయముతో విధేయత కలిగిన హృదయముతో చేరుతాము, మా వినయముతో నీతి కూడా దేవుని పట్ల ఉంటుంది, అదియే పరిశుద్ధత.

దేశము యొక్క వెనుకుబాటును గూర్చి హోషయా ప్రకటించినాడు, దేశము తన వర్తమానమును తిరస్కరిస్తుంది అని తెలుసు, తన వర్తమానమును నిర్లక్ష్యం చేసినప్పటికి దేవునితో పరిష్కారము పొందుటకు ప్రజలకు హోషయా పిలుపునిచ్చినాడు, దేశమంతా దేవునిని విసర్జించినప్పటికి నీతిగల వ్యక్తులు దేవుని మార్గములో నడుస్తారు, తనను ఘనపరచినవానిని దేవుడు ఘనపరుస్తాడు నీతిగా నడుచుచున్నవానిని దేవుడు దీవిస్తాడు.

"జ్ఞానులు ఈ సంగతులను వివేచింతురు, బుద్ధిమంతులు వాటిని గ్రహింతురు, ఏలయనగా యెహోవా మార్గములు చక్కనివి నీతిమంతులు దానిని అనుసరించి నడచుకుందురు, గాని తిరుగుబాటు చేయువారి దారికి అది అడ్డము గనుక వారు త్రొట్రిల్లుదురు." (హోష. 14:9)

**అబ్యాసములో పరిశుద్ధత : పరిశుద్ధ జీవితము యొక్క నైతికత**

పరిశుద్ధత హృదయములో మొదలవుతుంది, కాని అది బాహ్యప్రవర్తనలో అర్థమౌతుంది. ఆలయమును ప్రతిష్ఠించు సమయములో సొలోమోను ప్రజలకు సవాలు చేసాడు, "కాబట్టి ఆయన నియమించిన కట్టడలను అనుసరించి నడచుకొనుటకు

ఈ దినమందున్నట్లు ఆయన చేసిన నిర్ణయములను చేకొనుటను, మీ హృదయము మీ దేవుడైన యెహోవా విషయమైయు సర్వసిద్ధముగా ఉండును గాక!!" (1రాజు. 8:61). అంతరంగ పరిశుద్ధతే బాహ్యమైన పరిశుద్ధత, నీవు మేళ అంతరంగములో పరిశుద్ధత కలిగి ఉన్నట్లయితే నీవు బాహ్యముగా కూడా నీతిగా నడచుకుంటావు,

దేవుని నియమాలను ధర్మశాస్త్రమును పాటించనవసరము లేదుని చెప్పు పాత ఇశ్రాయేలీయులను ప్రవక్తలు వ్యతిరేకించినారు. పరిశుద్ధముగా జీవిచుటకు దేవుని నియమాలను పాటించవలసినవసరము లేదని చెప్పు సంఘాలను ప్రవక్తలైన వారు వ్యతిరేకిస్తున్నారు.

ఈదినాలలో ప్రతీ ప్రవక్త దేవుని నియమాలన పాటించాలని చెపుతున్నారు, కాని నీవు ఆయన ధర్మశాస్త్రమును నెరవేర్చలేవని ఆయనకు తెలుసు. దేవుని ధర్మశాస్త్రము నీతిగా నడువమని చెపుతుంది, ఇదే దేవునికి కావలసినది దేవుని ప్రజలు ఆయన ధర్మశాస్త్రమునకు లోబడాలి.

ఉదాహరణకు మోషే ధర్మశాస్త్రము పరిశుద్ధ హృదయము ఏవిధంగా నడుస్తుందో తెలియజేయుచున్నది,

"నీ పొరుగువారిని హింసింపకూడదు, వాని దోచుకొనకూడదు, కూలివాని కూలి మరునాటి వరకు నీయొద్ద ఉండకూడదు" (లేవీ 19:11). పూర్వ దినాలలో ఏ దినపు కూలి ఆదినముననే ఇచ్చేవారు, ఈ దినాల వలే ఆధునిక ఆర్థిక కార్యాకలాపాలు లేవు, సోమవారపు కొను ఆహారము మంగళవారము కొరకు వాడుకుంటారు, ఏదినమైనా నీవు కూలి ఇచ్చుటకు ఇష్టపడకుపోతే వారికి మరుసటి రోజున ఆహారమునకు కష్టమౌతుంది. ధర్మశాస్త్రము ఏ దినపుకూలి ఆదినముననే ఇవ్వమని చెపుతుంది, నీతిమంతుడైన వ్యాపారి, తన పనివారి పట్ల న్యాయము తీర్చుతాడు.

ప్రవక్తల గ్రంధాలలో మనము న్యాయమును గూర్చి మరియు నీతిని, కనికరమును గూర్చి చెప్పుకున్నాము, నూతన నిబంధనలోని పత్రికలన్నియూ ఈ వర్తమానమునే తెలియజేయుచున్నాయి. ముఖ్యముగా ఈ వర్తమానమును యాకోబు పత్రికలో చూడగలము, దేవుని ప్రజలము అని అనుకుంటున్న వారికి తన పత్రికను వ్రాసినాడు, కాని ఎవరైతే నీతిగా నడచుకోవటంలేదో వారికి పరిశుద్ధముగా ఎలా ఉండాలో మరియు ఎతా నీతిగా నడచుకోవాలో తెలియజేయుచున్నాడు.

♦ పరిశుద్ధులు దైవత్వమును గూర్చి చెప్పుటకన్నా చేస్తారు " వినువారు మాత్రమైయుండి మిమ్ములను మోసపుచ్చుకొనకు వాక్యప్రకారము చేయువారిగా ఉండవలెను" (యాకో. 1:22)

♦ అనాధలపైన, విధవరాండ్రపైన కనికరమును పరిశుద్ధలైన వారు చూపిస్తారు, దేవుని ముందు విడిపోని మరియు పరిశుద్ధమైన భక్తి ఏదనగా అనాధలను పరామర్శించుటయు, బాధలలో విధవరాండ్రను దర్శించుటయు, ఈ లోకమాలిన్యమును అంటకుండా చూచుకొనుటే.!!

♦ పరిశుద్ధులు పేదవారి పట్లను ధనికుల పట్లను ఒకే భావన కలిగి ఉంటారు. పరిశుద్ధులు వారి మాటలను అదుపులో ఉంచుకుంటారు. తాను చెప్పువాటి విషయములో నిలకడగా ఉండువాడు పరిపూర్ణుడు. తన శరీరమును కూడా స్వాధీనములో ఉంచుకొనువాడు.

♦ పరిశుద్ధుడైన వ్యాపారి తన పరివారిని న్యాయముగా చూస్తాడు, " ఇదిగో మీ చేలు కొసిన పనివారికియ్యక మీరు మోసముగా బిగపట్టిన కూలి మొఱ్ఱపెట్టుచున్నది. మీ కోతవారి కేకలు సైన్యములకు అధిపతియగు ప్రభువు యొక్క చెవులలో చొచ్చియున్నవి" (యాకో 5:4).

పరిశుద్ధత అనేది మన జీవితమంతటిని మార్చివేయుచున్నది, మన వ్యాపార విధానమును కూడా మార్చివేస్తుది, పరిశుద్ధుడైన వ్యక్తి నీతిగా నడచుకుంటాడు. మనము దేవుని ముందు పరిశుద్ధులముగా ఉన్నట్లయితే, మనము ఇతరుల ఎదుటకూడా సరియైన విధముగా జీవిస్తాము, అపోస్తులులు మరియు ప్రవక్తల వర్తమానము స్పష్టమైనది : పరిశుద్ధమైన హృదయము మన క్రియలను మార్చుతుంది, పరిశుద్ధులు తమ జీవితంలోని అన్ని విషయాలలో నీతిగానే జీవిస్తుంటార. దేవుని ఉద్దేశము అనేది తమ దైనందిన జీవితములో మరియు వారి హృదయములలో నీతిగా ఉండే ప్రజల రూపములో ఉన్నది.

నీతిమంతుడు తన దైనందిన జీవితంలో ఎలా ఉంటాడు? మన చుట్టూ ఉండే లోకముతో పరిశుద్ధత కలిగిన వ్యక్తి

సంభాషణ ఎలా ఉంటుంది? కొన్ని నిజమైన జీవితాల ఉదాహరణలు చూద్దాము, ఇవి అన్నియూ ఎవరైతే తాము పరిశుద్ధముగా జీవించాము అని అనుకుంటున్నారో వారి యొద్దనుండి వచ్చినవి. విచారకము ఏమంటే వారి పేరులు మార్చబడినాయి, కాని ఆ సంగతులు మాత్రము వాస్తవమైనవి.

టోమ్ అనే కాపరిగారు, కట్టువాడు (గృహములు, బిల్డింగ్‌లు, వంతెనలు ....) తాను ఈ పనిచేయుచున్నప్పటికి తాను ఒక మంచి సంఘములో పరిశుద్ధుడై కాపరిగా ఉన్నాడు, టోమ్ 100 డాలర్లకు ఒక పరికరమును కొనుగోలుచేసినాడు, తాను గృహములకు వాడేవాడు గాని ఆ పరికరము ఎక్కువ కాలము అతనికి అవసరానికి రాలేదు. తాను మరలా ఆ పరికరమును అమ్ముటకు ఇష్టపడినప్పుడు తాను కొనుగోలు చేయువానికి ఈ విధంగా చెప్పినాడు, నేను దీనిని క్రొత్తదిగా కొన్నప్పుడు 200 డాలర్లకు కొన్నాను కాని ఇప్పుడు నీకు 150 డాలర్లకు ఇస్తాను అని చెప్పినాడు. ఆ కాపరి ఇది మంచి వ్యాపారము అని చెప్పినాడు, నేను ఉన్నదానికన్నా ఎక్కువ వెల చెప్పి లాభమును పొందుకున్నాను అని చెప్పినాడు. ఇది ఎవరికి తెలియుట ఇష్టముండదు, ఏది ఏమైన నేను ఈ డబ్బును దేవుని పనికి వాడతాను, పరిశుద్ధులు తమ వ్యాపార విషయములో యదార్ధముగా ఉంటారు అని దేవుడు చెపుతున్నాడు. పౌలు భక్తుడు కూడా ఈ విధంగా చెపుతున్నాడు. " ఒకనితో నొకడు అబద్ధమాడకుడి ఏలయనగా ప్రాచీనస్వభావము దాని క్రియలతో కూడ........" (కొలస్సి 3:9)

జానే ఒక వ్యాపారానికి సెక్రెటరీ, తన కాపరి తన యింటికి వచ్చినప్పుడు - నీ ఆఫీసులో ఏమైనా అవసరాలు ఉన్నాయా? నేను వాటిని ఇవ్వగలను అని చెప్పింది, ఆఫీసులో ఉన్న అవసరాలు ఎవ్వరూ గుర్తుపట్టలేదు,

జానే ఈ విధంగా చెప్పింది ఇది చాలా చిన్నవిషయం, దేవుడు ఈ విధంగా చెప్పుచున్నాడు, పరిశుద్ధులు ప్రతీ చిన్న విషయములోను యార్ధముగా ఉంటారు, పౌలు ఈ విధంగా వ్రాస్తున్నాడు, దేవుడు మనలను తన పోలికలో సృష్టించాడు, కాబట్టి మనము ఆవిధంగానే జీవించాలి. "దొంగిలువాడు ఇకమీదట దొంగిలక అక్కరగలవానికి పంచిపెట్టుటకు వీలు కలుగునిమిత్తము తన చేతులతో మంచి పనిచేయుచు కష్టపడవలెను. (ఎఫె 1:24,28).

బిల్ ఒక వ్యాపారమును నడిపిస్తున్నాడు, తాను అన్ని రికార్డులను ఉంచుకుంటూ ప్రతీ సం॥ము చివరినెలలో టాక్స్ కట్టుచున్నాడు, గత సం॥ము 50,000డాలర్లు లాభము వచ్చింది, అయితే తాను అన్ని టాక్స్ కట్టేటప్పటికి 40,000 లాభము మాత్రమే తేలింది, కొన్ని సార్లు తన వ్యాపారమునకు మంచి పేరు వచ్చుటకు ప్రభుత్వానికి, మరియు ఇతర ఉద్యోగస్తులకు లంచము ఇస్తుండేవాడు,

బిల్ ఈవిధంగా చెపుతున్నాడు, ఏ దేశములో ఏ వ్యాపారము సాగుతుందో నాకు తెలుసు అని అంటున్నాడు, నేను నా కంపెనీ చక్రాలకు కొంచెం గ్రీజు పూయాలి. నేను దశమభాగము చెల్లించి మిగిలిన డబ్బును మంచి పనులకు వాడతాను, యదార్ధవంతులు తమ ప్రభుత్వముతో యదార్ధముగా నడుస్తుంటారు. పౌలు రోమా గవర్నరుకు ఈవిధంగావ్రాస్తున్నాడు, "ప్రతీ వ్యక్తి ప్రభుత్వ అధికారులకు లోబడాలి".(రోమా 13:1)

లిడినాకు తన ఉద్యోగములో సంతోషము లేదు, ఆమె తన సమయమును సంఘము కొరకు పనిచేయుటకు ఇష్టపడుచున్నది, ఆమె పని ఏమనగా ధనవంతుల గృహములలో పనిచేయుచుంటుంది. ఈమె ఉదయం 8.00గం॥నుండి సాయంత్రం 5.00గం॥ల వరకు పనిచేయుచుంటుంది.తాను తన పనికి త్వరగా వెళ్ళి సాయంత్రం త్వరగా సంఘమునకు వస్తుంది. కొన్ని సార్లు ఆలస్యముగా వెళ్ళి సంఘముకు ఆలస్యముగా వస్తుంది, కాబట్టి ఆమె తన కాపరిగారితో నేను పని విషయములో అంతగా పట్టించుకోవటము లేదు, ఎందుకంటే నేను త్వరమగా సంఘములో ప్రార్ధనకు రావాలనిపిస్తుంది.

లిడియా ఈ విధంగా చెపుతుంది నేను పూర్తి సమయము పనిచేయుచున్నానా? లేదా అనేది నా అధికారికి తెలియదు కాని దేవుడు చెపుతున్నాడు పరిశుద్ధులైన వారు తమ పనిలో యదార్ధముగా ఉంటారు అని చెప్పినాడు. దేవుడు వారిని ఉంచిన స్థలములో వారు తమ పనిలో వారి సామర్ధ్యము కొలది పనిచేయుచున్నారు. పౌలు భక్తుడు ఈ విధంగావ్రాయుచున్నాడు.

"దాసులారా మనుష్యులను సంతోషపెట్టు వారైనట్టు కంటికి కనపడవలెనని కాక ప్రభువునకు భయపడిచూ శుద్ధా:తకరణకలవారై శరీరమును బట్టి మీ యజమానులైన వారికి అన్ని విషయములలో విధేయులై యుండుడి,ప్రభువువలన స్వాస్థమును ప్రతిఫలముగా పొందుదుమని ఎరుగుదురు గనుక మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు

నిమిత్తమని మనస్ఫూర్తిగా చేయుడి, మీరు ప్రభువైన క్రీస్తునకు దాసులైయున్నారు" (కొల.3:22-24).

ఆర్ధర్ మిషనరీగా ఉన్నాడు. తాను దేవునిని ప్రేమించి కష్టపడి పని చేయుచుండెడివాడు, కాని అతని నాలుక ఎంతో పదునుగా ఉంటుంది, తన చుట్టూ ఉన్నవారు అనేకులు చాలా బాధపడుతుండెడివారు.

ఆర్ధర్ ఈవిధంగా చెపుతుంటాడు, నేను అనుకున్నది చెపుతాను, నేను చెప్పినది చెప్పినట్లు నీవు అంగీకరించాలి. యాకోబు తన పత్రికలో ఈవిధంగా వ్రాస్తున్నాడు, పరిశుద్ధులైన వారు తమ నాలుకలను అదుపులో ఉంచుకుంటారు.

"నాలుక అగ్నియే నాలుక మన అవయవములలో ఉంచబడిన పాప ప్రపంచమై సర్వశరీరమునకు మాలిన్యము కలుగజేయుచూ ప్రకృతి చక్రమునకు చిచ్చు పెట్టును, అది నరకము చేత చిచ్చు పెట్టబడును." (యాకో. 3:6).

♦ మీ సంస్కృతిలో ఏ ప్రాంతాలలో క్రైస్తవులకు నైతిక శోధనలు ఎదురౌతుంటాయి? క్రైస్తవులు ఎక్కడ తమ దైనందిన జీవితములో తమ గురిని చూపించుటకు శోదింపబడుతున్నారు? ఈ పరిశుద్ధ జీవితము ఏవిధముగా తమ శోదన సమయంలో కనపరచుకుంటాము?

## అతను ఆ రహస్యమును కనుగొన్నాడు
## చియూనే సుగీహర

చియూనే సుగీహర ఒక జపాన్ క్రైస్తవుడు తాను మంచురియా అనే ప్రాంతములో ఇతర దేశాల మిషనరీగా పనిచేసినాడు, 1939 సంIIలో జపానీ కౌన్సిల్ వారికి పరిచర్యచేయుటకు లితుఆనియాకు పంపబడినాడు, అక్కడు ఒక యూదురాలును కనుగొని జపానీ వారు ఈ యూదులను ఎంత హీనంగా చూస్తున్నారో వివరించి చెప్పింది, సుగీహర తన ప్రభుత్వంవారిని జర్మనీ, పోలాండ్ వెళ్ళుటకు అనుమతి అడుగగా తన అనుమతిని ఆ ప్రభుత్వంవారు నిరాకరించినారు.

1940సంIIలో సుగీహర ఈవిధంగా అనుకున్నాడు - ఎలాగైనా వారికి న్యాయము, కనికరము చూపాలి అని అనుకుని తన భార్యతో - నేను ప్రభుత్వానికి లోబడకుండా ఉండలేను, మరియు దేవునికి అవిధేయుడను కాలేను మరియునేను నా మనస్సాక్షిని వెంబడిస్తాను.

సుగీహర అక్కడు ఆశ్రయం తీసుకున్నవారికొరకు చేతివ్రాతతో వీసా కొరకు వ్రాసినాడు. శక్తికి మించి తానుహిట్లర్ నుండి దాదాపు 10,000 మంది ప్రజల జీవితాలను రక్షించినాడు, ఆ తరువాత సుగీహర రష్యా సైనికుల చేత బందిఖబడి దాదాపు 18నెలల పాటు చెరసాలలో ఉంచినారు, ఆతరువాత తిరిగి జపానుకు పంపినారు, తాను ఆ ప్రభుత్వపు నియమాలను మీరినందుకు తనను వెనుకకు పంపినారు.

ఆ తరువాత తాను జీవించుట చాలా కష్టతరమైనది, తాను తన కుటుంబము కొరకు ఆహారము కొనుటకు చాలా కష్టతరమైపోయింది, తాను రక్షించిన యూదులు సుగీహర కొరకు చూసినారు, జపాన్ ప్రభుత్వం యూదులకొరకు పనిచేయుటకు ఏమాత్రము ఒప్పుకోలేదు. చివరకు 1968లో ఒక యూదుల వ్యక్తి సుగీహరను కనుగొని ఇశ్రాయేలు ప్రాంతమునకు తీసుకుపోయినారు.

సుగీహర తాను చేసిన త్యాగమునకు ఈ భూమిలో కొంతవరకు గుర్తించినారు, కాని తాను దేవునికి లోబడినాడు, తాను నీతిమంతునిగా మారినాడు, దేవుని కుమారుడు నీతిగా నడచుకోవాలని సుగీహరకు తెలుసు, తన చుట్టూ ఉన్నవారు కష్టాలపాలవుతున్నప్పుడు తాను చూస్తూ ఉండలేకపోయినాడు. నీతిగా ఉండుట అంటే నీతిగాను, న్యాయముతో కనికరము కలిగి దేవునికి లోబడుతూ దేవునికి విధేయులుగా జీవించుట, చియూనేసుగీహర పరిశుద్ధమైన జీవితమును జీవించినాడు.

## పాఠము - 6 ఒక పేజీలో ....

♦ పరిశుద్ధులుగా ఉండుట అనగా అంతరంగముగాను, బాహ్యముగాను నీతిగా ఉండుట.

♦ నిజమైన నీతికి బదులు ఆచారాలను ప్రవచనాలను ఇశ్రాయేలీయులు అనుమతించారు.

♦ నీతిలేకుండా నీతి కరమైన ఆచారాలు అర్థంలేనివిగా ఉన్నాయి.

♦ నీతి అనేది బయటకు చూపించాలి. అది ఇతరులతో మనము వ్యవహరించుటలో కనపడుతుంది.నీ

♦ నీతిమంతుడైన వానిలో ఈ క్రింది మూడు వ్యక్తిత్వములు ఉంటాయి అని ప్రవక్తలు బోధించినారు

- ఇతరుల పట్ల న్యాయమును కలిగి ఉంటారు.
- ఇతరుల పట్ల కనికరమును కలిగి ఉంటారు.
- దేవుని పట్ల విధేయతను కలిగి ఉంటారు.

♦ క్రొత్తనిబంధనలోని పత్రికలు నీతిగల జీవితమును గూర్చిన ఈ వర్తమానమును తిరిగి చెపుతున్నాయి. పరిశుద్ధుడైన వ్యక్తి నీతిగాని నైతిక జీవితాన్ని జీవించాలి.

1) ప్రపంచములో ఈ దినాలలో ఉన్న నీతిని గూర్చి 2లేదా 3పేజీల వ్యాసమును వ్రాయుము, సాధారణంగా అనుమతిస్తున్న ఒక నైతికమైన పాపమును విషయమును తీసుకొని దాని విషయమై బైబిల్ ఆ పాపమును గూర్చి ఏమి బోదిస్తుందో తెలియజేయవలెను. నీవు పరిచారము చేయుచున్న వారికి అబ్యాసాత్మకమైన సలహాలను ఇవ్వుము

2) మీకా 6:8 ఈ వాక్యభాగమును ప్రస్తావిస్తూ తరువాత తరగతిని ప్రారంబించుము.

# పాఠము - 7

## పరిశుద్ధత అనగా దేవునిని ప్రేమించుట

**పాఠము యొక్క లక్ష్యములు**

ఈ పాఠము ముగిసే సరికి విధ్యార్థి తప్పకుండా

1) దేవునియొక్క అందమైన ప్రేమగల సంబంధమును పొగడుట.

2) తండ్రియైన దేవునిని ప్రేమించిన వ్యక్తిగా యేసుప్రభువును మాదిరిగా వెంబడించుట.

3) లోకము మరియు స్వాతంత్ర్యముగా జీవించుట ఈ రెండు ఒకే కారణమునకు మూలమని గ్రహించుట.

4) మార్కు 12:29-31 వరకు కంఠస్తము చేయుట.

**యోబు : దేవునిని ప్రేమించిన వ్యక్తి :**

యోబు సర్వమును పోగొట్టుకున్నాడు, తన సంపద పోయింది, తుఫాను చేత తన పిల్లలు చనిపోయినారు, తన ఆరోగ్యము క్షీణించినది, తాను బూడిదలో కూర్చోని తనకు వచ్చిన పుండ్లను చిల్లపెంకుతో గోకుకుంటున్నాడు.

తన భార్య తనతో దేవుణ్ణి శపించి నీవు చనిపోమని చెప్పింది, తన స్నేహితులు కూడా తాను చేసిన పాపములను బట్టే ఈ స్థితి వచ్చినదని తనను దూషించినారు. తనను పొగిడినవారు ఇప్పుడు హేళన చేస్తున్నారు,

ఈలాంటి స్థితిలో కూడా యోబు తన సంపదను తనకు తిరిగి ఇవ్వమని దేవునిని ప్రార్థించలేదు, లేక తన శరీరమును స్వస్థపరచమని అడుగలేదు, కాని దేవుడు ఇచ్చెను తానే తీసుకువెళ్ళెను అని చెప్పినాడు, తనను దగ్గరగా ఎరుగనందుకు యోబు ఏడుస్తున్నాడు, " నేను తూర్పుదిశకు వెళ్ళినను ఆయన ఆచట లేడు, పడమట దిక్కుకు వెళ్ళినను ఆయన కనబడలేదు, ఆయన పనులు జరిగించుచు ఉత్తరదిశకు పోయినను ఆయన నాకు కానవచ్చుట లేదు, దక్షిణదిశకు ఆయన ముఖము త్రిప్పుకొనియున్నాడు నేనాయనను కనుగొనలేను". (యోబు 23:8,9)

" నా పరిపక్వ దినములలో ఉండినట్లు నేనుండినయెడల ఎంతో మేలు అప్పుడు దేవుని రహస్యము నా గుడారమును పైగా నుండును. (యోబు 29:4)"

" ఆయన నన్ను బురదలోనికి త్రోసెను, నేను ధూళియు బూడిదనైనట్లున్నాను, నీకు నేను మొర్రపెట్టుచున్నాను అయితే నీవు ప్రత్యుత్తర మేమియు నియ్యకున్నావు, నేను నిలుచుండగా నీవు నన్ను తేరి చూచుచున్నావు. నీవు మారిపోయి నాయెడల కఠినుడవైతివి నీ బాహుబలము చేత నన్ను హింసించుచున్నావు." ( యోబు 30:19-21).

ఇది తన స్నేహితునిచేత మోసపోయిన వాని నిట్టూర్పు. మరియు దేవునిని ప్రేమించినవాని ఆవేదన.

యోబు కథ విచారకరములో ముగియలేదు, దేవుడు మెల్లని గాలిలోనుండి యోబుతో మాట్లాడిన తరువాత యోబు తిరిగి సమాధానమిచ్చాడు, నేను నా చెవులద్వారా వినిననూ ఇప్పుడు నాకన్నులారా చూచుచున్నాను. యోబు తన సంపద తిరిగి వచ్చినదని సంతోషించలేదు, గాని దేవుని సన్నిధి తిరిగి సంపాదించుకున్నందుకు సంతోషించుచున్నాడు.దేవునిని చూసి సంతోషించిన దేవునిని ప్రేమిచిన పరిశుద్ధుడు యోబు భక్తుడు.

**కావ్యగ్రంధాలలో పరిశుద్ధత : దేవునిని ప్రేమించుట**

దేవునిని ప్రేమించుట అనగా అర్ధమేమిటి? దేవునిని ప్రేమించుట అనేది నీ ధనమును సమయమును నీ ప్రాధాన్యతల పై ఏవిధంగా ప్రభావము చూపుతుంది? దేవుని ఆజ్ఞల విషయములో నీకున్న అభిప్రాయములపై దేవుని ప్రేమ ఏవిధంగా ప్రభావము చూపుతుంది.?

యోబు గ్రంధములోను కీర్తనగ్రంధములలోను ధర్మశాస్త్రములో ఇవ్వబడిన వర్తమానమే తిరిగి చెప్పబడుతున్నది. పరిశుద్ధత అనేది దేవునితో సంబంధము, మనము దేవునితో సంబంధము కలిగి ఉంటేనే పరిశుద్ధులముగా ఉండగలము, పరిశుద్ధముగా ఉండుట అనగా దేవునిని పూర్తిగా ప్రేమించుట.

హనోకు, నోవా మరియు అబ్రహాములు పరిశుద్ధులు ఎందుకనగా వీరు దేవునితో నడచినారు. అదేవిధముగా యోబు, దావీదులు కూడా పరిశుద్ధులే ఎందుకనగా వారు కూడా దేవునితో నడచినవారే, యోబు గ్రంధము చెపుతుంది దేవునిని అమితముగా ప్రేమించిన వ్యక్తి యోబు. కీర్తనగ్రందములోని పాటలు మరియు ప్రార్ధనలు దేవునితో ఉన్న దగ్గరసంబంధముతో కూడిన సహవాసమును చూచిస్తున్నాయి.

♦ దేవునిలో సంతోషించిన పరిశుద్ధులు :

పరిశుద్ధులు దేవునిలో సంతోషిస్తుంటారు, వారు వారి సంతోషమును దేవునిలో కనుగొంటారు, పరిశుద్ధుడైన వ్యక్తి దేవునిని సంతోషపెట్టుటకు తన కోర్కెలను అదుపులో ఉంచుకుంటాడు.

ఏది చేయవచ్చో ఏది చేయకూడదో అనే దానిపై తమ పరిశుద్ధతను కొలచుకునే వారు, అది ఎంతో సులభముగా ఉంటుంది. చాలా మంది పరిశుద్ధత అనేది ఒక పనిచేయువారి కాన్న ఒక ఉద్యోగములాగా చూస్తారు, పరిశుద్ధులు దేవునిలో సంతోషిస్తుంటారు, ఉద్యోగము అనేది దేవుని యొద్దనుండి ఒక సంబందమును మాత్రమే కోరుకుంటుంది, కాని దావీదు దేవునితో దగ్గర సంబంధములో ఉండే సంతోషమును గూర్చి సాక్ష్యమిచ్చినాడు. తాను లోతైన సంతోషమును దేవునిలో కనుగొన్నాడు.

నేను ఒక పట్టణములో ఉపదేశిస్తున్నాను, మేము సురక్షితముగా లేని నీరును త్రాగుతున్నాము, ఒక వేడిగా ఉన్న దినమున నేను నా వాటర్ ఫిల్టర్ తీసుకువెళ్లుటకు మరచిపోయినాను, ఆ సమయములో నా తరగతిని ముగించాను,నాకు ఉన్న ఒకే ఒక ఆలోచన, నేను నీరును ఎన్నుకున్నాను, ఎప్పుడైతే నాకు నిజముగా దాహము వేసిందో, నీరు అనేది అన్నిటికన్నా ప్రాముఖ్యమైనదిగా ఉంటుంది.

ఆ రాత్రి నన్ను నేను ఈవిధంగా ప్రశ్నించుకున్నాను, ఈరోజు నేను నీరును ఎంతగా ప్రాముఖ్యముగా కోరుకున్నానో అలాగే దేవుని కొరకు దప్పికగొనుచున్నాను. దానికన్నా నాకు ఈ ప్రపంచములో ఏమైనా ఉన్నదా?దావీదు దేవునికొరకు ఎంతో దాహముగొనినాడు,దుప్పినీటి వాగులకొరకు ఆశపడుచున్నట్లుగా దేవా నాప్రాణము నీకొరకు ఆశగొనుచున్నది. నాదేవా నా ప్రాణము నీకొరకు ఆశపడుచున్నది. దావీదు తన దాహమును దుప్పి ఏవిధంగనైతే దాహముకొరకు పరుగెడుతుందో దానితో పోల్చుకున్నాడు. ఒక దప్పికగొన్న దుప్పి నీటికొరకు ఎంతో ఆశకలిగి ఉంటుంది. పరిశుద్ధుడైన వ్యక్తియొక్క లోతైన దప్పిక దేవునితో దగ్గరసంబంధమును కలిగిఉండుట.పరిశుద్ధుడైనవాడు నీతికొరకు ఆకలిదప్పులు కలిగి ఉంటాడు. (మత్త 5:6).

పరిశుద్ధుల సంతోషమును మరియు పాపుల సంతోషములోని తేడాను కీర్తనాకారుడు చెపుతున్నాడు, పాపులు యుద్ధములలో సంతోషిస్తారు, వారు అబద్ధమాడుటలో సంతోషిస్తారు, వారి ప్రేమ శాపము, దీనికి వేరుగా పరిశుద్ధులు దేవుని సన్నిదిలో సంతోషమును కోరుకుంటారు. ఆ కీర్తనాకారుడు ఈవిధంగా లక్ష్యముంచినాడు, ఈ ఆశకు మించినది ఈ భూమిపై ఏదీ లేదు. మహిమ నివసించు యెహోవా మందిరమును వారు ప్రేమిస్తారు. (కీర్త 40:8) దేవునిలో పరిశుద్ధులు తమ సంతోషాన్ని వెదుక్కుంటారు.

63వ కీర్తన దేవుని వాక్యములో ద్యానించుట ఎంత ఉన్నతమో తెలియజేయుచున్నది. దావీదు హృదయాంతరంగములోనుండి చెపుతున్నాడు. తన జీవితము అపాయకరమైనదిగా ఉన్నది. ఆ పరిస్థితులలో నీవున ఏమి ఆలోచిస్తుంటావు? నేను ఆ అపాయమును గూర్చి ద్యానిస్తుంటాము. దావీదు భక్తుడైతే ఈవిదంగా అంటున్నాడు, రాత్రంతయూ నా పడకమీద ఉండగానే నేను నాదేవునిని జ్ఞాపకముచేసికోని ధ్యానిస్తున్నాను. తన అపాయకరమైన పరిస్థితులలోకూడా తాను దేవుని మీదనే దృష్టినిలిపినాడు. తాను దేవున్ని ద్యానించుట క్రొవ్వు, మెదడు దొరికినట్లు తృప్తిపడుచున్నాడు. (కీర్త 119:18).

కీర్తనా కారుడు దేవునిలో సంతోషిస్తున్నాడు, తాను దేవునితో ప్రేమలో ఉన్నాడు. పరిశుద్ధులు దేవునిలో సంతోషిస్తుంటారు. ఒక్క నిమిషము ఆలోచించండి, ఏది నిన్ను ధాహముగొనులాగున చేస్తుంది? నీవు దేవునిలో

ఆనందిస్తున్నావా?

♦ పరిశుద్ధులు దేవునిలో ధర్మశాస్త్రమందు ధ్యానిస్తారు.

పరిశుద్ధులు దేవుని ధర్మశాస్త్రమందు సంతోషిస్తారు,ధర్మశాస్త్రము తన ప్రజలకు ముప్పు కాదని తెలియజేయుచున్నది. పరిశుద్ధులు దేవుని ధర్మశాస్త్రమును ప్రేమిస్తారు, దావీదు భక్తుడు ఈవిధంగా చెపుతున్నాడు, నీ చిత్తములో నేను సంతోషిస్తుంన్నాను. (కీర్త. 119:72). తాను దేవునికి లోబడుటకు ఏమాత్రమును ఇబ్బంది పడలేదు. దేవునికి లోబడుటకు తాను ఇష్టపడినాడు. దేవుని ధర్మశాస్త్రములో సంతోషించుట కీర్తన అంతయూ తెలియజేయుచున్నది.119 కీర్తనలోని ముఖ్య విషయము ఏమనగా, "దేవుని మాట." దావీదు సంతోషాన్ని వినండి.....

నీ ధర్మశాస్త్రములో ఆశ్చర్యకరమైన సంగతులు చూచునట్లు నాకనులు తెరువుము (కీర్త 119:18)

వేలకొలది వెండి బంగారు నాణెములకంటెను నీవిచ్చిన ధర్మశాస్త్రము నాకు మేలు. (కీర్త 119:72)

నీ దర్మశాస్త్రము నాకు సంతోషకరము నేను బ్రదుకునట్లు నీ కరుణాకటాక్షములు నాకు కలుగును గాక! (కీర్త 110:77).

నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగా నున్నవి. నా శత్రువులకు మించిన జ్ఞానము అవినాకు కలుగజేయుచున్నవి. (కీర్త 119: 97)

యెహోవా నీరక్షణ కొరకు నేను మిగుల ఆశపడుచున్నాను, నీ ధర్మశాస్త్రము నాకు సంతోషకరము. (కీర్త 119:178).

దేవుని ధర్మశాస్త్రము దేవుని ప్రేమను ప్రత్యక్షపరుస్తుంది, యెహోవా భూమి నీ కృపతో నిండియున్నది, నీ కట్టడలను నాకు భోదింపుము. ( కీర్త 119:64), దేవుడు తన ప్రేమను ధర్మశాస్త్రము ద్వారా చూపించుచున్నాడు. నీ కృపచొప్పున నీ సేవకునికి మేలు చేయుము, నీ కట్టడలను నాకు బోదింపుము.పరిశుద్ధులు దేవుని ధర్మశాస్త్రములో సంతోషిస్తారు, ఎందుకనగా వారికి తెలుసు దేవుని ప్రేమ ధర్మశాస్త్రము ద్వారా బయలు పరచబడుతుంది.

ఇశ్రాయేలీయులు దేవునికి లోబడుట ఇతర దేశాలవారి జ్ఞానము యొక్క మత్సరపడును.

"ఈ కట్టడలన్నిటిని మీరు గైకొని అనుసరింపవలెను, వాటిని గూర్చి విను జనములు దృష్టికి అదే మీకు జ్ఞానము, అదే మీకు వివేకము, వారు చూచి నిశ్చయముగా ఈ గొప్ప జనము జ్ఞానవివేచనలు గల జనమని చెప్పుకొందరు"

(ద్వితి 4:6). మరియు మోషే ఈవిధంగా అడిగినాడు, " మరియు నేడు నేను మీకు అప్పగించుచున్న యీ ధర్మశాస్త్రమంతటిలో నున్న కట్టడలును, నీతి విధులను గల గొప్పజనమేది? దేవుని ధర్మశాస్త్రము తన ప్రజలను నిందించలేదు గాని ఆశీర్వదించింది.

ఈ దినాలలో బోధకులలో చాలా మంది దేవుని ధర్మశాస్త్రము లోబడుటకు చాలా కష్టముగాను, మోయలేనిదిగా ఉంటుందని బోధిస్తున్నారు, మరికొంతమంది ఈవిధంగా చపుతుంటారు, దేవుని ధర్మశాస్త్రమును ఎవ్వరూ చేరుకోలేరు, ఏది ఏమమైనా దావీదు, మోషే మరి ఇతర పాతనిబంధన పరిశుద్ధులు దేవుని ధర్మశాస్త్రమును ఆనందించినారు. దేవుని విశ్రాంతి దినము దేవుని ఘనతలో వారు ఎంతో నమ్మికముంచినారు. వారు అబద్దపు విగ్రహాలముందు సాగిలపడుటకు ఇష్టపడలేదు.

వారు తమ తల్లిదండ్రులను అగౌరవపరచుట వలన గాని, లేక హత్యచేయుట వలన మరియు వ్యబిచారము చేయుటవలన లేక అబద్దమాడుట వలన దొంగతనము చేయుట వలన వారు సంతోషముగా ఉంటారని వారు నమ్మటలేదు మన పొరుగువారు కలిగినదానిని చూసి ఆశపడుటకంటే ఉన్నదానిలో తృప్తిపడుట ఎంతో మేలు అన్న విషయము వారికి తెలుసు. దేవుని ధర్మశాస్త్రము భారమైనది కాదు, దేవుడు తన ధర్మశాస్త్రమును ప్రేమతోనిండిన హృదయములోనుండి ఇచ్చినాడు. ఈ ధర్మశాస్త్రము పరిశుద్దులను పరిశుద్ద దేవునితో ఏలాగు సంబంధమును కలిగి ఉండాలో తెలుపుతుంది. దేవుని ధర్మశాస్త్రము ఆయన ప్రజలకు ఎంతో సంతోషాన్నిస్తుంది.

దేవుని ధర్మశాస్త్రము దేవుని వ్యక్తిత్వమును తెలియజేయుచున్నది. మనము దేవునిని ప్రేమించినట్లయితే ఆయన

ధర్మశాస్త్రమును ప్రేమిస్తాము, నీ శాసనములు ఆశ్చర్యకరములు కావున నేను వాటిని గైకొనుచున్నాను.

(కీర్త 119:129) అని కీర్తనాకారుడు తెలుపుతున్నాడు. కీర్తనాకారుడు ఈ విధంగాచెప్పలేదు, నీ ధర్మశాస్త్రము చాలా భారమైనది, అయినను నేనే లోబడుటకు ప్రయత్నిస్తాను.

పరిశుద్దులు దేవుని ధర్మశాస్త్రమందు ఆనందిస్తారు, కీర్తనాకారుడు దేవుని దర్మశాస్త్రమును ప్రేమిస్తున్నాడు కారణం అది నియమములకన్నా మిన్నయైనది. దేవుని ధర్మశాస్త్రము దేవుని స్వభావాన్ని బయలుపరచుచున్నది.

111వ కీర్తన మరియు 112 వ కీర్తన ఆదరణ కీర్తనలు, పరిశుద్ధునికి దేవునియొక్క దర్మశాస్త్ర ప్రాముఖ్యతను చూపించుచున్నాయి. 111వ కీర్తన దేవుని వ్యక్తిత్వమును నిర్వచిస్తుంది. దేవుడు నీతిమంతుడు, కృపగలవాడుభయగలవాడు.

కీర్తన 112 యెహోవా యందు భయభక్తులు గలవారు ధన్యులు అన్న మాట ద్వారా ప్రారంభమైనది, ఆయన ఆజ్ఞలయందు సంతోషించువాడు. దేవుని కట్టడలయందు సంతోషించువారు ధన్యులు. ఎలా? తాను దేవుని వలే ఉంటాడు. తాను నీతిమంతుడుగాను, కృపగలవాడుగాను, దయగలవాడుగాను ఉంటాడు, అదే వ్యక్తిత్వము కీర్తన111లో కూడా చెప్పబడింది. మనము ఎప్పుడైతే దేవుని కట్టడలయందు సంతోషిస్తామో, మనము దేవుని పోలికగా మార్చబడుతూ ఉంటాము.

పరిశుద్దుడైన వాడు దేవుని వ్యక్తిత్వమును ప్రతిబించిస్తాడని ధర్మశాస్త్రములో వ్రాయబడియున్నది. కీర్తన 111, 112 లో ఈవిధంగా వ్రాయబడింది దేవుని కట్టడలయందు సంతోషించువారు, దేవుని పోలికలోనికి రూపాంతరం పొందుతూ ఉంటాడు. దేవుని కట్టడలయందు సంతోషించువారు, ఆయనవలే మారుతారు.

నీవు నిజంగా దేవునిని ప్రేమించినట్లయితే దేవుని ఆజ్ఞలను పాటిస్తాడు, దావీదు ఈ విధంగా అడుగుతున్నాడు, దేవుని పరిశుద్ధ పర్వతము మీదికి ఎక్కదగినవాడెవడు? నీ గుడారములో నివసింపదగినవాడెవడు? దేవుని సన్నిదిలో నివసింపదగినవాడెవడు? యదార్ధమైన హృదయము కలిగి నీతిననుసరించువాడే! దేవుని సన్నిధిలో నివసించుటకుదేవుని దర్మశాస్త్రముకు లోబడిఉంటాడు. దేవునిని ప్రేమిస్తున్నాను అని చెప్పుచున్న వారందరూ ఆయన ఆజ్ఞలకు లోబడాలి.

యోబు యొక్క కథ ఈవిదంగా ప్రారంభమైతుంది. ఊజు దేశములో ఒక మనుష్యుడు ఉండెను అతని పేరు యోబు. తాను యదార్థముగాను, నీతిమంతుడై యుండెను. దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనమును విసర్జించినవాడు. ఎప్పుడైతే యోబు పాపమును ఎలీఫజు దూషించినాడో యోబు ఈ విధంగా సమాధానమిచ్చినాడు.

"నాపాదములు ఆయన అడుగుజాడలు విడువక నడచినవి, నేను ఇటు అటు తిరుగక ఆయన మార్గము నను సరించితిని. ఆయన పెదవుల ఆజ్ఞను నేను విడచి తిరుగలేదు, ఆయన నోటి మాటలను నా స్వాభిప్రాయముకంటే ఎక్కువగా ఎంచితిని. (యోబు. 23:11,12).

కొంతమంది ఈ విధంగా అడుగవచ్చు, తాను దేవుని ఆజ్ఞను మీరలేదని యోబు ఎలా చెపుతున్నాడు? ప్రతీ ఒక్కరూ ప్రతీరోజూ తప్పులు చేస్తూనే ఉన్నారు. యోబు ఈ విధంగా చెపుతున్నాడు, నేను దేవునిని ప్రేమించుచున్నాను. ఆయన ఆజ్ఞలకు నేను లోబడుతున్నాను. యోబు దేవునితో దగ్గరగా నడచినాడు. తాను ఆయన పెదవులనుండి వచ్చు ఆజ్ఞను మీరలేదు, పరిశుద్ధ జీవితము సాద్యమా? యోబు జవాబు ఇస్తున్నాడు, అవును దేవుడు ఆయనను ప్రేమించువారికందరికి సాధ్యము చేస్తాడు అని యోబుకు తెలుసు.

పరిశుద్ధ జీవితము మన సొంత శక్తిమీద ఆధారపడితే వచ్చేదికాదు. అది దేవుని మీద ఆధారపడితే వచ్చేది. యోబు క్రమముగా ఉన్నాడు కాబట్టి తాను ఏ తప్పు లేకుండా ఉన్నాడు అనేది తప్పు, తాను దేవునితో కలిసి దగ్గరగా నడచినాడు కాబట్టి సాద్యమైంది. దేవునితో నమ్మకముగా లోబడినట్లయితే ఆయన అట్టివారికి సమస్తమును సాధ్యము చేయిస్తాడు.

ఈ సత్యము ప్రతీ విశ్వాసియొక్క దైనందిన జీవితములో ఎంతో ప్రభావమును చూపుతుంది. దేవునికి తన ప్రజలు పరిశుద్దులుగా జీవించాలని ఆశయున్నది, మరియు ఆయన వారిని పరిశుద్దులుగా జేయును. ఆయన ద్వారానే మనము పరిశుద్ధముగాను, పవిత్రముగాను చేయబడినాము. దేవునికి పరిశుద్ధత అవసరము ఆయనే పరిశుద్ధతను ఇస్తున్నాడు. ఆయన వాక్యమునకు అవసరమైనది అంతయూ ఆయనే ఇస్తున్నాడు.

♦ దేవునిలో సంతోషించువారందరూ వారి హృదయ కోర్కెలు పొందుకుంటారు.

కీర్తన 37లో దేవుని యందు సంతోషించుటద్వారా వచ్చే ఫలమును చూడగలము, దేవునియందు సంతోషించుము ఆయన నీ హృదయ వాంఛలను తీర్చును. (కీర్త 37:4), నేను దేవునిని సేవించెదను, నేను అడిగినవన్నియూ ఆయన నాకు ఇచ్చును. ఆయన నన్ను ధనవంతుడుగా చేయును. దావీదు అభివృద్ధి సువార్త ప్రకటించుటలేదు. ఎందుకంటే దేవుడు తన పిల్లలు ధనవంతులుగా ఉండుటకు కోరుకోలేదు. దావీదు దానికన్నా ప్రాముఖ్యమైనది చెపుతున్నాడు. నీ లోతైన కోరిక దేవుడు అయితే, దేవుడే నీకు సమీపముగా ఉంటాడు, నీవు దేవునిని పొందుకుంటావు.

దేవునిని నీవు వెంబడిస్తే నీకు ధనము, పేరు, ఆరోగ్యము వస్తుంది అని నీవు అనుకున్నట్లయితే నీవు కీర్తన 37 అ॥ చూసి నిరుత్సాహపడతావు. నీవు భౌతికమైన ఆశీర్వాదము కోసము దేవునిని వెంబడించినట్లయితే, దేవుడు తనకుతాను బహుమానముగా ఇచ్చుకున్నప్పుడు నీవు నిరుత్సాహపడతావు.

అహంకారము గల వ్యక్తి దేవునిని పొందుకొనుట ఒక గొప్ప బహుమానముగా ఎంచడు. స్వార్థముగలవ్యక్తి దేవునిని కోరుకోడు, కాని ఎవరైతే దేవునిని కోరుకుంటాడో కీర్తన 37:4 వచనము ఒక  గొప్ప వాగ్దానముగా ఉంటుంది ఒక పరిశుద్ధమైన వ్యక్తికి దేవుడే ఒక గొప్ప సాధ్యమైన కానుక.

ఎవరైతే ఆయనను కోరుకుంటారో దేవుడు తానే దగ్గర సంబందమును కలిగిఉంటాడు. దేవునిలో సంతోషించుట ప్రతీసారి శ్రమలలో ఆర్థికపరమైన ఆశీర్వాదాన్ని కలిగియుండదు. దేవుని యందు సంతోషించునప్పుడు తమ శత్రువుల చేత దూషించబడవచ్చు, పరిశుద్ధులు కొన్నిసార్లు శ్రమలపాలవుతారు. దావీదు, యోబు వారు శ్రమలలోకూడా దేవునిలో సంతోషించుటను కలిగియున్నారు.

పరిశుద్ధత అనగా దేవునిని ప్రేమించుట. పరిశుద్ధులు దేవునిలో సంతోషిస్తారు. దేవునికొరకు దప్పికగొనువారికి తనను తానే వారికి సమర్పించుకుంటాడు.

**సువార్తలలో పరిశుద్ధత : దేవునిని ప్రేమించుట**

ధర్మోపదేశకుడు వచ్చి యేసుప్రభువును ఈవిధంగా అడిగినాడు : బోధకుడా నిత్యజీవమునకు వారసుడనగుటకు నేను ఏమిచేయాలి? యేసుప్రభువు మోషే దర్మశాస్త్రములోనుండి ఉటంకిస్తూ, ధర్మశాస్త్రములో ఏమివ్రాయబడియున్నది? నీవు చదువలేదా?

ఈ ధర్మోపదేశకుడు ద్వితీ. 6:5వ వచనమునుండి మరియు లేవీ. 19:18 నుండి ఉటంకించినాడు, ఈ లేఖనాలు ధర్మశాస్త్రముయొక్క సారాంశమును తెలియజేయుచున్నాయి. " నీ పూర్ణ హృదయముతో నీ పూర్ణమనస్సుతో నీ పూర్ణ శక్తితో నీ పూర్ణాత్మతో నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెను, నిన్ను వలే నీ పొరుగువారిని ప్రేమింపవలెను. యేసుప్రభువు - నీవు సరిగా చెప్పితివి అని సమాధానమిచ్చినాడు. ఈలాగు చేయుము అప్పుడు నీవు జీవించెదవు. పరిశుద్ధత అనగా పరిపూర్ణమైన ప్రేమ.

కొన్ని నెలల తరువాత యేసుప్రభువు యెరుషలేములో ఉన్నాడు. శాస్త్రులు ఈ విదంగా అడిగినారు. అజ్ఞలన్నిటిలో ఏది ప్రాముఖ్యమైనది?  ఆ పరిశయుడు 613 ఆజ్ఞలను పాతనిబంధననుండి చూపించినాడు, వారు కొన్ని సార్లు ఏ ఆజ్ఞ ప్రాముఖ్యమైనదో తర్కించుకున్నారు, దీనికి యేసుప్రభువు ఈవిధంగా స్పందించినాడు. "అందుకు యేసు ప్రధానమైనది ఏదనగా ఓ ఇశ్రాయేలూ వినుము, మన దేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు, నీవు నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణవివేకముతోను, నీ పూర్ణబలముతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననుది ప్రధానమైన ఆజ్ఞ. రెండవది నిన్ను వలే నీ పొరుగువానిని ప్రేమింపవలెనునది రెండవ ఆజ్ఞ వీటికంటే ముఖ్యమైన ఆజ్ఞ మరేదియు లేదని అతనితో చెప్పెను. (మార్కు 12: 29-31),"

యేసుప్రభువు పరిశుద్ధతను గూర్చి ఈ విధంగా నిర్వచించినాడు, దేవునిని ప్రేమించుట, ఇతరులను ప్రేమించుట, నిజమైన పరిశుద్ధత నిజమైన ప్రేమద్వారా వ్యక్తపరచబడుతుంది.

క్రీస్తుప్రేమలో మనము ఎదుగుచున్నట్లుగా పరిశుద్ధతలోకూడా ఎదుతుంటాము. పరిశుద్ధతగా ఉండుట అనగా

క్రీస్తువలే ప్రేమించుట. ఇది పరిపూర్ణమైన ప్రేమ.

5వ పాఠములో "పరిపూర్ణత" అనే మాట పాతనిబంధనలో విడిపోని హృదయవిషయములో ఏవిధంగా చెప్పబడిరేదో చూచినాము, పరిపూర్ణత అనగా దేవునితో విడిపోని సమర్పణ కలిగిఉండుట, నూతనిబందన రచయితలు కూడా పరిపూర్ణత ను అదేవిధంగా వాడినారు. యేసుప్రభువు తన శిష్యులను పరిపూర్ణులుగా ఉండుమని ఆజ్ఞాపించినాడు, సువార్తలలో పరిపూర్ణులుగా ఉండుట అనగా దేవునిని ప్రేమించువిషయములో మరియు ఇతరులను ప్రేమించువిషయములో విడిపోని హృదయమును కలిగి యుండుట. పరిపూర్ణత అనగా ఎలాంటి హద్దులు లేకుండా ప్రేమించుట. ఇది పరిపూర్ణ ప్రేమ.

సువార్తలలో పరిపూర్ణ ప్రేమ అనేది క్రొత్తదికాదు, దేవునికొరకు మరియు పొరుగువారి కొరకు ప్రేమ ఎంతోఅవసరమని యేసుప్రభువు గుర్తుచేసినాడు. ద్వితియోపదేశకాండము 6వ అద్యాయములో ప్రేమ అనేది ధర్మశాస్త్రమునకు పునాది అని తెలుపుచున్నది. ప్రేమ లేకుండా లోబడుట అనేది ఇష్టానుసారమైన జీవితము అవుతుంది. పరిశుద్దముగా ఉండుట అనగా దేవునిని ప్రేమించుట అని యేసుప్రభువు నేర్పించినాడు. మనము దేవునిని ప్రేమిచినట్లయితే ఆయనకు లోబడతాము, పరిశుద్దత అనగా పూర్ణహృదయముతో దేవునిని ప్రేమిచుట.

దేవునిని ప్రేమిచుట అనగా బావోద్రేకాలకన్నా ఎక్కువ. దేవునికొరకు ఉన్న ప్రేమను గూర్చి జాన్ వెస్లీ నిర్వచించినాడు - ఆయనలో సంతోషించుటకు ఆయన చిత్తములో సంతోషించుటకు, ఆయనను సంతోషపెట్టుటకు ఎల్లప్పుడు కోరుకున్నట్లయితే, మన సంతోషమును ఆయనలో వెదకినట్లయితే, ఆయన సంతోషముకోసము ఎల్లప్పుడు దుఃఖించవలెను.

దేవుని కొరకు ప్రేమ అనేది మన జీవితమంతటిని మార్చివేస్తుంది. దేవునిని సంతోషపెట్టుట అనేది మన అత్యున్నతమైన ఆశయము మరియు గొప్ప సంతోషమై యున్నది.దేవునిని పరిపూర్ణముగా ప్రేమించుట అనగా ఏమిటో యేసుప్రభువు చూపించినాడు. యేసుప్రభువులో క్రైస్తవులందరూ కలిగిఉండవలసిన దేవునిప్రేమను కలిగి ఉన్నాడు.

♦ యేసుప్రభువు తనజీవితంలో దేవునికొరకైన పరిపూర్ణ ప్రేమను ప్రదర్శించినాడు.

యేసుప్రభువు తన తండ్రికోసం పరిపూర్ణప్రేమను ప్రదర్శించినాడు. దేవుని చిత్తముకొరకు యేసుప్రభువు సంతోషంగా తన జీవితాన్ని సమర్పించినాడు. ఇది ఒత్తిడితో కూడిన బానిసత్వము కాదు, ఇది కుమారుని సంతోషముతో కూడిన సమర్పణ.

<u>శోధన అనేది దేవునికొరకైన యేసుప్రభువుని ప్రేమ సూచిస్తుంది.</u> యేసు ప్రభువుని బహిరంగ పరిచర్య ప్రారంభము కాకమునుపు, అరణ్యములో యేసుప్రభువు శోధనను ఎదుర్కోన్నాడు. ప్రతీ శోధన తండ్రి కుమారుల సంబందాన్ని చెడగొట్టేదిగా ఉన్నది.

సాతాను రొట్టెను చూపించుట ద్వారా సంబందమును చెడగొట్టాలని చూసింది, యేసుప్రభువుని ఆరాదిచుట ద్వారా ఈ ప్రపంచముపై అధికారము పొందుటలో సాతాను శోధించింది. దేవాలయమునుండి దూకమని చెపుతూ పరీక్షించి దేవునికి దూరము చేయుట వలన శోదించింది. ప్రతీ శోధన తండ్రిని ప్రేమించు విషయములో కుమారునికి పరీక్షపెట్టింది. కాని యేసుప్రభువు తన సంపూర్ణ విధేయతను చూపించుటద్వారా తండ్రిపైన ప్రేమను కనపరచినాడు.

రాళ్ళను రొట్టలుగా మార్చుటకు బదులు యేసుప్రభువు ద్వితీ. 8:3 వచనాలను ఉటంకిస్తూ ఇలా వ్రాయబడియున్నది. మనుష్యుడు రొట్టెవలన మాత్రమే జీవించడు, మోషే ఇశ్రాయేలీయులకు గుర్తుచేసినాడు అరణ్యములో దేవుడు మన్నాతో పోషించినాడు. ఇశ్రాయేలీయులు తమ పరలోకపు తండ్రి ప్రేమతో కూడిన పోషణను బట్టి ఆయన యందు విశ్వాసముంచారు. అదేవిధంగా యేసుప్రభువు తన తండ్రి ప్రేమతో కూడిన పోషణపై విశ్వాసముంచినాడు.

సాతానుకు మ్రొక్కుటకు బదులు ద్వితీ. 6:13 వచనాలను ఉటంకిస్తూ నీదేవుడైన యెహోవాకు మాత్రమే మ్రొక్కాలి ఆయననే సేవిచాలి అని చెప్పినాడు. ఎందుకంటే ఆయన తండ్రి పరిపూర్ణముగా ప్రేమిచినాడు. యేసుప్రభువు సాతానుకు మ్రొక్కుటకు తిరస్కరించినాడు.

ఆలయ శిఖరమునుండి దూకి తన తండ్రిని పరీక్షించుటకు బదులు, యేసుప్రభువు ద్వితీ 6:16వచనాలను ఉ టంకిస్తూ - ఇలా వ్రాయబడియున్నది, నీ దేవుడైన యెహోవాను శోదించకూడదు అని వ్రాయబడియున్నది. ఎందుకనగా

ఆయన తన తండ్రిని పరిపూర్ణముగా ప్రేమించినాడు. యేసుప్రభువు తన తండ్రియొక్క కాపుదలను పరీక్షించుటకు ఇష్టపడలేదు.

ఆలయమును కడుగుట అనేది తండ్రి పై యేసుప్రభువుని ప్రేమను సూచిస్తుంది. కుమారుడుగా యేసుప్రభువు కూడా తండ్రి ఇల్లును ప్రేమించినాడు. ఆయన తన తడ్రిని ప్రేమించినాడు కాబట్టి తండ్రి ఇంటిని ప్రేమించినాడు.

ఎప్పుడైతే దేవాలయము దొంగల గుహగా మారుట చూసినాడో యేసుప్రభువు తన నీతిగల కోపమును చూపించెను.

"త్రాళ్ళతో కొరడాను చేసికొని, గొఱ్ఱెలను ఎడ్లనన్నిటిని దేవాలయములో నుండి తోలివేసి, రూకలను మార్చువారి రూకలను చల్లివేసి, వారిబల్లలను పడద్రోసి, పావురములు అమ్ముమవారితో వీటిని ఇక్కడ నుండి తీసికొనిపోవుడి నా తండ్రి యిల్లును వ్యాపారపుటిల్లుగా చేయకుడనిచెప్పెను." (యోహా 2:15,16).

యేసుప్రభువు ఎందుకు కోపముగా ఉన్నాడు? ఎందుకంటే వీరు దేవుని ఆలయమును పాడుచేయుచున్నారు, అగౌరపరుస్తున్నారు. తండ్రి యిల్లును వ్యాపారపుటిల్లుగా చేయకుడి. యేసుప్రభువు తన తండ్రిని ప్రేవించినాడు కాబట్టి తన తండ్రి ఇల్లు పాడుచేయుచున్నప్పుడు సహించలేకపోయినాడు.

యేసు ప్రభువుకు సాధారణ మానవుని భావోద్రేకాలు కలిగిఉన్నాడు. పాపమునకు వ్యతిరేకముగా కోపపడినాడు. కాని తాను పాపము చేయలేదు. యేసుప్రభువుని భావోద్రేకాలు ఆయన పరిశుద్ధతను ఆటంకపరచలేదు. దానికి బదులు ఆయన పరిశుద్ధుడు కాబట్టి యేసుప్రభువుని బావోద్రేకాలు తన తండ్రికొరకు స్పందించినాయి. తన తండ్రికి తియాసముగా ఉన్నవాటి విషయమైన యేసుప్రభువు కోపమును వ్యక్తము చేసినాడు.

యేసుప్రభువుని విధేయత తన తండ్రికొరకైన ప్రేమను సూచిస్తుంది. తన చివరి వర్తమానములో తండ్రికోసము తన విధేయతను గూర్చిన సాక్ష్యమును తెలియజేయుచున్నాడు. నా తండ్రి నాకాజ్ఞాపిచినట్లు నేనుచేసినాను. దీనిని బట్టి నేను నా తండ్రిని ప్రేమించినట్లు తెలిసికొంటుంది. దేవుని చిత్తమునకు లోబడుట ద్వారా తండ్రికొరకైన ప్రేమను యేసుప్రభువు ప్రదర్శించినాడు. ఇది పరిపూర్ణమైన ప్రేమ.

చివరి పరీక్షలో కూడా యేసుప్రభువు తండ్రి చిత్తానికి లోబడినాడు, శిలువపైన ఎవ్వరూ ఊహించలేని అవమానమును భరించాలి అని యేసుప్రభువుకు తెలుసు. మానవుల పాపమును బట్టి ఆయన తండ్రినుండి వేరుచేయబడవలసి వచ్చినది. యేసుప్రభువు ఈ విధంగా ప్రార్థించినాడు "తండ్రీ, నీ చిత్తమైతే ఈ గిన్నెను నాయొద్దనుండి తీసివేయుము." ( లూకా 22:42) యేసుప్రభువు తన చివరి పరీక్షనుకూడా ఎదుర్కొని తండ్రి చిత్తానికి లోబడినాడు.

ఆయన మానవత్వములో యేసుప్రభువు విడుదలకొరకు వేడుకున్నాడు. కాని ఆయన మానవత్వములో తన తండ్రి చిత్తానికి లోబడుటకు ఇష్టపడినాడు. నా చిత్తము కాదు, నీ చిత్తమే జరుగునుగాక !! అని చెప్పినాడు.యేసుప్రభువు తన ప్రేమను తండ్రికి సంపూర్ణముగా సమర్పించుకొనుట ద్వారా తెలియజేసినాడు.

యేసుప్రభువు యొక్క జీవితము మనకు పరిపూర్ణయొక్క మాదిరిని సూచిస్తుంది. పరిశుద్ధముగా ఉండుట అనగా యేసుప్రభువు ప్రేమించినట్లుగా మనము దేవునిని ప్రేమించుట.

♦ యేసుప్రభువు తనను వెంబడించువారికి దేవునిని పరిపూర్ణముగా ప్రేమించుట ఎట్లో నేర్పినాడు.

బావోద్రేకాలకు అతీతముగా దేవునిని ప్రేమిచుట. మన జీవితాలలోని ప్రాధాన్యతలలో మార్పుకలుగునట్లు ఇది దీర్ఘకాలిక సమర్పణయై ఉన్నది. యేసుప్రభువు ప్రేమను ఈవిధంగా నిర్వచించినాడు.

"ఎవడైనను నాయొద్దకు వచ్చి తన తండ్రిని తల్లిని భార్యను పిల్లలను అన్నదమ్ములను అక్కచెల్లెండ్రను తన ప్రాణమును సహా ద్వేషించకుంటే వాడు నా శిష్యుడు కానేరడు. మరియు ఎవడైనను తన సిలువను మోసికొని నన్ను వెంబడింపనియెడల వాడు నా శిష్యుడు కానేరడనెను. (లూకా 14:26,27).

యూదులకు "అసహ్యము" అనగా "దేనినైనను తక్కువగా ప్రేమించుట" అని అర్థము. యేసుప్రభువుని ప్రేమించుట అనగా యేసుప్రభువును అందరికన్నా, మరి ముఖ్యముగా తనను తాను కన్నా ఎక్కువగా ప్రేమించుట. ఇదియే దేవునిని ప్రేమించుట.

యేసుప్రభువు ఈవిధంగా చెప్పినాడు “ ఏ సేవకుడు ఇద్దరు యజమానులకు సేవచేయలేడు. ఒకనిని ప్రేమించి మరియొకనిని ద్వేషించును, లేదా ఒకనిని ద్వేషించి మరియొకనిని ప్రేమించును. (లూకా 16:13), ప్రేమ అనేది ప్రత్యేకమైనది. దేవునిని ప్రేమిస్తున్నావు అంటే జీవితంలో ప్రధమస్థానం ఆయనదే ఉండాలి.

ప్రేమ నమ్మకమైన మరియు ఇష్టపూర్వకమైన విధేయతను చూపిస్తుంది, తన ప్రేమకు బహుమానముగా దేవునితో దగ్గర సంబంధమును కలిగి ఉండవచ్చు, నా ఆజ్ఞలను అంగీకరించి గైకొనువాడే నన్ను ప్రేమించినవాడు, నన్ను ప్రేమించువాడు నా తండ్రి వలన ప్రేమింపబడును, నేను వానిని ప్రేమించి, వానికి నన్ను కనపరచుకొందునని చెప్పెను. (యోహా 1421)

అనేక సంవత్సరాల తరువాత పై మేడగదిలో యోహాను భక్తుడు యేసుప్రభువుని మాటలను గుర్తుచేస్తున్నాడు, యోహాను ఈ విధంగా వ్రాస్తున్నాడు, నా ఆజ్ఞలను ఎవడైతే గైకొనునో వాడు నన్ను పరిపూర్ణముగా ప్రేమించును, పరిశుద్ధత అనేది దేవునికొరకైన పరిపూర్ణ ప్రేమ, పరిశుద్ధ జనులు హృదయపూర్వకముగా దేవుని చిత్తానికి తమ్ము తాము సమర్పించుకుంటారు, యేసుప్రభువుని మాదిరిగా లోబడుతారు.

ఎప్పుడైతే మనము దేవునిని పరిపూర్ణముగా ప్రేమిస్తామో, ఆయన చిత్తానికి లోబడుటకు ఇష్టపడుతుంటాము, ఆయనను ఎప్పుడైతే పరిపూర్ణముగా ప్రేమిస్తామో, మనము దావీదుతో ప్రార్ధిస్తాము. “దేవా నన్ను పరిశోదించి నాహృదయమును తెలిసికొనుము, నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము. నీకాయాసకరమైన మార్గము నా యందున్నదేమో చూడుము నిత్యమార్గమున నన్ను నడిపించుము.’’ (కీర్త 139:23,24)

పరిపూర్ణప్రేమ పరలోక తండ్రిని సంతోషపెట్టుటకు హృదయపూర్వకముగా కోరుకుంటుంది. ఆయనతో ఉన్న సంబంధమును చెడగొట్టేది దేనిని ఆవ్యక్తి ఇష్టపడడు. పరిశుద్ధత అనగా దేవునికొరకైన పరిపూర్ణ ప్రేమ.

పరలోకమందున్న తండ్రికి యేసుప్రభువుకు మధ్య ఉన్న సంబంధమే ప్రతీ క్రైస్తవునికి మాదిరి.

యోహాను 17 వ అధ్యాయమును చదువుము.

ప్రధానయాజకుని ప్రార్ధన ద్వారా పరిశుద్ధత యొక్క పతమును చూపిస్తున్నాడు, యోహాను 17లో యేసుప్రభువు తన శిష్యులకొరకు స్వయముగా ప్రార్ధిస్తున్నాడు, మరియు ప్రతీ విశ్వాసినిగూర్చి. యేసుప్రభువు దేవునితో గల దగ్గర సంబంధమును గూర్చి తెలియజేయుచున్నాడు. అదే విశ్వాసికి పరలోకమందున్న తండ్రికి సంబంధము కావాలి.

యేసుప్రభువు తనకొరకు ప్రార్ధించుకున్నాడు. (యోహా 17:1-5) మరణమును ఎదుర్కోంటూ యేసుప్రభువు తనకు ఇచ్చిన పనిని చేయుటకు సంతోషిస్తున్నాడు. నేను ఈ భూమి మీద నిన్ను ఘనపరచితిని. నీవు నాకు ఇచ్చిన పనిని పూర్తిచేసాను.

తరువాత ఆయన ప్రార్ధనలో యేసుప్రభువు ఈ విధంగా చెప్పినాడు. నన్ను నేనే ప్రతిష్టించుకున్నాను. ప్రతిష్టించుకొనుటను గ్రీకు పదములో అర్ధము పవిత్రపరచుకొనుటగా తర్జుమా చేసినారు. తరువాల అదే వచనములో యేసుప్రభువు ఈవిధంగా ప్రార్ధించినాడు....

“వారు సత్యమందు ప్రతిష్ట చేయబడునట్లు, వారికొరకై నన్ను ప్రతిష్టచేసికొనుచున్నాను.’’ (యోహా 17:19)

యేసుప్రభువుకు పాపమేమియు లేదు, తనను పరిశుద్ధునిగా చేయుటకు అవసరము లేదు, ఈ ప్రార్ధనలో పవిత్రపరచుట అనగా ప్రతిష్టించుట, తండ్రి ఇచ్చిన పనిని నెరవేర్చుటకు యేసుప్రభువు తన్ను తాను ప్రతిష్టించుకొనెను.

<u>యేసుప్రభువు తన శిష్యులకొరకు ప్రార్ధించినాడు.</u>(యోహా 17:6-19) తన శిష్యులు సత్యములో స్థాపించబడాలని ప్రార్ధించినాడు. వారు కూడా సత్యములో స్థాపించబడుట్లు వారి కొరకు నన్ను నేను ప్రతిష్టించుకొన్నాను. యేసుప్రభువు ఈ భూమిమీద తన పనికొరకు ఏర్పరచబడినలాగున, తన శిష్యులు కూడా సేవ నిమిత్తమై ఏర్పరచబడాలి. కుమారునికి మరియు తండ్రికి ఏ విధమైన సంబందమున్నదో అదేవిధముగా తండ్రికిని శిష్యులకును సంబంధం ఉండాలని ప్రార్ధించినాడు, యేసుప్రభువుని పద్ధతి శిష్యులు పాటించులాగున వారు లోకమనకు సత్యమును పంచుకొనుటకు ఏర్పరచబడినారు.

<u>యేసుప్రభువు విశ్వాసులందరి కొరకు ప్రార్ధించినాడు</u>. (యోహాను 17:20-26). యేసుప్రభువు ప్రతీ ఒక్కరికొరకు ప్రార్ధించినాడు, తన యందు విశ్వాసముంచినవారందరూ తండ్రితో సంబంధము కలిగిఉండులాగున ఐక్యతలో ఉండునట్లు

ప్రార్ధించినాడు. మనమందరమూ పరిపూర్ణమైన ఒకటిగాఉండునట్లు ప్రార్ధించినాడు. అదే మాట మత్త 5:48, మీ పరలోకపు తండ్రిపరిపూర్ణుడై ఉన్నలాగున మీరును పరిపూర్ణులుగా ఉండెదరు. ఈ మాట గురిని సంపూర్తి చేయునట్లు చెప్తుతుంది. పరిపూర్ణమైన లక్ష్యము యొక్కగురి, త్రిత్వములో చూసిన ప్రేమ.

మనము పరలోకమందున్న తండ్రి మరియు కుమారుని ప్రేమను పంచుకొనుటకు పిలువబడినాము. నీవు నన్ను ప్రేమించినట్లు వారిలోను నీప్రేమ ఉండునట్లు చేయుమని యేసుప్రభువు ప్రార్ధించినాడు. యేసుప్రభువు మరియు తండ్రి మద్య ఉన్న ప్రేమ ప్రతీ విశ్వాసికి మాదిరిగా ఉండాలి. ఇదే పరిశుద్ధతగా ఉండుటకు అర్ధం, పరిపూర్ణమైన ప్రేమను కలిగిఉండుటకు యేసుప్రభువే మాదిరి.

**అబ్యాసములో పరిశుద్ధత - నేను దేవునిని ప్రేమిస్తున్నానా?**

జార్జ్ తన పాస్టర్ని ఈ ప్రశ్న అడిగినాడు.

పాస్టర్ నేను పరిశుద్ధునిగా ఉండాలి. అబ్రహాము వలే నేను దేవునికి స్నేహితునిగా ఉండాలి. కాని ఇక్కడు ఒక సమస్య ఉన్నది, తప్పు అని తెలిసిన దానిని నేను చేస్తున్నాను. కాని నేను ఆయనకు లోబడాలని లేదు, అయితే నేను ఆయనకు లోబడకుండా ఆయనతో స్నేహితునిగా ఉండలేనా?

జార్జ్ ఈ ప్రశ్న అడుగుటకు 2000సంIIరాల ముందే యేసుప్రభువు జవాబు ఇచ్చినాడు, నీవు నన్ను ప్రేమించినట్లంతే నీవు నా ఆజ్ఞలను గైకొంటావు, నీవు నన్ను ప్రేమిచినట్లయితే పాపములో జీవిస్తావు అని ఎక్కడ చెప్పబడలేదు. దీనికి బదులు నీవు నన్ను ప్రేమిచినట్లయితే నా ఆజ్ఞలను గైకొంటావు, ఇంకా చెపుతూ నన్ను ప్రేమించనివాడు నా ఆజ్ఞలను గైకొనడు.

కొంతమంది క్రైస్తవులు తమ ఇష్టపూర్వకమైన పాపములు చేస్తూ దేవునిని ప్రేమించుచున్నామని చెపుతుంటారు. ఈ ప్రజలకు దేవునిని ప్రేమించుట అనగా ఒక భావోద్రేకమే. వారు దేవునిని ప్రేమిస్తున్నామని చెప్పుకుంటారు. కాని అది వారి జీవితాన్ని మార్చలేదు, ఏది ఏమైనా దేవునిని ప్రేమిచుట అనేది బావోద్రేకము కన్నా ఎక్కువ. దేవునిని ప్రేమించుటలో ఆయన ఆజ్ఞలకు ఇష్టపూర్వకముగా లోబడాలి.

శార్లీ తన పాస్టర్ను ఒక ప్రశ్న ఆడిగింది....

పాస్టర్ నేను యోబు వలే పరిశుద్ధునిగా ఉండాలని అనుకుంటున్నాను. మరియు ఎలాంటి తప్పులు లేకుండా ఉండాలి. నేను దేవుని ఆజ్ఞలను పాటించుటలో ఎంతో జాగ్రత్తగా ఉన్నాను. కాని ఇక్కడ ఒక సమస్య ఉన్నది, నేను నిజంగా దేవునిని ప్రేమించుటలేదు, నేను భయముతో ఆయనకు లోబడుచున్నాను, నేను ఒక వేళ లోబడకపోతే ఆయనకోపపడతాడు, నేను దేవునికి లోబడతాను కాని ఆయనను ప్రేమించుటలేదు, నేనుఆయనను ప్రేమిచపోతే నేను పరిశుద్ధముగా ఉంటేనా?

యేసుక్రీస్తుప్రభువు శార్లీ ప్రశ్నకు 2000సంIIరాలకు పూర్వమే జవాబునిచ్చినాడు. యేసుప్రభువు ఎఫెస్సు సంఘానికి వర్తమానము ఇచ్చినాడు. ఆయన వారి మంచిపనుల విషయమై సిద్ధాంతాల విషయమై ఆజ్ఞఇచ్చినాడు. వారు శ్రమలలోను దేవునియందు నమ్మకముగా ఉండుటను బట్టి వారిని పొగిడినాడు, కాని ఆయన ఈవిదంగా చెప్పినాడు. నేను నీకు వ్యతిరేకముగా ఒకటి మోపవలసియున్నది. అది నీవు నీ మొదటి ప్రేమను విడచితివి, నీవు నీ మొదటి ప్రేమను కలిగిఉంటేనే సరి లేనట్లయితే నేను వచ్చి నీ యొద్ద ఉన్న ద్వీపస్తంభమును తీసివేయుదును,

కొంతమంది ఏమినమ్ముతున్నారంటే దేవునికి విధేయత చూపుట వలన ఆయన సంతోషపడతాడు అని అనుకుంటారు. కాని వారి విదేయత ప్రేమతో సరితూగదు, ఆయన నియమములకు లోబడుటే పరిశుద్ధతకు నిదర్శనము అని అనుకుంటారు. వారు దేవునిని ప్రేమించుటే పరిశుద్ధకు మూలము అన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు.

హృదయము యొక్క విషయములో జార్జ్ది మరియు శార్లీది ఒకే సమస్యయై యున్నది. వారిద్దరూ దేవునిని నిజముగా ప్రేమించుటలేదు, లోకరీతిలో జార్జ్ దేవునిని ప్రేమించుటలేదు, లోకము ఏమిచెపుతుందంటే, దేవునికంటే నేను లోకమునే ఎక్కువగా ప్రేమించుచున్నాను.

శార్లీ దేవునిపై ప్రేమ చాలా తక్కువగా ఉన్నది ఎందుకంటే ఈమె సొంత నిర్ణయాలకు ప్రాధాన్యతనిస్తుంది. నేను

దేవునికి లోబడేది అయనను ప్రేమిస్తున్నాను అని కాదు, కాని ఆయన ఇష్టమును సంపాదించుకొనుటకు. వారిద్దరి విధము దేవునిని ప్రేమించే విషయంలో ఒక్కటిగానే ఉన్నది.

♦ లోకానికి ఇచ్చే జవాబు : దేవునిని ప్రేమించుట.

లోకానుసారముగా ఉండుట అనగా నేమి? మనము అనేకసార్లు ఈ లోకరీతిని దుస్తులు వేసుకునే విధానములో జీవించువిధానములో ఆట పాటల విధానములో చూస్తుంటాము, ఎందుకనగా సమాజము యొక్క ఆమోదం కోసం, మరియు కొంత బయట గుర్తింపుకోసం. ఇది లోకరీతియొక్క విధానము. కాని లోక విధానము దీనికన్నా లోతుగా ఉంటుంది. లోకరీతిని నిర్వచించుమని ప్రశ్నించాలి, నాకు నిజముగా ఏది సంతోషాన్ని ఇస్తుంది?

లోకరీతిగా ఉండేది లోకాన్ని సంతోషపెట్టుటకు, లోకరీతి వ్యక్తి చివరకు లోకవిధానాన్ని నెరవేర్చుటకు ఇష్టపడుతుంటాడు. దేవుని కన్నా లోకానికే ఎక్కువ విలువనిస్తూ లోకంలో వాటికి ప్రాధాన్యతనిస్తుంటాడు.

లోతు యొర్దాను నది చాలా నీరు ఉన్నట్లుగా చూస్తున్నాడు. తన కళ్లకు కనిపించిన దానిని ఆయన కోరుకున్నాడు. లోతు లోకస్తుడుగా ఉన్నాడు. తాను ఈ లోక సంతోషాన్ని కోరుకున్నాడు.

దేమా తన పరిచర్యను విడచిపెట్టినాడు ఎందుకనగా తాను ఈ లోకములో సంతోషాన్ని కోరుకున్నాడు. పౌలు దేమాకు వ్రాస్తూ ..దేమా ఇహలోమును స్నేహించి నన్ను విడచి థెస్సలోనికకు వెళ్ళెను, క్రిస్కే గలతీయకును తీతు దల్మతీయకును వెళ్లిరి. (2తిమో. 4:10). దేమా ఈ లోకస్తుడు, లోకమును ప్రేమించినాడు.

దైవీకమైన వ్యక్తి దేవునిలో సంతోషించుటకు ఆశిస్తాడు. కీర్తనాకారుడు ఈవిధంగా వ్రాస్తాడు, నిన్ను దీవించేదిఈ లోకములో ఏదీ లేదు, కీర్తనాకారుడు దైవీకమైన వ్యక్తి దేవునిని ప్రేమించినాడు.

లోకస్తులకు నియమములు ఏమీ ఉండవు, ఈ లోకానికి మనము ఇచ్చే జవాబు ఏమనగా దేవునిని ప్రేమించుట, 19వ శతాబ్దంలో సూట్టిస్ పాస్టర్, థామస్ చార్మ్ నూతనమైన కరుణను గూర్చి భోదించినాడు, మనము లోకముప్రేమించుట విడచిపెట్టినప్పుడు రెండు విషయములు మనము చేయాలి.

1) మనము కొన్నిటిని ఆపివేయాలి. మనము లోకము వ్యర్థమని గ్రహించాలి. ఈ లోకములో ఏమీ లేదని అర్ధం చేసుకోవాలి. ఈ లోకము కోసం మన ప్రేమ బలహీనమైనది. కాని అది సరిపోదు.

2) మనము కొన్నిటిని చేయాలి. ఈ లోకములో ఉన్న దానికన్నా, ప్రియమైన వాటికోసం మన ప్రేమను వెచ్చించాలి. ఎప్పుడైతే మనము దేవునితో ప్రేమలో పడినామో, మన నూతన ప్రేమ పాత దానిని విడచిపెడుతుంది.

ఈ లోక ప్రేమ పోవాలంటే దేవునికోసం మన ప్రేమ మొదలవ్వాలి. ఒక వర్తకుడు తనకు కలిగినదంతా అమ్మి ఒక విలువైన ముత్యమును కొనుగోలు చేసినట్లున్నది. “ మరియు పరలోకరాజ్యము మంచి ముత్యములను కొన వెదకుచున్న వర్తకుని పోలియున్నది.” ( మత్త 13:45).

ఒక సారి ఆలోచించండి మనము ఈ వర్తకునికి ఈవిధంగా చెప్పాము అనుకోండి, నిన్ను బట్టి చాలా బాధపడుతున్నాను, నీవు నీ ఆస్తంతయూ అమ్మి ఈ ముత్యమును తీసుకున్నావు, అని అన్నట్లయితే, ఆ వ్యక్తి నీ వైపు చూసి నవ్వుతాడు,తాను ఈ విధంగా అంటాడు, త్యాగమా? నేను ఏలాంటి త్యాగము చేయలేదు, నేనుఈ ముత్యమును గొప్ప వెలకు కొనుగోలు చేస్తున్నాను, ఈ అందమైన ముత్యముతో పోల్చుకుంటే అది ఏమంత విలువైనది కాదు, ఈ వర్తకుడు నూతనమైన విలువైనది కనుగొన్నాను. తాను తన పాత ప్రేమను మించిన క్రొత్త ప్రేమను కనుగొన్నాడ.

లోకమునకు జవాబు ఏమనగా దేవునిలో ప్రేమలో పడుట, దేవునికొరకైన ప్రేమ డబ్బుపై, శారీరక సంతోషముపై, మరి ఇతరముల వాటిపై ఉన్న ప్రేమను పటా పంచలు చేస్తుంది. పరిశుద్ధజనము దేవునిని ప్రేమిస్తారు, ఆ ప్రేమలోకములో వాటిపై ఉన్న ప్రేమను పారద్రోలుతుంది.

☐ లీగలిజం కు జవాబు : ప్రేమించు దేవుడు.

ఎపుడేతే మనము యదార్థముగా పరిశుద్ధ జీవితాన్ని జీవించుటకు ఇష్టపడుతుంటామో, బైబిల్ పద్దతుల కన్నా ఎక్కువగా క్రైస్తవ పరిపూర్ణత కొరకు లీగలిజం ద్వారా ప్రయత్నిస్తుంటాము

బైబిల్ పరమై క్రైస్తవ పరిపూర్ణత అనేది దేవునిపై ఉన్న వ్యక్తిగత ప్రేమ. ఈ క్రైస్తవ పరిపూర్ణత అనేది తమ అన్ని విషయాలలో దేవునిని సంతోషపెట్టుటకు వెతుకుతుంటారు. యార్ధమైన హృదయముతోగల ప్రేమకూడా పరిపూర్ణతతో కూడిన ప్రవర్తనను తీసుకొనిరాలేదు, మనము మన మానవ బలహీనతలతో పరిమితిచేయబడినాము, పరిశుద్ధుడైన వ్యక్తి ఇష్టపూర్వకముగా దేవుని ధర్మశాస్త్రాన్ని మీరడు, కాని ఈ పరిశుద్ధుడైన వ్యక్తి తాను దేవుని యొక్క పరిశుద్ధ స్థాయినుండి పడిపోకుండునిమిత్తము తప్పు ఒప్పుల ప్రతీ విషయములలో దేవునిపై ఆధారపడుతుంటాడు.

పరిపూర్ణత వేరే మార్గములో దేవుని శక్తిని బట్టి పరిపూర్ణతలోకి వెళ్ళుటకు దృష్టిలో ఉంచుకొని పరిశుద్ధ జీవితము కలిగిన వ్యక్తి యేసుప్రభువు యొక్క వ్యక్తిత్వములోకి మారుటకు ప్రయత్నింస్తుంటాడు.

కొన్నిసార్లు ఈ లోకానికి వేరుగా ఉండుట ద్వారా స్వంత ప్రయత్నము చేసి దేవుని సంతోషపెట్టుటకు ప్రయత్నిస్తుంటారు. కొన్ని సార్లు పరిశుద్ధతను మనముచేయు (నేను ఏమి చేస్తాను ఏమి చేయను,) పనులనుబట్టికొలమానము చేస్తుంటారు.

మనము నాలుగవ పాటములో మనము చూసినట్లయితే, దేవునిని ఆయాసపరచే ప్రతీ దానినుండి వేరుగా పరిశుద్ధమైన వారు జీవిస్తుంటారు. నేను నాదేవుని నాపూర్ణహృదయముతో ప్రేమిస్తాను. లోకపరమైన కోర్కెలుకలిగి తృప్తిపడుట చాలా తప్పు.

ఏది ఏమైనా, మనము ఈలోకానికి వేరై ప్రత్యేకమైన జీవితము జీవిస్తున్నామని మన క్రియలమూలముగా అనగా ఏమిచేయాలి, ఏమిచేయకూడడు అనే వాటిపై దేవునితో మనకు ఉన్న సంబందమును కలిగి ఉంటామని నమ్మకమును కలిగిఉండకూడదు. పరిశుద్ధత అనేది మొదటిగా హృదయముకు సంబందించినదిగాను దేవునితో ప్రేమపూర్వరమైన సంబంధమును కలిగి ఉంటుంది. ఆ సంబంధము పరిశుద్ధముగా జీవించుటకు ప్రత్యేకమైన జీవితాలు జీవించుటకు ప్రేరేపిస్తుంది. దీనికి వ్యతిరేకముగా ఏదీ పనిచేయదు, ప్రత్యేకింపబడిన జీవితము దేవునితో ప్రేమపూర్వక సంబంధమును కలిగి ఉండుటకు ప్రేరేపించదు.

దేవుడు ఆజ్ఞాపించినట్లు మనము పరిపూర్ణముగా ఉండుటకు వెదకాలి. పరిపూర్ణత ద్వారా దేవుని సంతోషాన్ని వెదకలేము, పరిపూర్ణత గల హృదయము సంపూర్తిగా దేవునిని ప్రేమిస్తుంది.

♦ *నీ సంఘములో గొప్ప శోధన ఏమిటి? లోకమా, లేక లీగలిజమా? ఈ సమస్యకు లోతైన దేవుని ప్రేమ ఏవిధంగా సరియైన స్పందన ఇస్తుందో చర్చించుకొనుము, నీవు పరిచర్య చేయుచున్న వారిమద్య దేవుని కొరకైన ప్రేమ ఏవిధంగా ప్రేరేపిస్తుందో చర్చించుము.*

☐ పరిశుద్ధ జీవితమునకు తాళపు చెవి : దేవునిని ప్రేమించుట.

దేవునిని ప్రేమిస్తేనే ఆయనకు పూర్తిగా లోబతావు.మనము ఆయనకు లోబడేది ఆయనను పరిపూర్ణముగా ప్రేమించినప్పుడే, దేవుని పిల్లలముగా దేవునిని పని చేస్తున్నట్లు కన్నా ఎక్కువగా సేవించగలము. ఆయనను సేవించుటలో మనము సంతోషించగలము, ఈ సంతోషము ప్రేమద్వారా వస్తుంది. ఒక కుమారుడు తన తండ్రికి భయముతోలోబడతాడే గాని అతని లోబడుటలో ఏమాత్రము సంతోషము ఉండదు, ప్రేమతో లోబడే కుమారుడు ఆ లోబడుటలో సంతోషమును కనుగొంటాడు.

ఒక విధ్యార్ధి వాయిద్యమును నేర్చుకొనుచున్నప్పుడు, తాను ప్రతీరోజు అబ్యసనము చేయాలి, మొదటి అబ్యాసము పనిలాగే ఉంటుంది గాని సంతోషము ఉండదు, కొని ఆ విధ్యార్ది ఎన్నటికి మంచిగా నేర్చుకోలేడు, అయితే తాను మంచి వాయిద్యము వాయించాలంటే పనికన్నా ఎక్కువగా శ్రమించాల్సి వస్తుంది. అది సంతోషముతో, పని అనేది ఎప్పుడైతేతన తల్లి చెపుతుందో అప్పుడే చేస్తుంది, కాని సంతోషించుట అనగా ఆ విధ్యార్ది దానిని వాయించుటలో సంతోషించినట్లయితే మంచిగా నేర్చుకుంటాడు. నిజమైన వాయిద్యకారుడు పని కన్నా తన వాయిద్యములో సంతోషమును వెతుక్కుంటాడు.

ఇదేవిధంగా ఆత్మీయజీవితంలో ఉంటుంది. పరిశుద్దుడు దేవుని వాక్యమును ఆత్మీయ క్రమములో చదువుతాడు, మరియు తాను ఆ వాక్యములో సంతోషిస్తాడు,దేవుని వాక్యమునకు లోబడుట అనేది అది పని మరియు సంతోషమై

యున్నది.

సంతోషము లేకుండా పనిలా చేయుటకన్నా దేవునిని సేవించుటో తేడాను గమనించండి, లోబడుట అనేది సంతోషము కావాలేగాని భారము కాకూడదు, ప్రార్ధన, దేవుని మాట, మరియు క్రమశిక్షణ అనేది క్రైస్తవ సంతోషమగుతుయి. ఇదియే దేవునిని ప్రేమించుట. పరిశుద్దులు లోబడుటలో సంతోషిస్తారు, ఎందుకనగా వారు దేవునిని ప్రేమిస్తుంటారు.

జార్జ్ క్రోలీ, 19వ శతాబ్దపు ఆంగ్లికన్ ప్రీస్ట్, లోకపరమైన వాటిపైన ప్రేమను తొలగించి దేవునిలో పరిశుద్ధమైన ఆసక్తిని కలిగిఉండునట్లు ప్రార్ధించినాడు. ఎవరైతే దేవుని కొరకు విడదీయలేని హృదయము గల పరిపూర్ణమైన ప్రేమతో వెదకుతారో వారికి ఈప్రార్ధన శక్తివంతమైనదిగా మిగిలిపోయింది.

## అతను ఆ రహస్యమును కనుగొన్నాడు - జాన్ సంగ్

ఇరవైయవ శతాబ్దములో జాన్ సంగ్ ఒక గొప్ప సువార్తికుడు, తాను ఫుజియాన్ ప్రాంతమునకు చెందిన మెథడిస్ట్ సంఘకాపరి కుమారుడు, తాను తొమ్మిదవ సం॥రములో క్రైస్తవుడుగా మారినాడు.పందొమ్మిదవ సంవత్సరములో సంగ్ చదువు కొరకు యునైటెడ్ స్టేట్స్‌కు వచ్చినాడు. మంచి తెలివిగల విధ్యార్ధి. కేవలం ఆరు సం॥ములో బాచ్‌లర్స్ మాస్టర్స్ మరియు, కెమిస్ట్రీలో పిహెచ్‌డి డిగ్రీని పూర్తిచేసినాడు, అనుకోకుండా తాను నేర్చుకొనిన తన పాస్టర్ వద్ద బైబిల్ కొన్ని అనుమానములు కలిగినవి.

తన ప్రశ్నలకు జవాబుకొరకు ఒక థియోలొజి కాలేజిలో ఒక సం॥ము చదువుకొనుటకు తీర్మానము తీసుకున్నాడు తన ప్రశ్నలకు జవాబుకు బదులు ఆ ప్రొఫెసర్స్ సంగ్ యొక్క విశ్వాసము ముందుకు కొనసాగింది.

1926లో హర్‌లేమ్‌లో జరుగుచున్న ఒక ప్రార్ధనకు హాజరయినాడు. 15సం॥ల ఒక బాలిక దేవుడు తన జీవితములో దేవుడు తీసుకు వచ్చిన మార్పును గూర్చి సాక్ష్యమిచ్చినది. సంగ్ దేవునితో మరలా తన సంబంధమును తిరిగి కలిగి ఉ ండుట ప్రారంబించినాడు. జాన్ సంగ్ మానసికముగా కలతచెందినడు అని ఈ సెమినరీ ప్రొఫెసర్స్ ఒప్పింపబడినారు, ఆ సెమినరీ ప్రెసిడెన్ట్ హెన్రీ స్లోయిన్ కోఫిన్ సంగ్‌ను అసెలమ్‌లో 193రోజులు ఉంచినాడు, ఆ సమయములో 40 సార్లు సంగ్ బైబిల్‌ను చదివినాడు.

తాను విడుదల అయిన తరువాత జాన్ సంగ్ చైనాకు ప్రయాణమయినాడు. డాక్టర్ సంగ్ ఈవిధగా అనుకున్నాడు, తాను చైనాలోని ఏ యూనివర్సిటీలోనైనా ఉపాధ్యాయునిగా ఉండగలను అని అనుకున్నాడు. ఏది ఏమయినా దేవుడు సంగ్‌ను ఇంకా ఎక్కువగా పూర్తి విధేయత కలిగియుండాలని కోరుకుంటున్నాడు. తాను సంపూర్తిగా లోబడినాడు అందుకు గుర్తుగా తన ఉపాధ్యాయ జీవితానికి స్వస్తిచెప్పినాడు. సంగ్ తన డిగ్రీలు అన్నీ విసిరిపారేసినాడు.

తిరిగి చైనాకు దేవుని సేవకునిగాను కెమిస్ట్రీ ప్రొఫెసర్ గా చేరినాడు, సంగ్ ఒక గొప్ప సువార్తికుడుగా మారినాడు. చరిత్రకారులు అంచనా ప్రకారం 1927 నుండి 1944 మధ్యకాలములో కొన్నివందలమంది తన పరిచర్చద్వారా దేవునిలోకి వచ్చినారు. తాను 41వ సం॥రములో చనిపోయినాడు.

జాన్ సంగ్ మనకు నేర్పుతున్న పాఠము ఏమనగా దేవునిని భావోద్రేకముకంటే ఎక్కువగా దేవునిని ప్రేమించినాడు దేవుని పట్ల తనకున్న ప్రేమను బట్టి తాను ప్రొఫెసర్‌గా చైనాలో ఉండుట అను తన గురిని ప్రక్కన పెట్టి దేవునిపిలుపుకు లోబడి దేవుని పరిచర్యలో పరిచర్యచేసినాడు. దేవుని పట్ల తనకున్న ప్రేమను బట్టి తనకున్న మంచి జీవితమునువిడచిపెట్టి సాధారణ జీవితమును కొనసాగించినాడు. సాధారణ ఆహారమునే తీసుకునేవాడు, మరియు దేవుని పట్ల ఉన్న ప్రేమను బట్టి ప్రతీరోజు కొన్ని గంటలు ప్రార్ధనలోను మరియు బైబిల్‌ను చదువుటలోను సమయాన్ని గడిపేవాడు. తన జీవితమంతా దేవునిని ప్రేమించుటలో కరిగిపోయింది. ఆ ప్రేమను బట్టి దేవుడు ఆనేకమంది క్రీస్తులోనికి వచ్చుటకు దేవుడు సంగ్‌ను వాడుకున్నాడు.

## 7వ పాఠము ఒక్క పేజీలో ...

√ పరిశుద్ధముగా ఉండుట అనగా దేవునిని ప్రేమిచుట

√ పరిశుద్ధ ప్రజలు తమ సంతోషాన్ని దేవునిలో కనుగొంటారు.

√ దేవుని ధర్మశాస్త్రము ఆయన ప్రేమను ప్రతిబింబిస్తుందని వారికి తెలుసు, పరిశుద్ధ ప్రజలు దేవునిలో సంతోషిస్తారు.

√ దేవునిని ప్రేమించువారు తమ్మును తాము దేవునికి సమర్పించుకుంటారు.

√ దేవునిని ప్రేమించుట అనగా ఏమిటో యేసుప్రభువు మంచి మాదిరిని అనుగ్రహించినాడు.

√ లోతైన ప్రేమయే ఈలోకానికి జవాబు

## పాఠము యొక్క ఎసైన్మెంట్

1) ఒక నూతన విశ్వాసి నీతో ఈవిధంగా చెప్పాడనుకోండి, నేను దేవునితో దగ్గర సంబందము కలిగి ఉండాలి అని, నేను దేవునిని ప్రేమిస్తున్నాను గాని ఆత్మీయకంగా దేవునితో సంబంధములో ఎదుగలేకపోవుచున్నాను. నేను దేవున్ని చూడలేను, ఆయన నాకు దూరముగా ఉన్నట్లు అనిపిస్తుంది. నేను ఏమిచేయాలి? ఈ వ్యక్తి ఏవిధంగా దేవునితో సంబంధములో ఎదుగగలడో 1-2పేజీలు వ్యాసమును వ్రాయుము. లేఖనాలు అబ్యాసాత్మకముగా చదువుట, విశ్వాసములో ఎదుగుట, ప్రార్ధనలో ఎదుగుట యొక్క అడులు వేయుటను గూర్చి కూడా ఆ వ్యాసములో తెలియజేయాలి. తరువాత తరగతిలో ప్రతీ ఒక్క విధ్యార్ధి ఒక్కో విషయముపై జవాబును చర్చించుకోవాలి.

2) మార్కు 12 : 29-31 వరకు ఉన్న వచనాలను ఉటంకింస్తూ తరువాత తరగతిని ప్రారంబించాలి.

# పాఠము - 8

## పరిశుద్ధత అనగా నీ పొరుగువానిని ప్రేమించుట

**పాఠము యొక్క లక్ష్యములు:**

ఈ పాఠము ముగిసే సరికి విధ్యార్థులు తప్పకుండా

1). యేసుప్రభువు పరిశుద్ధతకు మాదిరి అని గుర్తించాలి.

2). బైబిల్‌లో ఉన్న పరిపూర్ణత యొక్క అర్ధమును పొగడాలి.

3). పరిపూర్ణమైన ప్రేమలో ఎదుగుటకు సమర్పించుకోవాలి.

4). విశ్వాసులకు అవిశ్వాసులకు క్రియారూపకముగా ప్రేమను చూపించుటకు అడుగు వేయాలి.

5). మత్త 5:43-48 వరకు ఉన్న వచనాలను కంఠస్తంచేయాలి.

**యేసుప్రభువు : పరిపూర్ణ ప్రేమకు మాదిరి**

యేసుప్రభువు గలలియా సముద్ర తీరమును నడచుచుండగా తాను సుంకపుగుత్తదారున్ని దాటిపోయినాడు, ఎందుకంటే తాను రోమా ప్రభుత్వము క్రింద పనిచేయుచున్నాడు. యూదా మత పెద్దలు లేవీని తిరస్కరించారు లేవీతో యేసుప్రభువు నన్ను వెంబడించుము అని చెప్పినాడు, వేరే బోధకులు అతనిలో సుంకపుగుత్తదారున్ని మాత్రమే చూసినారు, కాని యేసుప్రభువు ప్రేమించుటకు ఒక వ్యక్తిని కనుగొన్నాడు.

ఆ తరువాత యేసుప్రభువు సుంకపుగుత్తదారుల ఇంటిలో వారితోను, పాపులతోను కూర్చొని భోజనము చేసినాడు. పరిశయులు ఆశ్చర్యపోయినారు, యేసుప్రభువు పరిశుద్ధునిగా ఉండాలి, కాని ఇతను ఎందుకు ఈ పాపులతో సమయమును గడుపుతున్నాడు? యేసుప్రభువు ఈ విధంగా సమాధానమిచ్చినాడు, రోగులకే వైద్యుడు అవసరము గానినీతిమంతులకు కాదు, నేను పాపులనే పిలువవచ్చితిని గాని నీతిమంతులన కాదు. (మత్త. 2:17).

యేసుప్రభువుతో ఉన్నవారు ఆయన మాటలకు ఆశ్చర్యపోయినారు, పరిశయులు పరిశుద్ధులుగా చెప్పబడుచున్నారు, కాబట్టి మేము పాపులకు దూరముగా ఉంటాము అని చెప్పుకుంటున్నారు, కాని యేసుప్రభువు ఈవిధంగా చెప్తున్నాడు, నేనే పరిశుద్ధుడను కాబట్టే పాపులతో ఉంటున్నాను.

యేసుప్రభువు పాపులతో సమయమును గడుపుటకు ఎంతో సంతోషిస్తున్నాడు, పాపులైన వారు యేసుప్రభువును వెంబడిస్తున్నప్పుడు వారు కూడా పరిశుద్ధులుగా మారుతున్నారు. లోకమును మార్చివేసే పరిపూర్ణ ప్రేమనుయేసుప్రభువు లోకమునకు పంచుతున్నాడు. పరిశుద్ధత అనేది దేవుని కొరకైన పరిపూర్ణ ప్రేమ. నిజమైన పరిశుద్ధతకుయేమును మార్చుతుంది.

**యేసుప్రభువు యొక్క లోకములో పరిశుద్ధత:**

♦ నీ ప్రపంచములో ఉన్నవారు పరిశుద్దతను ఏవిధంగా కొలుస్తారు? ఈ స్థితిని ఎలా దేవుని స్థాయికి తగినదని ఆయన జీవించిన జీవితానికి పోల్చుతారు.?

పరిశుద్దతను గూర్చి ఏవిధంగా యేసుప్రభువుని లోకములో జీవించినవారు నమ్ముతారు? పరిశుద్ధునిగా జీవించును వారు ఏవిధంగా కోరుకుంటారు? ఈ ప్రశ్నలకు మనము జవాబులు చూచుచుండగా యేసుప్రభువు జీవితమును గూర్చి తన బోధను గూర్చి ప్రజలు ఎందుకు ఆశ్చర్యపోయారో మనకు అర్థమౌతుంది.

♦ యేసుప్రభువు యొక్క లోకములోని ప్రజలు ఏమినమ్ముతారు.

యేసుప్రభువుని దినమున <u>దేవుడు పరిశుద్ధదేవుడని</u> నమ్ముతారు.దేవుని ప్రజలు తప్పకుండా పరిశుద్ధముగా ఉండాలని వారికి తెలుసు.

పరిశుద్ధ దేవుడు తన ప్రజలు పరిశుద్ధముగా ఉండాలని కోరుకుంటాడు. దేవుడు తన ప్రజలను చెరకు పంపించినాడు ఎందుకనగా ఆయన ప్రజలు పరిశుద్ధులుగా లేరు.

యేసుప్రభువు దినమున ప్రజలందరు అపవిత్రతనుండి వేరు అగుట అత్యవసరమని తెలుసుకుంటారు. పాతనిబంధనలో కూడా ప్రతి విథమైన పాపమునుండి వేరుకావాలని పిలుపునిచ్చినది,

యేసుప్రభువు దినమును దేవుని వాగ్దానమైన క్రొత్తనిబంధనను తన ప్రజల హృదయాలపై వ్రాస్తాను అని చెప్పినట్లు తెలిసికుంటారు. వారు దేవుని వాగ్దానమును కలిగిఉండునట్లు వారికి దేవుడు "నూతన హృదయమును" "నూతనఆత్మను" ఇస్తానని చెప్పినాడు యేసుప్రభువు దినపు నాటి ప్రజలు ఆ వాగ్దానము నెరవేరుటకు ఎదురు చూస్తున్నారు.

యేసుప్రభువు నాటి ప్రజలు పరిశుద్ధ దేవుడు తన వాగ్ధానమును నెరవేర్చుతాడు అని తెలుసుకుంటారు. దేవుడు తన వాగ్దానానికి నమ్మకస్తునిగా ఉంటుంన్నాడు. ఇశ్రాయేలీయులు వాగ్దానమును మీరినాగాని దేవుడు నమ్మకస్తుడూగా ఉన్నాడు.తన ప్రజల మీదికితిరిగి వస్తుందని వారు నమ్మినారు.

♦ యేసుప్రభువు యొక్క లోకములోని ప్రజలు అభ్యసిస్తారు.

యేసుప్రభువుని దినము యొక్క మతసంబంధమైన ప్రజలు వారి పద్ధతులపై నమ్మకమును కలిగిఉన్నారు గాని వాటి ప్రకారము జీవించుటలో తప్పిపోయినారు. వారు పరిశుద్ధమైన హృదయములు కలిగి లేరు.

యాజక నాయకులు తమ విశ్వాసమును ఆలయముపై ఉంచినారు, బలులు క్రమముగా జరిగినట్లయితే దేవుని మహిమ తిరిగి వస్తుందని నమ్ముతారు. యేసుప్రభువు ఈవిధంగా చెప్పినాడు దీని ఆర్ధమేమిటో తెలిసికొనుడి, నేను కనికరమునే కోరుకుంటాను గాని బలిని కోరను. ఆచారాలు మాత్రమే సరిపోవు అని యేసుప్రభువు చూపించినాడు.

అస్సెనులు ఇతర ప్రజలకు దూరముగా ఉండుటవలన పవిత్రముగా ఉండగలమని వారు నమ్ముతారు. మృతసముద్రము చేత వారి సమాజము కదులుతుంటుంది, యేసుప్రభువు ఈవిధంగా సెలవిచ్చినాడు మారు మనస్సు అక్కరలేని తొంభై తొమ్మిది మందికన్నా మారుమనస్సు పొందుకొనిన ఒక్కరి వలన పరలోకము సంతోషిస్తుంది. (లూకా 15:7) నేను పాపులనే పిలువ వచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదు. కుష్టురోగులను ముట్టినాడు, పాపులతో భోజనము చేసినాడు, పాపలోకములో కూడా మనము పరిశుద్ధులముగా ఉండవచ్చు అని చెప్పినాడు.

పరిశయులు ధర్మశాస్త్రములోని బాహ్యావిషయాలకు లోబడినారు, కాని వారు దానిలోని పరిశుత్రతను నిర్లక్ష్యంచేసారు. యేసుప్రభువు వారరిని బయట అందముగా కనపడే సమాధులతో పోల్చినాడు, కాని లోపల శవములు వాటి ఎముకలతో కూడిన అపవిత్రతతో నిండియుంటుంది. కాబట్టి మీరు కూడా బయటకు అందరికి మంచివారిగాను లోపల అపవిత్రతతో నింపబడియున్నారు.పరిశుద్ధత హృదయములో ప్రారంభమౌతుందని యేసుప్రభువు తెలియజేయుచున్నాడు. నీ హృదయాలోము పరిశుద్ధత లేనిదే నీ చేతులు పరిశుద్ధముగా ఉండవు.

నిజమైన పరిశుద్ధతకు బదులు యేసుప్రభువు యొక్క లోకములోని ప్రజలు ఆచారములలో పాతుకుపోయినారు.దేవునిని ప్రేమించుటకు బదులు సంప్రధాయాలతో వారి పవిత్రతను కొలుచుకున్నారు. పరిశుద్దులైన వారు దేవునిని మరియు తమ పొరుగువారిని ప్రేమిస్తారు.

**యేసుప్రభువుని జీవితము పరిశుద్ధతకు మాదిరి :**

పాతనిబంధనలో మనము పరిశుద్ధతను గూర్చి చదివినప్పుడు, మనము ఈవిధంగా చెప్పుటకు శోధించబడవచ్చు, అది చెప్పుటకు సులువుగా ఉండవచ్చు, కాని నిజ జీవితంలో ఇది ఏవిధంగా ఉంటుంది? మన అనుదిన జీవితంలో పరిశుద్ధత అనగా ఏమిటో తెలియజేయుటకు లేక చూపించుటకు యేసుప్రభువు ఈ లోకానికి వచ్చినాడు. లూకా యొక్క వంశావళిని బట్టి యేసుప్రభువు ఆదాము యొక్క కుమారుడు, దేవుని కుమారుడు, ఎప్పుడైతే మనము ఆదాముకుమారుడైన యేసుప్రభువును చూస్తామో, మనము పరిపూర్ణమైన పరిశుద్ధ మానవునికి మాదిరిగా చూడగలము. నజరేతులోని యేసుప్రభువుని పరిశుద్ధత సువార్త చూపిస్తుంది.

♦ పరిశుద్ధత అనగా దేవునితో నడచుట :

యేసుప్రభువులో దేవునితో మానవుని సంబంధమును చూడగలము. యేసుప్రభువుని ప్రార్ధనా జీవితము తన తండ్రితో ఉన్న దగ్గర సంభధాన్ని సూచిస్తుంది. యేసుప్రభువు ప్రతీసారి దేవునికి దగ్గరగా జీవించుటకు ప్రజలనుండి

దూరంగా వస్తుండేవాడు. మానవునిగా యేసుప్రభువు పరలోకమందున్న తన తండ్రితో తనకు ఉన్న దగ్గరసంబధమును తెలియజేయుచున్నాడు, ఆయన దేవునితో నడచినాడు.

శిలువలో తాను ఏడ్చుచున్న ఆ విధానము దేవునికి తనకు ఉన్న దగ్గరసంబంధమును ఉదహరించుటకు ఇది ఒక మంచి సంఘటనయై యున్నది. ఆయన మన పాపములను నిశ్చయముగా భరించెను. యేసుప్రభువు బిగ్గరగా ఈవిధముగా కేకవేసినాడు, "ఏలీ ఏలీ లామాసభక్తానీ" అనగా నాదేవా నాదేవా నన్నెందుకు చేయివిడచితివి. (మత్త 27:46). మొట్టమొదటిసారిగా తండ్రియైన దేవునికి కుమారుడైన యేసుప్రభువుకు మధ్యఉన్న సంబంధం తెగిపోయింది. మన పాపములను భరించుట ద్వారా, యేసుక్రీస్తు ప్రభువు తెగిపోయిన సంభంధపు చీకటిని అనుభవించినాడు.

యేసుప్రభువు తనతో దేవునికి గల దగ్గర సంభంధమును చూపించినాడు. అబ్రహాము మరియు దావీదుతో చెప్పబడిన పరిశుద్ధత క్రీస్తులో నెరవేర్చబడింది.

◆ పరిశుద్ధత అనగా వేరగుట

పరిశుద్ధత అనగా పాపమునుండి వేరై దేవునికొరకు ప్రత్యేకించుట. ఆయన మానవునిగా, యేసుప్రభువు పాపమునుండి వేరగు విషయములో మనకు మాదిరిగా ఉన్నాడు. ఆయనకు ఏపాపము తెలియదు. (2కొరిం.5:21), యేసుప్రభువు ఈలోకంలో పరిచర్యచేసినప్పుడు ఆయనకు దగ్గరగా ఉన్న శిష్యులు ఆయనలో ఏపాపము లేదని సాక్ష్యమిచ్చినారు. (1యోహా 3:5).

మానవునిగా ఉన్నప్పుడు, దేవునికి ప్రత్యేకించబడుటను గూర్చి మాదిరిగా ఉన్నాడు. తండ్రికి లోబడుట విషయములో మనకు మాదిరిగా ఉన్నాడు. యేసుప్రభువు ఈవిధంగా సాక్ష్యమిచ్చినాడు, నన్ను పంపినవాడు నాతో ఉన్నాడు. ఆయన నన్ను ఒంటరిగా విడచిపెట్టలేదు, నేను ఎల్లప్పుడు ఆయనను సంతోషపెట్టే పనులే చేస్తున్నాను. (యోహా. 8:29) యేసుప్రభువు తన తండ్రికొరకు ప్రత్యేకపరచినాడు.

◆ పరిశుద్ధత అనేది దేవుని సారూప్యము

పరిశుద్ధముగా ఉండుట అనగా ఆయన స్వారూప్యమును ప్రతిబింబించుట, మనము యేసుప్రభువును చూచుచున్నప్పుడు తండ్రియొక్క పరిపూర్ణమైన స్వారూప్యమును చూస్తున్నాము. ఆ వాక్యము శరీరధారిగా కృపాసత్యసంపూర్ణునిగా మన మధ్యలో నివసించెను. మనము ఆయన మహిమను చూసినాము, దేవుని యొక్క మహిమ కుమారునికి కలిగినది, (యోహా 1:14), ఎప్పుడైతే ఫిలిప్పు తండ్రిని చూపించమని ఆడిగినాడో, యేసుప్రభువు ఈవిధంగా స్పందిచినాడు, నన్ను చూసినవాడు నా తడ్రిని చూసినాడు, తండ్రి యొక్క పరిపూర్ణ స్వారూప్యము యేసుప్రభువులో ఉన్నది.

◆ పరిశుద్ధత అనేది విడదీయలేని మనస్సు

పరిశుద్ధత కలిగిన వ్యక్తి విడదీయలేని మనస్సును కలిగి ఉంటాడు, తాను సంపూర్ణముగా దేవునికి తన్ను తాను అంకితము చేసుకుంటాడు. గెత్సెమనే తోటలో యేసుప్రభువు ఈవిధంగా ప్రార్ధించినాడు, తడ్రీ నీ చిత్తమైతే ఈ గిన్నెను నా యొద్దనుండి తీసివేయుము, అయిననూ నాచిత్తము కాదు, నీ చిత్తమే జరుగును గాక. (యోహా. 14:9). యేసుప్రభువుని మనస్సు సంపూర్తిగా దేవుని చిత్తము చుట్టూ తిరుగుతూనే ఉన్నది. విడదీయలేని మనస్సు అనగా ఏమిటో యేసుప్రభువు చూపించినాడు.

◆ పరిశుద్ధత అనగా నీతిమత్వము

నిజమైన పరిశుద్దతకు నీతిగల మనస్సు కావాలి. పరిశుద్ధుడైన వ్యక్తి నీతితో, దయతో, వినయముతో గుర్తించబడుతాడు. యేసుప్రభువుని జీవితములో మనము పరిపూర్ణమైన నీతిమత్వమును చూడగలము,

యేసుప్రభువు సర్వమానవాళిపాపముల నిమిత్తము దేవుని ఉగ్రతను మోసినప్పుడు ఆయన అంతిమ నీతిమత్వమున చూడగము, యేసుప్రభువు నీతిని పొందుకొనుటకు పాపము యొక్క వెలను చెల్లించుటకు వెనుదీయలేదు, మనము పరిపూర్ణ నీతి మత్వము యొక్క మాదిరిని చూడగలము.

కుష్ఠురోగులను స్వస్థపరచేటప్పుడు, స్త్రీలను, చిన్నపిల్లలను, పేదలను ఆయన క్షమించి స్వస్థపరచే సమయములో

ఆయన దయను చూడగలము, ఒక స్త్రీ వ్యబిచారముచేత పట్టబడినప్పుడు ఆయన దయను చూడగలము, మరియు జక్కయ్య విషయములో మరియు శిలువ మీద దొంగ విషయములో ఆయన దయను చూడగలము, మరలా మరలా, ఇతరులచేత తృణీకరించబడిన వారియెడల ఆయన తన దయను కనపరచుచూనే ఉన్నాడు.

యేసుప్రభువు పుట్టుకకు 700సం॥రాలకు పూర్వము యెషయా ప్రవక్త ఆయన వినయమును గూర్చి వ్రాసినాడు. ఆయన వైపుకు చూచునట్లు ఆయనకు మహిమ ఏమీ లేదు, మరియు మనము ఆపేక్షించునట్లు ఆయనకు సొగసేమియూ లేదు, (యెష. 53:2) యెషయా ప్రవక్త ప్రవచించినాడు "అతడు కేకలు వేయడు అరవడు, తన కంఠ స్వరము వీధులలో వినపడనీయ్యడు, నలిగిన రెల్లును అతను విరువడు, మకమకలాడుచున్న జనుపనార వత్తిని ఆర్పడు, అతడు సత్యమునను సరించి న్యాయమును కనపరచును" (యెష. 42:2,3).

యేసుప్రభువు తన మొదటి బహిరంగ వర్తమానములో దయను, నీతిని, వినయమును గూర్చి బోదించినాడు. నజరేతులోని సమాజమందిరములో, రాబోవు సేవకుని గూర్చిన యెషయా ప్రవచనమును ఆయన చదివినాడు,

"ప్రభువు ఆత్మ నామీద ఉన్నది, బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను, చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు, అని వ్రాయబడిన చోటు ఆయనకు దొరకెను." ( లూకా. 4:18,19).

యెషయా దీర్ఘదృష్టితో చూచినాడు, దేవుని హితవత్సరమున ప్రజలకు నీతి కలుగుతుంది. యేసుప్రభువుచెప్పినాడు, ఆయనే ఈ ప్రవచనాన్ని నెరవేర్చుటకు వచ్చినాడని, " మీరు వినుచుండగా ఈనాడు ఈ లేఖనము నెరవేరింది. యేసుప్రభువుని పరిచర్య మనకు మాదిరిగా చూపించబడినది.

## సువార్తలలో పరిశుద్ధత: నీ పొరుగు వారిని ప్రేమించుట

7వ పాఠములో దేవునిని విడిపోని మనస్సుతో ప్రేమించుటను గూర్చి నేర్చుకున్నాము. మరియు పరిశుద్ధముగా ఉండుట అనగా నీ పొరుగు వారిని ప్రేమించుట, యేసుప్రభువు ఈ రెండు ఆజ్ఞలను ఇచ్చినాడు. ధర్మశాస్త్ర సారాంశము ఏదనగా నీ దేవునిని ప్రేమించవలెను, నీ పొరుగు వారిని ప్రేమించవలెను.

నిజమైన దేవుని ప్రేమ తప్పక ఇతరులపై కూడా ప్రేమను చూపుతుంది. మనము దేవునిని ప్రేమించినట్లయితే ప్రజలను కూడా ప్రేమిస్తాము, పరిశుద్ధతలో ఏ స్వార్ధము ఉండదు, పరిశుద్ధ జీవితము మన తోటివారితో కలసిజీవించుటకు ఇష్టపడుతుంది. పరిశుద్ధత అనగా దేవుని పై పరిపూర్ణ ప్రేమను కలిగి ఉండుట మరియు పొరుగువారిపై పరిపూర్ణ ప్రేమను కలిగి ఉండుట. దేవుని కొరకైన పరిపూర్ణమైె ప్రేమ ఇతరులపై ఉన్న ప్రేమను వేరుచేయునదిగా ఉండదు.

యేసుప్రభువు ఈ విధంగా చెప్పినాడు : ఈ సహోదరులలో నీవు ఒకరికి చేసినట్లయితే నాకు చేసినట్లే అని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. యోహాను భక్తుడు దేవుని కొరకు ఉన్న మన ప్రేమను మన పొరుగు వారిసంబంధమును కలిపినాడు.

"ఎవడైనను దేవుని ప్రేమించుచున్నాని చెప్పి తన సహోదరుని ద్వేషించినయెడల అతడు అబద్దికుడగును, తాను చూచిన తన సహోదరుని ప్రేమింపని వారు తాను చూడని దేవుని ప్రేమింపలేడు (ఎట్లు ప్రేమింపగలడు?), దేవునిని ప్రేమించువాడు తన సహోదరుని కూడా ప్రేమింపవలెనను ఆజ్ఞను మనమాయన వలన పొందియున్నాము. ( 1యోహా. 4:20, 21).

వాటి వేర్లలో పాపము కేంద్రమైఉన్నది. ఏదేను తోటలో సాతాను నీవు దేవుని వలే ఉంటావు అని వాగ్దానము చేసింది, బాబేలు దగ్గర మానవుడు తన పేరును గొప్పచేసుకుందాము అని అనుకున్నాడు. ఇది దేవుని ఇష్టానికి వ్యతిరేకము, ఇశ్రాయేలీయులు ఇతర దేశములవలే ఉండుటకు తమకు ఒక రాజు కావాలి అని అడిగినాడు. ఈ ప్రతీ సన్నివేశాలలో పాపము కేంద్రమై ఉన్నది.

పాపము కేంద్రమైనప్పుడు, (పరిశుద్ధత దానికి వ్యతిరేకముగా ఉంటుంది) పరిశుద్ధత ఇతరవాటిలో ఉంటుంది. పాపము తమ సొంత మంచినిగూర్చి ఆలోచించుకుంటుంటే, పరిశుద్ధత ఇతరుల మంచిని వెదకుతూ ఉ

ంటుంది. పాపము అనేది తనకుతాను ప్రేమించుకుంటుంది, పరిశుద్దత అనగా ఇతరులను ప్రేమించుతుంది. సాధారణంగా క్రొత్తనిబంధనలో మరలా మరలా వినబడే ఆజ్ఞ ఏమంటే ప్రేమను గూర్చి ఆజ్ఞ, ఇది దాదాపు 55సార్లు వాడబడింది.

పరిశుద్దతను గూర్చి యేసుప్రభువు నేర్పించినది ఏమనగా ప్రేమ దయ ఇతరుల విషయమై కలిగిఉండుట. పరిశుద్దమైన ప్రేమ చేత ఇతరులను దేవుని యొద్దకు నడిపించవచ్చు అని యేసుప్రభువు చూపించినాడు.

పరిశుద్దతగా ఉండుట అనగా దేవునికి లోబడుట. నీ దేవుడనైన యెహోవానగు నేను పరిశుద్ధుడను. "ఇతరులను ప్రేమించుటకు అవసరమైనది. ఇతరులను ప్రేమించుటను యేసుప్రభువు నేర్పినాడు, మనము కూడా ఇతరుల విషయమై పరిపూర్ణ ప్రేమను కలిగి ఉండాలి.

♦ **యేసుప్రభువు ఇతరులకొరకు పరిపూర్ణ ప్రేమను ప్రదర్శించినాడు.**

యేసుప్రభువుని పరిచర్య ప్రారంభములో, బాప్తీస్మమిచ్చు యోహాను తన శిష్యులను యేసుప్రభువును అడుగుటకు పంపినాడు : రాబోవువాడవు నీవేనా లేక మరియొకని గూర్చి మేము ఎదురు చూడవలెనా? యేసుప్రభువు యొక్క జ్ఞానమైన భోదను బట్టి మరియు ఆయన ప్రత్యేకమైన జీవిత విధానమును బట్టి పరిశయులు ఆయన జవాబుకొరకు ఎదురు చూస్తున్నాడు. దానికి బదులు యేసుప్రభువు ఇతరులకు తన ప్రేమపూర్వకమైన సేవచేయు విషయమును చూపించినాడు.

"అప్పుడాయన మీరు వెళ్ళి కన్న వాటిని విన్న వాటిని యోహానుకు తెలుపుడి, గ్రుడ్డివారు చూపు పొందుచున్నారు కుంటివారు, నడచుచున్నారు, కుష్ఠురోగులు శుద్ధి అగుచున్నారు, చెవిటివారు వినుచున్నారు. చనిపోయినవారు లేపబడుచున్నారు, బీదలకు సువార్త ప్రకటింపబడుచున్నది. (లూకా 7:22).

యేసుప్రభువు యొక్క అధ్భుతములు ఇతరుల కొరకు పరిపూర్ణమైన ప్రేమను తెలియజేయుచున్నది. రోమశతాదిపతి తన సేవకున్ని బాగుచేయమని యేసుప్రభువుని అడిగినాడు, అనేకమంది యూదులు ఆయన విన్నపమును త్రుణీకరించినారు, యేసుప్రభువు ఆ సేవకున్ని మాత్రమే స్వస్థపరచలేదు, ఆయన అన్యుల విశ్వాసమును పొగిడినాడు. (మత్త 85:13)

ఆయన ఆధ్భుతములు వ్యతిరేకతను తీసుకొచ్చినప్పటికి, యేసుప్రభువు ప్రేమలోనుండి వాటిని చేసినాడు. ఉదాహరణకైతే వంగిపోయిన ఒక స్త్రీ ఆయన వద్దకు వచ్చిందో ఆయన విశ్రాంతి దినమున ఆయన ఆమెను బాగుచేసినాడు. ధర్మశాస్త్రములో ఈ లాంటి స్వస్థతలను వ్యతిరేకించనప్పటికి, పరిశయులు విశ్రాంతి దినమును స్వస్థతను అనుమతించరు, ప్రేమనుబట్టి మత నాయకుల కోపమును ఎదుర్కొనుటకు తెగించినాడు. (మత్త 5:20).

ప్రజలు వారి పాపములను బట్టి యేసుప్రభువుపై తిరుగుబాటు చేసినప్పటికి ఆయన వారిపై ఆయన ప్రేమను చూపించినాడు. అవినీతిగా జీవిస్తున్న సమరియ స్త్రీ పట్ల కూడా తన ప్రేమను చూపించినాడు. (లూకా. 13:10- 21), వ్యబిచారములో పట్టుబడ్డ స్త్రీ ని యేసుప్రభువు కాపాడినాడు. అయితే యేసుప్రభువు ఆమె యొక్క పాపమును నిర్లక్ష్యము చేయలేదు, "వెళ్ళు ఇకను పాపము చేయకుమని హెచ్చరించినాడు"

(యోహా. 8: 11), పరిశుద్దతకు పాపమునుండి వేరుపడాలని యేసుప్రభువుకు తెలుసు, కాని ఆయనకు తెలుసు పాపము కన్నా పరిపూర్ణ ప్రేమ ఎంతో శక్తిగలదని ఆయనకు తెలుసు.

యేసుప్రభువుని మరణమునకు కొన్నిగంటలకు ముందు, ఆయన ప్రధానయాజకుని సేవకుడైన మల్కు అనే ఒక వ్యక్తి పట్ల ప్రేమను ప్రదర్శించినాడు. తాను గెత్సెమనే తోటలో యేసుప్రభువును బంధించుటకు తనతో పాటు వెళ్ళినాడు. ఆ సమయములో పేతురు మల్కు యొక్క చెవిని నరికినప్పుడు, యేసుప్రభువు పేతురును గద్దించి మల్కున్ను స్వస్థపరచినాడు. శత్రువులను కూడా ప్రేమించుట అనగా ఏమిటో యేసుప్రభువు చూపినాడు.

యేసుప్రభువు సిలువలో వ్రేలాడుతున్నప్పుడు మరణానికి పాత్రుడైన ఒక నేరస్తుడైన దొంగ పట్ల ప్రేమను కనపరచినాడు, యేసుప్రభువు ఇతరుల పాపముల కొరకే గాని, తన సొంతపాపముల కొరకు సిలువపై వ్రేలాడబడలేదు. చనిపోయేటువంటి ఆ దొంగపై యేసుప్రభువు దయను కనపరచినాడు. తన బాధను దిగమింగుకొని ప్రేమింపదగని ఒక వ్యక్తిని ఆయన ప్రేమిస్తూ వచ్చినాడు.

♦ ఇతరులను పరిపూర్ణముగా ప్రేమించమని ఆజ్ఞ ఇచ్చినాడు.

యేసుక్రీస్తు ప్రభువు పరిపూర్ణముగా ప్రేమించుట అనగా ఏమిటో తన శిష్యులకు నేర్పిస్తున్నాడు. పరలోకరాజ్యములో పరిపూర్ణముగా ప్రేమించు స్థితిని కలిగి ఉంటారు.

కొండమీద ప్రసంగములో పరిపూర్ణమైన ప్రేమ అనగా ఏమిటో యేసుప్రభువు తెలియజేసినాడు.(మత్త5:7),

నీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడై యున్న ప్రకారము మీరును పరిపూర్ణముగా ఉండాలి అనునదియే కొండమీద ప్రసంగము యొక్క కేంద్ర వర్తమానము. ఈ వర్తమానములోనే ఇతరులను ప్రేమించు విధము తెలియజేయబడింది ఈ పరలోకపు తండ్రి పరిపూర్ణుడై యున్న ప్రకారము మీరును పరిపూర్ణులైయుండుడి అనుటకు ఇతరులపైవిడిపోని ప్రేమను కలిగి ఉండాలి.

పరిశుద్ధత అనగా పాపమునకు వేరగుటకన్నా ఎక్కువ ఏమీ లేకపోతే, పరిశయులు పరిశుద్ధులుగా మనమూహించాల్సి ఉంటుంది. వారు ప్రత్యేకమైనవారుగా పిలువబడుతున్నారు, పరిశయుల ప్రత్యేకత కన్నా ఎక్కువగా యేసుప్రభువు కోరుకుంటున్నాడు. " పరిశయుల నీతికంటెను, శాస్త్రుల నీతికంటెను మీ నీతి అధికము కాని యెడల మీరు పరలోకరాజ్యములో ప్రవేశించరు"అని యేసుప్రభువు చెప్పినాడు. (మత్త 5:30).

తప్పుడు పరిశయుల నీతికన్నా దేవునిరాజ్యసంబంధుల ప్రవర్తన ఎంతో నీతిగాఉంటుంది, కాబట్టి మనకు పరిశుద్ధమైన హృదయము, చేతులు ఉండవలెను. పరిపూర్ణ ప్రేమ ఆజ్ఞలకు లోబడు విషయములో అతీతముగా ఉంటుంది, "నరహత్య చేయవద్దు" ప్రేమ అనేది తనను ఎదురించేవానితో సమాధానమును వెదకుతాడు, ఆజ్ఞలకు అతీతముగా పరిపూర్ణమైన ప్రేమకలిగినవ్యక్తి వ్యవహరిస్తుంటాడు, వ్యబిచరించవద్దు, ప్రేమ అనేది స్వార్ధపూరితమైన కోరికలు కలిగి ఉండుటకు ఇష్టపడదు, పరిపూర్ణమైన ప్రేమకలిగినవాడు, విడాకుల కొసం చూడడు. నీ ప్రేమ నీ భార్య కోర్కెలను తీర్చుటకు ఎల్లప్పుడు వెదకుతుంటుంది. పరిపూర్ణమైన ప్రేమకలిగినవాడు ఎలాంటి అరమరికలు లేకుండా సత్యమునే మాట్లాడతాడు. పరిపూర్ణమైన ప్రేమకలిగిన వ్యక్తి పగ తీర్చుకోడు.

యేసుప్రభువు ఈవిధంగా విషయాన్ని ముగించినాడు :

"నేను మీతో చెప్పునదేమనగా మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై ఉండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి, మిమ్మును హింసించువారికొరకు ప్రార్ధన చేయుడి, ఆయన చెడ్డవారిమీదను మంచివారిమీదను తనసూర్యుని ఉదయింపజేసి నీతిమంతుల మీదను, అనీతిమంతులమీదనున వర్షము కురిపించుచున్నాడు." (మత్త. 5:44,45).

దేవుని వలే ప్రేమిచుట అనగా శత్రువులను ప్రేమించుట, పరిశుద్ధముగా ఉండుటలో తన నియమాలను తక్కువ చేయలేదు, ఆయన పరిశుద్ధత నియమాలను ఎత్తి చూపినాడు, పరిశయులు సద్దుకయ్యులు చూపించే బాహ్యనీతికన్నా నీ నీతి అధికముగా ఉండాలి. (మత్త. 5:20), బాహ్య ప్రవర్తనను చూసుకునుటకు బదులు దేవుడు మన హృదయాలను రూపాంతరమొందిస్తాడు. యేసుప్రభువు ప్రేమించినట్లు నీవు ప్రేమించినట్లయితే, నీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడై యున్న ప్రకారము నీవుకూడా పరిపూర్ణుడుగా ఉన్నావు.

యేసుప్రభువు పరిపూర్ణ ప్రేమ విషయమును గూర్చి మంచి సమరియుడు ఉపమానములో చెప్పినాడు. ఒక ధర్మశాస్త్రోపదేశకుడు యేసుప్రభువును ఈవిధంగా అడిగినాడు, " నిత్యరాజ్యమునకు వారసుడనగుటకునేనేమి చేయాలి?" యేసుప్రభువు ఈవిధంగా అడుగుటతో స్పందించినాడు, ధర్మశాస్త్రములో ఏమి వ్రాయబడియున్నది? ఆ ధర్మశాస్త్రోపదేశకునికి తెలుసు సరియైన జవాబు, " నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణహృదయముతో, నీపూర్ణ బలముతో, నీ పూర్ణమనస్సుతో, నీ పూర్ణ ఆత్మతో ప్రేమింపవలెను, నిన్ను వలే నీ పొరుగువారిని ప్రేమింపవలెను."

ఈ ధర్మశాస్త్రోపదేశకుడు ప్రేమ యొక్క నియమములను ఎదుర్కొనుటకు ఇష్టపడుటలేదు, తన యొక్క స్వార్ధాన్ని క్రియలరూపములో పెట్టుటకు ఇష్టపడకు మినహాయింపులు కోరుకుంటున్నాడు. కాని తనకు తాను నీతిమంతునిగా కనపరచుగొనగోరి యేసుప్రభువుతో ఈ విధంగా చెప్పినాడు, నా పొరుగువారు ఎవరు? అప్పుడు యేసుప్రభువు మంచిసమరియుని ఉపమానము చెప్పినాడు.

మనము మన పొరుగువారిని మాటలతోకాక క్రియల ద్వారా ప్రేమించుటకు బాధ్యులము యేసుప్రభువు చెప్పినాడు, పరిపూర్ణమైన ప్రేమకలిగిన వ్యక్తి శత్రువులతో సహ ఇతరులకు సేవచేయుటకు ఇష్టపడుతుంటాడు, మనము మన పొరుగువారిని ప్రేమించినట్లయితే, సేవచేయు అవకాశము కొరకు ఎదురుచూస్తుంటాము. యేసుప్రభువు ఈవిధంగా ఆడిగినాడు...

"సహోదరుడైనను సహోదరియైనను ఆ నాటికి భోజనములేకయున్నప్పుడు, మీలో ఎవడైనను శరీరమునకు కావలసినవాటిని ఇయ్యక సమాధానముగా వెళ్ళుడి, చలికాచుకొనుడి, తృప్తిపొందుడని చెప్పినయెడల ఏమి ప్రయోజనము? (యాకో. 2: 15,16).

పరిపూర్ణప్రేమ క్రియలలో ఉంటుంది గాని మాటలలో కాదు, పరిశుద్ధులైన వారు యేసుప్రభువు ప్రేమించినట్లు ప్రేమిస్తారు, పరిపూర్ణముగా ప్రేమించుట త్యాగముతో కూడుకున్నదిగా ఉంటుంది.

<u>తన శిష్యుల పాదాలు కడుగుట ద్వారా పరిపూర్ణప్రేమ ఏమిటో నేర్పిస్తూ వస్తున్నాడు</u> : (యోహా. 13:1-20) ఆ రాత్రి ఆయన బంధించబడినాడు, యేసుప్రభువు ఒక గొప్ప పాఠమును పరిపూర్ణప్రేమను గూర్చి నేర్పించినాడు. వారు తమ భోజనము అయిన పిమ్మట, వారిలో ఎవరు గొప్పవారు అనే వాదన మొదలైంది.

యేసుప్రభువు ఈ విధంగా బదులిచ్చినాడు, ఎవరు గొప్పవారు భోజనమునకు కూర్చొన్న వ్యక్తా లేక భోజనమును వడ్డించువాడా? భోజన పంక్తిని కూర్చొన్నవాడే కదా? నేను మీ మధ్య సేవచేయువాని వలే ఉన్నాను, (లూకా 22:27) తాను ఒక పైవస్త్రమును తీసుకొని శిష్యుల పాదములు కడుగుటక ప్రారంబించినాడు. యూదాతో సహా శిష్యులందరి పాదములు కడిగానాడు.

ఎప్పుడైతే ఈ పని చేసిన తరువాత నేను చేసినది ఏమిటో మీకు అర్ధమైనదా? అని అడిగినాడు, స్థానము కోరుకున్న వ్యక్తులకు యేసుప్రభువు ఈ విషయాన్ని నేర్పించినాడు.

"బోధకుడనియు, ప్రభువనియు మీరు నన్ను పిలచుచున్నారు, నేను బోధకుడను, ప్రభువును గనుకమీరిట్లు పిలచుట న్యాయమే, కాబట్టి బోధకుడను, ప్రభువునైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరును ఒకరి పాదములు ఒకరు కడుగుకొనవలసినదే, నేను మీకుచేసినలాగున మీరును చేయవలెనని మీకు మాదిరిగా చేసితిని, (యోహా. 13:13-15)

యేసుప్రభువు తన చివరిగడియలలో వినయము అనేది పరిపూర్ణప్రేమకు నిర్వచనం అని నేర్పించినాడు. పరిపూర్ణప్రేమ స్థానము గూర్చి వెదకదు, పరిపూర్ణమైన ప్రేమ సేవచేయుటకు ఆవకాశమును గూర్చి వెదుకుతుంది, పరిశుద్ధత అనేది పరిపూర్ణప్రేమ.

**పరిపూర్ణమైన ప్రేమ యొక్క జీవితము**

మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడై యున్న ప్రకారము మీరును పరిపూర్ణులై యుండుడి. (మత్త 5:48)అనేకమంది ఈవిధంగా బదులిస్తారు ఎవరూ పరిపూర్ణులు కాదు, ఏదిఏమైనా పరిపూర్ణులై ఉండుడి ఆనే యేసుప్రభువుని మాటను నిర్లక్ష్యముచేయకూడదు, సాధారణ క్రైస్తవునికి యేసుప్రభువుని ఆజ్ఞను నెరవేర్చుట సాధ్యమా?

♦ పరిపూర్ణులుగా ఉండుట అనగా అర్ధమేమిటి?

యేసుప్రభువుయొక్క అర్ధమును రెండు విషయాలు మనకు అర్ధం చేయిస్తాయి, మొదటిగా, పరిపూర్ణతను మాటకు మత్త 5:48 లోని గ్రీకు భాషలోని తర్జుమాను చూద్దాము, "టెలీలోస్" అనగా పూరిపూర్ణత, ఈ టెలీలోస్ అను మాట లక్ష్యము లేక ఉద్దేశములో నుండి వచ్చినది, పరిపూర్ణత అనగా లక్ష్యమును చేరుకొనుట.

పరిపూర్ణమైన వ్యక్తి విడిపోని మనస్సును దేవుని వైపు కలిగిఉంటాడు అని పాతనిబందన మనకు బోధిస్తుంది. ఈ ఆలోచన క్రొత్తనిబంధనలో కూడా కొనసాగుతుంది. ఒక్కోవ్యక్తి తాను వ్యక్తిగతముగా పరిపూర్ణప్రేమను కలిగి ఉండాలని దేవుడు తన ప్రజల పట్ల కోరుకుంటున్నాడు. సొంత బలము ద్వారా పరిపూర్ణత సాధ్యమవుతుందా? లేదు, దేవునికొరకు వ్యక్తి గత ప్రేమ పరిపూర్ణమౌతుందా? యేసుప్రభువు చెపుతున్నాడు, అవును.

రెండవదిగా మత్త. 5:48 వాక్యభాగమును చూడండి, ఈ వాక్యభాగమును చూసినట్లయితే పరిపూర్ణప్రేమ అనగా

మన పూర్ణహృదయముతో దేవునిని మరియు పొరుగువారిని ప్రేమించుట.

ఈ ఆజ్ఞ, నీవు పరిపూర్ణుడుగా ఉండాలి, అనేది నీపొరుగు వారిపట్ల కొనసాగుతుంది ఏవిధముగా ననగా వ్యభిచరించవద్దు, దొంగిలవద్దు, హత్యచేయవద్దు, విడాకులు కోరవద్దు, పగ తీర్చుకొనవద్దు. పరిశుద్దులుక్షేమలో జీవిస్తారు, చివరిగా నీ శత్రువులను ప్రేమించుము, నిన్ను బాదించువారి కొరకై నీవు ప్రార్ధన చేయుము,(మత్త 5:44) పరిశుద్దులు, తమకు హానిచేయువారికొరకు ప్రార్ధిస్తుంటారు, పరిపూర్ణత అనగా దేవుడు ప్రేమించినట్లు ప్రేమించుట.

ఈ ఆజ్ఞ తరువాత, మత్త. 6:1-18 ప్రకారం నిజముగా ప్రేమించుట అనగా ఏమిటో ఒక ఉదాహరణ చెపుతున్నాడు, వేషదారులు పేదవారికి సహాయము చేసేది, ప్రజలయొద్దనుండి గౌరవము సంపాదించుకొనుటకు, నిజమైన ప్రేమకలవారు రహ్యామందున్న మన తండ్రి చూచునట్లు రహస్యముగా సహాయము చేస్తారు.

వేషదారులు వీధులలో సమాజమందిరాలలో నిలబడి ప్రార్ధనచేస్తారు కారణం ఇతరులు తమను చూడాలని. దేవునిని పరిపూర్ణముగా ప్రేమించువారు గదిలోనికి వెళ్ళి రహస్యమందు చూచుచున్న తండ్రికి ప్రార్ధన చేస్తారువేషధారులు మొదటిగా ఇతరుల మెప్పుకొరకు చూస్తారు, ఇతరులు చూచునట్లు ఉపవాస దినమున వారి ముఖములు విచారము చేసుకుంటారు, నిజముగా దేవునిని ప్రేమించువారు, రహస్యమందు ఉన్న దేవునికి మాత్రమే కనపడాలని ఆశకలిగి ఉంటాడు.

కొలస్సీ పట్టణములోని విశ్వాసులకు పరిశుద్ధముగా జీవించమని పౌలు భక్తుడు హెచ్చరించినాడు, తాను ప్రేమ కలిగిన జీవితము మరియు, క్షమాపణ కలిగి ఉండుటను గూర్చి చెప్పినాడు.

“కాగా దేవునిచేత ఏర్పరచబడినవారును, పరిశుద్దులును ప్రియులునైనవారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును,సాత్వీకము దీర్ఘశాంతమును ధరించుకొనుడి. ఎవడైనను తనకు హానిచేసెనని యొకడు అనుకొనిన యెడల ఒకనినొకడు సహించుచు ఒకనినొకడు క్షమించుడి, ప్రభువు (కీస్తు) మిమ్మును క్షమించినలాగు మీరును క్షమించుడి. (కొలస్సి 3:12,13).

ప్రేమను గూర్చి చిట్టా చివరి భాగములో వీటన్నిటి పైన పరిపూర్ణతకు అనుభంధమైన ప్రేమను ధరించుకొనుడి, పరిపూర్ణముగా ఉండుట అనగా ప్రేమను ధరించుకొనుట, పరిపూర్ణముగా ఉండమని యేసుప్రభువు ఎప్పుడైతేచెప్పినాడో ఆయన ధరించుకొనుడి ఆని ఆజ్ఞాపిస్తున్నాడు, పరిపూర్ణమై ప్రేమ అనగా విడిపోని మనస్సు కలిగి ఉండుట.

♦ పరిపూర్ణమైన ప్రేమ ఎంత పరిపూర్ణమైనది?

కొన్ని సమయాలలో సాధారణముగా పరిపూర్ణత అనుమాటను వాడుతుంటాము. పరిపూర్ణత అనే మాట మనము ఉపయోగిస్తున్నాము అంటే మనము అభివృద్ధి చేసుకోలేనిది అభివృద్ధి అయినది. పరిపూర్ణమైనది మనము సాధించిన దాని స్థాయి అయితే, మనము మన క్రిలలో మన పరిశుద్దతను కొలవవచ్చు, పరిశయుల వలే పరిశుద్దతకు ఒక కొతబద్దను కలిగిఉంటాము.

అనేకులు ఈ విధమైన విధానాన్ని కలిగిఉంటారు, పరిశయులవలే వారికి కొన్ని కొలమానములు ఉంటాయి ఆ కొలమానములు సరీగా ఉంటే వారు పరిపూర్ణులు అని కొలత వేస్తారు.

- ☐ నేను ఆజ్ఞలను సరిగా పాటిస్తున్నానా ?
- ☐ సరియైన దుస్తులు నేను ధరించుకుంటున్నానా ?
- ☐ నేను సరియైన మాటలనే పలుకుచున్నానా ?

పరిశుద్ధ గ్రంధములో పరిపూర్ణత అనుమాట సంపూర్తి చేయబడినది అను అర్ధము నివ్వటము లేదు, ఇది తరువాత అభివృద్ధిని తిరస్కరించుటలేదు, మన పని పరిపూర్ణతలోనికి వెళ్ళుట అనగా ఆయన సహవాసములో అభివృద్ధి ఆయనతో సహించుట ద్వారా కలుగుతుంది.


బైబిల్‌లో పరిపూర్ణత అనగా ప్రతీ విషయములో సంపూర్ణముగా ఎదుగుట అని అర్ధము. వారు ఆత్మీయ పరిపక్వతలోనికి ఎదుగుటలో ఓడిపోయినారు. “ కాలమును బట్టి చూచితే, మీరు బోధకులుగా

ఉండవలసినవారై యుండగా దేవోక్తులలో మొదటి మూల పాఠములను ఒకడు మీకు మరలా బోధింపవలసి వచ్చెను

మీరుపాలుత్రాగవలసినవారే గాని బలమైన ఆహారము తినగలవారుకారు, మరియు పాలు త్రాగు ప్రతీవాడును శిశువే గనుక నీతి వాక్యవిషయములో అనుభవము లేనివాడై యున్నాడు. వయస్సు వచ్చినవారు (లేక, పరిపూర్ణులు) అభ్యాసముచేత మేలు కీడులను వివేచించుటకు సాధకముచేయబడిన జ్ఞానేంద్రియములను కలిగియున్నారు గనుక బలమైన ఆహారము వారికే తగును. (హెబ్రీ 5:12-14).

హెబ్రీ రచయిత పరిపక్వమైన వారికి ఆత్మీయ ఆహారము అవసరము లేదని బోదించుటలేదు. ఆయన పరిపక్వతకొరకు ముందుకు కొనసాగమని చెపుతున్నాడు. వారి ఆత్మీయ ఎదుగుదలకు సరిపోయినంత ఆత్మీయ ఆహారమును తినమని కోరుతున్నాడు, పరిపక్వత అనగా క్రైస్తవ అనుభవములో ఎదుగుదలలో ఎదుగవలెను అని చెపుతున్నాడు. పరిపూర్ణత అనగా మనము సంపూర్ణముగా సంపూర్తిగా ఉండాలని అర్ధము, దేవుడు మనము ఏమికావాలని కోరుకుంటుంన్నాడో దానిలోనికి మారుట.

కొలబద్ద కలిగి ఉండుటకు బదులు, బైబిల్ పరమైన పరిపక్వత ఈ సర్కిల్‌ను చూడవచ్చు, ఒక సర్కిల్ పరిపూర్ణత, ఇది ఎక్కువ సర్కిల్ చేయరాదు, ఏది ఏమైనా పరిపూర్ణమైన సర్కిల్ పెద్దగా ఉంటుంది. పరిపూర్ణ సర్కిల్ పెద్దగాను విస్తరించిఉంటుంది. అది పరిపూర్ణమైనదే అయితే అది ఎదుగుతూ ఉంటుంది.



పరిపూర్ణమైన సర్కిల్ పరిపూర్ణమైన సర్కిల్ పరిపూర్ణమైన సర్కిల్

పరిశుద్దుడైన వ్యక్తి తన దేవుని కోసము పొరుగు వాని కోసము సంపూర్ణ ప్రేమను కలిగి ఉంటాడు. మన పరిపక్వతలో ఎదుగుతున్న కొలది మన సామర్ధ్యము ఎదుగుచుంటుంది. సర్కిల్ పెరుగుతుంటుంది. మనము పరిపక్వము అయ్యేకొలది మన ప్రేమ, వివేచన, జ్ఞానము మరింత ఎక్కువగా పెరుగుతుంది. ప్రతీ ఎదుగుదలలోని స్థితిలో దేవుడు ఈవిధంగా చెపుతుంటాడు నన్ను పరిపూర్ణముగా ప్రేమించువాడు పరిశుద్దుడుగా ఉంటాడు.

నలభై సం॥రాలుగా దేవునిలో ఎదుగుతున్న వ్యక్తి తన పొరుగువానికి ప్రేమను ఎలా పంచుకోవాలో ఒక్క సం॥ దేవునితో నడచినవానికన్నా ఎక్కువ తెలిసికొని ఉంటాడు. కాని వారు ఇద్దరు వ్యక్తిగతముగా తన పొరుగువారిని ప్రేమిస్తూనే ఉంటారు, వారిద్దరూ వారి పరిపూర్ణ ప్రేమను కనుపరచగలరు.

అయిదు సం॥రా బేబి తన తండ్రి కొరకు ఒక బొమ్మను గీసినట్లయితే తాను చెపుతాడు, కృతజ్ఞతలు ఇది చాలా బాగుంది పరిపూర్ణముగా ఉంది అని అంటాడు. అలా అని 15సం॥రాల తరువాత తాను గీసిన బొమ్మతో ఇప్పటి బొమ్మ సమానముగా ఉంటుంది అనికాదు, ఆ బేబి తన 15 సం॥ తరువాత ఇంకా మంచిగా బొమ్మను గీస్తుంది.

పరిపూర్ణమైనది అనగా ఆ బొమ్మ తన హృదయములోనుండి వచ్చినది, తన స్థాయిలో అది పరిపూర్ణముగా గీసింది, పరిపూర్ణమైన ప్రేమ అనేది ఎంత బాగా ప్రదర్శించినది అని కాదు, పరిపూర్ణమై ప్రేమ అనగా చెదరిపోని మనస్సును దేవుని కొరకు మరియు ప్రజల కొరకు కలిగి ఉండేది. పరిపూర్ణప్రేమ అనేది యేసుప్రభువును వెంబడించేది. మన దైనందిన జీవితములో ఉత్సాహపరిచేందుకు వచ్చిన వ్యక్తి యేసుప్రభువు.

♦ సాధారణ విశ్వాసికి పరిపూర్ణమై ప్రేమ సాధ్యమగుతుందా?

పదిహేడవ శతాబ్దములో పురిటాన్ అనే వ్యక్తి బైబిల్ యొక్క పద్దతుల యొక్క ప్రాముఖ్యతను తర్జుమా చేయుట ప్రారంబించినాడు, బైబిల్ ఆజ్ఞలు కప్పివేయబడిన వాగ్దానాలు అని చెప్పినారు, పురిటాన్ యొక్క అర్ధము ఏమనగా బైబిల్ ఆజ్ఞలు లేఖనాలలోని వాగ్ధానాలు. బైబిల్ పరమైన ఆజ్ఞలు బైబిల్ పరమైన వాగ్దానాలు, దేవుడు ఏదైనా ఒక ఆజ్ఞిస్తే వాటిని

లోబడు సాధ్యకతను చూపిస్తాడు. దేవుడు ప్రజలయొద్దనుండి ఏమి కోరుకుంటున్నాడో, వాటిని చేయుటకు ఆయన వారిలో తగిన సామర్థ్యమును ఉంచుతాడు.

ఈ భూమిలో ఒక తండ్రి తనకుమారునికి సాధ్యంకాని పని అప్పచెప్పినాడు అనుకోండి, అదేమనగా కుమారుడా నీవు నన్ను సంతోషపెట్టాలి అంటే 2 నిమిషాల్లో ఒక మైలు దూరము పరుగెత్తాలి అని చెపితే, కుమారుడు దానిని సాధించుటకు ప్రయత్నించవచ్చు, కాని తండ్రియొక్క ఆశ సాధ్యకానిది. నెమ్మదిగా ఆ కుమారుడు నిరుత్సాహపడిపోవచ్చు, మరియు మనస్సులో చేదును నింపుకోవచ్చు, ఇతను మంచి తండ్రా?

పరిపూర్ణముగా ఉండుటకు యేసుప్రభువుని ఆజ్ఞకు లోబడుట సాధ్యమేనా? కొండపైన ఉపదేశము ప్రకారము, జవాబు "అవును'' దేవుని రాజ్యములో పరిపూర్ణముగా ఉండుటకు పరిపూర్ణమైన ప్రేమ ఉండాలి. దేవునిరాజ్యములో పరిపూర్ణముగా ఉండాలంటే దేవుని పట్ల మరియు పొరుగువారి పట్ల ఏక మనస్సు కలిగి ఉండాలి. ఇది సాధ్యమేనా? యేసుప్రభువు ప్రకారం ఇది సాధ్యము అవసరము కూడాను. పరిపూర్ణప్రేమ అనేది తన ప్రజల పట్ల దేవుడు కలిగి ఉన్న తన చిత్తము.

**పరిశుద్ధత ఆచరణలో: ప్రేమ ఏవిధంగా ధర్మశాస్త్రమును నెరవేర్చుతుంది?**

హ్యూంగ్ ఈవిధంగా చెపుతున్నాడు నా పూర్ణహృదయముతో నేను దేవునిని ప్రేమిస్తున్నాను మరియు అనేకమందిని ప్రేమిస్తున్నాను, కాని నల్లజాతివారిని ప్రేమించుటలేదు, దాదాపు అందరిని ప్రేమించుటలేదు,

హ్యూంగ్ స్నేహితుడు ఈవిధంగా స్పందించినాడు, కాని క్రైస్తవులు అందరిని ప్రేమించేవారుగా ఉండాలి. అప్పుడు హ్యూగ్ ఈవిధంగా సమాధానమిచ్చినాడు, ఒక వేళ దేవుడు ఈలాంటి చిన్న చిన్న విషయాలలో అంతగా శ్రద్ధ చూపడేమో! మనకన్నా వేరుగా ఉన్నవారిని నిర్లక్ష్యముగా ఉండుట సాధారణ విషయముకాదా?

దేవుడు ఈవిధంగా చెపుతున్నాడు, పరిశుద్ధులు ప్రతీఒక్కరిని ఒకే విధముగా చూస్తారు, దయతో కనికరముతో మనకన్నా వేరుగా ఉన్నవారితో సహా ఒకే విధంగా చూస్తారు.

"మెట్టుకు నీవలే నీ పొరుగువారిని ప్రేమించుమను లేఖనములో ఉన్నట్టి ప్రాముఖ్యమైన యీ ఆజ్ఞను మీరు నెరవేర్చిన యెడల బాగుగానే ప్రవర్తించువారగుదురు. మీరు పక్షపాతము గలవారై ధర్మశాస్త్రము వలన అపరాధులని తీర్చబడి పాపము చేయువారగుదురు.'' (యాకో. 2:8,9)

నీ వ్యక్తిత్వము యొక్క కొలత నీకు ఏమిచేయనివారి పట్ల మనము కలిగిఉండే విధానము సూచిస్తుంది. మనకు ఆర్థికంగాను, మరియు వివిధరీతులలో గౌరవముగలవారిపట్ల మన వ్యక్తిత్వము మరియు ఏమిచేయనివారిపట్ల పేదలు మరియు ఏ గౌరవము లేనివారిపట్ల మనము చూపే వ్యత్యాసము మన వ్యక్తిత్వమును సూచిస్తుంది. ధర్మశాస్త్రముయొక్క విధానములో మన ప్రేమ అందరిని ఎలా చూస్తున్నాము అనే దానిపై ఆధారపడుతుంది. ప్రేమ దర్మశాస్త్రమునునెరవేర్చుతుంది.

- ప్రేమ ధర్మశాస్త్రమును నెరవేర్చుతుంది.

పరిశుద్ధ జీవితము యొక్క కేంద్ర వర్తమానము ఏమనగా పరిపూర్ణప్రేమ యొక్క సారాంశము. పాఠము 7 లో బాహ్యోద్రేకాలకన్నా దేవుని పై ప్రేమ ఎక్కువ. దేవునిపై ఉన్న ప్రేమ మన జీవితము యొక్క దృష్టి అంతటిని మార్చివేస్తుంది. మనలను మనము సంతోషపెట్టుకొనుటకంటే దేవునిని సంతోషపెట్టేవారముగా ఉంటాము, అదేవిధముగా, ఇతరుల కొరకు మనకున్న ప్రేమ మనపై నుండి ఇతరులవైపుకు మార్చుతుంది.

పౌలు బక్తుడు రోమాలో ఉన్న సంఘమునకు ఈవిదంగా వ్రాస్తున్నాడు....

ఒకనినొకడు ప్రేమించు విషయములో తప్ప మరేమియు ఎవనికిని అచ్చియుండవద్దు, పొరుగువారిని ప్రేమించువాడే ధర్మశాస్త్రమును నెరవేర్చువాడు. ఏలయనగా వ్యభిచరించవద్దు, నరహత్య చేయవద్దు, దొంగిలవద్దు, ఆశించవద్దనునవియు, మరి ఏ ఆజ్ఞయైనను ఉన్నయెడల అదియు నిన్ను వలే నీ పొరుగువారిని ప్రేమింపవలెనను వాక్యములో సంక్షేపముగా ఇమిడియున్నది. ప్రేమ పొరుగువానికి కీడుచేయదు, గనుక ప్రేమ కలిగి యుండుట ధర్మశాస్త్రమును నెరవేర్చుటయే (రోమా. 13:8-10).

ప్రతీ క్రైస్తవుడు మరియొకనికి ప్రేమ విషయములో అప్పు ఇచ్చి ఉండాలి. మనము ప్రేమకు కట్టుబడి ఉన్నట్లయితే ధర్మశాస్త్రములోని అన్నీ నియమాలకు కట్టుబడి యున్నట్లే అని పౌలు భక్తుడు చెప్పినాడు. మనము ఇతరులను ప్రేమించినట్లయితే వ్యభిచరించము, హత్యచేయము, దొంగిలించము, ........ నీవు ధర్మశాస్త్రమునకు కట్టుబడిఉన్నట్లయితే, నీ పొరుగువారిపట్ల ప్రేమను కలిగిఉన్నట్లే.

రోమా పత్రిక ముగింపులో, ధర్మశాస్త్రమును నెరవేర్చుట ఎట్లో పౌలు భక్తుడు తెలియజేయుచున్నాడు. ఎవరైతే దేవునియొక్క ప్రేమతో నింపబడతారో.....

1) తమకు తాము కాకుండా దేవుని యొక్క సంఘముకు సేవచేస్తారు,(రోమా. 12:3,-5)

2) చెడును విడచిపెట్టి మంచిని పట్టుకుంటారు (రోమా 12:9)

3) ఇతరులకు గౌరవమును చూపుతారు. (రోమా 12:10)

4) ఇతరుల అవసరాలపై శ్రద్ధ చూపుతారు (రోమా 12:13)

5) శత్రువులతో సహా అందరితో సమాధానముగా ఉంటారు (రోమా. 12:1-21)

6) అధికారులకు లోబడతారు (రోమా 13:1-7)

7) ఇతరుల నమ్మకాలకు విలువనిస్తారు. (రోమా 14:1-23)

8) యేసుప్రభువు చూసినట్లు ఇతరుల అవసరాలను పట్టించుకుంటారు. (రోమా. 15:1-3)

దేవుని కొరకు ఉన్న ప్రేమ మన విధానాన్ని మార్చి, స్వార్ధమునుండి దేవుని వైపుకు మరల్చుతుంది. మరియు మన మనస్సును ఇతరులవైపుకు కూడా మరల్చుతుంది, ఈ రెండు భాగాలు కూడా పరిశుద్ధమైన వ్యక్తి అంటే ఏమిటో తెలియజేయుచున్నది.

క్రైస్తవ పరిపూర్ణత అనగా ఏమిటో జాన్ వెస్లీ గారు సారాంశమును తెలియజేసినారు.

ప్రేమ అనేది దేవుని యొద్దనుండి వచ్చే గొప్ప వరమైయున్నది. వినయము, విధేయత, సహనము, ప్రేమ. ధ్వరములన్నీ, ప్రత్యక్షతలు అన్నీ, చిన్న విషయాలు కూడా ప్రేమతో పోల్చుకోవచ్చు. మతముకన్నా ఎక్కువ ఏమీ లేదు, నీవు ప్రేమ కన్నా మరి దేనినైనా చూసినట్లయితే, నీవు అనుకున్న దానికన్నా ఎక్కువగా చూసినట్లు, నీవు మంచి మార్గమునుండి తప్పిపోతున్నావు.

మరియు నీవు ఇతరులను ఈ దీవెన లేక ఈదీవెన పొందుకున్నావా? అని అడిగినట్లయితే నీవు ప్రేమకన్నా ఎక్కువగా దానిని చూస్తున్నావు, అది తప్పు, నీవు వారిని మార్గమునుండి తప్పిపోవునట్లు చేస్తున్నావు, వారి మీద తప్పు విధానమును రుద్దుతున్నావు, దేవుడు నిన్ను రక్షించినాడు అంటేనే నీవు మరి ఏమియూ అక్కరలేదు అన్నట్లే, ఈ ప్రేమను గూర్చి కొరింథీ. 13 అధ్యాయములో చెప్పబడింది. దానితో మనము మన ఇరుగు పొరుగు వారి యొద్దకు వెళ్ళవలెను.

♦ మన క్రైస్తవ సహోదరులను ప్రేమించుట

ఇతర క్రైస్తవులకు సంబందించి రెండు ప్రదేశాలలో పరిపూర్ణప్రేమ ఏవిధంగా పనిచేస్తుందో చూడగలం

☐ ఇతర క్రైస్తవుల ఒప్పుకోలును ప్రేమ గౌరవిస్తుంది

కొరింథీలో ఉన్న క్రైస్తవులకు పౌలు భక్తుడు స్వాతంత్ర్యం అనే అంశంను గూర్చి వ్రాయుచున్నాడు, నా యొక్క స్వాతంత్ర్యమును బట్టి ఇతరులు ఆత్మీయకంగా బాధపడినప్పుడు నేను ఏవిధముగా స్పందించాలి? బలమైన క్రైస్తవుడైనటువంటి పౌలు భక్తుడు చెప్పునదేమనగా, విగ్రహాలలో ఏమీ లేదు, వాటి ముందు పెట్టినవి తినుటవలన ఏమీ కాదు, పౌలు ఈ విధముగా స్పందిస్తున్నాడు. " ఏలయనగా జ్ఞానముగల నీవు విగ్రహాల ముందు భోజన పంక్తినికూర్చొండగా ఒకడు చూచినయెడల బలహీనమైన మనస్సాక్షిగల అతడు విగ్రహములకు బలియియ్యబడిన పదార్ధములను తినుటకు ధైర్యము తెచ్చుకొనును గదా? అందువలను ఎవనికొరకు క్రీస్తు చనిపోయెనో ఆ బలహీనుడైన ఆ నీ సహోదరుడు నీ జ్ఞానమున బట్టి నశించును ఈలాగు సహోదరులకు విరోదముగా పాపము చేయుటవలన వారి బలహీనమైన మనస్సాక్షి నొప్పించుటవలనను (మూలభాషలో - గాయపరచుట వలనను) మీరు క్రీస్తునకు విరోధముగా పాపము చేయువారగుచున్నారు.కాబట్టి బోజన పదార్ధము వలన నా సహోదరునికి అభ్యంతరము కలిగినయెడల నా సహోదరునికి

అభ్యంతరము కలుగజేయకుండుటకై నేనెన్నటికిని మాంసము తినను." (1కొరిం. 8:11-13)

బలహీనుడైన నా సహోదరుడు పడిపోకుండుట నిమిత్తము నా జీవితకాలములో ఇక ఎన్నడు మాంసమును తినను అని పౌలు భక్తుడు చెపుతున్నాడు. పరిపూర్ణమైన ప్రేమ తన సొంత హక్కుల విషయమును కన్నా ఇతరుల రక్షణ విషయములో ఎక్కువ శ్రద్ధ వహింస్తుంది. ...."క్రీస్తు సువార్తకు అభ్యంతరమైనను కలుగజేయకుండుటకై అన్నిటిని సహించుచున్నాము. (1కొరిం. 9:12).

కొరింథీయులు ఈ విధంగా చెప్పినారు, మనము ఏమిచేయాలనుకున్నామో అది చేయవచ్చు, ఇతర విశ్వాసుల విషయములో ఏమి అలోచించవలసిన అవసరము లేదు, ఇతరు విశ్వాసులకు సేవచేయుటకు నాకు స్వాతంత్ర్యము ఉన్నది. నా సొంత కోర్కెలకు హక్కులకు ఎలాంటి నియమము లేదు, ఇతరులను ప్రేమించుటకు స్వాతంత్ర్యము ఉన్నది, ఇది దేవుడు ప్రతీ క్రైస్తవునికి ఇవ్వాలనుకుంటున్న పరిపూర్ణమైన ప్రేమ.

రోమా 14 అద్యాయమును చదువండి.

రోమా సంఘములో కూరగాయలు మాత్రమే తినే బలహీనులు ఉన్నారు, వీరు యూదుల ఆచారాలను పాటిస్తూ ఈ ఆహార విషయములో ఎలాంటి సమస్యను తెచ్చుకోవద్దు అని అనుకునే బలహీన క్రైస్తవ యూదులు అయి ఉంటారు, అదే సమయములో అనవసరమైన కట్టుబాట్లు పాటించని బలమైన క్రైస్తవులు ఉన్నారు.

ఈ ప్రతీ ఒక్క సమూహానికి పౌలు భక్తుడు యేసుప్రభువుని వలే ప్రేమించుట అంటే ఏమిటి చూపించినాడు.

బలహీనమైన క్రైస్తవుడు బలమైన ఆహారము తినువారిని తీర్పు తీర్చవద్దు.

ఏది ఏమైనా బలహీనమైన క్రైస్తవుని పట్ల నిర్లక్ష్య స్వభావమును కలిగి ఉండకూడదు నీ స్వాతంత్ర్యమును బట్టి అతని విశ్వాసమున బలహీనపరచకూడదు. దీనికి బదులుగా ఆ బలహీనుని విశ్వాసమును అదికము చేయునట్లు నీ కోర్కెలను తీసివేసుకోవాలి. ఎదుకు? ప్రేమనుబట్టి....

నీ సహోదరుడు నీ భోజనము మూలముగా దు:ఖించిన యెడల నీవికను ప్రేమను కలిగి నడచుకొనువాడవు కావు, ఎవని కొరకు క్రీస్తు చనిపోయెనో వానిని నీ బోజనముచేత పాడు చేయకుము. (రోమా 14:15).

నీ పొరుగు క్రైస్తవుని ప్రేమించుట అనగా ఇదే! క్రీస్తు ప్రేమించినట్లు మనము ప్రేమించాలి. ఆయన బలహీనమైన నీ సహోదరుని కొరకు ప్రాణము పెట్టినాడు. పౌలు నిశ్చయముగా ఈవిధముగా చెప్పుచున్నాడు నీ సహోదరుని బట్టి మాంసము తిను అదికారమును విడచిపెట్టుము.

*"మంచి క్రైస్తవుడు విభేదించే ఒక అంశమును గూర్చి చర్చించుకొనుము, ఈ విషయాలు బైబిల్‌లో స్పష్టముగా ఇవ్వబడవు, ఈ విషయాలలో వివిధరకాల వ్యత్యాసాలు ఉంటాయి, ఈ విషయాలలో రోమా 14 అద్యాయములో చెప్పబడినట్లు పౌలు పద్దతులను అన్వయించండి. ఈవిదముగా బలహీన మరియు బలమైన క్రైస్తవ సమూహాలు ఈ వ్యత్యాయాన్ని గూర్చి ఏమిచెపుతాయో తెలుసుకోండి."*

☐ పాపములో పడిపోయిన క్రైస్తవుని విషయములో ప్రేమ శ్రద్ధ వహిస్తుంది.

జీన్ అనే ఒక క్రైస్తవుడు ఆర్ధికపరమైన లావాదేవీల విషయములో తన తోటి సంఘ విశ్వాసి చేత మోసపరచబడినాడు. ఐవాన్ ఉపయోగించుకొన్న ఒక కారును జీన్‌కు అమ్ముకున్నాడు, ఆ కారుకు చాలా మెకానికల్‌గా సమస్య ఉందని తెలుసు, ఐవాన్ జీన్‌తో అబద్దమాడినాడు, నేను ఈ కారును మా మెకానిక్ ద్వారా చెక్ చేయించినాను, ఇది మంచి (కండీషన్) స్దితిలో ఉన్నది. నీవు నన్ను నమ్మవచ్చు నేను క్రైస్తవున్ని.

రెండు రోజుల తరువాత ఆకారును కొనుకున్నాడు. జీన్ ఈ కారు చాలా చెడ్డగా ఉందని కనుగొన్నాడు, అయితే ఐవాన్ కు ఈ సమస్య గురించి తెలుసు.

♦ జీన్ ఏమి చేస్తాడు?

నీవు జవాబు ఇస్తావా? ఐవాన్ యోర్ధవంతుడు కాదని జీన్ అందరికి హెచ్చరిక చేస్తాడా?

నీవు జవాబు ఇస్తావా? నా తోటి క్రైస్తవునితో ఏవింగా నిర్భందించను?

యేసుప్రభువును చూడండి, .......(మత్త. 18:15-17)

పడిపోయిన క్రైస్తవున్ని పరిపూర్ణమైన ప్రేమ ఏవిధంగా వ్యవహరించుతుందో నాలుగు స్థాయిలను యేసుప్రభువు చెప్పినాడు. దయచేసి అర్థంచేసుకోండి ఈ ఉదాహరణ పడిపోయిన క్రైస్తవున్ని గూర్చి. యేసుప్రభువు వ్యక్తిగత అభిప్రాయములను గూర్చి చెప్పుటలేదు, ప్రతీ ఒక్కరి సమస్యలను తీసుకు రా అని యేసుప్రభువు చెప్పుటలేదు, ఒక క్రైస్తవ సహోదరుడు మరియొక క్రైస్తవ సహోదరునికి వ్యతిరేకముగా ప్రవర్తించిన వాని విషయమును గూర్చి మాత్రమే నేను మాట్లాడుచున్నాను.

ఈ అడుగులన్నిటిని చూడుము.

1) ఆ సహోదరుని దగ్గరకు ఒంటరిగా వెళ్ళాలి.

పరిపూర్ణమైన ప్రేమ తప్పుచేయుటలో సంతోషించదు. తప్పును అనేకులకు ప్రచారముచేయుటకు ఇష్టపడదు, దీనికి బదులుగా పరిపూర్ణమైన ప్రేమ కలిగిన వ్యక్తి సమస్య ఎక్కడ ఉందో వ్యక్తిగతముగాను రహస్యముగాను వెదకుతాడు. పరిపూర్ణమైన ప్రేమగలిగిన వ్యక్తియొక్క భాధ్యత ఏమనగా ఆ వ్యక్తిని తిరిగి సంపాదించుకొనుటనే గాని పగతీర్చుకొనుట కాదు. తప్పు చేసిన తన సహోదరుని మంచి మనస్సుతో పట్టుకొని తిరిగి సంపాదించుకుంటాడు. ఒక వేళ పశ్చాత్తాపము లేకపోతే.......

2) నేను ఒకరు లేక ఇద్దరు ఆత్మీయ నాయకులను సాక్ష్యము నిమిత్తమై తీసుకువెళ్ళాలి.

మరలా మన గురి తిరిగి రక్షణలోనికి నడిపించుట, ఈ సాక్ష్యములు తప్పకుండా సంఘ నాయకులై మంచి సలహాలు ఇచ్చు సమర్థులై యుండాలి. అయినా పశ్చాతము లేకపోతే,

3) నేను సంఘ సహవాసములోనికి తీసుకురావలెను,

నా గురి ఇంకా తిరిగి తీసుకొచ్చుట, నా గురి బహిరంగముగా పగతీర్చుకొనుట కాదు, సంఘము యొక్క గురి కూడా ఆ తప్పిపోయిన సహోదరున్ని తిరిగి దేవునిలోకి నడిపించుటయే! ఒక వేళ ఆ వ్యక్తి తిరుగుబాటు చేయుచూ ఇంకా పశ్చాత్తాపపడని యెడల,

4) సంఘము ఆ తప్పిపోయిన సహోదరున్ని క్రమపరచవలెను,

కొరింథీ సంఘములో ఈవిధంగానే ఒక వ్యక్తి లైంగికముగా తప్పుచేసినాడు, సంఘము ఈవ్యక్తిని క్రమపరచవలసినదిగా పౌలు భక్తుడు ఆజ్ఞాపించినాడు. “మీ మధ్య నుండి ఆ పాపము చేసిన వ్యక్తిని బయటకుపంపండి,” మనము పరిశుద్ధుడైన క్రీస్తు సంఘములో పాపమును ఒప్పుకోకూడదు,

ఏది ఏమైనా దయచేసి యేసుప్రభువుని మాటలు గమనించండి, అన్యుడైన సుంకపుగుత్తదారుడు, క్రైస్తవులు ఏవిధంగా ఈ సంకపు గుత్తదారుల విషయములో వ్యవహరిస్తారు? ప్రేమతో ఇక్కడ కూడా తిరిగిపొందుకోవాలన్నదే! 2కొరింథీయులకు వ్రాసిన పత్రికలో తప్పుచేసిన ఆవ్యక్తి సంఘము చేత క్రమపరచబడినావాడై యుండగా పౌలు భక్తుడుఇలా ఈ విధముగా వ్రాస్తున్నాడు.

“అట్టివానికి మీలో ఎక్కువ మంది, వలన కలిగిన ఈ శిక్షయే చాలును, గనుక మీరిక వానిని శిక్షింపక క్షమించి ఆదరించుట మంచిది, లేనియెడల ఒకవేళ వాడు అత్యధికమైన దు:ఖములో మునిగిపోవును,కావున వానియెడల మీ ప్రేమను స్థిరపరచవలెనని మిమ్మును బతిమాలుకొనుచున్నాము.” (2కొరిం. 2:6-8).

1కొరింథీ పత్రికలో పాపమును సహించుటయే గాని క్రమపరచుటను చేయలేదు, పౌలు భక్తుడు దేవుని ప్రేమ క్రమపరచుటకు అవసరమని జ్ఞాపకము చేయుచున్నాడు.

2కొరింథీ పత్రికలో పాపము చేసిన వ్యక్తిని సంఘము క్రమపరచినది. కాని ఆవ్యక్తి పశ్చాత్తాపపడినప్పుడు, సంఘము ఆవ్యక్తిని క్షమించుటకు ఇష్టపడుటలేదు, అయితే పౌలు భక్తుడు మన పొరుగువానికొరకు ప్రేమ అవసరమని జ్ఞాపకము చేస్తున్నాడు, పశ్చాత్తాపపడిన వ్యక్తిని ప్రేమతో క్షమించవలెను.

సంఘము యొక్క క్రమశిక్షణ ఎల్లప్పుడు పశ్చాత్తాపపడి తిరిగి సంపాదించుకొనేదిగా ఉండాలి. పరిపూర్ణప్రేమ

పగను సాధించేదిగా ఉండకూడదు.

♦ అవిశ్వాసియైన మన పొరుగువారిని ప్రేమించుట.

పరిపూర్ణమైన దేవుని ప్రేమను మన అవిశ్వాసికి ఏవిధంగా చూపిస్తావు, ప్రాముఖ్యముగా మనము క్రైస్తవులము కాబట్టి మనలను అసహించుకొనువారిపట్ల ఏవిధంగా వ్యవహరిస్తాము?

"నీ పొరుగువారిని ప్రేమించి నీ శత్రువులను ద్వేషించమని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా, నేను మీతో చెప్పునదేమనగా మీరు మీ పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి, మిమ్మును హింసించువారికొరకు ప్రార్ధనచేయుడి, ఆయన మంచివారిమీదను చెడ్డవారిమీదను సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతుల మీదను అనీతిమంతుల మీదను వర్షము కురిపించుచున్నాడు," ( మత్త. 5:43-45).

నీవు ఎప్పుడైతే నిన్ను హింసించువారికొరకు ప్రార్థించావో, నీవు నీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడైనట్లు నీవు కూడా పరిపూర్ణుడవే! పరిశుద్దులైనవారు వారి పరలోకపు తండ్రి ప్రేమించినట్లు ప్రేమిస్తారు. ఇదియే పరిపూర్ణతకు అర్ధము.

పరిశుద్దులైన వారు వారి ప్రేమను ఇతరులకొరకు ప్రదర్శిస్తారు. తోటి సహోదరులకొరకు మాత్రమే కాదువిశ్వాసులు కాని వారికి మరియు విభేదించువారికి కూడా ప్రేమను చూపిస్తారు, మరియు పాపము చేయువారిని కూడా ప్రేమిస్తారు. మనము మనలను వ్యతిరేకించువారి పట్ల మృదుత్వముతోను, సాత్వీకముతోను, సహనముతోను మరియు వినయముతోను వ్యవహరించాలి. దేవుడు పగతీర్చుకొనుటకు బదులు వారిపట్ల ప్రేమతో వ్యవహరిస్తూ సమస్యలను పరిష్కరిస్తుంటాడు, న్యాయమును చేకూర్చుతాడు. దేవుడు మనలను పాపక్రియలకు దూరముగా ఉండమని చెప్పినప్పటికి మనము వారని ప్రేమించి వారి కొరకు ప్రార్ధన చేయవలసినవారమై ఉన్నాము,

క్రైస్తవులందరూ సువార్తను వ్యతిరేకించే ప్రపంచములో ఉన్నారు, పౌలు భక్తుడు రోమాలో ఉన్న క్రైస్తవులతో ప్రభుత్వముకు పన్ను కట్టవలసినదే అని పిలుపు నిచ్చినాడు. అయితే ఆ ప్రభుత్వము క్రైస్తవులను చంపుతూ ఉన్నది మరియు అతిత్వరలో పౌలును కూడా చంపనైయున్నది.

ప్రతిఒక్కరిని గౌరవించాలని పేతురు భక్తుడు ఆజ్ఞాపిస్తున్నాడు. సహోదరులను ప్రేమించాలి, దేవునికి భయపడాలి, అధికారులను గౌరవించాలి, మరలా ఈ అధికారే త్వరలో పేతురు భక్తుడ్ని సిలువ వేయనున్నాడు. అయితే ఈ పేతురు శత్రువులను కూడా ప్రేమించాలి అని చెపుతున్నాడు. మనము సత్యమైన సువార్తకు సాక్షులముగా ఉన్నాము,"ఏలయనగా మీరిట్లు యుక్త ప్రవర్తన గలవారై ( మేలుచేయువారై) అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయుట దేవుని చిత్తము. (1పేతు. 2:15).

జాషువా ఉత్తర నైజీరియా భాగములోని నజరేనియలో కాపరిగా ఉన్నాడు, ఇక్కడ భయంకరముగా ముస్లీములతో క్రైస్తవులు హింసించబడుతున్నారు. ఇస్లాం జవానులు క్రైస్తవ చర్చ్‌లను కాలుస్తున్నారు, క్రైస్తవులను చంపుతున్నారు మరియు క్రైస్తవ యౌవన స్త్రీలను చంపచూ దాసీలుగా చేసికొనుచున్నారు, నేను నైజీరియాను సందర్శించినప్పుడు, జాషువా పాస్టర్ గారు ఇస్లామీయుల చేత చంపబడిన శరీరాల ఫోటోలను కొన్నిటిని నాకు చూపించినాడు,

సంఘము ఏవిధంగా ఈ దాడుల విషయములో స్పందిచారో చూపించినాడు, వారు ముస్లీము గ్రామములో ఒక స్కూలును స్థాపించినారు, ఆ గ్రామము కొరకు ఒక మంచినీటి బావిని త్రవ్వినారు, ముస్లీములలో పోలియో వ్యాధి వచ్చినారికి సైకిళ్లను పంపిణిచేసినారు. వారు మెడికల్ క్లినిక్‌లను వారికొరకు స్థాపించినారు, వారు వారి శత్రువులకుప్రేమనుచూపుతున్నారు.

పాస్టర్ జాషువా ఈవిధముగా చెప్పినాడు , అనేకమంది ముస్లీములు క్రైస్తవులు చూపుతున్న ప్రేమను బట్టేక్రీస్తులోనికి వచ్చుచున్నారు, మేము వారిని కత్తులతో తుపాకులతో గెలువటములేదు, మేము వారిని మత్త. 5. 43-48 వరకుచెప్పబడినట్లు చేసి గెలుచుకుంటున్నాము.ఇది ఈ దినాలలో పరిపూర్ణప్రేమయొక్క ఉత్పాదన.

♦ *నీ ప్రపంచములో అవిశ్వాసులను ప్రేమించుటలో ఉన్న గొప్ప సవాలు ఏమిటి? నీ సమాజములో ప్రేమను చూపుటకు చేయదగిన కొన్న విషయాలను తయారుచేసుకొని ఆవిధముగా నడచుకోవాలి.*

రష్యా రచయిత అయినటువంటి లియో టోల్‌స్టోరీ, పరిపూర్ణమైన ప్రేమను చూపించుటకు ఒక చిన్న కధను చెప్పాడు,

దేవునిని ఎంతగానో ప్రేమించిన ఒక చెప్పులు కుట్టుకునే వాడు మార్టిన్, బైబిల్ చదువుతూ నిద్రలోకి వెళ్లిపోయినాడు, నిద్రలో ఉండి తాను ఒక కలను కంటున్నాడు, ఆ కలలో యేసుప్రభువు రేపు నేను నీ షాపుయొద్దకు వస్తాను అని చెప్పినాడు.

ఆ తరువాత రోజు, మార్టిన్ యేసుప్రభువు కోసం చూసినాడు, వేరే వ్యక్తులు మార్టిన్ షాపుకు వచ్చినారు, కాని యేసుప్రభువు తన షాపును సందర్శించలేదు, ఒక ముసలి సైనికుడు చలిలో వణకుతూ నిలబడినాడు, ఒక వేడి కాఫీ ఇచ్చుటకు ఆ ముసలి సైనికున్ని తన షాపులోనికి పిలచినాడు, ఒక పేద స్త్రీ తన షాపును దాటిపోయింది, తన శీరమును వేడిగా ఉంచుకొనుటకు ప్రయత్నిస్తుంది, మార్టిన్ ఆ స్త్రీ కొరకు ఒక మంచి దుప్పటి తీసుకువచ్చినాడు, ఆతరువాత ఒక యౌవనస్తునికి ఆహారము పెట్టినాడు.

మార్టిన్ యేసుప్రభువు రానందుకు నిరుత్సాహపడినాడు, కాని తాను ఈవిధముగా చెప్పినాడు, అది ఒక కల, కాని ఇంకా నా చెప్పులషాపుకు యేసుప్రభువు వస్తాడనుకుంటున్నాను.

ఆ రాత్రి, మార్టిన్ తన బైబిల్‌ను చదువుతున్నాడు, తాను మరలా నిద్రపోయినాడు, తన షాపు ముందు ప్రజలు నిలబడుట చూస్తున్నాడు. ఒక సైనికుడు ఈవిధంగా మార్టిన్‌ను అడుగుతున్నాడు, మార్టిన్ నీవు నన్ను గుర్తుపట్టినావా? నేను యేసును, ఆ ముసలిస్త్రీ కూడా ఈవిధముగా చెప్పింది నేను యేసును, ఆకలితో ఉన్న ఆ యువకుడు చెప్పినాడు నేను యేసును, మార్టిన్ లేచి ఈ విధముగా చదువుట మొదలుపెట్టినాడు....

"నేను ఆకలిగొంటిని మీరు నాకు భోజనము పెట్టితిరి దప్పిగొంటిని నాకు దాహమిచ్చితిరి, పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి, దిగంబరినై యుంటిని, నాకు బట్టలిచ్చితిరి, రోగినై యుంటిని నన్నుచూడవచ్చితిరి, చెరసాలలో ఉ ంటిని నాయొద్దకు వచ్చితిరని చెప్పెను." ( మత్త. 25:35, 36).

రెండవ శతాబ్దములో ఒక క్రైస్తవ బృందమువారు గ్యాంబ్లర్‌గా పిలువబడినారు. ఎందుకంటే వారు ఒకరకమైన రోగము ద్వారా చనిపోవుచున్నవారిపై వారు శ్రద్ధ వహిస్తున్నారు, ఎందుకంటే ఈ గ్యాంబ్లర్స్ చెరసాలలో ఉన్నవారిని, రోగులను కొంతమంది పిల్లలను రక్షించినారు, ఈ గ్యాంబ్లర్స్ పరిపూర్ణ ప్రేమను చూపుతూ వచ్చినారు.

క్రీస్తు శకము 252లో ఒక వ్యాది కర్తాజ్ లో విస్తృతముగా ఉంది, వైద్యులు ఆ రోగులను చూచుటకు తిరస్కరించినారు, చనిపోయిన వారి కుటుంబములు ఆ శవశరీరములను బయట వీధులలో పారవేసినారు, ఆ పట్టణమంతయూ చాలా దు:ఖసాగరంలో మునిగిపోయింది. సైప్రియన్ కార్తేజ్ బిషప్ వారి సమూహమును పిలచినాడు, ఆయన వారికి క్రైస్తవులు పరిపూర్ణప్రేమను కలిగియున్నవారు అని గుర్తుచేసినాడు, ఆ క్రైస్తవ కార్తేజ్ వారు ఆ శవములను పూడ్చిపెట్టినారు, రోగులను పరామర్శించినారు, ఆ పట్టణమును నాశనమునుండి రక్షించినారు, వారు పరిపూర్ణప్రేమ కలిగినవారు, వారి పరలోకపు తండ్రి పరిపూర్ణుడైయున్న లాగున వారు పరిపూర్ణులు.

## ఈమె ఈ రహస్యమును కనుగొన్నది

## ఎస్తేర్ ఆన్ కిమ్

1937 లో జపాన్ వారు స్వాదీనముచేసుకునే దినాలలో కొరియాకు చెందిన ఎస్తేర్ ఆన్ కిమ్ ఒక వాయిద్య ఉపాధ్యాయురాలిగా ఉండేది, నాసాను కొండపై ఉన్న సూర్య దేవత యొక్క ష్రిన్‌ను ప్రతీ పౌరుడు మ్రొక్కాలని జపానువారు చెప్పేవారు, 1939లో ఈ ఎసెర్ ష్రిన్‌ను మ్రొక్కాల్సి వచ్చింది, ఒక వేళ మ్రొక్కకపోతే వారిని చెరసాలలో వేసి హింసిస్తారు. కొంతమంది ఈవిధముగా నిర్ణయము తీసుకున్నారు, మేము బయట మ్రొక్కుతాము, కాని మా హృదయాలలో క్రీస్తును మ్రొక్కుతాము, అయితే ఎస్తేరు అబద్ధ దేవతలకు మ్రొక్కను అని

నిర్ణయించుకుంది, ఆమె చెదరిపోని హృదయముతో దేవునిని ప్రేమించింది, ఆ దినమును ఆమె మ్రొక్కుటకు తిరస్కరించింది.

1939లో, చాలా నెలలు దాచిపెట్టినతరువాత, ఎస్తేర్ ఆన్ కిమ్‌ను ఆరెస్ట్ చేసినారు, ఆనెలలు ఆమె చెరసాలలోకి వెళ్ళుటకు సిద్దపడింది, ఆమె ఉపవాసముండి ప్రార్ధించింది, లేఖనములను కంఠస్తం చేసింది, ఆమె తన శరీరమును, మనస్సును శ్రమలు అనుభవించుటకు సిద్దపరచుకుంది.

కిమ్ ఆరు సం॥రాలు చెరసాలలో గడిపింది, ఆమె అనేకసార్లు హింసింపబడింది అయిననూ దేవుని యొదుట ఆమె నమ్మకస్తురాలిగా మిగిలిపోయింది, ఎందుకంటే ఆమె దేవునిని ఎంతగానో ప్రేమించింది, కాని కిమ్‌కు తెలుసు ఆమె తన పొరుగువారిని ప్రేమించుటకు పిలువబడినది అని, ఆ చెరసాలలో ఎస్తేరు ప్రతీ రోజు ఉదయమును ప్రార్ధించుట ప్రారంభించింది, దేవా! ఈ దినమున నాద్వారా మీరు ఎవరిని ప్రేమించానలనుకుంటున్నారు? అనేకసార్లు తన భర్తను చంపిన ఒక స్త్రీకి తన ఆహారమును ఇస్తూ వచ్చింది.

ఈ కిమ్ యొక్క ప్రేమ ద్వారా ఆ స్త్రీ తాను చనిపోయే ముందు క్రీస్తులోనికి వచ్చింది.

థోమస్ చిష్లోమ్ తనకు నేర్పించిన ఒక కీర్తన ఎస్తేర్ ఆన్ కిమ్ జీవితములో అనుభవించింది. నీలాగ ఎవరున్నారు, సాత్వీకముతో భయంకరమైన సంఘటనలు ఎదుర్కొని ఇష్టపూర్వకముగా ఇతరుల రక్షణకొరకు శ్రమపడు...

## 8వ పాఠము ఒక్క పేజీలో ...

√ యేసుప్రభువు ప్రపంచములో ఉన్నవారు పాత నిబంధన నేర్పుతన్న పరిశుద్దతను నమ్ముతున్నారు.ఏది ఏమైనా దేవుడు వారికి చూపించిన విధానములో జీవించుటలో వారు ఓడిపోయినారు.

√ పరిపూర్ణమైన ప్రేమ యొక్క మాదిరిని నజరేయుడైన యేసుప్రభువులో మాత్రమే చూడగలము, పాతనిబంధనలో ఇవ్వబడిన ప్రతీ పద్దతిని ఆయన పాటించినాడు.

√ పరిపూర్ణముగా ప్రేమించుట అనగా యేసుప్రభువు ప్రేమించినట్లుగా ప్రేమించుట, త్యాగపూర్వకముగా - వినయముతో .....

√ పరిపూర్ణముగా అనగా సంపూర్ణముగా ఉండుట, పరిపూర్ణముగా ఉండుట అనగా ఇంకా ఎదుగనవసరము లేదు అని కాదు, మనము మన క్రైస్తవ అనుభవములో ప్రతీ అడుగులో పరిపూర్ణముగా ఉండవలెను.

√ ప్రతీ ఆజ్ఞలో ఒక వాగ్దానము మరుగుచేయబడి ఉంటుంది, దేవుడు ఆజ్ఞాపించిన వాటన్నిటిని సాధ్యము చేయగలడు, పరిశుద్దత అనేది మానవుని సామర్ధ్యముతో కాదుగాని దేవుని కృపతో సాధించవచ్చు.

√ ప్రేమ ధర్మశాస్త్రమును నెరవేర్చుతుంది. దేవుడు మనలను ప్రేమించమన్న రీతిలో ప్రేమించినట్లయితే, మనము ధర్మశాస్త్రము యొక్క విధులను నెరవేర్చగలము.

## పాఠముయొక్క ఎసైన్మెంట్

**1)** మత్త. 5: 43 -28 వాక్యభాగమును ఉపయోగించుకొంటూ 21వ శతాబ్దపు శత్రువును ప్రేమించుటపై ఒక వ్యాసమును వ్రాయుము, శత్రువులను ప్రేమించుట అనగా ఏమిటో చూపించుము, సువార్తను ఈ విషయాలలో కలుపుతూ దేవుడు యేసుప్రభువు ద్వారా చేసిన కార్యమును నీ శత్రువులను ప్రేమించుట ఆ వ్యాసములో వచ్చునట్లు చూపించవలెను.

**2)** మత్త. 5: 43-48 వరకు ఉన్న వాక్యమును ఉటంకిస్తూ తరువాత తరగతిని ప్రారంబించవలెను.

# పాఠము - 9

# ఆత్మ యొక్క పరిపూర్ణతలోని పరిశుద్ధ జీవితము

**పాఠముయొక్క లక్ష్యము :**

ఈ పాఠము ముగిసేసరికి విధ్యార్ధి తప్పకుండా

1) ఆదిమ సంఘములో పెంతెకోస్తు తీసుకువచ్చిన మార్పును గ్రహించగలగాలి.

2) ఈ దినాలలో ప్రతీ విశ్వాసిలోను పరిశుద్ధాత్మశక్తి తీసుకొని వచ్చు మార్పును గ్రహించాలి.

3) పరిశుద్ధాత్మతో నింపబడిన జీవితము యొక్క వ్యక్తిత్వములోనుండి, ఆత్మఫలమును మన దైనందిన జీవితంలో చూడగలగాలి

4) గలతీ 5:22-25 వచనాలను కంఠస్తంచేయండి.

**పేతురు : బండగా మారిన బలహీనమైన రాయి**

యేసుప్రభువు తన శిష్యులను ఈ విధంగా అడిగినాడు, " అందుకాయన మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారని వారినడిగెను, అందుకు సీమోను పేతురు నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని (క్రీస్తు అను శబ్దమునకు అభిషక్తుడని అని అర్ధము) చెప్పెను, అందుకు యేసు సీమోను బర్ యోనా నీవు ధన్యుడవు, పరలోకమందున్నా తండ్రి నీకు బలయుపరచెనేకాని నరులు(మూలభాషలో రక్తమాంసములు) నీవు బయలు పరచలేదు, మరియు నీవు పేతురువు ( పేతురు అను శబ్దమునకు రాయి అని అర్ధము) ఈ బందమీద నా సంఘమును కట్టుదును పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నేను నీనతో చెప్పుచున్నాననెను." (మత్త. 16:15-18). ఈ దినము పేతురు దినములలో ఒక పెద్దమలుపు దినము.

కొద్ది దినముల తర్వాత యేసుప్రభవు యెరుషలేములో చనిపోబోతున్నాని చెప్పినాడు, ఆ సమయములో పేతురు గద్దించగా యేసుప్రభువు ఈ విధంగా సమాధానమిచ్చినాడు, "సాతానా నా వెనుకకు వెళ్ళు నీవు నాకు ఆటంకముగా ఉ న్నావు" (మత్త 16:23). "అటంకము" అనగా" అడ్డురాయి" యేసుప్రభువు మొదట రాయి అని పిలచినాడు, ఇప్పుడు అతనిని అడ్డుబండ అని పిలచుచున్నాడు. ఇది పేతురు జీవితములో ఒక చీకటి దినము.

యేసుప్రభువు బందిచబడిన రాత్రి పేతురు యొక్క జీవితము మరియెక్కువ చీకటి మయముగా మారింది. తన గురువును ఎరుగనని చెప్పను అని వాగ్ధానము చేసిన కొద్ధిసమయములోనే ఆ పేతురు పరీక్షించబడి ఆ పరీక్షలో ఓడిపోయినాడు. బండ తన పరీక్షలో ఓడిపోయింది.

తన ఓటమిని మనము గమనించినపుడు అతను ఇక ఎన్నడు సంఘపరిచర్యలో ఎలాంటి పాత్ర ఉండదు అని మనము అనుకుంటాము. అయితే మనలను ఆశ్చర్యపరచే సంఘటన ఏమంటే పేతురు ఆదిమ సంఘానికి నాయకుడైనాడు. ఈలాంటి మార్పు ఏమితీసుకు వచ్చింది? జవాబు ఏమనగా "పెంతెకోస్తు".

తన పునరుత్ధానము తరువాత యేసుప్రభువు పరిశుద్ధాత్మను వాగ్దానము చేసినాడు, పరిశుద్ధాత్మను మీరు పొందుకున్నప్పుడు శక్తి పొందుకొని యెరుషలేములోను, యూదయ సమరియ భూదిగంతముల వరకు నాకు సాక్ష్యులై యుందురు అని చెప్పినాడు. ఈ వాగ్ధానము అపోస్తులులకార్యములు 2అధ్యాయములో నెరవేరింది. పరిశుద్ధాత్మశక్తిచేత నిండుకొనిన శిష్యులు ప్రసంగించుట ప్రారంభించినారు. పెంతెకోస్తు దినమున యించుమించు 3000 మంది మారుమనస్సు పొందినారు.

పేతురు పెంతెకోస్తున మార్పునొందినాడు, బలహీనమైన అడ్డుబండ ఇప్పుడు కఠినమైన సమయములో సంఘమును మొదటి దినములలోనే ముందుకు తీసుకెళుతుంది. సీమోను పేతురు రోమా సామ్రాజ్యమంతట సువార్తతో నింపెను,తాను క్రొత్తనిబంధనలో 2 పత్రికలు వ్రాసినాడు,ఆ తరువాత విశ్వాసము కొరకు తానే తల్లక్రిందులుగా శిలువవేయబడినాడు,

ఈ మార్పు ఎలా కలిగింది? మార్పును తీసుకువచ్చే పరిశుద్ధాత్మ శక్తి చేత, గలలియవాడైన చేపలు పట్టుకునేవాడు, మొదటి శతాబ్దపు సంఘ నాయకుడిగా మారిపోయినాడు, పేతురు నేర్చుకొనిన పరిశుద్ధ జీవితము ఏమనగాపరిశుద్ధాత్మతో నింపబడుట.

♦ *వారి జీవితములో పరిశుద్ధాత్మ దేవుడు తీసుకొచ్చిన మార్పును తెలియజేయుమని తరగతిలోని విద్యార్థులను అడుగుము, పరిచర్యకోసం పరిశుద్ధాత్మదేవుడు నీకు శక్తిని, పాపముపై విజయమును, క్రైస్తవజీవితంలోని ఆనందమును, ఏవిధంగా ఇచ్చుచున్నాడు?*

**పరిశుద్ధాత్మదేవుడు మరియు పెంతెకోస్తు :**

పెంతెకోస్తు దినమును మార్పుచెందిన శిష్యుడైన పేతురు ఒక్కడు మాత్రమే కాదు, ప్రతీ శిష్యుడు పెంతెకోస్తునాడు మార్పుచెందినవారే! అనుమానించే తోమాకూడా నమ్మకమైన శిష్యుడుగా మారినాడు, ఉరుము కుమారుడు ప్రేమకు అపోస్తులుడుగా మారినాడు. యేసుప్రభువు యొక్క నమ్మకమైన శిష్యులు, ఆయన సువార్తను ప్రకటించే గొప్ప సైన్యముగా మారిపోయినారు. అపోస్తులులకార్యములలో దేవుని ఆత్మ ఎంత కార్యములు చేసిందో చూడగలము, అపోస్తులుల యొక్క అచంచలమైన సామర్థ్యమును బట్టి వారు ఫలభరితముగా లేరు, కాని అచంచలమైన పరిశుద్ధాత్మ శక్తిని బట్టి చాలా ప్రభావవంతముగా ఆదిమ సంఘము ఉంది. పరిపూర్ణమైన పరిశుద్ధాత్మ నింపుదలలోనే పరిశుద్ధజీవితమును పొందగలము అని శిష్యులు విశ్వసించినారు.

♦ *పరిశుద్ధాత్మ వాగ్దానము*

యేసుప్రభువు చెప్పిన వాటిలో ఇది ఒక ఆశ్చర్యపరచే విషయముగా మనము చూడవచ్చు, " నేను నిశ్చయము చెప్పునదేమనగా నేను వెళ్ళుట మీకు లాభము, ఈ శిష్యులందరూ తమకున్న వాటినన్నిటిని విడచి యేసుప్రభువును వెంబడించినారు, చూడండి ఆశ్చర్యకరమైన మాట "నేను వెళ్ళకపోతే" ఆదరణకర్త మీయొద్దకు రాడుగానీనేను వెళ్ళినట్లయితే ఆయనను మీ యొద్దకు పంపెదను.

ప్రభురాత్రి భోజనసమయములో, ఆత్మ ఏవిధముగా విశ్వాసులకు పరిచర్యచేస్తుందో వివరించినాడు, పరిశుద్ధాత్మ దేవుడు....

- ఆయన సహాయకుడు (యోహా. 14:16,17)
- ఆయన బోధకుడు ( యోహా. 14:26)
- కుమారుని గూర్చి సాక్ష్యమిచ్చువాడు (యోహా. 15:26)
- లోకమును ఒప్పింపజేయువాడు (యోహా 16:7-11)
- సత్యమును తెలియజేయువాడు ( యోహా. 16:13-15)

యేసుప్రభువు తన పునరుత్థానము తరువాత పరిశుద్ధత్మను గూర్చిన వాగ్దానమును మరలా ఇచ్చినాడు.

"ఆయన వారికి ఈ లాగు ఆజ్ఞాపించెను మీరు యెరూషలేమునుండి వెళ్ళక, నా వలన వినిన తండ్రియొక్క వాగ్దానము కొరకు కనిపెట్టుడి, యోహాను నీళ్లతో బాప్తీస్మమిచ్చెనుగాని కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో (లేక పరిశుద్ధాత్మతో ) బాప్తీస్మము పొందెదరనెను, కాబట్టి వారుకూడా వచ్చినప్పుడు ప్రభువా, యీ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా? అని ఆయనను అడుగగా ఆయన కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు, వాటిని తెలిసికొనుట మీపనికాదు, ఆయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరుషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను'' (అపో.1:4-8).

యేసుప్రభువుని యొక్క పరిచర్య సిలువలో చనిపోవుటతో ముగిసిపోలేదు, ఖాళీ సమాధి లేక పరలోకమునకు ఆరోహణము అగుట.

యేసుప్రభువు పరిచర్య పెంతెకోస్తు దినమును నెరవేర్చబడింది. యేసుప్రభువుని పరిచర్య యొక్క గుర్తు ఆయన

మనలను పరిశుద్ధాత్మతోను అగ్నితోను బాప్తీస్మమిస్తాడు. పరిశుద్ధాత్మ అను వరమును ఇచ్చుట ఆ భూమిపై యేసుప్రభువు యొక్క పరిచర్య ముగింపు అయి యున్నది.

■ పరిశుద్ధాత్మను పొందుకొనుట :

అపోస్తులుల కార్యములలో పరిచర్యనిమిత్తమై పరిశుద్ధాత్మదేవుడు సంఘమును బలపరచినాడు, పెంతెకోస్తుదినమున ఆదరణకర్త వాగ్దానము నెరవేరింది, పెంతెకోస్తుదినమున, పరిశుద్ధాత్మదేవుడు సంఘములో ఎప్పటికి ఉండిపోయినాడు, అద్భుతములు అనేవి పరిశుద్ధాత్మదేవుడు వచ్చుట ద్వారా పరిచర్యలో విశ్వాసులను వెంబడించినాయి.

మొదటిగా, పరలోకమునుండి గొప్ప శబ్ధముతో గాలివలే వచ్చింది, ఇది పరిశుద్ధాత్మ శక్తిని సూచిస్తుంది. విశ్వాసుల ద్వారా పరిశుద్ధాత్మ దేవుని శక్తిని మనము చూడగలము.పెంతెకోస్తు తరువాత సంఘము క్రొత్త శక్తితోను ప్రభావమును చూసింది, పెంతెకోస్తు దినములలో దేవుని శక్తిని చూసింది కాని పెంతెకోస్తు తరువాత సంఘపరిచర్యలో ఎప్పటికి దేవుని శక్తి ఉండిపోయింది.

రెండవదిగా, అగ్ని నాలుకలుగా విభాగింపబడినట్లు కనబడి వారిపై వ్రాలుట మనము చూడగలము, లేఖనాలలో అగ్ని అనేది కొన్నిసార్లు పరిశుద్ధతగా చెప్పబడుచున్నది. పరిశుద్ధాత్మ యొక్క గుర్తు ఏమనగా పరిశుద్ధ హృదయము, యెరుషలేము కౌన్సిల్లో పేతురు భక్తుడు చెపుతున్నాడు పరిశుద్ధాత్మ కార్యము అన్యులలో కూడా జరుగుతుంది. “ మరియు హృదయములను ఎరిగిన దేవుడు మనకు అనుగ్రహించినట్టుగానే వారికిని పరిశుద్ధాత్మను అనుగ్రహించి, వారిని గూర్చి సాక్ష్యమిచ్చెను.వారి హృదయములను విశ్వాసము వలన పవిత్రపరచి మనకును వారికిని ఏ భేదమైననున కనుపరచలేదు.” (అపో. 15:8,9)

మూడవదిగా పైగదిలో ఉన్నవారందరూ ఆత్మ వారికి వాక్శక్తి వారికి అనుగ్రహించిన కొలది, వారు భాషలు మాట్లాడినారు, ఇది శిష్యులు లోకమంతటా సాక్ష్యమిచ్చుటకు సిద్ధపరచినది. పరిశుద్ధాత్మ శక్తి చేత యేసుప్రభువుని గొప్ప ఆజ్ఞను శిష్యులు నెరవేర్చినారు. బాబేలు గోపురము దగ్గర దేవుడు భాషలను తారుమారు చేయుట ద్వారా తీర్పు తీర్చినాడు. పెంతెకోస్తు దినమున దేవుడు వారి సొంత భాషలలో సువార్తను వినిపించే విధముగా చేసినాడు. వివిధ భాషలు వచ్చుట ద్వారా సువార్త వివిధ ప్రాంతాలకు చేరుటకు సులభతరమౌతుంది. పరిశుద్ధాత్మ శక్తిచేత సంఘముద్వారా సువార్త ప్రపంచమంతట చేరుతుంది.

**ఆదిమ సంఘములో పరిశుద్ధత : ఆత్మ నింపుదల కలిగిన జీవితము.**

అపోస్తులుల కార్యములలో చూసినట్లయితే పరిశుద్ధాత్మ దేవుని కార్యము ప్రతీ విశ్వాసిలో చూడవచ్చు, పరిశుద్ధాత్మ వలన క్రైస్తవులు సాక్ష్యమిచ్చుటకు శక్తిని పొందినారు, ఇష్టపూర్వకమైన పాపముపై విజయము, పరిచర్యకొరకు ఆత్మీయ వరములు, ఆదిమ సంఘమువారు పరిశుద్ధులు ఎందుకంటే వారు ఆత్మ నింపుదలలో జీవించారు,

ఆదిమ సంఘము దేవుని పిలుపు మేరకు దేశమంతటా శిష్యులను తయారుచేయటను నెరవేర్చినదని అపోస్తులుల కార్యములో మనము చూడగలము. ఆయన పిలుపు మన పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మనము పరిపూర్ణులముగా ఉండుటకే, మరియు ఆయన పనులన్నియూ ఎంతో గొప్పగా ఉంటాయి, ఇది పరిశుద్ధాత్మ శక్తి ద్వారా జరుగుతుంది. అపోస్తులులకార్యములు పరిశుద్ధాత్మ దేవుని ఫలితములను, సన్నిదిని ఆదిమ సంఘపు విశ్వాసుల జీవితాలలో చూడగలము.

♦ పరిచర్యకు శక్తి

యేసుక్రీస్తు ప్రభువు ఆత్మ పూర్ణుడైన సాతానును ఎదురించినట్లు, పేతురు కూడా పరిశుద్ధాత్మతో నింపబడినాడు, ఎప్పుడైతే తాను యూదుల అధికారుల ముందు నిలబడినాడో, యేసుప్రభువుని జీవితములో జరిగిన విదమునే పేతురు వెంబడించినాడు. యేసుప్రభువుని జీవితములో పరిశుద్ధాత్మ దేవుని పనిని చూసినాము, దేవుని కృపను బట్టి ఇప్పుడు మనము మన జీవితాలలో ఆత్మ కార్యమును చూస్తున్నాము.

పెంతెకోస్తు దినమున, యేసుప్రభువు తను ఈలోకములో చేసిన పరిచర్యద్వారా దేవుని దగ్గరకు వచ్చిన వారికంటే ఎక్కువగా సంఘములోనికి విశ్వాసులు చేరినారు, పరిశుద్ధాత్మ దేవుని శక్తిచేత వారు శక్తివంతమైన పరిచ్యను చేసినారు.

విశ్వాసము లేని ఈ ప్రపంచములో అద్భుతమైన స్వస్థతలు దేవుని శక్తి చేత ప్రదర్శించబడినాయి. వీటిని చూసిన వారు ఎంతో ఆశ్చర్యపోవుచూ వచ్చినారు. అపోస్తులులు ఆత్మ నింపుదలతో పరిచర్యచేయుచుండగా, వారి పరిచర్య దైవీక శక్తి చేత గుర్తించబడింది. పరిశుద్ధాత్మ శక్తిచేత అపోస్తులులు, భూదిగంతముల వరకు నాకు సాక్ష్యులుగా ఉండుడి అనే యేసుప్రభువుని గొప్ప ఆజ్ఞను నెరవేర్చినారు.ద

♦ **ఆత్మీయ ధైర్యము**

అపోస్తులులు సువార్త ప్రకటించుటలో ధైర్యమును కలిగి ఉన్నారు. అపోస్తులులకార్యములంతటిలో పరిశుద్ధాత్మదేవుని శక్తి కార్యములను చూడవచ్చు, కొన్ని నెలలకు ముందు యేసుప్రభువును బంధించినప్పుడు పారిపోయిన శిష్యుల ఇప్పుడు ధైర్యముగా సువార్తను ప్రకటిస్తున్నారు.

పెంతెకోస్తుపండుగ జరిగిన కొద్దిరోజులకే మత పెద్దలైన పేతురు యోహానులు బంధింపబడినారు. కొన్ని వారములకు ముందు, పేతురు యేసుప్రభువు నాకు తెలియదని చెప్పినాడు. ఇప్పుడు పేతురు పరిశుద్ధాత్మతో నిండియున్నవాడై ప్రసంగమును చేసినాడు.

మతపెద్దలు, చదువులేని ఈ పామరుల వాక్చాతుర్యమునకు ఆశ్చర్య పోయినారు. (అపో.3:10,11).

పరిశుద్ధాత్మచేత నిండియుండి ధైర్యముతో ఆత్మాభిషేకముతో సువార్తను ప్రకటించినాడు. చేపలు పట్టుకొనువారు, సుంకపుగుత్తదారులు, సాధారణ కూలీలైన శిష్యులు ఇప్పుడు ప్రపంచమునే తల్లక్రిందులు చేసే వ్యక్తులుగా మారినారు. (మత్త 28:19)

<u>శ్రమలు కలిగినప్పుడు శిష్యులు ధైర్యముతో ఉన్నారు.</u> ఎప్పుడైతే వ్యతిరేకతను కలిగియున్నారో, అపోస్తులులు ఆ శ్రమలను తీసివేయమని ప్రార్థించలేదు గాని, ఈ శ్రమలను సహించి ఇంకా ధైర్యముతో సువార్తను ప్రకటించునట్లు ప్రార్థించినారు. మరియు ఇప్పుడు ప్రభువా, నీవు వారి శ్రమలను చూసి నీ సేవకులు ఇంకా ధైర్యముతో వాక్యమును భోదించునట్లు నీ కృపను దయచేయుము, దేవుడు వారి ప్రార్ధన ఆలకించినాడు. వారు ప్రార్ధన చేయుచుండగా వారు కూర్చోన్న స్థలము కంపించెను. వారు పరిశుద్ధాత్మ చేత నిండుకొనినవారై వాక్యమును ధైర్యముతో బోదించుట ప్రారంభించినారు. (అపో.4:2-13)

వ్యతిరేకముల మధ్య ధైర్యముతో వాక్యమును భోదించుట పరిశుద్ధాత్మ అభిషేకమునకు గుర్తుయై యున్నదిమొదటి శతాబ్దపు చివరిలో 120 మందితో ఒక పై మేడగదిలో ప్రారంభమైన సువార్త రోమా సామ్రాజ్యమంతా అతి తక్కువకాలములో వ్యాపించింది.

♦ **విజయవంతమైన జీవితాలు**

ప్రతీ తరములో క్రైస్తవులు శోధనలు ఎదుర్కోంటున్న వారిని ఆదివారపు క్రైస్తవులుగా ఉన్నారు. సంఘమునకు హాజరయ్యే విశ్వాసులు వారి జీవితాలలో ఎలాంటిమార్పును చూడలేము. ఆదిమ సంఘ విశ్వాసులలో పరిశుద్ధాత్మ శక్తిచేత వారి జీవితపు ప్రతీ విషయములో మార్పును మనము చూడవచ్చు. పాతనిబందనలో నిబంధనను పాటించాలి అని అనుకొనినవారి ఇబ్బందులను మనము చూసాము. ఎందుకంటే వారి హృదయములు చెదిరిపోయినవి, కీర్తనాకారుడు ఇశ్రాయేలీయులను నిర్వచించినాడు. వారి హృదయమలు దేవునివైపునకు స్థిరముగా లేవు, కాబట్టి వారు దేవునియమములకు నమ్మకముగా లేరు. (కీర్త 78:37)

దేవుడు తన ప్రజలు రూపాంతరము చెందుతారని చెప్పిన రోజు ఉన్నప్పటికి యెహెజ్కేలు..

"నూతన హృదయము మీ కిచ్చెదను నూతన స్వభావము మీకు కలుగజేసెదును, రాతి గుండెను మీలోనుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీయందుంచి నా కట్టడల ననుసరించువారిని గాను, నా విధులను గైకొనువారినిగాను మిమ్మును చేసెదను.'' (యెహె 36:26,27)

పెంతెకోస్తు దినమునకు ముందు ఇశ్రాయేలు పిల్లలు ఇవే విధానమును కలిగి ఉండెడివారు. వారు క్రీస్తును వెంబడించువారు, కారి వారు ప్రతీసారి తప్పిపోతూనే ఉన్నారు. వారు స్థానాలను గూర్చి జగడమాడుకున్నారు.భయముతో

పారిపోయినారు. పెంతెకోస్తు దినమును యెహెజ్కేలు వాగ్దానము నెరవేరింది. శిష్యులు పరిశుద్ధాత్మ చేత బలపరబడినవారై విజయవంతమైన జీవితాన్ని జీవించినారు. అవిధేయత కలిగిఉండకుండా చూసుకున్నారు. దేవుని నియమములోనికి సంతోషముతో విధేయత చూపించుచూ వచ్చినారు. పరిశుద్ధాత్మ దేవుని ద్వారా వారివితాలు దేవుని కొరకు మధురముగా మరినాయి.

♦ **పరిచర్యకొరకు నడిపింపు**

పెంతెకోస్తుకు ముందు అశయము మరియు భయము శిష్యులను ఆధీనపరచుకున్నారు. దేవునిని సేవించుటకు వారి వ్యక్తిగత భావములు అడ్డుకున్నాయి. పెంతెకోస్తు తరువాత ప్రభావితమైన పరిచర్యకు పరిశుద్ధాత్మద్వారా అపోస్తులులు నడిపించబడినారు.

యూదులు మరియు యూదేతర క్రైస్తవుల మద్య సంబంధమునకు ఇబ్బంది కలుగకుండా కష్టస్థితిలో పరిశుద్ధాత్మ దేవుడు సంఘమును నడిపించినాడు. (అపో. 10:11,15) సంఘనాయకులను ఎన్నుకొనుటలో పరిశుద్ధాత్మ దేవుడు సహాయము చేసినాడు. (అపో. 13:2,3). మాసిదోనియాలోనికి పరిశుద్ధాత్మ దేవుడు పౌలు నడిపించినాడు. బందించబడతాడు అనే కారణాన పౌలును తిరిగి యెరూషలేముకు రమ్మని పరిశుద్ధాత్మ దేవుడు నడిపించినాడు. (అపో. 16:6-10). ఆదిమ సంఘపు పరిచర్య పరిశుద్ధాత్మ దేవునిద్వారా నడిపించబడినది.

♦ **ఐక్యత**

విశ్వాసుల మధ్య ఉన్న ఐక్యతే పరిశుద్ధాత్మ కార్యమునకు అత్యంత ప్రాముఖ్యమైన గుర్తు. ఆయన ప్రధానయాజకుని ప్రార్ధనలో యేసుప్రభువు సంఘ ఐక్యత కొరకు ప్రార్ధించినాడు. ఆయన ఈవిథంగా ప్రార్ధించినాడు...

"మనము ఏకమైయున్నలాగున వారును ఏకమైయుండవలెనని నీవు నాకు అనుగ్రహించిన మహిమను నేను వారికిచ్చితిని, వారియందు నీవును ఉండుటవలన వారు సంపూర్ణులుగా చేయబడియేకముగా ఉన్నందున నీవు నన్ను పంపితివనియు నీవు నన్ను ప్రేమించినట్టే వారిని కూడా ప్రేమించితివనియు లోకము తెలిసికొనునట్లు నాకు అనుగ్రహించిన మహిమను వారికి ఇచ్చితివి." (యోహా. 17:22,23)

పెంతెకోస్తు దినమును యేసుప్రభువుని ప్రార్ధనకు జవాబు ఇవ్వబడింది. అపో. 2:42లో సంఘ ఐక్యతను మనము చూడగలము. వారు అపోస్తులుల బోధయందు, సహవాసమందు, రొట్టెవిరచుటయందు యెడతెగక సమర్పణ కలిగి ఉండాలి. వారి ఐక్యత వారు సంఘముగా ఒకరికొరకు ఒకరు ఉండుటకు బట్టి చూడగలము. పేతురు ఈవిధంగా సాక్ష్యమిస్తున్నాడు. "భూములైనను ఇండ్లయినను కలిగినవారందరు వాటిని అమ్మి అమ్మిన వాటి వెలతెచ్చి అపోస్తులుల పాదముల యొద్ద పెట్టుచు వచ్చిరి." (అపో.4:34).

లూకా భక్తుడు, ఆరు సార్లు సంఘము యొక్క ఐక్యతను గూర్చి నిర్వచించుచూ వచ్చినాడు. దీనికర్థం ఒకరిపట్ల ఒకరు అంగీకారం కలిగి ఉన్నారు అని అర్థంకాదు. కొన్ని సీరియస్ విషయాలు సంఘమును విడిపోవునట్లు చేసేవి ఉన్నాయి, వాటిని గూర్చి ప్రస్తావించలేదు. మోషే ధర్మశాస్త్రమును గూర్చి యూదులు మరియు యూదేతరులకు మధ్య విబేధాలు ఉన్నాయి. పౌలు బర్నబాలు జాన్ మార్కు విషయములో విభేదించారు. విశ్వాసులు పరిశుద్ధాత్ముని అనుసరించిన రీతిగా సంఘము ఏకమనస్సుతో ఉన్నారు.

యేసుప్రభువు బంధింపబడక ముందు యేసుప్రభువుని శిష్యులుగా ఉన్నట్లయితే, వీరందరూ తమ పరిచర్యలో అంతగా ప్రభావితం చేయగలిగేవారు కాదు. వారు ఒకరికొకరు భయము కలిగినవారును, ఈర్ష్యలు కలవారు, మరియు సంపూర్ణ అనుమానము కలవారు. కొన్ని దినమునల తరువాత ఈ వ్యక్తులు పూర్తిగా మారిపోయినారు. అక్కడ ఏమిజరిగింది?

పెంతెకోస్తుకు ముందు శిష్యులు తమ శక్తి తో క్రీస్తువలే జీవించాలి అని అనుకున్నారు, వారు మరలా మరలా ఓడిపోతూ వచ్చినారు. పెంతెకోస్తు తరువాతు శిష్యులు పరిశుద్ధాత్మ శక్తి చేత నివసించుచూ వచ్చినారు. ఇదియే పరిశుద్ధమైన జీవితానికి రహస్యము, మరియు ప్రభావితం చేయు పరిచర్యకు రహస్యం.

**ఈ దినాలలో పరిశుద్ధత : మనము పరిశుద్ధాత్మ చేత నింపబడిన యెడల మాత్రమే మనము పరిశుద్ధులము.**

అనేకమంది క్రైస్తవులు తమ సొంత శక్తి చేత పరిశుద్ధ జీవితాన్ని జీవించాలని అనుకున్నారు. మరియు వారు ఓడిపోయినారు. మన సొంత క్రమ శిక్షణ ద్వారా, బాహ్యపరమైన పాపమును కొంతమేరకు అదుపుచేయవచ్చు కాని కొంత సమయము వరకు మన సొంత శక్తితో ఇతరులను ప్రేమిచవచ్చు, ఏదిఏమైనా అతితక్కువ సమయములోనే మనప్రయత్న విషయములో విసుగు చెందుతాము.

మనము ఎందుకు ఈ ఇంబందులు పడతాము? ఎందుకంటే మన సొంత శక్తితో పరిశుద్ధులము కావాలి అని అనుకుంటున్నాము. మనము పాపపు స్వభావముతో పోరాడుతుంటాము, మనము పరిపూర్ణ ప్రేమలేకపోవుట వలన ఓడిపోతుంటాము, మనము చెదరిపోయిన హృదయమును బట్టి ఇబ్బందులు పడుతుంటాము. క్రీస్తులో జీవితము జయము చేకూర్చుటలో అంతకు అంతకు ఎక్కువగా ఉంటుంది.

మన సొంత ప్రయత్నముతో పరిశుద్ధులము కావాలి అని దేవుడు కోరుకోవటం లేదు. పరిశుద్ధాత్మ శక్తిలో మనము నివసించునట్లుగా దేవుడు చేసినాడు. ఆదిమ సంఘములో పరిశుద్ధాత్మ దేవుడు ఉన్నట్లుగా ఈ దినాలలోకూడా పరిశుద్ధాత్మ దేవుడు ఉన్నట్లయితే పరిశుద్ధ జీవితం సాధ్యమౌతుంది. ఆత్మ విషయమై దీనులైన వారికి పరిశుద్ధత సాధ్యమౌతుంది. మనము పరిశుద్ధాత్మ నింపుదలలో జీవించినట్లయితే ఆదిమ సంఘము ఏవిధంగానైతే గుర్తింపు పొందినదో అదేవిధంగా ఇప్పటి సంఘము కూడా గుర్తింపు పొందుతుంది. పరిశుద్ధాత్మ శక్తి ద్వారా, మనము పరిశుద్ధ హృదయము, చెతులు కలిగి ఉండగలము.

పరిచర్యలో శక్తి, ఆత్మీయ ధైర్యము, పాపముపై ఉన్న విజయము, మరియు విశ్వాసుల మధ్య ఐక్యత, ఇవి అన్నియు పరిశుద్ధాత్మ దేవుని సన్నిది ద్వారా వస్తాయి. మనము పరిశుద్ధాత్మ ద్వారా నింపబడినట్లయితే, మనము బలపరచబడి పరిపూర్ణమైన క్రైస్తవజీవితమును దేవుడు తన ప్రజల పట్ల కలిగి ఉన్న జీవితాన్ని జీవించగలము.

పౌలు భక్తుడు తన పత్రికలలో పరిశుద్ధముగా జీవించుట అనగా క్రీస్తువలే ఉండుట అని బోదించినాడు. పరిశుద్ధముగా ఉండుట అనగా క్రీస్తువలే ఆలోచించుట, మాట్లాడుట, ప్రవర్తించుట. మనము వెంటనే కనుగొనగలము అది ఏదనగా ఇది మన శక్తి వలన కాదు, కాని ఇది కేవలం క్రీస్తు ద్వారానే.

కొంతమంది క్రైస్తవులు వారి దుస్తులులను బట్టి వారు పవిత్రులుగా కనపరచుకుంటారు. ఇది క్రీస్తు ప్రభువు ఏమిచేస్తున్నాడు అనే దానిని డబ్ల్యు, డబ్ల్యు, జె, డి సూచిస్తుంది. ఇది దేనిని జ్ఞాపకము చేయిస్తుందంటే మనము క్రీస్తువలే జీవించాలి అని సూచిస్తుంది. మనము క్రీస్తును పోలి నడువవలసిన వారమై ఉన్నాము. ఏది ఏమైనా, ఈ దుస్తులు ధరించుకొనినదానికన్నా ఎక్కువగా ఉన్నది. పరిశుద్ధాత్మ శక్తికి వేరుగా క్రీస్తువలే స్థిరముగా పరిశుద్ధజీవితాన్ని జీవించలేము.

నేను పొడవు 6 అడుగులున కన్నా తక్కువ, 200పౌండ్లు కన్నా తక్కువ బరువు ఉంటాను నేను ఆటగాడిని కాను, నీవు నాకు ఇలా చెప్పావు అనుకోండి, నీవు మంచిగా ఆడాలి అంటే మైకెల్ జోర్డాన్‌లా ఆడాలి.., నేను పొట్టివాడిని, ఆ సమయములో జోర్డాన్ ఏమి చేస్తాడు? ఈ సలహా నాకు ఏమాత్రము ఉపయోగపడదు, నేను మైకెల్ జోర్డాన్‌లాఆడుటకు నాకు సామర్థ్యము లేదు.

ఏది ఏమైనా నాకు మైకెల్ జోర్డాన్‌కు కలిగిన వరము ఉన్నట్లయితే, నేను మైకెల్ జోర్డాన్‌లా ఆడగలను, తాను చేసినదంతయూ నేను కూడా చేయగలను, అప్పుడు నేను కూడా ఒక మంచి ఆటగాడిలా నన్ను పిలుచుకునేవారు.

మనకు మనముగా క్రీస్తును అనుకరించటం సాధ్యముకాదు. ఏది ఏమైనా క్రీస్తువలే పరిచర్య చేయుటకు పరిశుద్ధాత్మ దేవుడు మనకు సహాయము చేస్తాడు. పరిశుద్ధాత్మ నింపుదలను బట్టి, నీవు నేను క్రీస్తు వలే ఉండగలము. విశ్వాసి జీవితములో ఇది పరిశుద్ధాత్మ దేవుని యొక్క పనియై ఉన్నది.

ఫలభరితమైన మరియు విజయవంతమైన పరిచర్య చేయుటకు యేసుప్రభువును పరిశుద్ధాత్మదేవుడు బలపరచినాడు. అపోస్తులులు ఫలభరితమైన మరియు విజయవంతమైన సేవచేయుటకు కారణం, ఆత్మ నింపుదల కలిగిఉండుటయే!! ఈదినాలలో కూడా మనము పరిశుద్ధాత్మ నింపుదల కలిగిన జీవితాలు జీవించినట్లయితే మన పరిచర్యలో కూడా విజయంను చూడగలము,

పౌలు భక్తుడు ఈవిధంగా వ్రాయుచున్నాడు. ఆత్మచేత నడిపించబడండి, అప్పుడు మీరు శరీరేచ్ఛలను నెరవేర్చరు. ఇక్కడ రెండు వ్యతిరేకమైన విషయాలను చూడగలము, పరిశుద్ధాత్మలో నడచుట, శరీరేచ్ఛలతో నడచుట. మన సొంత శక్తితో పాపమును జయించలేము. అవును, మనము ఒకరోజు విజయంతము కావచ్చు, లేక ఒక వారము విజయవంతమైన జీవితాన్ని జీవించవచ్చు, కాని ఎల్లప్పుడు మనము విజయవంతమైన జీవితాన్ని జీవించాలంటే పరిశుద్ధాత్మ శక్తిని మనము కలిగిఉండాలి.

రోమా 8: 1- 17 వరకు చదువండి:

రోమా పత్రిక 8వ ఆద్యాయములో ఆత్మను గూర్చిన గొప్ప వివరణ ఉన్నది. శరీరమును బట్టి మరియు ఆత్మను బట్టి జీవితాన్ని అదుపులో ఉంచుకొని నడచుటను చూస్తాము.

నీవు శరీరాను సారముగా జీవించినట్లయితే మరణము కలుగుతుంది. కాని ఆత్మాను సారముగా జీవించినట్లయితే శరీర కార్యములకు నీవు చనిపోయి వారడవై నీవు జీవిస్తావు, ఆత్మచేత నడిపింపబడినవారందరూ దేవుని కుమారులుగా అనబడతారు.

రోమా. 7 అద్యాయములో, పౌలు భక్తుడు తన పూర్వ జీవితములో తన సొంత శక్తి ద్వారా ధర్మశాస్త్రమును నెరవేర్చాలనుకొనుటను గూర్చి చెపుతున్నాడు. ఆ ప్రయత్నాలన్ని ఒడిపోయినాయి. ఎందుకు? శరీరముతో పాపమును సేవిస్తున్నాను.

8వ ఆద్యాయములో పౌలు భక్తుడు సంతోషిస్తున్నాడు. ఎందుకంటే క్రీస్తుయేసునందున్నవారికి ఏ శిక్షా విధియు లేదు. ఇప్పుడు మనము ఆ దోషారోపణనుండి విడిపించబడినాము. ఎందుకనగా దేవుడు మన పాపములన వదిలివేసినందుకు కాదు, గాని ఆత్మనియమము ద్వారా యేసుప్రభువును బట్టి మనము పాపమునుండి దోషారోపణ నుండి విడిపించబడినాము. మనము ఆత్మలో జీవించుచున్నాము కాబట్టి మనపై ఏ పాప దోషారోపణ లేదు.

జీవించుటకు రెండు మార్గాలు ఉన్నాయి అని పౌలు భక్తుడు తెలియజేయుచున్నాడు. మొదటిది శరీరాను సారముగా, ఇది కపటముతో నిండిన మనస్సుకలది, ఈ మనస్సు దేవునికి వ్యతిరేకముగా జీవిస్తుంది, శరీరానుసారముగా జీవించు వ్యక్తి దేవునిని సంతోషపెట్టుట అసాద్యం. ఈ శరీరాను సారమైన జీవితము మరణమునకు దారి తీస్తుంది. శరీరాను సారముమైన వాటిపై మనస్సు పెట్టినట్లయితే అది మరణమునకు దారితీస్తుంది.

రెండవదిగా ఎవరైతే తమ మనస్సులను ఆత్మపై ఉంచి ఆత్మానుసారముగా నడచుచుంటారో, ఆవ్యక్తి ఆత్మ నియమమును నెరవేర్చిన వాడిగా ఉంటాడు. మనము జీవమును సమాధానమును కలిగి ఉంటాము. ఆత్మ మనమ ఆత్మతో మనము దేవుని పిల్లలమని సాక్ష్యమిస్తుంది.

రోమా పత్రిక 6వ అద్యాయములో ఈవిదంగా పౌలు భక్తుడు నేర్పుతున్నాడు, మనము పాపమును అధిగమించి జీవించాలి. పాపవిషయములో చనిపోయిన వ్యక్తి దానిలో ఇంకా ఏవిధంగా జీవించగలడు? మన సొంత శక్తితో పాపమును అదిగమించి జీవించుట అసాధ్యము, మనము పుట్టుకతోనే పాపములో ఉండి దేవునికి దూరముగా ఉన్నాము. ఏవిదముగా రోమా పత్రిక 6వ అద్యాయములో ఉన్న నియమాలను పాటించగలము? దానికి జవాబు రోమా పత్రిక 8వ ఆద్యాయములో చూడగలము, పరిశుద్ధాత్మ శక్తి చేత మనము శరీరేచ్ఛలను పాతిపెట్టగలము, పరిశుద్ధాత్మ దేవుడు మనలో నివసించుట ద్వారా మనము పరిశుద్ధ జీవితాలు జీవించగలము.

ఒక వ్యక్తి పరిశుద్ధాత్మ శక్తి చేత జీవించుచున్నట్లయితే, తాను దేవుని చిత్తానికి లోబడినవాడై పవిత్రజీవితమును సాద్యము చేయగలడు. పరిశుద్ధాత్మ శక్తి లేకుండా క్రీస్తువలే ఉండుట అసాద్యము. మనము పరిశుద్ద జీవితము జీవించుటకు పరిశుద్ధాత్మ దేవుడు సాధ్యము చేయగలడు.

రెండు ఒలీవ చెట్లుతో ఒక బంగారు దీపస్థంబమును ప్రవక్తయైన జకర్య దర్శనద్వారా చూసినాడు. ఏడు స్థంభములకు నూనె అప్పటి కప్పుడు వచ్చుట చూసినాడు. ఒక దూత ఈ దర్శనానికి అర్థం చెప్పినాడు, యూదా అధికారి జెరబ్బాబేలు, మరలా దేవాలయమును కట్టుటకు నియమించబడినాడు, ఈ పని ఒక పెద్ద పర్వతము వలే ఉన్నది. "ఈ పనిని మనశక్తి

చేత కాదు, బలము చేత కాదు, కాని పరిశుద్ధాత్మ చేత జరుగుతుంది." దేవుని ఆత్మచేత ఈ పర్వతము చదును భూమిగా మార్చబడును. (జక. 6:6,7)

ఇదేవిధంగా ఈ దినాలలో కూడా సంఘము దేవుని ఆత్మచేత నింపబడుతూ ఉండాలి. పౌలు భక్తుడు ఎఫెస్సీ సంఘానికి ఆత్మ పూర్ణులై ఉండాలి అని ఆజ్ఞ ఇచ్చినాడు. ఆయన ఆజ్ఞ వర్తమానమునకు సంబంధిచినది, ఇది మన దైనందిన జీవితమై ఉండాలి. మన అనుదిన జీవితము ఆ పరిశుద్ధాత్మ దేవునిచేత ఆధీనము చేయబడాలి. మనము ఆత్మపూర్ణులముగా జీవించినట్లయితే పరిశుద్ధ జీవితములోని సంతోషమును అనుభవించగలము.

**పరిశుద్ధత కార్యాచరలో : పరిశుద్ధమైన జీవితము వ్యక్తిత్వములు**

నీవు ప్రతీ పాపమునుండి బయట పడినట్లయితే, మరియు నీవు ప్రతీ పాపకార్యములనుండి పాప వ్యక్తిత్వమునుండి విడిపించబడినట్లయితే, ఎవ్వరూ నీవైపునకు వ్రేలెత్తి తప్పుచేసావని చూపరు. ఇది దేవుని గురిని కలిగి ఉండగలదా? కాదు, పరిశుద్ధత అనేది పాపముచేయకుండుట కన్నా ఎక్కువ. పరిశుద్ధాత్మ అనేది ఫలమును కలిగి ఉండుట. పరిశుద్ధత అనేది వేరేవిధముగా జీవితాన్ని కలిగి ఉండుట కాదు. పరిశుద్ధత అనేది దేవునితితో సంతోషకరమైన సంబందమును కలిగి ఉ ఒడుట. పరిశుద్ధాత్మ దేవుడు మన జీవితంలో ఫలమును ఇచ్చినట్లయితే మనము పరిశుద్ధులము అయినట్లు.

♦ **ఆత్మ ఫలములు.**

గలతీయులకు వ్రాసిన పత్రిక 5:13-16 వరకు చదవండి

గలతీ 5లో శారీరక జీవితానికి వ్యతిరేకముగా ఆత్మీయ జీవితమును గూర్చి తెలిపినాడు. ఈ సమయము వరకు పౌలు భక్తుడు గలతీయులు మరలా తిరిగి యూదుల ఆచారాలవైపునకు మరియు ధర్మశాస్త్రము వైపునకువెళ్ళుట విషయమై హెచ్చరించినాడు. వారు మంచి పనులు చేయుట ద్వారా రక్షణను పొందుకోవచ్చు అనే బంధకములోనికి తిరిగి వెళ్ళుతున్నారు.

ఏది ఏమైనా పౌలు మరియొక భయంకరమైన పరిస్థితిని కనుగొన్నాడు. ఎప్పుడైతే ఒక వ్యక్తి బంధకములనుండి విడుదలపొందినాడో, తన సొంత దురాశ చేత మరియొక నూతన సమస్యతో కూడిన శోదనలో పడిపోతున్నాడు. కాబట్టి పౌలు గలతీయుల క్రైస్తవులను హెచ్చరిస్తున్నాడు. సహోదరులారా శరీరక్రియలు చేయుటకు వీటిని ఒక అవకాశముగా చూడకండి. కాని ప్రేమతో ఒకరినొకరు పరిచారము చేసుకొనుడి. పౌలు భక్తుడు రెండు విధములుగా వారిని అదుపుచేస్తున్నాడు. ఒక విషయము ఏమనగా శరీర కోర్కెలకు లోనుకాకూడదు. మరియొకటి ఏమనగా ఆత్మలో నడచుట. ఈ రెండు విషయాలలో అదుపుచేస్తూ ఫలములు కలిగి జీవించుటకు ప్రోత్సహిస్తున్నాడు.

మొదటిగా పౌలు శరీర క్రియలు చూపిస్తున్నాడు. ఇది పరిశుద్ధాత్మ దేవుని ఆధీనములో లేని మానవుల సాధారణ ఫలమై ఉన్నది, శరీరకార్యములు ఏవనగా ...

- లైంగికపరమైన పాపములు : లైంగికపరమైన అనైతికత, అపవిత్రత, దోషము
- మత పరమైన పాపములు : విగ్రహారాధన, చేతబడి
- సామాజిక పాపములు : శత్రుత్వము, స్వార్ధము, మత్సరములు, విమతములు, భేదములు, క్రోదము......

ఈలాంటి కార్యములు చేయువారు పరలోకరాజ్యములో ప్రవేశించరని పౌలు భక్తుడు హెచ్చరిస్తూ వచ్చినాడు.

పౌలు ఆత్మ ఫలమును గూడ చూపిస్తున్నాడు. ఈ జీవితము పరిశుద్ధాత్మ దేవుని ఆధీనములో ఉంటూ ఫలభరితమైన జీవితము జీవించుచున్నది. ఈ ఫలము "ఒక్క ఫలము" ఫలముల గుంపు కాదు. 1కొరింధీ. 12 లో వరముల సమూహమును చూపిస్తూ ప్రతీ విశ్వాసి ఒక వరమును కలిగి ఉంటాడు అని తెలియజేసినాడు. పరిశుద్ధాత్మ దేవుడే తన ఇష్టానుసారముగా పంచి ఇస్తున్నాడు. (1కొరింది. 12:5-11). ఏది ఏమైనా గలతీ పత్రికలో ఆత్మలో నడిచే ప్రతీ ఒక్కరిలో సాధారణంగా ఫలించే ఒక్క ఫలము మాత్రమే ఉంటుంది.

మన సొంత శక్తితో అభివృద్ధి చేసుకునే నాణ్యతతో కూడిన ఒక ఆత్మీయ ఫలము కాదు, ఇది దేవుని ఆత్మలో నింపబడే వారిలో సాధాణంగానే ఫలించే ఒక ఫలము. ఇదే పరిశుద్ధ జీవితాన్ని పోలి ఉండుట. ఇది పరిశుద్ధ హృదయము యొక్క ఫలము.

పౌలు భక్తుడు 15 శరీర కార్యాలను పొందుపరచినాడు...

•ఫలము అనేది దేవునికి సంబంధించినది : ప్రేమ, సంతోషము , సమాధానము.

• ఫలము మనుష్యులకు సంబంధించినది : దీర్ఘశాంతము, సాత్వీకము,మంచితనము

• మన అంతరంగ స్వభావానికి సంబంధించినది : విశ్వాసము, దీనత్వము, ఆశానిగ్రహము.

వీటన్నిటికి మూలము ఏమనగా ప్రేమయొక్క నాణ్యత. పరిపూర్ణమైన ప్రేమతో వీటన్నిటిని కట్టి వేస్తుంది. ప్రేమ ధర్మశాస్త్రాన్ని నెరవేర్చుతుంది. మరియు ఇది ఫలభరితముగా ఉండుటకు తోడ్పడుతుంది.

♦ **ఆత్మతో అడుగు వేస్తూ ఉండుము**

మనము ఆత్మచేత నింపబడినప్పుడు ఆత్మ ఫలము అనేది సాధారణ ఆత్మీయన ఎదుగుదలయై ఉన్నది. ఆత్మీయ ఎదుగుదలను సంపాదించుకొనుట కొరకు గలతీయులు జాగ్రత్తగా ధర్మశాస్త్రమును పాటించుటను చూచినప్పుడ పౌలు భక్తుడు చేసిన ప్రధానమైన బోధ ఇదే, మీరు  పరిశుద్ధాత్మ చేతనే ఫలమును ఫలిస్తారు గాని  మీ సొంత శక్తి చేత ఆత్మఫలమును పొందుకోలేరు అన్న విషయం ఈ గలతీయులు అర్ధంచేసుకోవాలి అని కోరుకున్నాడు.

పరిశుద్దత అనేది ఉద్దేశపూర్వకముగా జీవిస్తేనే  పరిశుద్దముగా జీవించగలము అనే సత్యము ఎల్లప్పుడు సమతుల్యముగానే ఉంటుంది. ఏనాడు పరిశుద్దత అనేది అనుకోకుండా జరిగేది కాదు. మనము ఆ గుర్తువైపునకు వెళు తుండాలి. కొలస్సీలో, విశ్వాసులందరూ తమ పాత జీవిత విధానాన్నే పాటించవచ్చు అని అనుకున్నట్లు మనము చూడలేము. అక్కడ పరిశుద్ద జీవితము కొరకు వారి ప్రయత్నము కలసి ఉన్నది అని పౌలు భక్తుడు నొక్కి వక్కాణిస్తున్నాడు, కాబట్టి పౌలు భక్తుడు కొలస్సీయులకు పరిశుద్ధాత్మ యొక్క నాణ్యతను ధరించుటను గూర్చి వ్రాయుచున్నాడు. ఇది పరిశుద్ద జీవితము కొరకు క్రమశిక్షణ కలిగి ఉండుటను సూచిస్తుంది.

“ కాగా దేవునిచేత ఏర్పరచబడినవారును పరిశుద్దులును ప్రియులునైనవారికి తగినట్లు మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వీకమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి. ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనిన యెడల ఒకని నొకడు సహించుచు ఒకనినొకడు క్షమించుడి. ప్రభువు (క్రీస్తు) మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి. వీటన్నిటిపైన పరిపూర్ణతకు అనుబంధమైన ప్రేమను ధరించుకొనుడి.'' (కొలొస్సి. 3:12-14)

అదేవిధముగా గలతీయులు కూడా ఎలాంటి వ్యక్తిగత క్రమశిక్షణ లేకుండా సాధారణంగా పరిశుద్ద జీవితాన్ని జీవించలేరు అనేది తెలుసుకొవాలని పౌలు భక్తుడు కోరుతున్నాడు. వారికి ఉన్న స్వాతంత్ర్యమును బట్టి వారు వారు నిర్లక్షముగా ప్రవర్తిస్తున్నారు. కాబట్టి పౌలు భక్తుడు ఈవిదంగా చెపుతున్నాడు.

• అత్మలో నడచుట, నడచుట అనేది పనిచేయుటకు ప్రయత్నము అవసరము.

• అత్మ చేత నడిపించబడాలి, నేను నడిపించబడాలి అంటే నేను వెంబడించాలి, దీనికి ప్రయత్నము అవసరము

• ఆత్మచేత జీవించు, జీవించుటకు నీ నిర్ణయముతో కూడిన పనియై యున్నది.

• అత్మతో అడుగు వేయాలి, ఇది నాలు బలమైన విషయాలలో కూడినది, సైనికులు ఒకే మార్గములో నడుచుట వంటిది. ఒకే మార్గములో నడచుటకు ప్రయత్నము క్రమశిక్షణ ఉండాలి.

అత్మచేత నింపబడిన విశ్వాసులముగా మనము శరీర కోర్కెలలో పడిపోని ఒక ఆత్మీయ పరిపక్వము గలవారమని ఎన్నడు అనుకోకూడదు. (గలతీ 5:16-25). ఏది ఏమైనా పరిశుద్ధాత్మ శక్తి ద్వారా మనము శరీర కోర్కెలనుండి విడుదల పొందలేము అనే ఉద్దేశమును మనమను కలిగి ఉండునట్లు చేయుటకు సాతానుకు మనము అవకాశము ఇవ్వకూడదు. మనము అత్మతో అడుగు వేయుచున్నప్పుడు, మన జీవితములో అత్మఫలమును కలిగి ఉండగలము.

♦ *ఆదిమ శిష్యులకు పెంతెకోస్తు దినమున కలిగిన ప్రభావము ద్వారా వారు పొందుకున్న అత్మ ఫలము గూర్చి చదివిన తరువాత, ఈ దినమున అత్మతో నిండిన జీవితము ఏవిధంగా ఉంటుంది? అనే విషయమును చర్చించుకొవాలి, అత్మనింపుదల ఏవిధంగా మన వ్యక్తిత్వాన్ని మన దైనందిన జీవితములో మరియు పరిచర్య ప్రయత్నమును ఎలా ప్రభావితం చేస్తుంది?*

**వారు ఆ రహస్యమును కనుగొన్నారు...**

**జోనాతాన్ మరియు రూసాలిన్డ్ గోఫోర్త్**

1888 - 1913 వరకు జోనాతాన్ మరియు రూసాలిన్డ్ గోఫోర్త్ అనువారు కెనడా లోని ప్రిస్బటేరియన్స్, చైనాకు మిషనరీలుగా ఉన్నారు. శ్రీమతి. గోఫోర్త్ యేసుప్రభువు వలే ఉండుటకు ప్రయత్నము చేసింది. కాని ఆమె మరలా మరలా ఓడిపోతూనే వచ్చింది. 20 సం॥రాల ప్రయత్నము లేక ప్రయాస తరువాత గోఫోర్త్ తెలుసుకున్న విషయము ఏమనగా పరిశుద్ధాత్మలో జీవించుట ద్వారా యేసుప్రభువు వలే జీవించుచూ విజయవంతమైన జీవితాన్ని జీవించుచూ ఆత్మఫలములు కలిగి ఉండే వ్యక్తిత్వాన్ని కలిగి ఉండగలము అనే సత్యాన్ని నేర్చుకున్నారు. ఆతరువాత గోఫోర్త్ యొక్క సాక్ష్యము ఒక్కమాటలో "విశ్రాంతి" అని చెప్పింది.

వారిలో పరిశుద్ధాత్మ దేవునిని పనిచేయుటకు అనుమతించిన తరువాత, దేవుడు ఆశ్చర్యకార్యములు చేయుట గోఫోర్త్ చూసింది. జోనాతాన్ మరియు గోఫోర్త్‌లు క్రైస్తవ భాషను నేర్చుకోటానికి చాలా ఇబ్బంది పడ్డారు. ఎప్పుడైతే వారు చైనా వారికి ప్రసంగించుట ప్రారంబించాడో, కొంతమంది ఆయనను అర్ధంచేసుకున్నారు, ఒకరోజు తాను ప్రసంగిస్తుండగా హటాత్తుగా తాను మంచిగా తానెన్నడు ఉపయోగించని ఉదాహరణలతో మాట్లాడుట గమనిచారు. ఆతరువాత తాను తెలుసుకున్నది ఏమనగా కెనడాలోని కొంతమంది విధ్యార్ధులు అతని కోసం ఆరోజు ప్రార్ధించినారు. ఆరోజునుండి జోనాతాను మరియు గోఫోర్త్ ఆ చైనీస్ భాషను అదుపులో ఉంచుకున్నారు. గోఫోర్త్ చేయలేని దానిని తన చుట్టూ ఉన్న తోటి సేవకుల ద్వారా పరిశుద్ధాత్మ దేవుడు చేయించాడు.

ఎన్నడూ సువార్త అందని చైనా లోని ప్రాంతానికి దేవుడు గోఫోర్త్‌ను నడిపించినాడు. గోఫోర్త్ పరిచర్య ద్వారా అనేక వేలమంది ప్రభువులోకి మార్చబడినారు. వారి విజయానికి కారణం వారి సామర్ధ్యము కాదు. కారణం ఏమనగా పరిశుద్ధాత్మ నింపుదల. తన దహన సంస్కారములో జోనాతాన్ మరియు గోఫోర్త్‌ల రహస్యమును ప్రిస్బటేరియన్ సంఘకాపరి నాక్స్ తెలియజేసినాడు. ఆయన సంపూర్ణముగా దేవునికి సమర్పించుకొని ఆయన చేత నడిపించబడినాడు. ఆయన పరిశుద్ధాత్మ చేత మరియు అగ్నిచేత బాప్తీస్మము పొందకున్నాడు. తాను పరిశుద్ధాత్మ చేత ఎందుకు నింపబడినాడు అంటే తన్ను తాను ఖాళీ చేసుకున్నాడు.

అనుదినము దేవుని ఆత్మలో నడచుట యొక్క ప్రాముఖ్యతను జోనాతాన్ మరియు గోఫోర్త్ తెలుసుకున్నారు. ఎడ్విన్ హట్చ్ వ్రాసిన కీర్తన "నేను పరిశుద్ధుడనగు వరకు నా మీద ఊదుము దేవుని యొక్క ఆత్మ నామీద ఊదుము" అనే పాటయొక్క అర్ధమును తెలుసుకున్నారు. మన హృదయము పరిశుద్ధముగా ఉన్నప్పుడు దేవుడు కోరుకునేది మనము కోరుకుంటాము.

**పాఠము 9 ఒక్క పేజీలో ...**

√ పరిశుద్ధముగా జీవించుట అనగా ఆత్మపూర్ణులుగా జీవించుట,

√ ఈ భౌతిక జీవితములో యేసుప్రభువు పరిశుద్ధాత్మతో పరిచర్యచేసినాడు, ఈ శక్తిని తనను వెంబడించువారికి వాగ్దానము చేసినాడు, ఈ వాగ్దానమును బట్టి నీకు బరోసా ఇస్తూ నేను వెళ్ళుట మీకు మంచిది.

√ పెంతెకోస్తు దినమున శిష్యులు పరిశుద్ధాత్మతో నింపబడినప్పుడు, వారి జీవితాలు మార్పు చెందుతాయి. ఇది పరిశుద్ధాత్మ

దేవుని నూతన క్రియకు సాదృశ్యము.

- బలమైన శబ్దముతో కూడిన గాలి పరిశుద్ధాత్మ శక్తికి సాదృశ్యముగా ఉన్నది.
- విభాగింపబడిన నాలుకలు ప్రతి ఒక్కరిమీద వచ్చుట పరిశుద్ధాత్మ పవిత్రత కలిగి ఉండుటను సూచిస్తుంది.
- ఇతర భాషలు మాట్లాడుట వారు ప్రతీ చోటుకు వెళ్ళి సువార్త చెప్పుటకు అర్హత కలిగి ఉండుటను సూచిస్తుంది.

√ ఆదిమ సంఘము పరిశుద్ధ జీవితమును జీవించుచుండగా వారు ఈ క్రింది అనుభవాలను పొందుకొని

ఉన్నారు.

- పరిచర్య చేయుటకు శక్తి అధికమగుట
- సువార్తను ప్రకటించుటకు ధైర్యమును కలిగి ఉన్నారు.
- శ్రమలలో ధైర్యముతో కూడిన జీవితము
- విజయవంతమైన జీవితాలు
- పరిచర్యకొరకైన నడిపింపు
- విశ్వాసుల మధ్య ఐక్యత

√ పరిశుద్ధాత్మ ద్వారా మాత్రమే శిష్యులు పరిశుద్ధులైనట్లు, పరిశుద్ధాత్మ శక్తిలో జీవించినట్లయితే మాత్రమే మనము పరిశుద్ధులముకాగలము. పరిశుద్ధాత్మ నింపుదల లేకుండా, మనము యేసుప్రభువుని మాదిరిని జీవించలేము. పరిశుద్ధాత్మ శక్తితో మాత్రమే మనము యేసుప్రభువుని మాదిరిని అనుకరించగలము.

√ మనము ఆత్మలో జీవించుచుండగా, పరిశుద్ధమైన జీవితము సాధారణముగానే ఆత్మ ఫలములు ఫలిస్తుంటారు.

**పాఠము యొక్క ఎసైన్మెంట్**

1) నాకు తెలుసు నేను క్రైస్తవున్ని, నేను నిరంతరము  నా కపట జీవితముతో ఇబ్బందిపడుతూ శోదనలో జీవించుచున్నాను అనే వ్యక్తికి ఒక ఉత్తరము వ్రాయుము. దీనిని బట్టి తన జీవితములో పరిశుద్ధాత్మ నింపుదల ఎంతో అవసరమని గుర్తించాలి.

2) గలతీయులకు వ్రాసిన పత్రిక 5:22-25 వచనము వరకు ఉన్న వాక్యభాగమును ఉటంకిస్తూ తరువాత తరగతిని ప్రారంభించండి.

# పాఠము -10

## పరిశుద్ధత అనగా క్రీస్తు పోలిక

**పాఠము యొక్క లక్ష్యము :**

ఈ పాఠము ముగిసే సరికి విధ్యార్ధి తప్పకుండా :

1) పత్రికలలో కేంద్రమై ఉన్న పరిశుద్ధతను గ్రహించుట

2) క్రీస్తుపోలికలోకి మనము మారుటకు దేవుడు మనకు అనుగ్రహించిన ఈవుల విషయమై ఆనందించుట

3) మనలను పరిశుద్ధులునుగా చేయుటకు దేవుడు ఇంతకుముందు చేసిన కార్యము మరియు పరిశుద్ధులుగా చేయుచున్న క్రమము మధ్య సమతుల్యతను అర్ధం చేసుకోవాలి

4) సంతృప్తికరమైన జీవితమును జీవించుచు ఇష్టపూర్వకమైన పాపముపై విజయము కొరకు దేవునిని పొగడుట

5) పిలిప్పీ 2:1-5 వాక్యభాగమును కంఠస్ధము చేయుము

**క్రీస్తు మనస్సుతో జీవించుట :**

యేసుప్రభువు ఆరోహణమైన తరువాత 30 సం॥రాలకు ఒక ఆదివారం ఉదయకాలము, ఫిలిప్పి ప్రాంతములోని ఒక విశ్వాసుల సమూహము వారి ప్రియమైన సహొాదరుడైన పౌలు యొద్దనుండి ఒక పత్రిక వచ్చింది, దీనిని బట్టి వారు ఎంతో సంతోషముగా ఉన్నారు. నాయకుడు పత్రికను చదువుట ప్రారంభించినాడు, పౌలు భక్తుడు రోమా చెరసాలలో ఉండి అత్యుత్సాహముతో వ్రాయుచున్నాడు, ఎందుకనగా తాను క్రీస్తులో సంతోషిస్తున్నాడు, తాను బ్రతుకుతాడో లేక చనిపోతాడో తనకే తెలియదు. అయినా అతనికి సమాధానమున్నది, ఎందుకనగా "బ్రతుకుట క్రీస్తే చావైతే నాకు లాభము" అనే ఆలోచనలో ఉన్నాడు. వారి ఆత్మీయ తండ్రిగా పౌలు భక్తుడు పిలిప్పీయులకు వ్రాస్తూ క్రీస్తునందు విశ్వాసములో ఎదుగుచూఉండవలెను అని ప్రోత్సహిస్తున్నాడు. దేవుడు వారిని దేనికొరకైతే పిలిచాడో ఆ పరిశుద్ధతలో పరిపక్వము కావలెనని ఇష్టపడుతూ వారికి వ్రాస్తున్నాడు.

> **పరిశుద్ధత కొరకైన ప్రార్ధన**
> నేను నేను కాదు మీరే
> నీ ఇష్టాను సారముగా ఉండనిమ్ము
> నాలో నీకు ఇష్టమైనది ఉండనిమ్ము
> నీ పనిలో ఉండనిమ్ము
> నీ కొరకు ఉండనిమ్ము
> నీ కొరకు హెచ్చించుకొనుము లేదా
> నీ కొరకు తగ్గించుము
> పరిపూర్ణతలోను, లేమిలోను ఉండనిమ్ము
> నీ మహిమకొరకు నేను ఫలింపనిమ్ము
> ఇప్పుడు మహిమగల తండ్రి, కుమార,
> పరిశుద్ధాత్ముడా,
> నేను నీవాడను, మీరు నా తండ్రి

నీ జీవిత విధానము క్రీస్తుయొక్క సువార్త యొక్క విధానము వలే ఉండనిమ్ము, సువార్త విలువను కలిగి ఉండు జీవితమును జీవించుట? ఇది ఎలా సాధ్యము?

పౌలు యొక్క సమాధానము ఏమనగా : క్రీస్తు మనస్సు కలిగి జీవించు, "క్రీస్తు యేసునకు కలిగిన ఈ మనస్సు మీరును కలిగి యుండుడి"( ఫిలిప్పీ. 2:5), ఫిలిప్పీ సంఘము వారు క్రీస్తు మనస్సును కలిగియున్నట్లయితే వారు వారు క్రీస్తువలే ఉంటారు, పరిశుద్ధత కలిగి యుండుటలో ఉన్న రహస్యమేమనగా క్రీస్తువలే ఉండుట, క్రీస్తును పోలియుండుటే పరిశుద్ధత.

**పత్రికల వర్తమానము : క్రైస్తవులు పరిశుద్ధులుగా ఉండుట :**

♦ పత్రికలు క్రైస్తవులను పరిశుద్ధులుగా ఉండుటకు పిలచుట, ఆదిమ క్రైస్తవుడు పరిశుద్ధునిగా ఉండుటకు పిలువబడినాడు, దేవుడు తనముందు పరిశుద్ధులముగాను నిష్కలంకముగాను ఉండవలెనని జగత్తుపునాది వేయబడకమునుపే క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.(ఎఫెస్సి 1:4) దేవుని రక్షణలోని నిత్యమైన ఉద్దేశము ఏమనగా మనలను పరిశుద్ధులుగా చేయుటే!!

పత్రికలలో 40 సార్లు పరిశుద్ధులుగా చెప్పబడింది, పరిశుద్ధుడు అనేవాడు దేవుని కోరికమేరకు జీవించుటకు పిలువబడినవాడు, ప్రతీ క్రైస్తవుడు పరిశుద్ధుడుగాను, పవిత్రముగాను ఉండుటకు పిలువబడినాడు,

ప్రతీ క్రైస్తవుడు పరిశుద్ధతను ఆపేక్షించాలని అపోస్తులులు ఆజ్ఞ ఇచ్చినారు, పౌలు భక్తుడు ఈవిధంగా విశ్వాసులకందరికి గుర్తుచేస్తున్నాడు, అదేమనగా మీరు దేవుని ఆలయమైయున్నారు, ఆయన ఆలయము ఆరాధనకు ఏర్పాటు చేయబడిన పరిశుద్ధస్థలము. ఎందుకనగా మనము దేవుని ఆలయమై యున్నాము. కాబట్టి మన ప్రతీ శరీరము ఆత్మతోకూడ శుభ్రం చేసుకుందాము. దేవుని యందు భయభక్తులు కలిగియుండినట్లయితే పరిశుద్ధులుగాఉండగలము.

దేవుని ప్రజలు మునుపటి తమ దురాశలననుసరించి ప్రాచీన స్వభావమును విడచిపెట్టి నూతన స్వభావము ధరించుటకు పిలువబడినారు. పౌలు భక్తుడు ఈ విధంగా తెలియజేయుచున్నాడు, ఆయన సమస్తమైన దుర్నీతినుండి మనలను విమోచించి, సత్క్రియలయందాసక్తిగల ప్రజలను తనకోసము ఏర్పరచుకొని పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్నుతాను మనకొరకు అర్పించుకొనెను. (తీతు.2:14), హెబ్రీపత్రిక రచయిత, తన చదువరులకు ఈ విధంగా సలహాలనిస్తున్నాడు, "అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి పరిశు ద్ధతలేకుండా ఎవడును ప్రభువును చూడడు," (హెబ్రీ12:14). క్రైస్తవులు పరిశుద్ధులుగా ఉండునట్లు చేయబడుటకు అపోస్తులులు ప్రార్ధన చేసినారు, దేవుని ప్రజలు పరిశుద్ధ పరచబడతారు.

థెస్సలోనికలోని విశ్వాసులకు వారి పత్రిక ప్రారంభములో పౌలు భక్తుడు వ్రాసిన దానిని వివరించుము :

పౌలు పత్రికను అందుకున్న థెస్సలోనికి సంఘం వారు చాలా యదార్ధ క్రైస్తవులు, వారు దేవుని యందలి విశ్వాసములోను ప్రేమలోను యదార్ధమైన నిరీక్షణ గలవారై యున్నారు. వారు దేవుని చేత ప్రేమించబడినవారై దేవునిని గూర్చిన సువార్త మాటల ద్వారా మాత్రమే కాక పరిశుద్ధాత్మయందలి శక్తి చేతను పూర్తిగా ఒప్పింపబడినారు. వారు పరిశు ద్ధాత్మ యందలి ఆనందమును పొందుకున్నవారై వారి భయంకరమైన శ్రమలలో దేవుని వాక్యమును అంగీకరించిరి వారు మాసిదోనియలోని మరియు అకయలోని విశ్వాసులకు మాదిరిగా ఉన్నారు.వారు విగ్రహములనుండి జీవముగల సత్య దేవునివైపుకు తిరిగినవారై యున్నారు.

ఏది ఏమైనా ఈ విశ్వాసులకు ఇంకా దేవునితో లోతైన అనుభవాన్ని పొందుకోవాలి. నూతన జన్మతో వారు పరిశు ద్ధులుగా మారిపోయినారు.దేవుడు వారిని పరిశుద్ధులుగా చేయుటకు మొదలుపెట్టినాడు. ఏది ఏమైనా పౌలు భక్తుడు ఈవిధంగా ప్రార్ధించినాడు.

"ఇప్పుడు దేవునియొక్క సమాధానము మిమ్ములను సంపూర్ణముగా పరిశుద్ధపరచును గాక!! మన దేవుడైనప్రభువు రాకడకు మన శరీరము ప్రాణము ఆత్మను సంపూర్ణముగా కాపాడబడును గాక (1థెస్స 5:23).

ఈ ప్రార్ధన పౌలు భక్తునికి చాలా ప్రాముఖ్యము, తాను విశ్వాసములోని కొరతను తీర్చుతూ రాత్రింబగళ్ళు వారికొరకు ప్రార్ధించుచూ ముఖాముఖిగా చూచుటకు ఇష్టపడుచున్నాడు. వీరు నిజమైన క్రైస్తవులు, పౌలుకుతెలుసు వారికి ఏదో కొంత కొరత ఉన్నదని, అలాగని వారు తప్పుతో ఉన్న క్రైస్తవులు అనికాదు, పౌలు భక్తుడు వారి క్రైస్తవఅనుభవాలను గూర్చి ముందుగానే చెప్పినాడు.

వారిలో ఏమి తప్పులేదు, కాని క్రైస్తవ అనుభవము, పౌలు భక్తునికి తెలుసు వారికి ఇంకా ఆత్మీయ ఎదుగుదల అవసరము అని, వారు పవిత్రపరచబడినవారే అయితే దేవుడు వారిని సంపూర్ణముగా పరిశుద్ధపరచాలని ప్రార్ధిస్తున్నాడు. వారి ప్రాణాత్మ దేహాలు పరిశుద్ధపరచబడాలని ప్రార్ధించినాడు,

♦ క్రైస్తవుడు పరిశుద్ధుడుగా ఉండగలడని పత్రికలు వాగ్దానమిస్తున్నాయి.

ఎప్పుడైతే తాను ప్రార్ధించాడో ఎఫెస్సీయులు దేవునియొక్క సంపూర్ణతలోనికి వస్తారు. పౌలు భక్తుడు తానుఅడిగిన వాటిని దేవుడు ఇవ్వగల సమర్ధుడని తనకు తెలుసు, ఎందుకనగా మనలో పనిచేయు ఆ శక్తిని బట్టి దేవుడు తన ప్రజలకు అడిగిన వాటికంటే ఊహించినదానికంటే అత్యధికముగా దయచేయగల దేవుడైయున్నాడు. పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడిన ఆజ్ఞ అంత కష్టతరమైనది ఏమికాదు, గాని ప్రతీ విశ్వాసిలో దేవుని పిలుపు అందుబాటులో ఉన్నది.

ఎప్పుడైతే తాను థెస్సలోనిక క్రైస్తవుల కొరకు ప్రార్ధించాడో, తన ప్రార్ధన వింటాడు అని పౌలుభక్తునికి నమ్మకమున్నది. "మిమ్మును పిలుచువాడు నమ్మకమైన వాడు గనుక ఆలాగు చేయును" (1థెస్స. 5:24) పత్రికలు మనము పరిశుద్ధముగా

ఉండగలమని వాగ్దానము చేస్తున్నాయి.

♦ పరిశుద్ధత అనగా క్రీస్తును పోలిన హృదయము మరియు మనస్సు :

పరిశుద్ధత అనగా క్రీస్తును పోలి ఉండుట అని పత్రికలు మనకు నేర్పిస్తున్నాయి. విశ్వాసులందరు క్రీస్తువలే ఉండాలి. పరిశుద్ధతగా ఉండుట అనగా బాహ్యమైన నడవడిక కాదు, పరిశుద్ధత మొదట హృదయములో ప్రారంభమౌతుంది. పరిశుద్ధతగా ఉండుట అనగా హృదయములోను మనస్సులోను క్రీస్తువలే ఉండుట.

క్రీస్తువలే నటించమని పౌలు భక్తుడు చెప్పలేదు, దానికి బదులు క్రీస్తువలే ఉండు లేక జీవించు అని చెప్పినాడు. బాహ్యంగా క్రీస్తువలే నటిస్తే సరిపోదు, అంతరంగమందు కూడా క్రీస్తువలే ఉండాలి. ప్రజలు క్రీస్తువలే రూపాంతరము పొందుట దేవుని ఉద్దేశమై యున్నది.

"ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్టుడగు నిమిత్తము దేవుడెవరిని ముందుగా ఎరిగెనో(రోమా 8:29) దేవుని నిత్య ఉద్దేశము ఏమనగా తాను ఎరిగినవారు యేసుప్రభువుని కుమారునిగా రూపాంతరం చెందాలి, ఇదే పరిశుద్ధత.

ఈ విషయానికి పౌలు భక్తుడు కొరింథీయులకు వ్రాసిన ఒక ఉదాహరణలో మంచిగా చెప్పినాడు. ఈ సంఘము పూర్తి సమస్యలతో నిండియున్నది, అయినప్పటికి పౌలు భక్తుడు వారిని పరిశుద్ధులుగానే పిలిచినాడు. మరియు పరిశుద్ధ జీవితము కలిగియుండుటకు ప్రోత్సహించినాడు. అన్యుల ఆచారాలపై జయము పొందలేని ఈ సంఘము ఏవిధంగా పరిపక్వత లేనివారుగా ఉండి పరిశుద్ధత విషయమై నిరీక్షణ కలిగిఉన్నారు? పౌలు భక్తుడు ఈవిధంగా సమాధానము ఇస్తున్నాడు, "ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను" (2కొరిం. 5:21).

ఎందుకనగా క్రీస్తు మనకొరకు పాపముగా చేయబడినాడు, కాబట్టి మనము దేవుని నీతిగా మారుతున్నాము, పాతనిబంధనలో పాపమునకు ఇచ్చు రక్తఅర్పణ దేవుని యొద్దకు విశ్వాసముతో వచ్చుట ద్వారా పాపములను కప్పుతుంది, ఈ దినాలలో విశ్వాసముతో దేవునియొద్దకు వచ్చువారి పాపములు యేసుప్రభువుని రక్తము కప్పుతుంది.అయితే పౌలు భక్తుడు పాపములు కప్పబడుటకన్నా గొప్ప వాగ్దానమును చూపిస్తున్నాడు, పాపములు కప్పబడుట మాత్రమే కాదు, మనము మార్పుపొందుతున్నాము, ఎందుకంటే మనము దేవునితో సమాధానపరచబడుతున్నాము,మనము దేవుని యొక్క నీతిగా మారుతున్నాము. పౌలు భక్తుడు ఈ విధంగా వ్రాయుచున్నాడు .....కాబట్టి ఇప్పుడు క్రీస్తుయేసునందున్న వాడు నూతన సృష్టి, పాతవి గతించెను ఇదిగో సమస్తము నూతనమాయెను. ఇది దేవుని వలన కలిగినది, దేవుడే క్రీస్తుద్వారా మనలను తనతో సమాధానపరచుకొనెను. ( 2కొరిం 5:16,17).

దేవునిపై నిరంతరము తిరుగుబాటుచేయు విధమును కప్పుటకు మనకొరకు చనిపోలేదు, క్రీస్తు ద్వారా మనము నూతన సృష్టి, మనము తిరుగుబాటు దారులము కాము, పరిశుద్ధ దేవునితో సమాధానపరచబడిన నూతన సృష్టియై యున్నాము. ఈ మార్పు అనేది బయట మనము చూపించే నటన కన్నా లోతుగా ఉంటుంది. థెస్సలోనియులకొరకు పౌలు భక్తుడు ఈవిధంగా ప్రార్థిస్తున్నాడు :

ఇప్పుడు సమాధానము యొక్క దేవుడే మిమ్ములను సంపూర్ణముగా పరిశుద్ధపరచును గాక! మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క రాకడలో మీ ప్రాణమును, ఆత్మను, దేహమును నిందారహితముగా ఉండునట్లు కాపాడబడునుగాక! ( 1థెస్స 5:23).

అపోస్తులులందరి విధానము పరిశుద్ధులుగా చేసి ఉండుటను పూర్ణముగా తీసుకువెళుతుంది, ఈ వచనము పూర్తిగా అనుటగా తర్జుమా చేయబడింది.ఈ విశ్వాసులందరూ సంపూర్ణముగా అనగా వారి ప్రాణాత్మ దేహములు పరిశుద్ధపరచబడాలని పౌలు భక్తుడు ప్రార్థిస్తున్నాడు, దేవుడు ఈ విధంగా వాగ్దానము చేసినాడు, మిమ్ములను పిలిచిన దేవుడు నమ్మదగినవాడు గనుక ఆలాగు చేయును. (1థెస్స 5:24).

ఈ మార్పు జీవితమంతా ప్రభావము చూపుతుంది, ఫిలిప్పీ పత్రికలో పౌలు భక్తుడు ఒక క్రొత్త ఆలోచనా విధానమును వ్రాయుచున్నాడు, దీనిని ఆయన "క్రీస్తు మనస్సు" అని తెలియజేయుచున్నాడు. దీనిని పౌలు భక్తుడు వివరించునదేమనగా

"క్రీస్తు తనకు తానుగా తండ్రియైన దేవునికి సంపూర్ణముగా సమర్పించుకున్నాడు. యేసుప్రభువు తానుమరణమగుతంగా లోబడుటకు తనను తాను తగ్గించుకున్నాడు. సిలువలో చనిపోయినాడు.

యేసుప్రభువుని తగ్గింపు ఒక మంచి జీవిత మార్గము అని పౌలు భక్తుడు చెప్పుటలేదు, ఈ లాంటి స్వభావము మనకు కొంచెం సాధ్యము కానిదిగా ఉంటుంది. అయితే దీనికి బదులుగా ఈలాంటి మనస్సు మీ మధ్య కలిగి ఉండండి అని అంటున్నాడు. ఈ మనస్సు మీరు కలిగియున్నట్లయితే, మీరు క్రీస్తు మనస్సు కలిగిఉన్నట్లే!

తండ్రియైన దేవుని చిత్తమునకు తన కుమారుడు లోబడినట్లు ఆలాంటి లోబడు ఆత్మను మనము కూడా పొందుకొనవచ్చు, మనము క్రీస్తు మనస్సు కలిగి ఉండవచ్చు, మనము కూడా క్రీస్తు ప్రభువుని కనులలో గురిచూడవచ్చు, ఇది మంచి సాక్ష్యమును బట్టి కలుగదు, కాని మనస్సు రూపాంతరము చెందుట ద్వారా కలుగుతుంది. మనము బాహ్యముగానే కాక అంతరంగములో కూడా క్రీస్తు మనస్సు కలిగియండుటకు పిలువబడినాము.

♦ క్రీస్తు పోలి నడచుటయే పరిశుద్ధత :

కొంతమంది మేము క్రీస్తువలే ఉన్నామని చెపుతుంటారు, కాని వారి ప్రవర్తన మాత్రము అలా ఉండదు, లోపల మంచి ఆలోచనే ఉండి ఉండవచ్చు గాని బయట క్రీస్తువలే జీవించలేను,కాని అపోస్తులులు బయట ఒక విధముగ లోపట ఒక విధమైన ప్రవర్తను ఒప్పుకోవటము లేదు, లోపల ఉన్న స్వభావమును బట్టి బయట క్రియలు ఉంటాయి. పరిశుద్ధతగా ఉండుట అంటే ప్రవర్తనలో క్రీస్తు వలే ఉండుట.

ఈ వర్తమానము పత్రికలన్నిటిలో చూడగలము, సంఘము పవిత్రముగా ఉండుటకు క్రీస్తు ప్రభువు తన్ను తాను అప్పగించుకొనెను. క్రీస్తు యొక్క వధువైన సంఘము కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక పరిశుద్ధమైనదిగాను నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన యెదుట నిలువబెట్టుకొనవలెనని వాక్యముతో ఉదక స్నానము చేత దానిని పవిత్రపరచి పరిశుద్ధపరచుటకై దాని కొరకు తన్నుతాను అప్పగించుకొనెను.(ఎఫెస్సి 5:26,27).

నేను నా శరీరము విషయములో అపనమ్మకము కలిగి మనస్సు విషయములో నమ్మకముగా ఉంటానని ఈ లోకములోని ఏ భార్యయైన తన భర్తతో చెప్పగలదా? లేదు అలా చెప్పలేదు, కాని క్రీస్తు వధువైన సంఘము తన భర్తయైన క్రీస్తు ప్రభువుతో నా క్రియలు అపవిత్రమే గాని నా మనస్సు పవిత్రము అని చెపుతుంది. సంఘము ఏలాంటి కళంకము లేకుండా ఉండుటకు పిలువబడింది.

థెస్సలోనికలోని క్రైస్తవులకు పౌలు భక్తుడు ఈ విధంగా వ్రాస్తున్నాడు, ఈ సంఘములో యూదులు మరియు థెస్సలోనిక ప్రాంతములోని అన్యులలోనుండి రక్షింపబడినవారు ఉన్నారు, యూదులకు తమ ప్రవర్తన ద్వారా ఏవిధంగా పరిశుద్ధముగా ఉండవచ్చు అనే విషయము తెలుసు కాని థెస్సలోనికి వారు లైంగికపరమైన సంస్కృతిలోనురిడవచ్చినారు.

పౌలు భక్తుడు ఈ నూతన విశ్వాసులకు పరిశుద్ధముగా ఉండుట అంటే ఏమిటో తెలియజేయుచున్నాడు, దేవుని ముందు వారిని ఏ కళంకము లేనివారిగా నిలబెట్టుటకు ఇష్టపడుచున్నాడు. ఈ నూతన విశ్వాసులు వారి హృదయములోను క్రియలలోను పరిశుద్ధముగా ఉండాలని బోధిస్తున్నాడు. ఇది దేవుని చిత్తము, మీ పవిత్రత, ఈ పవిత్రత అనేది హృదయములో మాత్రమే కాదు తమ ప్రవర్తనను కూడా నిర్ణయిస్తుంది.

మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము, మీలో ప్రతివాడు దేవుని యెరుగని అన్యజనులవలే కామాభిలాషలయందు కాక, పరిశుద్ధతయందును ఘనత యందును తన తనుట్టమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగియుండుటయే దేవుని చిత్తము. ( 1థెస్స 4:3-6)

పరిశుద్ధత కలిగి యుండుట అనగా క్రీస్తుయొక్క ప్రవర్తనలోనికి ప్రేరేపించునట్లు క్రీస్తు ప్రభువుని మనస్సును కలిగిఉండుట. పరిశుద్ధతగా ఉండుట క్రీస్తువలే ఉండుటే!

♦ పరిశుద్ధత అనగా క్రీస్తు వలే ప్రేమించుట :

పరిశుద్ధత అనేది దేవునికొరకైన మరియు పొరుగు వారిపై ప్రేమ, క్రీస్తునిపోలి నడచుట మరియు ప్రేమించుటను పౌలు భక్తుడు కలిపినాడు, దేవుని ప్రియమైన పిల్లలనుపోలి దేవుని వలే ఉండమని పౌలు భక్తుడు ఎఫెస్సి సంఘానికి

సవాలుచేసినాడు. వారు ఏవిధంగా దేవునిని పోలి నడుస్తారు? యేసుప్రభువు వలే ప్రేమతో ప్రేమిచండటద్వారా యేసుప్రభువు మనలను ప్రేమిచి తనను తాను అప్పగించుకొనుట దేవునికి సువాసనయై యున్నది.

వ్యక్తిగత సమర్పణతో ప్రేమించినప్పుడు, క్రైస్తవులు దేవుని పోలికను చూపిస్తారు, పరిశుద్ధత అనగా క్రీస్తు ప్రేమించినట్లు ప్రేమించుట, రోమా 14లో క్రైస్తవ ప్రేమను గూర్చి ఒక కార్యాచారణమైన ఒక విషయాన్ని తెలియజేయుచున్నాడు బలహీనమైన తన తోటి సహోదరులకోసం స్వాతంత్రము ఉన్ననూ దానిని విడచిపెట్టుటకు పిలచుచున్నాడు! ఎందుకు? నీ సహోదరుడు నీ భోజనమూలనమున దు:ఖించిన యెడల, నీవికను ప్రేమకలిగి నడచుకొనినవాడవు కావు, క్రీస్తు ప్రభువు ఎవనికోసము చనిపోయెను వానిని పాడుచేయకుము.(రోమా 14:15), మన స్వాతంత్ర్యము మన సహోదరునికి ఆటంకముగా ఉన్నది. నేను ప్రేమలో జీవించుటలేదు, క్రీస్తు ప్రభువు మన కోసం తన అధికారాన్ని వదులుకున్నాడు, ఇతరులకొరకు మన స్వాతంత్ర్యాన్ని కూడా వదులుకొనుటకు పిలువబడినాము, ఇది యేసుప్రభువుని ప్రేమ వంటిది.

ప్రేమను గూర్చి పౌలు భక్తుని యొక్క ప్రాముఖ్యమైన వివరణ 1కొరిం. 13వ అధ్యాయములో ఉన్నది. సంఘములోని భేదములు తెలియజేయడినవి స్వప్రయోజనము విచారించుకొనను, స్వార్ధము, గర్వము పౌలు ఈవిధంగా వ్రాస్తున్నాడు.

"ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును, ప్రేమ మత్సర పడును, ప్రేమ డంభముగా ప్రవర్తింపదు, అది ఉప్పొంగదు,  అమర్యాదగా నడువదు, స్వప్రయోజనము విచారించుకొనదు, త్వరగా కోపపడదు, అపకారమును మనస్సులో ఉంచుకొనదు, దుర్నీతి విషయమై సంతోషింపక సత్యమునందు సంతోషించును. (1కొరిం 13:4-6).

1యోహానుపత్రికలో, అపోస్తులుడు క్రీస్తుప్రేమను వర్ణించినాడు, 1యోహాను పత్రికలో క్రీస్తుప్రేమ ఏవిధంగా ఉంటుందో చెప్పబడింది.

- ప్రేమకు లోబడుట అవసరము, మనము ఆయనను ప్రేమించినట్లయితే ఆయనకు లోబడతాము, కాబట్టి ప్రేమను లోబడుటను విడదీయలేము,
- ప్రేమ ఏక మనస్సును కలిగి ఉంటుంది. మనము దేవునిని ప్రేమించినట్లయితే లోకమును ప్రేమింలేము, ఎవరైతే లోకమును ప్రేమిస్తారో తండ్రి ప్రేమ అతనిలో ఉండదు, మనము దేవునిని ఆయనను వ్యతిరేకించే లోకమును ఒకేసారి ప్రేమించలేము. (1యోహా 2:5, 5:3). పరిశుద్ధ మనస్సుగలవాడు విడిపోని మనస్సుతో దేవునిని ప్రేమిస్తాడు.
- ప్రేమ సంభంధమును కోరుకుంటుంది, మనము లోకమును ప్రేమించినట్లయితే, మనము ఇతర క్రైస్తవులను ప్రేమిస్తాము,  దేవునిని ప్రేమించు ప్రతీ ఒక్కరు తమ సహోదరులను ప్రేమిచవలసినదే! దీనికి బదులుగా ఎవరైనానేను దేవునిని ప్రేమిస్తున్నానని చెప్పి తన సహోదరుని ద్వేషిస్తే వాడు అబద్ధికుడు, యోహాను భక్తుడు ఈవిధంగా చెపుతున్నాడు, దేవుని ప్రేమించే వ్యక్తి తన సహోదరుని ద్వేషించుట అసాద్యము.

క్రీస్తు వలే ప్రేమను కలిగిఉండుటలో ఫలితము ఏమిటి? " ఏ మానవుడు దేవునిని ఎప్పుడు చూచియుండలేదు, మనమొకనినొకడు ప్రేమించిన యెడల దేవుడు మనయందు నిలచియుండును, ఆయన ప్రేమ మనయందు సంపూర్ణమగును. ( 1యోహా 4:12). ఈ పరిపూర్ణమైన ప్రేమ మనకు " తీర్పు దినమందు ధైర్యము కలుగునట్లు దీనివలన ప్రేమ మనలో పరిపూర్ణము చేయబడియున్నది, ఏలయనగా ఆయన ఎట్టివాడై యున్నాడో లోకములో మనము అట్టివారమైన యున్నాము, (1యోహా 4:17,18).

మనము ఏవిధంగా ఈ పరిపూర్ణ ప్రేమలో నివసిస్తాము? ఏలయనగా ఆయన ఎట్టివాడై యున్నాడో లోకములో మనము అట్టివారమైన యున్నాము, క్రీస్తు మనలో ఉన్నాడు గనుక ఆయన యొక్క ప్రేమను మనము కలిగియుంటాము.

**పరిశుద్ధమైన జీవితము : నీవు పరిశుద్ధుడవు : పరిశుద్ధతను ఆశించుము**

నా స్నేహితుడైన టోమీకి తాను పరిశుద్ధునిగా జీవించాలని ఎంతో ఆశ యుండేది, దురదృష్టవశాత్తు పరిశుద్ధత అనేది లేఖనములను బట్టి కాక తన సొంత మనోభావాలపై, అలోచనలపై ఆధారపడి ఉన్నదని అనుకున్నాడు, దీనిని బట్టి టోమ్ అనేకులకు బోదించుటకు మొదలుపెట్టినాడు,

దీనికొరకు కొన్నిసార్లు తాను ఉపవాసము కూడా ఉండేవాడు, గంటలతరబడి ప్రార్ధన చేసేవాడు, మరియు తన

శిష్యులను పరిశుద్ధులుగా భావించేవాడు, తమ సొంత క్రమశిక్షణను బట్టి తాము పరిశుద్ధులుగా మారవచ్చు అని భ్రమించినాడు,

టోమీ బహు కొద్దిరోజులలోనే తన ప్రయత్నాన్ని మానుకోవలసివచ్చింది, తాను ఆత్మీయ క్రమశిక్షణలో అజాగ్రత్తకలిగి పాపములో ఎదుగుతూ వచ్చినాడు,ఎప్పుడైతే నేను పాపవిషయములో తనను అడిగినప్పుడు, నేను కృప వలన మాత్రమే జీవిస్తాను, క్రమశిక్షణ వలన కాదు, నేను సిద్ధముగా ఉన్నప్పుడు దేవుడే తప్పక పరిశుద్ధునిగా చేస్తాడు,

వేరొక సమయమున టోమీ ఆత్మీయ వరములను గూర్చి ప్రార్థిస్తున్నాడు,పరిశుద్ధత అనగా లోపల దేవుని వరములు కలిగి బాహ్య జీవితములో దేవుని శక్తి కనపరచుటే అని అతను అనుకున్నాడు.

టోమీ లేఖనములను చదివి వాటిపై ఆధారపడకుండా ఇంకా ఆ భావోద్రేకాలమీదే ఆధారపడి పరిశుద్ధతను సంపాదించాలని అనుకుంటున్నాడు, ఏవిధంగా దైనందిన జీవితములో పరిశుద్ధముగా జీవించాలో లేఖనములను చదివి అర్థంచేసుకోలేదు,

పరిశుద్ధ జీవితమును గూర్చిన సత్యమును లేఖనములు తెలియజేయుచున్నాయి. మనము ఈ పద్దతులను మరచిపోవుచున్నాము, పరిశుద్ధతను పొందుకొనుటలో సమతుల్యతను కోల్పోతున్నాము, దేవుడు మనలను పరిశుద్ధ జీవితమును పొందుకొనునట్లు ఆయన పిలుచుకొనిన విధమును అపోస్తులులు తెలియజేయుచున్నారు,

♦ నీవు పరిశుద్ధముగా చేయబడినావు : నీవు పరిశుద్ధముగా ఉండుటకే చేయబడినావు

ఎప్పుడైతే పౌలు భక్తుడు పరిశుద్ధులకు వ్రాస్తున్నాడో, తాను ఈవిధంగా చెపుతున్నాడు, మీరు పరిశుద్ధులు, పరిశుద్ధుడు ముందుగానే పరిశుద్ధుడుగానే ఉన్నాడు, కాని పౌలు భక్తుడు వీరికి వ్రాస్తూ మీరు తప్పక పరిశుద్ధులై యుండాలి. పరిశుద్ధతలో తప్పక ఎదగాలి,

ఈ సమతుల్యత పత్రికలలో మళ్ళీ మళ్ళీ చెపుతూనే ఉంది, విశ్వాసులముగా మనము పరిశుద్ధులమే, దేవునికి లోబడుతూ పరిశుద్ధతలో మనము ఎదుగుతూ ఉండాలి.

హెబ్రీ పత్రిక రచయిత మనము క్రీస్తు యేసు మరణమును బట్టి పరిశుద్ధులముగా మారినాము. క్రీస్తు మనకొరకు తన శరీరమును అర్పించబడుట ద్వారా మనము పవిత్రులముగా చేయబడినాము, మనము క్రీస్తు మరణము ద్వారా పవిత్రులముగా చేయబడినాము.

మరలా రచయిత ఈవిధంగా చెపుతున్నాడు, ఒక్క అర్పణ ద్వారా పరిశుద్ధులైన వారు పరిపూర్ణమైన పవిత్రులుగా చేయబడినారు, ఈ వాక్యము రెండు పదములు కలిగినదై పరిశుద్ధత సంబంధించినదై యున్నది, తన మరణముద్వారా క్రీస్తు పరిశుద్ధులుగా చేసినాడు, ఎవరైతే పవిత్రులనుగాచేయబడినారో ఈ వాక్యము ఈవిధముగా చెపుతుంది.

• మనము పవిత్రులముగా చేయబడినాము, తాను అన్ని కాలములకు పరిపూర్ణముగా చేసియున్నాడు.

మనము పాపము యొక్క శక్తినుండి విడిపించబడుటకు క్రీస్తు మనకొరకు చనిపోయినాడు, తన రక్తము ద్వారా మనమను పవిత్రులముగా చేయబడుటకు ద్వారము వెలుపల ఆయన శ్రమపడినాడు, క్రీస్తు యొక్క మరణము ద్వారా దేవుని ఉద్ధేశము నెరవేర్చబడింది, మనము పరిపూర్ణులముగా చేయబడినాము.

• మనము పవిత్రులముగా చేయబడుచూఉన్నాము : "ఎవరైతే పవిత్రులుగా చేయబడుచున్నారో"

దేవుని యొక్క ఉద్దేశమును క్రీస్తుయొక్క మరణము అన్ని కాలములను నెరవేరినది, ఫిలిప్పీ3లో పౌలు భక్తుడు తను ఇంకా పరిపూర్ణుడను కాను అన్నట్లు వ్రాస్తున్నాడు, కాన కొన్ని వచనాల తరువాత తాను పరిపూర్ణుడనని తెలుపుకుంటుంన్నాడు, (పరిపక్వత కలిగిన వారికి). "ఇదివరకు నేను గెలిచితిననియైనను ఇదివరకే సంపూర్ణసిద్ధి పొందితిననియైనను నేను అనుకొనుటలేదు గాని, నేను దేని నిమిత్తము క్రీస్తుయేసు చేత పట్టబడితినో దానిని పట్టుకొనవలెనని పరుగెత్తుచున్నాను, సహోదరులారా నేను ఇదివరకే పట్టుకొని యున్నానని తలంచుకొనను, అయితే ....(ఫిలిప్పీ3:12-15),

పౌలు చెపుతున్నాడు నేనుపరిపూర్ణుడిని కాను అని, తాను ఇంకా చెపుతూ "ఎవరమరైతే పరిపూర్ణులమైన మనము" పౌలు భక్తుడు తాను ఇంకా లక్ష్యమును చేరుకోలేదు,తాను పరిశుద్ధతలో ఎదుగుచూ ఉన్నాడు,ఈ విధానములో తాను

పరిపూర్ణుడు కాడు, తన లక్ష్యముకొరకు పరుగుత్తుచున్నాడు, కాబట్టి తానుకొన్ని చోట్ల తాను పరిపూర్ణుడని అనిచెప్పుకుంటున్నాడు మరియొక చోట నేను పరిపూర్ణుడను కాను అనిచెప్పుకుంటూ తన లక్ష్యము యొద్దకువెడుతున్నాడు.

పరిపూర్ణుడుగా ఉండుట అనగా మనము చేరుకోవలసిన దానిని చేరుకున్నాము కాబట్టి అది మనలను పరిపూర్ణులముగా చేసింది అని కాదు, గాని మన జీవితంను దేవుని కృపకు పూర్తిగా సమర్పించుకున్నాము. అనగా దేవుడు తనకు కావలసిన విధముగా మన హృదయాలు మార్చుతుంటాడు. మన జీవితము పూర్తిగా ఆయనపై ఆధారపడే ప్రక్రియయైయున్నది.

"ఆలోచించండి ఒక గోలు కొట్టేవాడు బంతితో గోల్ కొట్టినాడు అనుకోండి, అది పరిపూర్ణమైన దెబ్బకాదు, బంతి వెళ్ళవలసిన స్థలములోకి వెళ్ళుట వలన పరిపూర్ణముగా అయినట్లు కాదు, అది గాలిద్వారా కదులుతుంది, బంతి కొట్టడింది అయితే అది చేరుకోవలసిన స్థలానికి చేరుకొనే మార్గంలో ఉంది, పరిపూర్ణ దెబ్బ అనేది గొల్ చేసేవాడు బంతిని కొట్టినప్పుడే పరిపూర్ణత కలిగినవాడు."

ఒక విశ్వాసులముగా మనము క్రీస్తుద్వారా దేవునిచేత అంగీకరించబడినాము, కాని మనము సజీవ యాగముగా ఫలించవలసినవారమై యున్నాము, కాబట్టి మనము మన దైనందిన జీవితములో దేవునికి లోబడుటలో ఎదుగుతూనే ఉండాలి, మనము పరిశుద్దులముగా చేయబడినాము, చేయబడుతూనే ఉన్నాము.

♦ మనము పరిశుద్ధులము : మనము పరిశుద్ధులముగానే జీవించాలి

కొరింధీసంఘములోని పరిశుద్దులకు పౌలు భక్తుడు ఈవిధంగా వ్రాస్తున్నాడు, 1కొరింధీ పత్రిక క్రీస్తు యేసులో పరిశుద్ధపరచబడిన పరిశుద్దులకు వ్రాయబడింది. 2కొరింధీయులకు, కొరింథిలో ఉన్న దేవుని సంఘమును వ్రాయబడింది, మరియు అకయ ప్రాంతములోని పరిశుద్దులందరికి, వారు పరిశుద్దులే అయితే వారు పరిశుద్ధతను కలిగి జీవించుటను గూర్చి ఎంతో నేర్చుకోవలసి యున్నది,

కొరింధీయులు సత్యమును రెండు విధాలుగా అపార్ధము చేసుకున్నారు, కొంతమంది కొరింధీయులు ఈవిధంగాచేపుతున్నాడు, దేవుడు నన్ను పరిశుద్దునిగా ఉండుటకు పిలుచుకున్నాడు, ఎందుకనగా క్రీస్తుయేసు ప్రభువు ద్వారా నన్ను నీతిమంతునిగా చూచుచున్నాడే గాని నా పాపమును చూడటంలేదు, నా పరిశుద్ధత స్వాతంత్రముతో నిశ్చితమైది. నేను ఈ లోకములో పరిశుద్దునిగా ఉండలేను, కాని ఏదిఏమైనా దేవుడు నన్ను పరిశుద్దునిగా పిలచున్నాడు, ఈ జవాబు సరియైనది కాదు అని పౌలు భక్తుడు రోమా పత్రికలో స్పష్టంచేస్తున్నాడు, పరిశుద్దులు తప్పకపరిశుద్ధజీవితమును జీవించాలి.

రెండవదిగా మరికొంతమంది కొరింథీయులు ఈవిధంగా చెపుతుంటారు నేను పరిశుద్ధుడను నేను ఎప్పటకి దేవుని పరిపూర్ణతలోనుండి పడిపోను, నేను ఎన్నడు పశ్చాత్తాపపడను ఎందుకంటే నేను ఎప్పుడు తప్పుచేయను, నేను పరిశుద్ధుడను, పౌలు భక్తుడు మొదటి దానిని తిరస్కరించినట్లు ఈ రెండవదానినికూడా తిరస్కరిస్తున్నాడు. పరిశుద్దులకు నేర్పుతూ పరిశుద్ధజీవితం జీవించమని పౌలు వ్రాస్తున్నాడు, వారిలో జ్ఞానము, పరిపక్వత కొదువుగా ఉన్నది, కాబట్టిఏవిధంగా పరిశుద్ధ జీవితాన్ని జీవించాలో పౌలు భక్తుడు సూచిస్తున్నాడు.

కొరింథీ పట్టణములో దైవీవత లేకుండాపోయింది, ఆ మూర్ఖజీవితాన్ని విడచిపెట్టి పరిశుద్ధముగా జీవించమని పౌలు భక్తుడు పిలుపునిస్తున్నాడు.వారు క్రీస్తుయొక్క శరీరము కాబట్టి వారు తమ లైంగిక చెడుతనమును విడచిపెట్టమని చెపుతున్నాడు, దేవుని రాజ్యము దేనిని విసర్జిస్తుందో తెలియజేయుచున్నాడు.

"అన్యాయస్తులు దేవునిరాజ్యములో ప్రవేశింపరని మీకు తెలియదా? మోసపోకుడి, జారులైననూ విగ్రహారాధికులైనను వ్యభిచారులైనను ,ఆడంగితనము వారైనను పురుష సంయోగులైనను, దొంగలైననూ లోభులైనను త్రాగుబోతులైనను, దూషకులైనను, దోచుకొనువారైనను, దేవుని రాజ్యమునకు వారసులుకారు" (1కొరిం.6:9,10).

ఇది వ్రాసిన తరువాత పౌలు భక్తుడు వారిని పరిశీలిస్తున్నాడు, ఇలాంటి వారు మీలో కొందరున్నారు, ఈలాంటి పాపమును చేయువారికి వ్రాస్తున్నాడు, వారి పాత జీవితమును విడచిపెట్టమని పౌలు అభిప్రాయపడుతున్నాడు, ఈలాంటి

జీవితాన్ని కలిగి ఉండి పరిశుద్ధజీవితాన్ని ఏలాగు జీవిస్తారు? పౌలు దీనికి జవాబు ఇస్తున్నాడు, "మీలో కొందరు అట్టివారై యుంటిరిగాని, ప్రభువైన యేసుక్రీస్తు నామమున మన దేవునిఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడిరి." (1కొరిం. 6:11)

1కొరింధీపత్రిక 6:9,10 వచనాలలో ఇవ్వబడిన పాపములు నూతన పరచబడుటద్వారా విడిచిపెట్టగలము, 1కొరింధీ పత్రిక 6:11లో ఈ రూపాంతరము అంత సులభముగా అగుట కష్టం, పౌలు భక్తుడు ఇక్కడ ఇచ్చుచున్న సలహా ఏమనగా, నీవు ఎల్లప్పుడు చేయుచున్న ఈ పాపములను దేవుడు విసర్జించి నిన్ను నీతిమంతునిగా చూస్తాడు, అని అనుకోవద్దు, ఆయన ఈవిధంగా చెపుతున్నాడు, ఈ విధానములో కొందరు ఉన్నారు, అయితే దేవుడు కొందరిని కడివేసినాడుకొరింధీ సంఘము వారు మరలా తిరిగి పాత పాపములోనికి తిరిగి రాకూడదు, మీరు కడుగబడిన పరిశుద్ధులు కాబట్టి ఆ విధంగానే ప్రవర్తించుడి, వారు పవిత్రపరచబడుచున్నారు, అయితే వారు పరిశుద్ధులుగా చేయబడతారు కాబట్టి వారు పరిశుద్ధ జీవితాన్ని జీవించాల్సిందే!

"ఒక యౌవనస్తుడు సైన్యములో చేరినప్పుడు, తనకు సైనికుని దుస్తులు ఇస్తారు, అతను సైనికునిగా మారిపోతాడు, అదేసమయములో తన ప్రవర్తనను గూర్చిన నియమాల చిట్టాను కూడా అతనికి ఇస్తారు, తనకు ఆ యూనిఫామ్ మాత్రమే సరిపోదు అయితే వారి ఇచ్చిన నియమాల కోడ్ ప్రకారం జీవించాలి.

యూనిఫామ్ కోడ్ నియమాలను నేర్చుకోటానికి కొంత సమయము పడుతుంది, ఆయూనిఫామ్‌కు సంబందిన విధముగా ఆ క్రొత్త సైనికుడు ప్రవర్తించవలసి యుంటుంది, తాను "సైనికుని వ్యక్తిత్వాన్ని" కలిగి ఉండాలి. అనేకసార్లు ఈ క్రొత్త సైనికునికి ఆ మిలటరీ యొక్క నియమాలను గుర్తు చేయవలసి యుంటుంది, అతని ప్రవర్తన పరిపూర్ణమైనదా? లేదు, సైనికునిగా తన సమర్పణ పూర్తిఅయినదా? అవును, సైన్యములో మొదటి దినము అతడు ఒక సైనికుడు, తాను సైనికునిగా జీవించుటకు కొంతకాలము నేర్చుకోవలసి ఉన్నది,

ఊహించండి ఒక యువకుడు -నేను సైనికునిగా పిలువబడాలి కాని నేను మిలటరీ రూల్సు పాటించను అని చెపితే? తాను యూనిఫామ్‌ను కొంటాను కాని దాని కోడ్‌ను పాటించను,అని చెపితే అతను నిజమైన సైనికుడేనా? లేదు తాను సైనికుడనని చెప్పుకుంటున్నాడు."

క్రీస్తు ప్రభువును ధరించుకొనిన ఎఫెస్సీయులు ఇప్పుడు పరిశుద్ధ జీవితమును జీవించుటకు నేర్చుకుంటున్నారు, ఎఫెస్సీ 4-6 వరకు పరిశుద్ధ జీవితము అనేది కుటుంబము యొక్క మంచి సంబంధముతో కూడుకున్నది అని అర్ధమగుతున్నది.సంఘములోని సంబంధము వ్యాపారపు నైతికత, గలతీ పత్రిక 5అధ్యాయంలో మనము ఆత్మీయ ఫలములతో కూడిన జీవితమును గూర్చి మనము నేర్చుకుంటాము. 1పేతురు పత్రికలో మనము ఏవిధంగా మన శ్రమలలో పరిశుద్ధజీవితాన్ని జీవించాలో నేర్చుకుంటాము, యాకోబు పత్రికలో మనము చూసినట్లయితే మన నాలుకను స్వాధీనము చేసుకొని పరిశుద్ధజీవితమును ఏవిధంగా జీవించాలో మనము నేర్చుకుంటాము.

పౌలు భక్తుడు కొలస్సియులకు ఈ విధంగా వ్రాస్తున్నాడు నీవు మరణించినావు నీ జీవము క్రీస్తునందు దాచబడి యున్నది, అనగా ఈ విశ్వాసులు పాపమునకు మరణించి క్రీస్తులో జీవిస్తున్నారు, వారు ఇక ఎన్నటికి పాపమునకుదాసులు కాదు గాని పరిశుద్ధులుగా ఉన్నారు, పౌలు భక్తుడు ఇంకా చెపుతూ మీలో ఉన్న లోకము విషయములో చనిపోవలెను, నీవు పాపము విషయములో చనిపోయినట్లయితే పరిశుద్ధులుగా జీవిస్తావు.

ఈ అధ్యాయపు ప్రారంభములోనే దాని పద్దతులను తెలియజెప్పినారు, " మీరు క్రీస్తుతో కూడా లేపబడినవారైతే పైనున్నవాటినే వెదకుడి అక్కడు క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చొని యున్నాడు, పైనున్న వాటిమీదనేగాని భూసంబంధమైన వాటిపైన  మనస్సు పెట్టకుడి, ఏలయనగా మీరు మృతి పొందితిరి మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడియున్నది." (కొలస్సి 3:1-3).

దినదినము నీవు పరలోకసంబంధమైనవాటిని వెదకాలి అని పౌలు భక్తుడు చెపుతున్నాడు, దేవుని సంగతులపైనే మీ దృష్టి ఉంచాలి, పరిశుద్ధ జీవితానికి ఉన్న ఒక తాళపు చెవి ఏమంటే పరలోకసంబంధమైన వాటిపైనే దృష్టి నిలుపుట, నీవు

పరిశుద్ధునిగా ఉండుటకు చేయబడినావు కాబట్టి పరిశుద్ధముగా ఉండుము.

పరిశుద్ధజీవితము యొక్క ఫలితము ఏమి? నీకు జీవమై యున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు, నీవు కూడా ఆయనతో పాటు మహిమలో ప్రత్యక్షమవుతావు, నీ పరిశుద్ధ జీవితము పరిశుద్ధుడైన దేవునితో నిత్యము గడుపుటకు నిన్ను సిద్ధపరుస్తుంది.హానోకు దేవునితో నడచినాడు, దేవుడు అతనిని తీసుకువెళ్ళలేదు, ఈలోకములో ఒక పరిశుద్ధమైన జీవితము దేవునితో నిత్యము ఉండుటకు సిద్ధపరుస్తుంది, ఈలోకములోని పరిశుద్ధజీవితము యేసుప్రభువుని మహిమలో ప్రత్యక్షమగుటకు సిద్ధపరుస్తుంది.

పత్రికలు పరిశుద్ధులకు ఈవిధంగా వ్రాసినాయి, యేసుప్రభువుని రక్తము చేత మనము పరిశుద్ధులముగా మార్చబడినాము, మనము పాత ప్రాచీన పురుషున్ని విడచి నవీన పురుషున్ని ధరించుకుందాము, ఇప్పుడు దినదినము పరిశుద్ధముగా ఉండుట అనగా ఏమిటో నేర్చుకొనుచున్నాము, మనము దినదినము దేవుని పోలికలోకి మార్చబడుచూ ఉన్నాము, మన ప్రవర్తన పరిపూర్ణముగా ఉన్నదా? కాని మన సమర్పణ మనలను సంపూర్ణులముగా చేస్తుంది, అవునున మనము పరిశుద్ధులమే! పరిశుద్ధులముగా జీవించుటకు నేర్చుకోవాలి.

♦ దేవుడు నిన్ను పరిశుద్ధునిగా చేస్తాడు : నీవు పరిశుద్ధత పట్ల ఆసక్తి చూపుము

లేవీకాండములో దేవుడు ఈవిధంగా చెపుతున్నాడు, నిన్ను నీవు ప్రతిష్టించుకో, నీవు పరిశుద్ధతను కలిగిఉండు, ఇది ప్రజలందరూ పాటించవలసిన దేవుని ఆజ్ఞ, తరువాత వచనములో, నిన్ను పరిశుద్ధపరచు దేవుడను నేనే! ఇదిదేవుడు నీపట్ల చేయబోవు వాగ్దానపూర్వకమైన కార్యమైయున్నది, నీవు పరిశుద్ధతను అర్ధంచేసుకోవాలంటే ఈ రెండు సత్యాల విషయమై సమతుల్యత పాటించాలి.

• పరిశుద్ధత అనేది దేవునియొద్దనుండి వచ్చే వరము, దేవుడు తన ప్రజలను పరిశుద్ధులుగా చేస్తాడు,

• పరిశుద్ధత అనేది దేవునియొద్దనుండి వచ్చిన ఆజ్ఞయైయున్నది,దేవుడు తన ప్రజలను పరిశుద్ధత ఆశించమని ఆజ్ఞాపించుచున్నాడు.

పరిశయులు పరిశుద్ధతను ఆశించాలి అని మాత్రమే గుర్తుంచుకున్నారు గాని, తమ సొంత ప్రయత్నముతో పరిశుద్ధతను సాధిచవచ్చు అని నమ్ముతారు. దీని విషయములో పత్రికలు ఈ విధంగా స్పందిస్తున్నాయి, దేవుడు పరిశుద్ధ పరుస్తాడు.

ఆదిమ సంఘములో కొంతమంది క్రైస్తవులు చాలా వ్యతిరేకతలోకి వెళ్ళిపోయినారు. వారు ఏమి నమ్ముతారు అంటే దేవుడు మనలను పవిత్రులనుగా చేయుటకు ఇష్టపడుతున్నాడు, దానికి మనము ఏమి చేయవలసిన అవసరము లేదు, దీనికి పత్రికలు ఇచ్చుచున్న జవాబు ఏమనగా "నీవు పరిశుద్ధతను ఆపేక్షించు."

పవిత్రపరచుటలో సమర్పించుకొనుట, మరియు అపేక్షించుట అనేవి చాలా ప్రాముఖ్యము, దేవుడు మనలను పవిత్రులనుగా చేస్తాడు, మనము పరిశుద్ధతను ఆపేక్షించాలి, దేవునికి మనలను మనము సమర్పిమచుకొని ఆయనుమనలను పవిత్రపరచుటకు అనుమతించాలి. అయితే దేవుడు మనకోసము ఉంచిన లక్ష్యము వైపునకు వెళుతుండాలి, దేవుని వాగ్దానాలను నమ్ముటము అనగా మనము ఏమిచేయకుండా కూర్చోవటం కాదు అని పౌలు భక్తునికి అర్ధమైంది. దేవుడు మనలను పరిశుద్ధులుగా చేస్తాడు కాబట్టి మనము పరిశుద్ధులమగుటకు ఆపేక్షించాలి.

నా పిల్లలు మా కుటుంబ ప్రార్ధనలో వాక్యమును చదువుతుంటారు, ఒకరోజు నా కుమార్తె ఫిలిప్పీ 2:19 ని చదివినప్పుడు తనకు అది చాలా మంచిగా అపిపిచింది. నా సొతరక్షణను నేను భయముతో వణకుతో కొనసాగించాలి అని పెద్దగా అరచింది, ఈ మాటతో ఆమె ప్రేరేపించబడింది నా రక్షణ కొరకు నేను ప్రయాసపడాలి, అయితే పౌలు భక్తుడు దానిని ఇంకా చెపుతూ ఇది దేవుడు నీలో పనిచేయుచున్నాడు, దేవునిని పనిని బట్టి నీ పని జరుగుతుంది,

చాలా మంది క్రైస్తవులు దీనికి వ్యతిరేకముగా ఆలోచిస్తుంటారు, మనము రక్షణ కొరకు పనిచేయుటద్వారానే దేవుని యొక్క ప్రణాళిక నెరవేరుతుంది అని అనుకుంటారు. దీనికి అర్ధ మన సొంత ప్రయత్నము చేత పరిశుద్ధతను సాధించగలమనా? ఎన్నటికి కాదు, అది నీలో ఇష్టపూర్వకముగా తన సంతోషము కోసము చేయు దేవుని కార్యము,

(ఫిలిప్పీ 2:13) దేవుడే ఆ కోరికను మనకు అనుగ్రహిస్తాడు. దేవుడే తన పనికొరకు శక్తిని అనుగ్రహిస్తాడు, మనములో దేవుడు పనిచేయకుండా మనము చేసినట్లయితే అవి ఫలభరితముగా ఉండవు, మనకు మనము పరిశుద్ధపరచుకోలేము, మనము పరిశుద్ధతను ఆపేక్షించకుండా ఆయన మనలను పరిశుద్ధులుగా చేయడు.

కొరింధీయులకు పౌలు భక్తుడు గుర్తు చేయుచున్న దేవుని వాగ్దానము ఏమనగా మీరు నాకు కుమారులును కుమార్తెలునైయున్నారు. మరియు వారని పరిశుద్ధులుగా జీవిచమని ఆజ్ఞాపిస్తున్నాడు. ప్రియమైన పిల్లలారామిముమ్మలను మీరు దేవుని యొద్దకు చేరి ఆయన భయములో ఆజ్ఞను నెరవేర్చుచూ మీ శరీరము ఆత్మలను పరిశుద్ధపరచుకొనుడి, మనము పరిశుద్ధతను అపేక్షించునట్లు నిశ్చయతను కలుగజేసి మనమలను పవిత్రులనుగా చేయుచున్నాడు.

థెస్సలోనికలోని క్రైస్తవులకు వ్రాస్తూ మీ హృదయములను పరిశుద్ధతలో స్థిరపరచబడునుగాక అని పౌలు భక్తుడు ప్రార్ధిస్తున్నాడు. (1థెస్స 4:1,3) మీరు పరిశుద్ధులుగా ఉండుటే దేవుని చిత్తము, దేవుడు థెస్సలోనిక సంఘంవారిని పరిశుద్ధపరచుటకు ఇష్టపడుచున్నాడు, కాబట్టి వారు పరిశుద్ధత జీవితమును ఆపేక్షించాలి.

ధర్మశాస్త్రసంబంధమైన క్రియలద్వారా రక్షణ పొందుకుంటాము అని శోదించబడి తిరిగి వెనుకకు వెళ్ళే గలతీ సంఘము వారికి వ్రాస్తూ అపో.పౌలు భక్తుడు ఈవిధంగా వారికి జ్ఞాపకం చేస్తున్నాడు, మీరు విశ్వాసము చేతనే గాని ధర్మశాస్త్రసంబంధమైన క్రియలవలన మీరు రక్షింపబడలేదు. ఎందుకంటే ధర్మశాస్త్ర సబంధమైన క్రియలద్వారా ఏ ఒక్కరూ నీతిమంతులుగా తీర్చబడరు, సువార్తను విశ్వసించుటద్వారా నీతిమంతులుగా చేయబడుటకు ముగింపు వస్తుంది, ఈవిషయాన్నే పౌలుభక్తుడు చెప్పాలనుకుంటున్నాడు, నీవు విశ్వాసమూలమున తీర్పుపొందినావు, నీవు నీవుగా జీవిస్తే పరలోకంలో నీ స్థానము పదిలంగా

ఉంటుంది అని పౌలు భక్తుడు చెప్పుటలేదు, దీనికి బదులుగా తాను ఏమిచెపుతున్నాడంటే! క్రీస్తు యేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసియున్నారు. మనము ఆత్మ ననుసరించి జీవించువారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందుము. (గలతీ 5:24,25). ముందుకు అడుగు వేయుట అనగా నాయకని అడుగు జాడలలో నడచుట, ఇది క్రమశిక్షణను, వ్యక్తిగత క్రమమును కోరుకుంటుంది, మన సొంత ఆశలతో కాకదేవుని ఆత్మ నడిపింపులో ఉండునట్లు సలహానిస్తుంది. దేవుడు గలతీయులను పరిశుద్ధులును చేసినాడు, అయితే వారు దానిని ఆ విధంగానే ఆపేక్షిస్తుండాలి.

హెబ్రీపత్రిక రచయిత మన మంచికొరకే మనలను దేవుడు క్రమపరుస్తాడు అని తెలియజేయుచున్నాడు, ఆయన తన పరిశుద్ధతను మనకు పంచుతున్నాడు, ఏమి ఆశ్చర్యకరమైన విషయము, పడిపోయిన వ్యక్తి దేవుని పరిశుద్ధతను పంచుకుంటున్నాడు, ఇది అన్య సంస్కృతి వలే ఒక మర్మపూరిమైన ఐక్యత కాదు, ఇది కార్యసాదకమైన ఆత్మీయక్రమశిక్షణను గూర్చిన ఉపదేశము.తాను నీతియను ఫలములను గూర్చి తెలియజేయుచున్నది. ఇతరులతో సమాధానము కలిగి ఉండుట, కాని లైంగిక అపవిత్రత పాపమును గూర్చిన చెదును గూర్చి, ఇది మర్మమైనది కాదు, దేవుడు తన పిల్లలను పరిశుద్ధులుగా పిలచుచున్నాడు, తాను తన పిల్లలకు తన పరిశుద్ధతను పంచుటకు ఇష్టపడుతున్నాడు. మనము దేవుని పరిశుద్ధతలోకి ఏవిధముగా పాలుపొంపులు పొందుతాము? మనము దేవుని వ్యక్తిత్వము లేక స్వభావములోకి పాలుపొందినపుడు దేవుని పరిశుద్ధతలోనికి పాలుపొందుతాము, పేతురు భక్తుడు ఈ రెండు విషయాలను చెపుతున్నాడు, దేవునిశక్తి తన వలే మార్చుతుంది, మరియు ఆ పరిశుద్ధతలో ఎదుగుటకు మన కృషికూడా ఉండాలి.

మొదటిగా మనము దేవుని స్వభావములో పాలు పొందవచ్చు అని పేతురు భక్తుడు చెపుతున్నాడు,..

దేవునిని గూర్చినట్టియు మన ప్రభువైన యేసును గూర్చినట్టియునైన అనుభవజ్ఞానమువలన మీకు కృపయు సమాధానమను విస్తరించును గాక, అమూల్యములును అత్యధికములైన వాగ్దానములను అనుగ్రహిచియున్నాడు, దురాశను అనుసరించుటవలన లోకముందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగ మీరు తప్పించుకొని దేవ స్వభావమందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను. (2పేతు.1:3,4),

దేవుడు మనలను పరిశుద్ధులుగా చేసియున్నాడు, ఆయన దైవీక స్వభావము అవసరమైన అన్నిటిని అనుగ్రహించినది,

దైవీక స్వభావము అనేది అసాధ్యమైన కల కాదు, దేవుడు తన అమూల్యమైన వాగ్దానములను అనుగ్రహిచుచున్నాడు, వీటిలో ఒక వాగ్దానము ఏమనగా మనము ఆయన దైవీక స్వభావములో పాలిభాగస్తులమగుటయే! ఆ వాగ్దానము ఏమనగా మనము తన ప్రియమైన పిల్లవలే మన తండ్రిని పోలి ఉంటాము.ఇది మన సొంత ప్రయత్నముల చేత కాదు, దైవీకమనేది దేవునికృప వలన కలిగేది, దేవుని శక్తిచేత ఆయన ప్రేమలో ఆయనను పోలి జీవిస్తాము,దేవుడు మనలను పరిశుద్ధులుగా చేస్తాడు.

పేతురు ఇంకా ఈ విధంగా వ్రాస్తున్నాడు...

"ఆ హేతువు చేతనే మీ మట్టుకు మీరు పూర్ణజాగ్రత్త గలవారై మీ విశ్వాసమునందు, సద్గుణమును, సద్గుణమునందు జ్ఞానమును, జ్ఞానమునందు ఆశానిగ్రహమును , ఆశానిగ్రహమునందు సహనమును, సహనమునందు భక్తిని, భక్తి యందు సహోదర ప్రేమను, సహోదరప్రేమయందు దయను (ప్రేమను) అమర్చుకొనుడి. ఇవి మీకు కలిగి విస్తరించినయెడల, అవి మనప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అనుభవజ్ఞాన విషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలులైననూకాకుండ చేయును. (2పేతు. 1:5-8),

ఎందుకంటే దేవుని దైవిక శక్తి మనలను దైవీక పోలికలో పాలిభాగస్తులునుగా చేస్తుంది, మనము తప్పకుండా సద్గుణమునందు, జ్ఞానమునందు, ఆశానిగ్రహమునందు, సహనమునందు, భక్తినందు, సహోదరప్రేమనందుదయనందు ఎదుగుటకు ప్రయత్నము చేయాలి. ఎందుకంటే దేవుని ఏమిచేసాడో దానిని బట్టి పరిశుద్ధతను ఆపేక్షించాలి.

మన సొంత ప్రయత్నము ద్వారా పరిశుదతను సంపాదించుకుంటామని పేతురు ఎక్కడ చెప్పలేదు, తాను లీగలిజము బోదించడం లేదు,దేవుని సంతోషాన్ని మన సొంత ప్రయత్నముల ద్వారా సాధించలేము, ఏది ఏమైనా సొంత క్రమము లేకుండా పరిశుద్ధతను సాధించలేమని పేతురు భక్తుడు తెలియజేయుచున్నాడు.

దేవుని కృపవలన పరిశుద్ధతను ఆపేక్షిస్తున్నాము, దేవుని కృప మనము పరిశుద్ధజీవితమును ఆపేక్షించునట్లు బలపరుస్తుంది. ఎందుకంటే దేవుని దైవీక శక్తి వలన దేవుని స్వభావములో ఎదుగు నిమిత్తము, పరిశుద్ధతను ఆపేక్షించు నిమిత్తము మనము ప్రతీ ప్రయత్నమును చేస్తాము, ఇది మార్పు చెందిన హృదయము యొక్క సహజ కోరిక. మనము నిజముగా దేవుని పిల్లలమైతే పరిశుద్ధతలో ఎదుగుతాము. మనము నిజముగా దేవుని పిల్లలమైతే దేవుని ఉద్ధేశము మనజీవితములో నెరవేర్చుటకు ఇష్టపడుతుంటాము.

**నేను ఏవిధంగా పరిశుద్ధ జీవితాన్ని జీవిస్తాను? "నేను కాదు క్రీస్తే"**

ఫిలిప్పీలోని క్రైస్తవులకు వ్రాయుట : వారు ప్రదర్శించవలసిన క్రీస్తు యొక్క వ్యక్తిత్వమును వారి ముందు పౌలు భక్తుడు ఉంచినాడు.

సిలువ మరణము పొందునంతగా యేసుప్రభువు తన్ను తాను తగ్గించుకున్నాడు. దేవుని పిల్లలైనవారు తగ్గింపు గలిగిన మార్గములో నడవాలని పౌలు భక్తుడు విశ్వాసులైనవారు తెలుసుకోవాలని కోరుకున్నాడు. వ్యక్తిగత ఉద్దేశములను నెరవేర్చుకొనుటలో కాదు క్రీస్తు మనస్సు కలిగి ఉండాలి.

మనము ఒక వేళ శోధనకు స్పందిస్తామేమో అయి ఉండవచ్చు, యేసుప్రభువు పరిపూర్ణమైన జీవితాన్ని జీవించినాడు, ఆయన దేవుని కుమారుడు, కాని అది నాకు ఏమాత్రము సహాయము చేయదు, నేను యేసును కాను, నేను ఏవిధంగా క్రీస్తు మాదిరిని అనుసరించాలి? దేవుని ఆత్మ విశ్వాసిలో ఉంటుంది అని పౌలు భక్తుడు నేర్పిస్తున్నాడు.

పౌలు భక్తుడు యౌవన క్రైస్తవులకు వ్రాస్తున్నాడు, నీవు ఏది ఏమైనా శరీరములో లేవు కాని ఆత్మలో ఉన్నావు, నిజానికి దేవుని ఆత్మ నీలో నివసించుచున్నది. ఎవరైతే క్రీస్తు ఆత్మను కలిగి లేరో వారు క్రీస్తు సంబంధులు కారు. మనము పరిశుద్ద జీవితమను మన సొంత శక్తి చేత కాదు, పరిశుద్ధాత్మ దేవుని సహాయముతో జీవిస్తాము.

పౌలు యొక్క సాక్ష్యమే ఈ మార్పును సూచిస్తుంది. తన సొంత శక్తిచేత ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను నెరవేర్చుటకు ప్రయత్నించిన విషయమును పౌలు భక్తుడు చూపిస్తున్నాడు, ఆసమయములో తనకు కోరిక ఉన్నది గాని చేయుటకు అధికారము లేదు అని గుర్తుచేస్తున్నాడు. "కావున ఇకను దానిని చేయునది నాయందు నివసించు పాపమే

గాని నేను కాదు.'' (రోమా 7:17).

నీతిని సంపాదించుటకు పౌలుభక్తుడు ప్రయత్నించిన ప్రయత్నము ఓడిపోయింది.

ఎప్పుడైతే పౌలు భక్తుడు యేసుప్రభువును కలిసినాడో ఆయన సాక్ష్యము మారిపోయింది, "నేను కాదు నాలో ఉన్న పాపము", నేను కాదు క్రీస్తే" ఇప్పుడు పౌలు భక్తుడు జీవించుచున్న విజయవంతమైన జీవితము క్రీస్తుతో జీవించుచున్నాడు కాబట్టే !

పౌలు భక్తుడు కొరింథీయులను ఈవిధంగా ప్రోత్సహిస్తున్నాడు, యేసుప్రభువు మీలో ఉన్నాడని మీరు ఎరుగరా? క్రీస్తు మనలో జీవించుచున్నాడు కాబట్టి మనము క్రీస్తును పోలి ఉండగలము, క్రైస్తవజీవితమును గూర్చి లూథరన్ వేదాంతపండితుడు డైట్రిక్ బొంతోఫర్ ఈ విధంగా చెపుతారు క్రైస్తవునిగా ఉండుట అంటే ఇంతకుముందు "పాత వ్యక్తిత్వముతో నిండి ఉండి ఇప్పుడు క్రీస్తుతో నిండియుండుట,''

క్రీస్తు ప్రభువు మనలో నివసించుచున్నాడు, మరియొక విధంగా చెప్పాలంటే మనము క్రీస్తులో ఉన్నాము, యేసుప్రభువుకు ప్రతినిధిగా ఒక మాదిరి పౌలు భక్తుడు, ఈ భక్తుడు కొన్ని మాటలను ఉపయోగిస్తున్నాడు, ''క్రీస్తులో '' ''ఎవరిలోనైతే '' ''కుమారునిలో'' ఈ మాటలన్నియూ 150సార్లు ఉన్నాయి, ఈ స్థానమును పౌలు భక్తుడు మరలా మరలా క్రైస్తవజీవితము యొక్క మర్మముగా చెపుతున్నాడు, క్రీస్తుద్వారా దినదిన విజయము మనకు కలుగుతుంది.

మన పాత జీవితము ఆదాములో ఉన్నది, క్రొత్తజీవితము క్రీస్తులో ఉన్నది. పునరుత్థానుడైన ప్రభువు శక్తిని బట్టి దినదినము పాపముపై విజయమును పొందుకుంటాము.

ఆదాములో ఉండగా చీకటిలో నడచినాము, క్రీస్తులో మనము
వెలుగులో నడుస్తున్నాము.
ఆదాములో మనము పాపమునకు దాసులము, క్రీస్తులో మనము
నీతికి దాసులము.
ఆదాములో మనము శరీరమును బట్టి ఆనందిస్తాము, క్రీస్తులో
మనము సృష్టికర్త పోలికలోనికి మారునట్లు నూతనత్వమును
ధరించుకుంటాము.

విజయవంతమైన జీవితమునకు దీనిని అర్థం చేసుకొనుట కొంచెం కష్టము, ఆదాములో మనలను మనము చూసుకున్నట్లయితే, క్రీస్తులో మనము పాపము మీద విజయవంతమైన జీవితమును జీవిస్తాము. కొలస్సీయులకు పరిశుద్ధత యొక్క రహస్యమును పౌలు భక్తుడు చెప్పినాడు, యేసుప్రభువును మనము అంగీకరించినప్పుడు ఆయనలో మనము నడుస్తాము, మనము ఎప్పుడైతే క్రీస్తులో నడుస్తామో పరిశుద్ధులుగా చేయబడతాము.

కొంతమంది ఏమనుకుంటారంటే రోగమునకు విరుగుడుగా ఈ పవిత్రత ఉంటుంది అని అనుకుంటారు, అనగా పాపమునుండి విడిపింపబడుటకు లే ఎదుర్కొనుటకు పరిశుద్ధత అవసరము అని అనుకుంటారు.దేవుడు మనలనుపరిశుద్ధ పరచిన తరువాత వారు తమ సొంత బలము చేత పరిశుద్ధముగా జీవిస్తాము అని అనుకుంటారు.

క్రీస్తులో జీవించుట తప్ప వేరే ఏ పతమును మనకు బైబిల్ ఇవ్వదు.మనము క్రీస్తులో పరిశుద్ధులము, మనము క్రీస్తు యేసులో ధర్మశాస్త్ర సంబంధమైన పాపమునుండి మరణమునుండి విడుదలపొందుతాము, మనము క్రీస్తులోపవిత్రులుగా చేయబడినాము, మన సొంత ప్రయత్నము చేత యేసుప్రభువును అనుకరించుటద్వారా పరిశుద్ధత రాదు,క్రీస్తును మనలో జీవించుటకు అనుమతించినట్లయితే మనము పరిశుద్ధులముగా ఉంటాము, అతిశయించువాడు క్రీస్తునందే అతిశయించవలెను. (1కొరిం. 1:31).

పౌలు భక్తుడు ఈ విధంగా సాక్ష్యమిస్తున్నాడు :

"నేను క్రీస్తుతో కూడా సిలువ వేయబడినాను, జీవించుచున్నది నేనుకాదు, క్రీస్తేనాయందు జీవించుచున్నాడు,నేను ఇప్పుడు శరీరముతో జీవించుచున్నది నన్ను ప్రేమించి ప్రాణమిచ్చిన దేవుని కుమారుని మీద విశ్వాసము వలన జీవిస్తున్నాను,''

(గలతీ 2:20).

పౌలు యొక్క సాక్ష్యమును ఈ విదంగా వివరించవచ్చు....

ఇప్పుడు శారీరకంగా నేను జీవించుచున్న జీవితము దేవునికుమారుని మీద విశ్వాసముతో జీవిస్తున్నాను, తన మరణము వరకు తాను తన జీవింతాన్ని పొడిగించుకోవటం లేదు. తాను పరిశుద్ద జీవితాన్ని జీవిస్తున్నాని పౌలు భక్తుడు సాక్ష్యమిచ్చుచున్నాడు, తాను ఏవిధంగా పరిశుద్దజీవితాన్ని జీవించినాడు? దేవుని కుమారునియందు విశ్వాసముంచుట ద్వారా, పౌలు భక్తుడు ఎందుకు పరిశుద్దజీవితాన్ని జీవించగలిగినాడంటే, జీవించుచున్నది నేనుకాదు అని అనుకున్నాడు, నాలో క్రీస్తు జీవించుచున్నాడు అని అనుకున్నాడు.

యోహాను 15 అధ్యాయములో చెప్పినట్లు పౌలు భక్తుడు చెపుతున్నాడు,

"నేను నిజమైన ద్రాక్షావల్లిని తీగెలు మీరు, నేను ఎవనియందు నిలుచుదునో ఎవడు నాయందు నిలుచునో వాడు బహుగా ఫలించును, నాకు వేరుగా మీరు ఏమి చేయలేరు. (యోహా 15:5),

పరిశుద్దత అనేది యేసుప్రభువుకు వేరుగా పొందుకునేది కాదు, పరిశుద్దత కొరకు సంబందమును కలిగిఉండాలి, మనము ఆయనలో నిలచియుండాలి, యేసుప్రభువు ద్వారానే మనము పరిశుద్ద జీవితాన్ని జీవించగలము, మనము పరిశుద్ద దేవున్ని కలిగి యున్నాము, మనము ఆయనలో నడచినట్లయితే పరిశుద్దులముగా ఉంటాము,

"నీవు మరణించావు నీ జీవము క్రీస్తుతో కూడా దేవునియందు దాచబడియున్నది, "( కొలస్సి 3:3), శక్తి చేత ఈ పరిశుద్దతను సంపాదించుకోలేము, పరిశుద్ద జీవితము క్రీస్తు యేసునందు దేవునిలో దాచబడింది, యేసుప్రభువుని మనస్సు కలిగి నడచుట ద్వారా పరిశుద్ద జీవితాన్ని జీవించగలము, క్రీస్తులో మనము నడచుచున్నప్పుడు ఈ పాపపూరితమైన లోకంలో పరిశుద్దముగా జీవించుట సాధ్యమైతుంది, మనము మన దైనందిన జీవితంలో పరిశుద్దముగా జీవించుటకుశక్తిని పొందుకుంటాము, ఇదే పరిశుద్ద జీవితము జీవించుట అనగా అర్థం.

**పరిశుద్దతను కార్యాచరణలో : విజయవంతమైన జీవితమును జీవించుట**

పరిశుద్ద జీవితము యొక్క వర్తమానము చాలా అందమైనది, ఏది ఏమైనా ఒక వైద్యుడు తన జీవితంలో కార్యరూపకంగా విలువలతో జీవించలేడు, ఇష్టపూర్వకముగా చేయుచున్న పాపముపై విజయమును సాదించుట సాధ్యమేనా? లేక పరిశుద్దమైన జీవితము జీవించు వర్తమానము కలయేనా?

♦ పాపముపై విజయము సాధ్యమేనా?

అయినను మనలను ప్రేమించిన వాని ద్వారా మనము వీటన్నిటిలో విజయము పొందుచున్నాము, (రోమా 8:37), క్రీసులో ఈ విజయము పాపముపై విజయము సాధించే శక్తినిస్తుంది. దినదినము మనము పాపముపై విజయము పొంది జీవించగలిగితే, మరి ఎందుకు అనేకమంది క్రైస్తవులు విజయవంతమైన జీవితాన్ని జీవించుటలేదు? ఆత్మీయకంగా ఓడిపోవుటకు గల కారణాలు ఏమిటి?

• విజయవంతమైన జీవితము సాధ్యము అవుతుందని నమ్మకపోతే తప్పక మనము ఓడిపోతాము

కొంతమంది విజయవంతమైన జీవితమును జీవించరు అని నేను నమ్ముతున్నాను, ఎందుకంటే వారు విజయంవంతమైన జీవితం సాధ్యము అని నమ్మరు, వారు ఇష్టానుసారంగా చేయు పాపమును జయించలేము అని నమ్ముతుంటారు, కాబట్టే వారు ఎల్లప్పుడు పాపములోనే జీవిస్తారు, నీవు పాపముపై విజయవంతమైన జీవితాన్నిజీవించాలంటే యోహాను వ్రాసిన మాటలను సీరియస్‌గా తీసుకోవాలి, " మీరు పాపము చేయకుండునట్లు ఈ సంగతులు వ్రాయుచున్నాను, (1యోహా. 3:1), పాపముపై విజయవంతమైన జీవితం జీవించగలరని యోహాను నమ్మకముతో వ్రాస్తున్నాడు, విశ్వాసము వలని నిరీక్షణను మనము ఉచ్చరించినట్లయితే ఈ శోధనలను ఎదిరించగలము,

♦ ఇంతకుముందు ఉన్న ఆత్మీయజీవితము పైన లేక సంఘముపైన ఆధారపడినట్లయితే మనము ఓడిపోతాము.

కొంతమంది ఈవిధంగా అనుకుంటారు, పరిశుద్దత అనేది ఒకేసారి కలిగే అనుభవమే గాని ఎప్పటికి ఉండే క్రమమైన ప్రయత్నము కాదు, ఒక్కసారే సాక్ష్యమును ఇస్తారు అని వారు నమ్ముతారు, విశ్వాసమును బట్టి దేవుడు నా

మనస్సును పరిశుద్ధముగా చేసినాడు, ఇంకా జరుగుటకు ఏమీలేదు, ఏది ఏమైనా పౌలు భక్తుడు చెప్పినట్లుగా మనము ఆ మార్క్ వైపుకు కొనసాగుతూ ఉండాలి, పాపము మీద విజయము కలగాలి అంటే క్రమమైన జీవితము అవసరము, నేను ఎల్లప్పుడు పాపమునకు కాదు అని చెప్పినట్లయితే దేవునికి అవును అని చెప్పగలను,

యేసుప్రభువుని శోధనను గూర్చిన వర్తమానములో ముగింపుకు వచ్చేసరికి యేసుప్రభువు ఆ శోధనపై జయమును పొందుకుంటాడు, లూకా ఒక ప్రాముఖ్యమైన ప్రకటనతో ముగిస్తాడు, ఎప్పుడైతే సాతాను తన శోధనను ముగిస్తుందో దాని సమయము ఉన్నంతవరకు అది శోదిస్తుంది, యేసుప్రభువు శోదించబడుట ఇది ముగింపుకాదు, తరువాత కలిగిన శోదనలు రచయితలు వ్రాయనప్పటికి, లూకా ఈ విదంగా చెపుతున్నాడు సాతానుడు మరలా యేసుప్రభువును శోదించుటకు ప్రణాళిక వేసినాడు,

మనము ఎన్నడు పరిపోని పరిపూర్ణ స్థితిలోనికి వెళ్ళిపోయినామని మనము ఎన్నడు అనుకోకూడదు, దీనికి బదులుగా మన శరీరములను, మనస్సును ఎల్లప్పుడు కాపాడుకోవాలి, మనము మన కవచమును క్రిందపడవేసినప్పుడు మనపై దాడిచేయాలని అనుకుంటుంటాడు, పరిశుద్దజీవితమునకు జాగ్రత్తకలిగిన నడవడిక అవసరము.

ఆత్మీయ విజయము కోసము సమాజము యొక్క స్థితిపై ఆధారపడే శోధన కాపరులకు నాయకులకు రావచ్చు, మన ప్రసంగములో సత్యము ఉన్నదికాబట్టి దేవుని అభిషేకము మనపై ఉన్నది గనుక మనము పడిపోము అనే అని ఊహించవచ్చు. ఏది ఏమైనా ఆదివారమున ప్రసంగించి సోమవారమున శోధనలో పడిపోయే అవకాశం ఉంది, మనకు ఇంతకు ముందున్న అనుభవాలపైగాని సంఘములోని స్థానముపైగాని మనము ఆధారపడకూడదు.

♦ మనము మన సొంత శక్తిపై ఆధారపడి మన క్రైస్తవజీవితమును జీవించుటకు ప్రయత్నిమచినట్లయితే ఓడిపోతాము

విజయము అనేది మన సొంత శక్తి మీద ఆధారపడి కాదుగాని పరిశుద్ధాత్మ శక్తి వలన కలుగుతుంది. ఆత్మ యొక్కశక్తిని బట్టే మన దినదిన పరిశుద్ధ జీవితమును గడుపగలము. మన సొంత శక్తితో మనము ఆ గురిని చేరకోలేము, సాతాను శోధన పడగొట్టగలదా? పేతురు భక్తుడు, ఎవరు నిన్ను కాదనినా నేను మాత్రం కాదనని తన్ను తాను హెచ్చించుకున్నాడు, సాతాను యొక్క దాడిని తన సొంత శక్తి చేత ఎదుర్కొనగలగు అని అనుకున్నాడు, కాని తొందరగా తను పడిపోవుట చూడగలము.

ఏదిఏమైనా మనము ఆత్మయొక్క శక్తి క్రింద మనము నివసిస్తున్నాము. ఆయన మనకు శోధనలపై విజయమునిస్తాడు, ఆదే విధంగా యేసుప్రభువు కూడా ఆత్మ శక్తిలో శోధనను ఎదుర్కోన్నాడు. ఆత్మ శక్తిచేత శోధనను ఎదుర్కొనగలము.

కాపరులు సంఘనాయకులు తమ సొంత ప్రయత్నము చేత శోధించబడవచ్చు. బహిరంగ సభలలో పాల్గొన్నప్పుడు దేవునితో ఏకాంతముగా గడపలేకపోవుటలో పడిపోవచ్చు, దేవుని వాక్యమును భోదించుచుండగా దేవునితో వ్యక్తిగతంగా గడుపుచూ ఆయన యొద్దనుండి వినుట , దేవుని వాక్యముద్వారా ఆయనతో మాట్లాడుటకు మరచిపోతుంటాము.మన పరిచర్యా ప్రయత్నాలు దేవునితో ఉండే సంబంధము విషయములో ఆత్మ శక్తి చేత ఆత్మీయ విజయమును పొందుటలో ఓడిపోవద్దు,

♦ ఒక వేళ మనము పడిపోయినట్లయితే...

పాపముపై విజయవంతమైన జీవితము కొరకు యోహాను పిలుపునిస్తున్నాడు. నా చిన్నపిల్లలారా మీరు పాపము చేయకుండు నిమిత్తము ఈ సంగతులు వ్రాస్తున్నాను. ఆత్మీయ ఒటమి లేకుండా జీవించవచ్చు, ఏదిఏమైనా యోహాను భక్తుడు పాపములో పడిపోయిన వారికి విషయాన్ని చెప్పినాడు, పాపము చేసినట్లయితే మనకోసము విజ్ఞాపన చేయుటకు ఒక ఆదరణకర్త మనకు ఉన్నాడు. ఈ సమతుల్యత అవసరము - కొన్నిసార్లు ఇది నిర్లక్ష్యము చేయబడుతుంది.

ఒక ప్రక్క ఈ వచనపు ఒక భాగమునే తీసుకొనువారు కలరు, మీరు పాపము చేయకుండు నిమిత్తము మీకు ఈ సంగతులు వ్రాయుచున్నాను. ఇష్టపూర్వకమైన పాపమున విడచిపెట్టగలమని చెపుతుంటారు. ఏదిఏమైనా తమబలహీనతలలో పడిపోవువారికి ఏ వర్తమానము లేదు.

మరియొక ప్రక్క అనేకులు ఈ వచనములో ఒక భాగమున మాత్రమే తీసుకుంటారు. ఎవరైనా పాపము చేసినట్లయితే,

తౖడ్రి వద్ద నీతిమంతుడైన యేసుప్రభువు అను ఉత్తరవాది మనకున్నాడు. వీరు ఏమిచెపుతారంటే పరిశుద్ద జీవితము అసాధ్యము కాబట్టి మనము ఎల్లప్పుడు పాపములో పడుతూనే ఉంటాము.

యోహాను సరియైన సమతుల్యతను చూపిస్తున్నాడు. మొదటిగా విజయవంతమైన జీవితము సాధ్యము, నేనుశోధనకు స్పందించవలసిన అవసరములేదు. కాని రెండవదిగా నా బలహీనతలలో నేను పడిపోయినప్పుడు, నాకు ఉత్తరవాది ఉన్నాడు. నేను క్రైస్తవ జీవితమును కొనసాగించవచ్చు. నేను ఏమాత్రము కలత చెందనవసరం లేదు, దేవుడు నన్ను క్రమపరుస్తాడు, సమాధాన సంబంధమైన నీతి అను ఫలము ఫలించునిమిత్తము తండ్రి తన కుమారునికి శిక్షణ ఇచ్చునట్లు ఆయన నాకు శిక్షణనిస్తాడు. ఆయన పరిశుద్దతలో మనము పాలివారమగునట్లు మన మంచి కోసమే ఆయన మనలను శిక్షిస్తాడు.

దేవునిని సంతోషపెట్టుటకు మన సొంత శక్తిమీదే ఆధారపడమని సాతానుడు ప్రేరేపిస్తుంటాడు. మనము దేవుని చేత సమాధానపరచబడి ఆయన పిల్లలముగా మారినాము అన్న విషయాన్ని మరిపోవునట్లు చేయును.మనము ఎప్పుడైతే పాపము చేసామో  ఆ దేవుని కుమారుని మరణము చేత మనము సమాధానపరచబడినాము. అయితే దానికన్నా ఎక్కువగా మనము ఇప్పుడు మరి ఎక్కువగా సమాధానపరచబడినాము.ఆయన జీవము వలన మనము రక్షించబడినాము.

పాపులముగా మనము దేవున్ని సంతోషపెట్టలేము.తానే తన కుమారుని మరణము చేత మనలను తనకు సమాధానపరచుకున్నాడు. ఇప్పుడు ఇంకా ఎంతగా తాను బ్రతికియుండుట చేత రక్షింపబడతాము? కొంత మందివిశ్వాసము చేత దేవుని కృపవలన రక్షించబడినాము అని అంటారు.కాని నేను చెపుతున్నది ఏమనగా దేవుని ప్రేమకు పాత్రుడను గనుక రక్షించబడినాను.

ఇది ఒక తండ్రి ఈ విధంగాచెప్పినట్లు ఉండును,  నేను ఈ లోకమునకు తీసుకు వచ్చుటకు సరిపోయినతంగా నేను ప్రేమించినాను.  కాని నీవు నీ దినదిన జీవితపు ప్రదర్శన వలన నా ప్రేమను గెలచుకుంటివి, ఇది మనలను ప్రేమించే తండ్రి విధానము కాదు మరి ముఖ్యముగా మన పరలోకపు తండ్రి విధానము కాదు.

దీనికి బదులు నన్ను ఆత్మీయ జీవితములోనికి తీసుకువచ్చుటకు నేను దేవుని కృపపై ఆధారపడినాను.నేను ఆత్మీయకంగా జీవించుటకు దేవుని  కృపపై ఆదారపడినాను. ఒక వేళ నేను పడిపోయినట్లయితే మరలా నా ఆత్మీయ స్థితిని కాపాడుకొనుటకు నేను  దేవుని కృపపై ఆధారపడవలసి ఉన్నది.

## అతను ఆ రహస్యమును కనుగొన్నాడు

## హడ్సన్ టేలర్



ఆధునిక కాలములో  ప్రభావితం చేయు  ఒక మంచి మిషనరీ లేక పరిచారకుడు హడ్సన్ టేలర్, ఈయన చైనాలోని ఒక ఇన్‌లాండ్ మిషనరీ, ఇతను ఒక మెథడిస్ట్ మదర్ దార్వరా తన 17వ సం॥లో రక్షణ పొందినాడు, తాను మెడిసిన్ చదివి తన 21వ సం॥లో చైనాకు మిషనరీగా వెళ్ళినాడు,

తన 28వ సం॥రములో తనకున్న అనారోగ్యమును బట్టి ఇంగ్లాండుకు తిరిగి వచ్చినాడు. తరువాత 5సం॥రాలలో దేవుని చేత తెలియజేయబడి చైనాలోని వివిధ ప్రాంతాలలో సువార్త ప్రకటింపబడని స్థలాలలో మిషనరీలను ఏర్పాటు చేసినాడు. 34సం॥ములో తాను తన కుటుంబముతో కలసి 16 ఇతర మిషనరీ సమూహములతో తిరిగినాడు, మొదటి సమూహము చైనా నుండి ఇన్‌లాండ్‌లో పరిచర్య.

హడ్సన్ యొక్క ఒక ప్రాముఖ్యమైన మాట ఏమనగా దేవుని పనిని దేవుడు చెప్పిన విధముగా చేసినట్లయితే ఏమీ కొదువ ఉండదు. కొన్ని సార్లు ఈ ప్రకటనను ఆర్ధిక విషయాలకు వాడుకుంటుంటాము. కాని టేలర్  కు మాత్రం ఇది అంతకు మించి, దేవుడు తన చిత్తాన్ని నెరవేర్చుకొనుటకు కావలసిన డబ్బును, బలమును, విశ్వాసమును, సమాధానమును, మరియు అన్నియూ సమకూర్చుతాడు అని ఆయన నమ్ముతాడు. గత 5 డెకాడ్స చైనా ఇన్‌లాండ్ మిషన్‌నాయకునిగా



Image: "HudsonTaylorin1893", The Story of The China Inland Mission (1893), retrieved from https://commons.wikimedia.org/wiki/File:HudsonTaylorin1893.jpg, public domain.

హడ్సన్ ఈ వాగ్దానము నెరవేరుట చూసినాడు.

1869సం॥లో హడ్సన్‌టేలర్ తన ఆత్మీయ కొరత ఎంతో ఎక్కువగా పొందుకున్నాడు. తాను ఎన్నో శోధనలు,ఓటమిలు చూడవలసి వచ్చినది, తాను తన తల్లితో ఈవిధంగా వ్రాసినాడు, నేను కలిగి యున్న హృదయము ఎంత చెడ్డదో నేను ఎరుగుదును, మరియు నాకు తెలుసు నేను దేవునిని అతని పనిని తనకు సేవచేయుటను ఎంతగా ఇష్టపడుచున్నో నాకు తెలుసు, అయితే దేవుడు ఇంకా నేను ఆయనను ఆయన పనిని ప్రేమించి ఇంకా మంచిగాచేయుటకు దేవుడు నాకు సహాయము చేయనుగాక!

సెప్టెంబరు 4 1869సం॥ లో దేవుడు నూతనంగా కార్యము చేయుటకు తన ఆత్మను తనపై కుమ్మరించినాడని హడ్సన్ సాక్ష్యమిచ్చినాడు, తన తోటి సహోదరునికి ఈవిధంగా వ్రాసినాడు, దేవుడు నన్ను నూతనమైన వ్యక్తిగ చేసినాడు, దేవుని సన్నిధిలో తన నూతన జీవితమును గూర్చిన ప్రోత్సాహము తన సహోదరుడైన మెక్‌కార్తే కు చెపుతున్నాడు, టేలర్ తన సొంత ప్రయత్నముతో దేవుని సన్నిధినుండి లోతైన విశ్వాసమును పొందుటకు చూస్తున్నాడు, మెక్‌కార్తే ఈవిధంగా వ్రాస్తున్నాడు, - ఏవిధంగా మన విశ్వాసము బలపరచబడుతుంది? మన సొంత బలముచేతకాదు, గాని నమ్మకమైనవాని పైన ఆధారపడుటవలన పొందగలము.

టేలర్ తన సహోదరికి ఈవిధంగా వ్రాస్తున్నాడు.

నేను చదువుచుండగా మనము నమ్మకపోతే ఆయన నమ్మకత్వము అలుముకుంటుంది, నేను యేసుప్రభువు మైత్రి చూసినప్పుడు ఆయన ఈవిధంగా చెప్పినాడు, "నేను నిన్ను ఎన్నడు విడువను"

అక్కడు విశ్రాంతి ఉన్నది అని నేను అనుకున్నాను నేను ఆయనలో విశ్రాంతి పొందాలని ఆశించినాను, ఆయన నన్ను విడువనని, తనతో అంటుకట్టబడినాని వాగ్దానము చేయలేదా? నేను ఎన్నడు ఓడిపోనని చెప్పలేదా?

యేసుప్రభువు నన్ను విడచిపెట్టను అనుటయేకాదు, నేను ఆయన శరీరములో ఒక అవయవమై, ఆయన ఎముకలో ఒక ఎముక ఆయన మాంసములో మాంసము అయి ఉన్నాను అని చెప్పినాడు. కాని వేర్లు, కొమ్మలు,పూవ్వులు, ఆకులు, ఫలములు. ఆయన సూర్యరశ్మి, గాలి, మనము ఎన్నడు ఊహించని పదిరెట్లు ఎక్కువ కావలసినవాడై యున్నాడు. ఈ సత్యమును చూచుటకు ఎంతో సంతోషము. మీ యొక్క గ్రహింపుకూడా పెరగాలని ప్రార్థిస్తున్నాను, క్రీస్తుతోపు సంతోషాన్ని ఉచితముగా అనుభవించవచ్చు.

ఈ సమయములో టేలర్ క్రీస్తు వలే ఉండుట అనేది సొంత ప్రయత్నము వలన కాదుగాని ద్రాక్షావల్లియైన క్రీస్తులో కలసి ఉండుట వలన కలిగి ఉంటామని గ్రహించినాడు, ఇది దేవునిచే ఎరిగియుండుట ద్వారా కలుగుతుంది. ఆు కుమారుడు వ్రాస్తూ చాలా కాలము దేవునికి సమర్పించుకున్నాడు అని చెప్పినాడు. కాని ఇది ఇకలేకుండా క్రొత్తగా ఫలిస్తూ దేవునికి సమస్తము సమర్పించుకోవాలని అర్థం చేసుకున్నాడు.

ఇది కొంతకాలము మట్టుకు ఉండే అనుభవముకాదు. 30 సం॥ల తరువాత టేలర్ వెనుకకు తిరిగి ఈ విధంగా వ్రాస్తున్నాడు. మాటలచేత మనము పొందుకున్న ఆశీర్వాదాలు ఎన్నటికి మరచిపోకూడదు, యోహా. 4:14లో నేనిచ్చు జీవజలమును త్రాగువాడు ఎన్నటికిని దప్పికగొనడు, క్రీస్తు ఏమిచెప్పినాడో అది వాస్తవము అని మనము గ్రహించాలి, ఇక "ఎన్నటికి" అనగా "ఎన్నటికి" అని అర్థము, ఆ వరమును మనము అంగీకరించినప్పుడు, మన సంతోషము ఎక్కువగా ఉ ంటుంది, ఒక వేళ మనము అంగీకరించినప్పుడు పవిత్రపరచుట అనేది ఏదో సంపాదించేది, లేక సాదించేదికాదుగాని ఒక కృపావరముగా టేలర్‌కు అర్థమైంది.

దేవుని కృపతో నిండిన ఈ అనుభవము టేలర్ యొక్క మిగతా జీవితము సులభముగా సాగిపోనివ్వలేదు, తరువాత సంవత్సరము తన జీవితంలో చాలా కష్టతరమైనదిగా ఉన్నది, ఈ సంవత్సనములో అతని ఇద్దరు పిల్లలు చనిపోయారు, మరియ తన 33 సం॥లో చనిపోయింది, ఆ తరువాత చైనాలోని ఇన్‌లాండ్ మిషన్‌ను తిరుగుబాటు దారుడైన బాక్సర్ ద్వారా నడిపించాల్సి వచ్చింది, ఈ భయంకరమైన దినాలలో 79 మిషనరీలను చంపినారు,

కాని వీటన్నిటిద్వారా, దేవుడు టేలర్‌కు కావలసిన అన్నిటిని సమకూర్చుతున్నాడు. ఈ కష్టసమయములో ఒక

ఎపిస్కోపల్ ప్రీస్ట్ టేలర్ దగ్గరకు వచ్చి ఈ కష్టతరమైన సమయమును గూర్చి ఈవిధంగా వ్రాసినాడు , ఇక్కడ ఒక వ్యక్తి 60 సం॥లకు పూర్వము, మంచి భారమును కలిగియున్నాడు, ఎందుకు? టేలర్ ఒక ద్రాక్షవల్లి కొమ్మయై యుండి, దేవునిలో ఆధారపడినవాడు, ఈయన దేవుని బలముచేత ఆయన ఇచ్చు ఈవులపై ఆధారపడి జీవించుచు దేవునిని మహిమపరచుచున్నాడు.

ఈ అనుభవము టేలర్ ఆత్మీయ ఎదుగుదలకు ఉన్న చివరి అంకము కాదు. లేదా ఇక ఏమీ చేయనవసరము లేదని ఊరుకున్న వ్యక్తి కాదు, ప్రతీ రోజు తన పరిచర్యను కొనసాగిస్తున్నాడు, టేలర్ తన పరిచర్యను ప్రారంభించుటకు ముందు 2 గం॥ ప్రార్థన చేసి బైబిల్‌ను చదివేవాడు. పౌలువలే మనకు ఉంచిన గురివైపనకు వెళ్ళాలి అని గ్రహించినాడు. అయితే ఆ ప్రయత్నము టేలర్ శక్తితో కాక, దేవుని శక్తితో అయి ఉండాలి, తాను లేచి దేవుని సన్నిదికి వెళ్ళుటకు కూడా దేవుని కృప బలపరచాలి అని టేలర్ గ్రహించినాడు. తాను క్రీస్తువలే ఉండగలడు ఎందుకంటే తాను క్రీస్తులో ఉన్నాడు కాబట్టి.

టేలర్ కుమారుడు తన ప్రార్థన, వాక్యానుసారమైన జీవితాన్ని జ్ఞాపకము చేసుకున్నాడు. క్రీస్తులో ఆనుకొనుట అనగా ఆత్మీయ ఎదుగుదలను నిర్లక్ష్యము చేయుట కాదు.

అతనికి విజయరహస్యము తన జీవితాన్ని దేవుని ముందుంచుట, గంటలతరబడి దేవునితో సహవాసము, తాను ఆత్మల సంపాదన గురించి వేచియుండుట ద్వారా ప్రార్థన జీవితము, మరియు వాక్యము ద్వారా పోషించబడుట అనే రహస్యాన్ని కనుగొన్నాడు. మిస్టర్ టేలర్ కు ఇది అంత సులభముగా లేదు, తన జీవితంలో ప్రార్దనను మరియు వాక్యధ్యానమును కలిగి ఉండుట ప్రాముఖ్యమని ఎంచినాడు.

కొన్నిసార్లు ఒక పెద్దరూములో ఒక మూలన తన తండ్రి కొరకు మరియు వారికొరకు ఏర్పాటు చేసుకునేవారు, అతనికి ఒక స్థలము కొన్ని కర్టన్స్ వేసుకొని నిద్రపోయిన తరువాత సాద్యమైనంత వరకు తెచ్చేవారు, వారు పరుగెత్తి అలసిపోయిన తరువాత ఒక చిన్న కాండిల్ వెలుతురులో ఈవిధంగా విన్నారు మిస్టర్ టేలర్ ఏది ఏమైనా నీవు అలపోయి, వారి రెండుచేతులలో ఎల్లపుడు బైబిల్స్ పోయబడుతున్నాయి, సాధారణంగా తాను 2 నుండి 4 గం॥ల వరకు ప్రార్దనకు సమయమును కేటాయించేవాడు, తాను దేవుని పై ఆధారపడుటలో కొంత ఆటంకము కలిగినప్పుడు, తన పరిచర్యలో క్రమముగా బైబిల్ చదువుట మరియు ప్రార్థించుట కష్టతరమైన విషయముగా మిస్టర్ టేలర్ కనుగొన్నాడునీవు వాక్యమును ద్యానించుటకు సిద్దపడినప్పుడు ఏదైనా చేయుటకు సాతానుడు ఎప్పుడు ఒక పని కలిగి ఉంటాడు,

ఈదినము 1600మంది మిషనరీలు ఓ. ఎమ్. ఫ్. ఇంటర్ నేషనల్ కోసం పనిచేయుటకు ఉన్నారు. చైనీస్ ఇన్‌లాండ్ పరిచర్య విజయం ఏమనగా ఈ పరిచర్యద్వారా అనేకమంది చైనీస్ దేవునిలోకి నడిపించబడినారు, ఇది దేవునితో నడచిన ఒక వ్యక్తి యొక్క ఫలమై యున్నది.

**పాఠము - 10 ఒక్క పేజీలో ....**

√ ప్రతీ క్రైస్తవుడు పరిశుద్దముగా ఉండుటకు అపోస్తులలు పిలుపనిచ్చారు.

√ పరిశుద్దముగా ఉండుట అనగా క్రీస్తువలే ఉండుట

■ పరిశుద్దముగా ఉండుట అనగా పరిశుద్దమైన హృదయమును కలిగిఉండుట : క్రీస్తులాంటి హృదయము, మనస్సు

■ పరిశుద్దముగా ఉండుట అనగా పరిశుద్ద చేతులు కలిగిఉండుట : క్రీస్తులాంటి మనస్తత్వము.

■ పరిశుద్దముగా ఉండుట అనగా క్రీస్తులాంటి ప్రేమను కలిగిఉండుట.

√ మన అనుదిన జీవితములో పరిశుద్దత ఎలా ఉంటుందో పత్రికలలో చూపిస్తున్నాయి.

■ నీవు పరిశుద్దముగా చేయబడినావు, నీవు పరిశుద్దునిగా ఉండుటకు చేయబడినావు.

■ నీవు పరిశుద్దుడవు : పరిశుద్దముగా జీవించాలి.

■ దేవుడు నిన్ను పరిశుద్ధునిగా చేసినాడు, నీవు పరిశుద్ధత పట్ల ఆసక్తిగా ఉండాలి.

√ మనలో నివసించుచున్న పరిశుద్ధాత్మద్వారా పరిశుద్ధముగా నివసించుటకు బలపరచబడుచున్నాము.

√ క్రీస్తులో మనము పరిశుద్ధ జీవితమును జీవించుచున్నాము. మన పాత జీవితము ఆదాములో ఉన్నది మనమ నూతన జీవితము

క్రీస్తులో ఉన్నది.

√ మన పరిశుద్ధ జీవితము ద్రాక్షావల్లిలో అంటుకట్టబడుటతో కొనసాగుతున్నది.

## పాఠము ఎసైన్మెంట్

1) "క్రీస్తు వలే ఉండుట" అనే అంశముతో ఒక వర్తమానమును తయారుచేయుము. వ్యతిరేకమైన రెండు స్వభావములు కలవు, ఆదాములో జీవించుట, క్రీస్తులో జీవించుట, పాపములో విజయము సాదించుటకు క్రీస్తులో ఉన్న జీవితం ఏవిధంగా మనమలను బలపరుస్తుందో తెలియజేయుము.

2) ఫిలిప్పీ. 2:1-5 ను ఉటంకిస్తూ తరువాత తరగతిని ప్రారంబించుము.

# పాఠము -11

## పరిశుద్ధత అనేది దేవునితో విడిపోని సహవాసము

**పాఠము యొక్క లక్ష్యములు :**

ఈపాఠము ముగిసే సరికి విధ్యార్ధి తప్పకుండా..

1) నెరవేర్చబడిన దేవుని ప్రవచనాత్మకమైన వాగ్దానమును బట్టి సంతోషించుట

2) సంఘము యొక్క సహవాసము అనేది పరలోక సహవాసమునక సిద్ధపరచునది అని గ్రహించుట

3) పరిశుద్ధత కలిగియుండుటలో ఎదుగుటకు బలము కలిగునట్లు స్థానిక సంఘ కార్యక్రమాలకు కట్టుబడియుండుట

4) ప్రక .21:2,3 వచనాలను కంఠస్థంచేయండి.

**యోహాను : దేవుని ప్రణాళిక నెరవేరుట చూసిన వ్యక్తి**

ఏజీన్ సముద్రములోని పత్మాసు దీవికి పంపబడినాడు. ఇది ఒక అందమైన సౌత్ ఫసిఫిక్ లోని కరేబియన్ దీవి కాదు, అది చెరసాలతో కూడిన దీవి. పత్మాసు ఎవరూ లేని ఎడారి ప్రాంతము. అక్కడ దేవుని ప్రియమైన శిష్యుడు ఒంటరిగా చెరలో జీవించుట చూడవచ్చు,

యోహాను చాలా వృద్ధాప్యములో ఉన్న వ్యక్తి, ఇతను దేవునిని యదార్ధముగా సేవించి, మాదిరిగల పరిశుద్దమైన జీవితము కలిగినవాడు.

ఎఫెస్సు సంఘములో పరిచర్య చేసినాడు, యేసుప్రభువు తల్లిని తన సొంత తల్లిగా చేర్చుకొని పోషిస్తూ కేర్ తీసుకున్నాడు, మరియు ఆసియా ప్రాంతమంతయూ సువార్త ప్రకటించినాడు.

వయస్సు పరముగా చూస్తే ఎక్కువకాలం బ్రతికిన చివరి శిష్యుడు యోహాను, ఇతను పత్మాసుకు ఒంటరిగా ఉండి దేవునిని పనిని చయుటకు తరలింపబడినాడు. యేసుక్రీస్తు ప్రభువు పరమునకు కొనిపోబడిన దాదాపు 60 ఏండ్ల తరువాత దేవుని దినమున దేవుని స్వరమును వినినాడు.

ఎప్పుడైతే ఆ స్వరము వైపుకు తిరిగినాడో, తనకొరకు ప్రాణము పెట్టిన యేసుప్రభువును చూసినాడు, " ఆయన తలవెంట్రుకలు తెల్లని ఉన్నిని పోలినవై హిమమంత దవళముగా ఉండెను, ఆయన నేత్రములు అగ్ని జ్వాలలవలే ఉండెను, ఆయన పాదములు కొలిమిలో పుటము వేయబడి మెరయుచున్న అపరంజితో సమానమై యుండెను, ఆయన కంఠస్వరము విస్తార జలప్రవాహముల ధ్వనివలే ఉండెను, ఆయన ముఖము మహా తేజస్సుతో ప్రకాశించుచున్న సూర్యునివలే ఉండెను. "ఆయన తండ్రియొద్దనుండి బయలు దేరి కృపా సత్యసంపూర్ణుడుగా మనమద్య నివసించెను."(యోహా. 1:14).

ప్రకటనగ్రంథములో దేవుని ప్రణాళిక నెరవేర్పునుచూచుటకు మనము ఆకాశములగుండా ప్రయాణము చేద్దాము పరిశుద్దులు పరిశుద్ధ దేవునితో విడిపోని సహవాసములో నిత్యము జీవిస్తారు.

**పరిపూర్ణమైన ప్రపంచము**

♦ పరిపూర్ణమైన ప్రపంచము పోగొట్టుకొనుట

ఈ పాటము యొక్క ప్రారంభములో నేను ఒక విషయాన్ని మిమ్ములను అడుగుతున్నాను, అదేమనగా సృష్టి తరువాత ఏదేను వనము ఎవిధంగా ఉన్నదో ఊహించండి. అది పరిపూర్ణమైన ప్రపంచము, నీరు, ఫలములు, వృక్షములు అన్నిచోట్ల ఉన్నాయి. అది పాపము గాని దాని ప్రభావము లేని ప్రపంచము, ఏభాధ కన్నీరు, మరణము లేని ప్రపంచము, మరి ముఖ్యముగా దేవునితో మానవుడు పరపూర్ణమైన సంబంధమును కలిగియున్న పరిపూర్ణ ప్రపంచము. సృష్టికర్తనుండి ఏదీ మానవున్ని విడదీయలేని స్దితి.

విచారమేమిటంటే, పాపము ఈ పరిపూర్ణమైన ప్రపంచమును చెడగొట్టినది, పుష్పముల మద్య ముండ్లు మొలిచాయి, సమాధానకరమైన జంతువులన్నియూ భయంకరమైన క్రూరమృగములుగా మారినాయి, మానవుడు బాధను, మరణమును

అనుభవించుట ప్రారంభించినాడు, మరిముఖ్యముగా దేవునితో మానవునికి ఉన్న సంబంధము చెడిపోయింది, ఈ పాపమును బట్టి మానవుడు ఏదేను వనమునుండి జీవవృక్షమునుండి వెలవేయబడినాడు, సాతాను ప్రత్యక్ష్యమై దేవునిని తనజనులకొరకైన ఆయన ప్రణాళికను చెడగొట్టింది.

♦ ఒక పరిపూర్ణమైన ప్రపంచమును వాగ్దానము చేయబడుట

కాని ఇది ముగింపుకాదు, లేఖనములన్నిటిలో తన వలే తన ప్రజలను తయారుచేయుటకు తన ప్రణాళికను చూపించినాడు. ఆయన కోరిక ఏమనగా పరిశుద్దులను సృష్టించుట, పాతనిబంధనలో తన ప్రజలను పరిశుద్దులుగాచేసుకొని తరిగి తన పరిశుద్ద స్థలములలోనికి తీసుకువస్తానని ప్రవక్తలద్వారా వాగ్దానము చేయబడింది. ఈ వాగ్దానాల నెరవేర్పు విషయమై ఈ ప్రకటక రచయిత మరలా మరలా తెలియజేయుచూ వచ్చినాడు.

తన పరిశుద్ద ప్రజల మధ్య ఆయన నివశించుట యెహెజ్కేలు చూసినాడు.

నా మందిరము వారికి పైగా ఉండును, నేను వారి దేవుడనై యుందును వారు నాకు జనులై యుందురు.మరియు వారి మధ్య నా పరిశుద్ద స్థలము నిత్యము ఉండుటను బట్టి యెహోవానైన నేను ఇశ్రాయేలీయులను పరిశుద్ద పరచువాడనని అన్యజనులు తెలిసికొందురు.(యెహే.37:27,28).

దేవుడు ఇశ్రాయేలీయులను పరిశుద్దపరుస్తాడు, ఆయన తన ప్రజలను పరిశుద్దపరచును, ఆయన తన ప్రజల మద్య నివసించును, మరియు వారు తన ప్రజలై యుందురు, యెహేజ్కేలు యొక్క వాగ్దానము ప్రకటన 21:3 లో నెరవేరింది.

ఇదిగో దేవుని నివాసము ప్రజలతో కూడానున్నది. ఆయన వారితో నివసించును, మరియు వారు ఆయన ప్రజలై యుందురు, దేవుడు తానే వారిమద్య వారి దేవుడుగా ఉంటాడు.

ఎప్పుడైతే దేవుడు తన పరిశుద్ద ప్రజలతో నివసిస్తాడో అప్పుడు ఆ దేవుని ప్రణాళిక సంపూర్ణముగా నెరవేరతుంది. యెహేజ్కేలు, జకర్య ఏ ప్రవచనాలనైతే ప్రవచించారో అవి సంపూర్ణముగా నెరవేరినాయి. దేవుడే వాగ్దానము చేశాడు నేను మీమద్యనివసిస్తాను.

జకర్య 3వ అధ్యాయములో దేవుని ప్రజలకొరకైన దేవుని ప్రణాళిక ఇవ్వబడింది. జకర్యా దర్శనములో ఇశ్రాయేలీయుల అపవిత్రతకు సాదృశ్యంగా ప్రధానయాజకుని అంగీ మురికిగా ఉన్నది. ఏదో ఒక రోజున దేవుడు తన ప్రజల అపవిత్రతను తీసివేస్తాడు. ఇశ్రాయేలీయుల వస్త్రాలు ఏదో ఒక రోజున మంచి తెల్లని వస్త్రాలు ధరించబడతాయి. దేవదూత దగ్గర నిలిచియున్న వారిని పిలచి ఇతని మైలబట్టలు తీసివేయుడని ఆజ్ఞాపించి నేను నీ దోషమును పరిహరించి ప్రశస్తమైన వస్త్రములతో నిన్ను అలంకరించుచున్నాను అని సెలవిచ్చెను. (జక. 3:4)

చివరి వచనములో జరక్య ఒక మంచి పఠమును మనకు పాతనిబంధనలో ఇచ్చినాడు,

"ఆ దినమున గుఱ్ఱములయొక్క కళ్ళెముల మీద యెహోవాకు ప్రతిష్టము అని వ్రాయబడును, యెహోవా మందిరములోనున్న పాత్రలు యెహోవా బలిపీఠము ఎదుటనున్న పళ్ళెములవలె ప్రతిష్టములుగా ఎంచబడును. యెరూషలేమునందును యూదా దేశమందును ఉన్న పాత్రలన్నియు సైన్యములకు అధిపతియగు యెహోవాకు ప్రతిష్టములగును, బలిపశువులు వధించువారందరూ వాటిలో కావలసినవాటిని తీసికొని వాటిలో వండుకొందురు, ఆదినమును కానానీయుడు (వర్తకుడు) ఇకను సైన్యములకు అధిపతియగు యెహోవా మందిరములో ఉండడు. (జక 14:20, 21).

" అది పాగా మీద ఉండునట్లు నీ సూత్రముతో దానిని కట్టవలెను, అదిపాగా ముందటి వైపున ఉండవలెను. తమ పరిశుద్దమైన అర్పణలన్నిటిలో ఇశ్రాయేలీయులు ప్రతిష్టించు పరిశుద్దమైన వాటికి తగులు దోషములను అహరోను నొసట ఉండవలెను. వారు యెహోవా సన్నిదిని అంగీకరించబడునట్లు అది నిత్యము అతని నొసట ఉండవలెను." (నిర్గ 28:36,38)

♦ పరిపూర్ణమైన ప్రపంచము తిరిగిపొందుకొనుట

పరిపూర్ణమైన ప్రపంచమును బైబిల్ ప్రారంభములోనే వివరించుచున్నది, అయితే పడిపోవుట వలన అది

పోగొట్టుకున్నారు. ఈ భాగము చివరిలో ఎవరైతే ఆయన రాజ్యమును తమ హృదయములలోకి ఆహ్వానిస్తారో,వారి జీవితంలో ఈ ప్రణాళిక నెరవేరుతుంది.

దేవుని పరిశుద్ధ జనమునకు పరిశుద్ధ పట్టణము సిద్దముగా ఉన్నది.

ఏదేను తోటవలే మంచి పుష్పములు, చెట్లు, మంచి ఫలములతో పరిపూర్ణ ప్రపంచము నిండియుంటుంది, ప్రతీ ఒక్కటీ అందముగా ఉంటుంది.

" మరియు స్పటికము వలే మెరయునట్టి జీవజలముల నది దేవుని యొక్కయు గొఱ్ఱెపిల్ల యొక్కయు సింహాసనము యొద్దనుండి ఆ పట్టణపు రాజవీధిమధ్యను ప్రవహించుట లేక (బయలువెళ్ళుట) ఆ దూత నాకు చూపెను, నదియొక్క ఈవలను ఆవలను జీవవృక్షము ఉండెను, అది నెలనెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును, ఆ వృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థపరచుటకై వినియోగించును." ( ప్రక 22:1,2).

పాపమును బట్టి మానవుడు ఏదేను తోటలోనుండి మరియు జీవవృక్షమునుండి వెలివేయబడినాడు, ప్రకటనలో జీవవృక్షము మరలా మనకు అందుబాటులో ఉంటుంది.

ఇది పాపములేని ప్రపంచముగా ఉంటుంది, చదువువారు ఈ ప్రకటన గ్రందపు మధ్యలో భయపడిపోతారు, ఈ అధ్యాయాలన్ని ఈ భూమిపై దేవుని యొక్క తీర్పులు వివరించబడినాయి.అనేక చదువరులు ఈ అద్యాయాలను విడచిపెట్టి పరలోకపు అందాన్ని గూర్చి చదువుతుంటారు, ఏది ఏమైనా, ఆ పుస్తకము యొక్క మధ్య అద్యాయాలను నిర్లక్ష్యంచేయకూడదు. ఎందుకనగా పరిశుద్ధ జనము విడదీయలేని సంబంధమును పరిశుద్ధ దేవునితో కలిగి ఉండబోతున్నారు. పాపముయొక్క శక్తి విరిగిపోతుంది.

సాతాను దేవుని ప్రజలను అసహించుటను గూర్చి మనము ప్రకటనగ్రంధములో చూడగలము, పది కొమ్ములు, ఏడు తలలు కలిగిన ఒక క్రూరమృగము సముద్రములోనుండి పైకి వచ్చుట చూడగలము, ఆ క్రూరమృగమునకు పరిశుద్దులకు వ్యతిరేకముగా యుద్దము చేయుటకును, వారిని జయించుటకును అధికారమియ్యబడెను. కొంత సమయము సాతాను దేవుని పరిశుద్దులను ఓడించును, ఏదిఏమైనా చివరకు ఆ క్రూరమృగము నాశనమవుతుంది, చివరకు దేవుని పిల్లలు విజయము పొందుతారు, దేవుని ఉద్దేశము నెరవేర్చబడుతుంది.

పరిశుద్దుడైన దేవుడు సత్యమైనది మాత్రమే చేస్తాడు అని చరిత్ర అంతయూ చెపుతుంది, కీర్తనాకారుడు మొఱ్ఱపెట్టినప్పుడు న్యాయము తీరుస్తాడని పరిశుద్ధ దేవుడే నమ్మకమిస్తున్నాడు, దుష్టత్వము విషయమైసంతోషించు దేవుడవు కావు. పాపము నీతో నివసించదు, ప్రకటన గ్రంధములో హతసాక్షుల యొక్క ఆక్రందనను విన్నాడు," నాధాసత్యస్వరూపీ పరిశుద్దుడా యెందాక తీర్పు తీర్చకయు మా రక్తము నిమిత్తము భూని వాసులకు ప్రతిదండన చేయకయు ఉండునని బిగ్గరగా కేకలు వేసిరి.

న్యాయము గెలుస్తుందని దేవుని ప్రజలకు పరిశుద్ధ దేవుడు నిశ్చయతనిస్తున్నాడు, క్రైస్తవులు రోమా చేతిక్రింద నలిగిపోతున్నారని యోహాను భక్తుడు వ్రాస్తున్నాడు, పరిశుద్దత మరియు సత్యము భూమి యొక్క తీర్పు,ఒక దినమును దేవుని ప్రజలకు న్యాయము తీర్చునని అతను వాగ్దానము చేసినాడు, దేవుని ప్రజలందరూ నమ్మకముగా ఉండాలని ప్రకటన గ్రంధం తెలియజేయుచున్నది. దీనిని తెలిసికొని దేవుడు తన ప్రజలను కాపాడతాడు, సాతాను నశింపజేయుటకొరకు ప్రకటన చూస్తున్నది. దేవుని పరిశుద్దులు సమాధానముతో నివసిస్తారు.

పరలోకము పరిశుద్ధ పట్టణము, ఈ పట్టణములో పాపము గాని దాని ప్రభావము గాని ఉండదు," ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడచివేయును, మరణము ఇక ఉండదు, దు:ఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించిపోయెనని సింహాసనములోనుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని. (ప్రక.21:4).

కాని దీనికన్నా అద్భుతమైన ఒక విషయము ఉన్నది, ఏదేను తోటలోని ఒక మంచి భాగము ఏమనగా దేవునితో మానవునికి ఉన్న మంచి సంబంధము, లేక సహవాసము, ఏదేనుతోటలో ఆదాము హవ్వలు,దేవునితో నడిచేవారు, ముఖాముఖీగా వారు దేవునితో మాట్లాడేవారు, దేవునిని మానవునిని ఏదీ విడదీయలేదు, పరలోకములో మనము దేవునితో

సంపూర్ణ సహవాసమును కలిగిఉంటాము.

పరిశుద్ధ దేవునినుండి పరిశుద్ధప్రజలను ఎవరూ విడదీయలేరు,

" అప్పుడు ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడా ఉన్నది, ఆయన వారితో కాపురముండును, వారాయన ప్రజలై యుందురు, దేవుడు తానే వారి దేవుడైయుండి వారకి తోడైయుండును. (ప్రక. 21:3).

పరలోకరాజ్యము ఏవిధమైన బాధ, ఏడుపు, భయము లేక మరణము లేని స్థలమై యున్నదని యోహాను భక్తుడు తెలియజేయుచున్నాడు. చితను కలిగించే ప్రపంచము ఇక ఉండదు, ఈ నిత్యరాజ్యము దేవుని సన్నిధితో నిండియుంటుంది.

"ఇక మీదట శాపగ్రస్తమైనది ఏదియు దానిలో ఉండదు, దేవునియొక్కయు గొఱ్ఱెపిల్లయొక్కయు సింహాసనము దానిలో ఉండును, ఆయన దాసులు ఆయనను సేవించుచు ఆయన ముఖదర్శనము చేయుదురు, ఆయన నామము వారి నొసళ్లమీదయుండును, రాత్రి యికనెన్నడు ఉండదు, దీపకాంతియైనను సూర్యకాంతియైనను వారికక్కరలేదు, దేవుడైన ప్రభువే వారిమీద ప్రకాశించును, వారు యుగయుగములు రాజ్యము చేయుదురు (ప్రక 22:3-5).

పరిశుద్ధ జనము ఎల్లప్పుడు దేవునిని చూచుటకు ఇష్టపడుతుంటారు, మోషేభక్తుడు దేవునిని చూడాలని దేవునిని అడిగినాడు, కాని తన ముఖమును చూడలేకపోయినాడు. దావీదు భక్తుడుకూడా ప్రార్థించినాడు నేను ఎప్పుడు దేవుని సన్నిధిని కనపడుదునా? పరిశుద్ధులు దేవునిని చూస్తారు అని వాగ్దానము చేసినాడు, ఈ వాగ్దానము ప్రకటనలో నెరవేరింది. వారు దేవుని ముఖమును చూచెదరు, ఆయన పేరు వారి నుదుటన వ్రాయబడుతుంది.

తల్లి చనిపోయిన ఒక యువకునితో డల్లాస్ విల్లార్డ్ ఈవిధంగా చెప్పినాడు, ఒకరోజు రాత్రి తాను ఒంటరిగా ఉన్నాడు కాబట్టి భయపడి తన తండ్రి పడకగదిలో పండుకుంటాను అని అడిగినాడు, మధ్యరాత్రిలో ఆ బాలుడు లేచి తన తండ్రితో ఈ విధంగా అడిగినాడు, నీ ముఖము నావైపుకు తిరుగుతుందా? తండ్రి ఈవిదంగా సమాధానమిచ్చినాడు, అవును నా ముఖము నీ వైపుకు తిరుగుతుంది, ఆ బాలుడు సమాధానముతో నిద్రపోయినాడు, పరిశుద్ధులు పరలోకరాజ్యంలో దేవుని ముఖమును చూస్తారు, ఆయన ముఖము నిత్యము మన వైపే తిరిగి ఉంటుంది.మనము సమాధానము కలిగి ఉంటాము.

దేవుని ప్రణాళిక నెరవేరుతుంది, ఏదేనుతోట తిరిగి వస్తుంది, పరిశుద్ధ హృదయము మరియు చేతులు కలిగిన వారు, పరిశుద్ధ దేవునితో నిరంతరము ఉంటారు, ఇదే తన ప్రజలకొరకు దేవుడు కలిగిఉన్న ప్రణాళిక.

**పరిశుద్ధత అనేది దేవునితో విడిపోని సంబంధము**

యోహాను దేవుని ప్రజలైన వారికొరకు ఆయన దర్శనమును చూసినాడు, ఈ దర్శనము తన పరిశుద్ధ ప్రజలకొరకు ఉన్న పరిశుద్ధ పట్టణము. ప్రకటన గ్రంధములో మూడు స్థలాలలో పరిశుద్ధులు నివసించే పరిశుద్ధ పట్టణమును గూర్చి యోహాను తెలియజేసినాడు. ఇది పరిశుద్ధ దేవుని గృహము, పరిశుద్ధ దూతలు, పరిశుద్ధ ప్రజలు, ఈ అందమైన పట్టణము పరిపూర్ణమైన పరిశుద్ధత కలిగిన స్థలము, పరిశుద్ధులు మాత్రమే ఇక్కడ జీవిస్తారు.

ప్రకటన 21లో పరలోకమును గూర్చి అందముగా వ్రాయబడింది, కాని కొన్ని హెచ్చరికలు కూడా ఉన్నాయి.

" పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాదకులును, అబద్ధికులును, అగ్నిగంధకములతో మండు గుండములో పాలుపొందుదురు, ఇది రెండవ మరణము. ( ప్రక 21:8).

పరలోకరాజ్యము పరిశుద్ధపట్టణము, ఈ పట్టణమును నాశనము చేయుటకు ఏపాపమును ఈ పట్టణములోనికి అనుమతించడు. పాత ప్రసంగీకులు ఈవిధంగా చెప్పినారు, పరలోకము పరిశుద్ధులకొరకు ఏర్పాటు చేయబడినపరిశుద్ధ పట్టణము, పరిశుద్ధులు మాత్రమే ఈ స్థలములో ఆనందింతురు.

ఆకర్షణకు కేంద్రమైన దేవుని గొర్రెపిల్ల పట్టణములో స్వార్థపరులు ఆనంంచలేరు. పరిపూర్ణ పరిశుద్ధమైన ఈ పట్టణములో శారీరక సంతోషమును ఆపేక్షించువారు ఆనందచలేరు. దేవునిని ప్రేమించనివారికి, ఆయన ఆరాధనస్థలము ఎంతో విసుగుపుట్టించునదిగా ఉంటుంది, ఈ పరిశుద్ధ పట్టణము పరిశుద్ధులకొరకే అలంకరించబడింది. ఎందుకంటే

వారు పరిశుద్దులు కాబట్టి వారు నిరంతరము ఈ పట్టణములో జీవిస్తారు.

యెహెజ్కేలు యొక్క 40-48 వరకు ఉన్న వాగ్దానము నూతన యెరుషలేములో నెరవేరింది, ఏదిఏమైన చదువరులు యెహెజ్కేలు దర్శనముకు ప్రకటన గ్రంధమునకు గల తేడాను త్వరలో తెలుసుకుంటారు. యెహేజ్కేలు దర్శనములో దేవాలయము పట్టణమద్యలో నిలబడినది, నూతన యెరూషలేములో ఏ దేవాలయము లేదు. ఈ ఆలయమే దేవుని గొర్రెపిల్ల మరియు సర్వశక్తిగల దేవుడై యున్నాడు.(ప్రక 7:8), ఆ ఆలయము దేవుడు ఆ పట్టణమంతయూదేవుని పరిశుద్ధ స్థలము, ఇది పరిశుద్ధ దేవునికొరకు అయన ప్రజలకొరకు ఏర్పాటుచేయబడింది.

తిరిగిపొందుకున్న ఏదేను తోటలో మానవునితో దేవుని విడిపోని సంబంధం ఉంటుంది. అవమానమునకు ,భయమునకు కారకులైన ఆదాము హవ్వలు ఇక ఉండరు, మనము దేవుని ముఖమును చూస్తాము, పరిశుద్ధులు విడిపోని బంధముతో పరిశుద్దదేవునితో ఆనందిస్తారు.

పాతనిబంధనలో దేవుడు ఇశ్రాయేలీయులను యాజకరాజ్యముగాను పరిశుద్ధ దేశముగా ఏర్పాటుచేసుకున్నాడు, ప్రకటనలో సంఘమే దేవునికి రాజ్యము మరియు యాజకసమూహము, అనుకోనివిధముగా ఏ ఇశ్రాయేలు రాజ్యము, ఎంతో జనసమూహములతో కూడుకున్నదై లెక్కించలేనంతగా ప్రతీ రాజ్యములోనుండి, ప్రతీ జాతిలోనుండి, ప్రతీ భాషలలోనుండి, ఉంటారు, ఆదికాండము 12:3 లోని వాగ్దానము ప్రక 7:9లో నెరవేరింది.

ఇశ్రాయేలు తన పనిని నెరవేర్చినట్లుగా యాజకులయొక్క రాజ్యము పరిశుద్ధమైనదిగా మిగిలిపోవును, సంఘముకూడా అది పరిశుద్ధముగా ఉన్నప్పుడు తన వాగ్దానము నెరవేరబడుతుంది. దేవుని ప్రజలు తప్పక పరిశుద్దులుగా ఉండాలి, పాతనిబంధనలో లేవీలు తెల్లని నూలు వస్త్రములనే ధరించినారు, అది పరిశుద్ధతకు సాదృశ్యము. అదేవిధంగా సంఘము పరిశుద్ధముగా ఉండాలని యోహాను సూచిస్తున్నాడు. ఎవరైతే తమ వస్త్రములను ఉదుకుంటారో వారే పరలోకరాజ్యములో చేరుతారు. పరిశుద్దులు సమాధానముతో పరిశుద్ధ దేవునితో ఉంటారు.

**కార్యాచరణతో కూడిన పరిశుద్ధత : నేను పరిశుద్దునిగా భావించనప్పుడు**

ఈ శబ్దము తెలిసినదేనా? పరిశుద్ధతను కలిగి ఉండుటను సవాలు చేసే ప్రసంగాలు వినివుంటారు, నీవు ప్రార్ధించి మరియు పరిశుద్ధ జీవితానికి సమర్పించుకోవాలి. రాబోవు 8వారాలలో నీవు ఆత్మీయంగా ఎదుగగలవు, నీవు ఆత్మీయ వరములు ఎదుగుట చూడగలవు, నీ పొరుగువారిని ఎక్కువగా ప్రేమించుట చూడగలవు, నీవు అనుకోకుండా ఒక గోడు కొట్టినా తిరిగి దేవునితో నడుస్తావు, నీ జీవితంలో ఇష్టపూర్వకముగా పాపము కనిపించదు, నీవు నీ దేవున్ని నీపొరుగువారిని ప్రేమిస్తుంటావు, శారీరక రోగము ద్వారా బావోద్రేక ఒత్తిడిద్వారా, మరియు పరిచర్య ఒత్తిడిని బట్టి నీవు గుర్తించగలవు, అది ఏమనగా నేను ఆత్మీయకంగా ఎదుగుతున్నట్లు నీవు భావించలేకపోతావు, తప్పు ఏమిటి ?

నీవు పరిశుద్దునిగా భావించనప్పుడు పరిశుద్ధజీవితాన్ని ఏలాగు గడుపగలవు? నీవు విడచిపెట్టి పరిశుద్ధత అసత్యము అని చెప్పగలవా? నీవు బలిపీటము దగ్గరకు వెళ్ళగలవా? నీవు పరిశుద్ధతలో ఎలాగు నడుస్తావు?

■ *నీవు ఈ మార్పును అనుభవించావా? నీవు ఏవిధంగా స్పందిస్తావు?*

♦ నేనుఎప్పుడు పరిశుద్ధతను భావించను? నేను విశ్వాసముతో నడువగలను?

2వ పాఠములో పరిశుద్ధత అనగా దేవునితో నడచుట, తాననెన్నడు చూడని దేశముకొరకు దేవునితో అబ్రహాము నడచినాడు, విశ్వాసము మరియు విధేయతతో దేవునితో నడచినాడు, వెయ్యి సంIIరాల తరువాత తాను విశ్వాసముతో నడచినట్లు చూడగలము, ఆయన చెప్పులలో నీపాదములను ఉంచి దినదినము నీవు కూడా ఆ భూమిలో నడువుము, నీ దృష్టికి అంతము కనపడదు, నీవు ఎక్కడికి వెళుతున్నావో కూడా నీకు తెలియదు, అబ్రహాము ప్రతీరోజు ఉదయాన్నే లేచి ఆదినమును బట్టి ఎంతో ఉత్సాహముతో

ఉండేవాడా? నేను అలా అనుకోను, తాను ఈ విధంగా చెప్పినరోజులు ఉన్నాయని నేను నమ్మగలను, నేను ఈ రోజు నడువాలని లేదు, కాని అబ్రహాము దేవునితో నడచినాడు.

నోవా ఈ పాపసంబంధమైన లోకములో దేవునితో నడచినాడని వ్రాయబడియున్నది. ఈ లోకము అనేక విధములైన

విగ్రహారాధన ఆచారాలతో వివిధరముల పాపముతో నిండియున్నది, నోవా దేవునితో నడచినాడు, తాను లేచిన ప్రతీరోజు ఉత్సాహముతో గడుపుతున్నాడని నీవు అనుకొనుచున్నావా? తాను తప్పకుండా తన జీవితంలో నిరుత్సాహన్ని కలిగిఉండేవాడని నేను అనుకుంటున్నాను, అయినా నోవా దేవునితో నడచినాడు.

విశ్వాసముద్వారా దేవునికృపను బట్టి మనము పరిశుద్దులముగా ఉండుటకు ఒక అవకాశము. మనము కృపచేత పవిత్రపరచబడినాము, కృపచేత విశ్వాసమును బట్టి పరిశుద్దతలో ఎదుగగలము, కొంతమంది తాము విశ్వాసము ద్వారా కృపను బట్టి రక్షింపబడినాము అని అనుకుంటున్నారు, మరియు వారు కృపచేతనే పరిశుద్దపరచబడినాము అనికూడా నేర్చుకున్నారు, కాని వారు తమ సొంత ప్రయత్నము పై ఆదారపడి పరిశుద్దులము కావచ్చు అనికూడా అనుకుంటున్నారు.

క్రమశిక్షణ అనేది పరిశుద్దతలో కలుగజేసుకుంటుందా? అవున తప్పకుండా, మనలో ఉన్న శరీర స్వభావాలను తప్పక చంపివేయవలసియున్నది, దేవుని పిలుపుకొరకు మనము ఎల్లప్పుడు ముందుకు కొనసాగుతూనే ఉండాలి

కాని చంపివేయుట మానుకోకుండా నీ యొక్క లక్ష్యము చేరుకొనుటకు నీలో పనిచేయుచున్న దేవుని బలము చేత ముందుకు కొనసాగుము.ఆయన సంతోషము కొరకు ఇష్టపూర్వకముగా ఉండాలి. ఆయనే కోరికను ఇస్తాడు దానిని నెరవేర్చుటకు శక్తిని అనుగ్రహిస్తాడు, మనలన పరిశుద్దులుగా చేయు ఉద్దేశమును నెరవేర్చుటకు దేవుడు మనలో పనిచేయుచున్నాడు, నీవు పరిశుద్దతను భావించకపోతే, నిన్ను తన పోలికలోకి మార్చు దేవుని కృపలో విశ్రాంతితీసుకోవాలి.

♦ నేను పరిశుద్దతను భావించకపోతే ఆయన పరిశుద్దతో విశ్రాంతి తీసుకోవాలి.

పాఠము 5లో పరిపూర్ణత అనేది సరిగా ప్రవర్తించుట కాదు గాని, దేవునితో విడిపోని సంబంధం కలిగిన హృదయం అని నేర్చుకున్నాము, 7వ పాఠములో యేసుప్రభువుని ఆజ్ఞనుమనము నేర్చుకున్నాము, ఆయన పరిపూర్ణుడు ఆయన ప్రేమ దేవునికొరకు పరిపూర్ణమైనదిగా ఉంటుంది.క్రైస్తవ పరిపూర్ణత ప్రవర్తనకు సంబందించినది కాదు, ఇది ప్రేమను గూర్చినది.

దేవుడు పరిశుద్దుడు కాబట్టే మనము పరిశుద్దులము, మన పౌరసత్వము క్రీస్తులో ఉన్నది, ఆయన మనలనను పరిశుద్దులునుగా చేయును, సువార్తను గూర్చిన గొప్పవిషయము ఏమంటే మన సొంత శక్తితో కూడిన శ్రమ చేత పరిశుద్దులము కాలేము, మనము క్రీస్తులో విశ్రమించవచ్చు, క్రైస్తవులముగా మన గుర్తింపు, పరిశుద్దులముగా మన గుర్తియు, మన పరిశుద్దత ఆయనలో ఉన్నది.

రాబర్ట్‌కాలమ్ మనము పరిపూర్ణముగా ప్రదర్శించలేనప్పుడు దేవునిని పరిపూర్ణముగా ప్రేమించుట ఏమిటో తెలియజేసినాడు, డా॥కాల్‌మెన్ ఒక వేడిగా ఉన్న దినము తన తోటలో పనిచేయుచున్నాడు, తండ్రి చమటోడ్చటం తన కుమారుడు చూసినాడు, ఒక గ్లాసు నీళు ఇవ్వటానికి నిర్ణయించుకున్నాడు, ఆ బాలుడు ఒక మురికి గ్లాసు తీసుకొని ఆ తోటలో ఉన్న ఒక నదిలోనుండి ఆ గ్లాసునిండా నీళ్ళు తీసుకొని, తన తండ్రి దగ్గరకు తీసుకొని వచ్చినాడు, డా॥ కాల్‌మన్ చెప్పినాడు ఆ గ్లాసు మురికి గా ఉన్నది మరియు నీరుకూడా మురికిగా ఉన్నాయి, కాని నీళ్ళు మాత్రం బాగున్నాయి, ఎందుకంటే ఇవి ప్రేమ కలిగిన హృదయములోనుండి వచ్చినాయి కాబట్టి. అది మన అసంపూర్ణమైన చిత్రము. మనము మన పగిలిపోయిన అసంపూర్ణ సేవను దేవునియొద్దకు తీసుకువచ్చినప్పుడు దేవుడు అంగీకరిస్తాడు, ఎందుకనగా అది ప్రేమతో నిండిన హృదయములోనుండి వస్తుంది.

దేవుడు మన పగిలిపోయిన ప్రయత్నమును తీసుకొని మన ఊహలకందని విధముగా దానిని మార్చివేస్తాడు. ఎందుకనగా మన పరిశుద్దత ఆయన అపరిమితమైన పరిశుద్దత యొక్క నీడగా ఉంటుంది, మన ఉన్నతమైన ప్రేమ మన మానవ కొదువలకు ప్రభావితమౌతుంది. ఆయన ఆజ్ఞకు మనము పరిశుద్దత కలిగిఉండుటకు మనము విధేయత కలిగియుండుటలో పరిపూర్ణత ఆయన ద్వారానే కలుగుతుంది. విడదీయలేని హృదయముతో మనము మురికిగా ఉన్న నీళ్ళను తీసుకువస్తాము, ఆయన వాటిని మంచివిగాను ఏలాంటి లోపము లేనివా మార్చుతాడు. మన పరిశుద్దత ఆయన పరిశుద్దతలో పరిపూర్ణమౌతుంది.

♦ మనము పరిశుద్దత భావనలో లేకపోతే, నేను పరిశుద్ద ప్రజలలో ఒక భాగము మాత్రమే

పెద్దవాడే - కాని ఒక్కోసారి ఎక్కువగా చూస్తుంటాడు, ప్రకటన యొక్క యొక్క ముఖ్య అంశము సంఘము, ప్రకటన అంశము ప్రారంభమే ఏడు సంఘములకు వ్రాస్తున్నట్లుగా ఉంటుంది, ఈ వర్తమానాలు స్థానిక సంఘ సమాజాల ప్రాముఖ్యత క్రీస్తు యొక్క

ఉన్నత శరీరములో ఉన్నది. సంఘమును గూర్చి చెప్పుటలో ఇది చివరి ప్రకటన కాదు.144000 యొక్క సమాజము, క్రీస్తు సంఘమునకంతయూ బహుశ ప్రతినిధిగా ఉన్నది, తరువాత ఈ పుస్తకములో ఈ సంఘము గొర్రెపిల్లయొక్క వధువుగా చూడవచ్చు,

ఇది నిజమైతే, ఈ భూమిపై మన ఆరాధన సహవాసము నిత్యరాజ్యములో సంఘము సిద్దపాటు కలిగినదై ఉన్నది. ఒక సంఘముగా ఈరోజు మన జీవిత విషయమై దేనిని సూచిసుంది.

♦ ప్రకటన అనేది క్రీస్తు యొక్క సంఘ చిత్రమైనట్లయితే సంఘములో దాని ప్రభావమును ఏవిధంగా వర్ణిస్తారు? మరియొక విధముగా అడగాలంటే, ప్రకటన గ్రంధములో ఇవ్వబడిన సంఘములలో నీ సంఘము ఏవిదముగా ఉన్నది? ప్రకటనలో ఇవ్వబడిన సంఘములలో ఏవిధంగా నీ సంఘము లేదు?

మన పరిశుద్ధ జీవితము సంఘముతో సహవాసము కలిగి ఉండుట వలన వచ్చిన కార్యసాధకమైన ఫలితమే ఈ సత్యము. ఈ వ్యక్తిగత ఆధునిక ప్రపంచములో రక్షణ అనేది వ్యక్తిగతమైనదని మరియు రహస్యమైన అనుభవమని అనేకమంది క్రైస్తవులు నమ్ముతారు.

ఏది ఏమైనా వ్యక్తిగతముగా హనోకు దేవునితో నడచిన మాదిరిని మనము చూడవచ్చు. ఒక శరీరముగా దేవునితో నడచిన అనేకమంది దేవుని పిల్లలను మనము చూడవచ్చు, పరిశుద్ధతను గూర్చిన నియమములు దేవుని ప్రజలకొరకైనవి. ఒక గుంపుకన్నా ఎక్కువైన వారు ఇశ్రాయేలీయులు, ఇది ఒక ప్రత్యేకమైన శరీరములో దేవునిపోలికగా ఎదుగుచున్నది.

క్రొత్తనిబంధనలో సంఘము అనేది, అప్పుడు ఇప్పుడు ఎప్పుడు క్రీస్తుయొక్క శరీరమై ఉన్నది. శరీరములో ఒక భాగముగా ప్రకటనలోని పరిశుద్దులు హతసాక్షులుగా మారినారు, వారు వ్యక్తిగతముగా చనిపోయినప్పటికి వారు విశ్వ సంఘములో ఉన్నట్లు వారికి తెలుసు. శరీరములో భాగముగా ప్రకటన లోని పరిశుద్దులు వారు పరిశుద్ద జీవిన్ని జీవించినారు. వారు పరిశుద్దమైన వధువై భాగమై ఉన్నారు. యోహాను కూడా పత్మాసు దివికి పంపబడిప్పుడు, ఆయన విశ్వసంఘములో ఒక భాగమని అతనికి తెలుసు.

కొంతమంది ప్రజలు నేను యేసుప్రభువును ప్రేమిస్తున్నాను, కాని సంఘమును ద్వేషిస్తాను అని చెప్పుట సాధారణమైనది. ఇది సంఘముయొక్క అపార్దమై ఉన్నది, సంఘము క్రీస్తు వధువు అయినప్పుడు, నేను సంఘమును ప్రేమించాలి. సంఘమనేది క్రీస్తు పోలికలోనికి ఎదుగుచూ ఉన్న విశ్వాసుల సహవాసమై యున్నది. మనము ఒంటరిగా జీవించుటకు సృష్టించబడలేదు, జాన్ వెస్లీ ఈ విధముగా చెప్పినాడు, పరిశుద్దత అంతయూ సామాజిక పరిశుద్దత. ఒక శరీరముగా మనము ఎదగాలి అనేదే ఆయన ఆలోచన,. అది మెథడిస్ట్ యొక్క విధానము, వారు ప్రతి ఒక్కరూ ఎదుగులాగున సహాయముచేసుకుంటూ ప్రేరేపించుకుంటారు.

ఈ దినమున అది మనకు ఏమి తెలియజేయుచున్నది? పరిశుద్ధ జనము పరిశుద్ధ సంఘము యొక్క భాగమై యున్నారు. పరిశుద్ధ శరీరములో భాగముగా పరిశుద్దతలో ఎదుగుదాము, నేను ఎప్పుడైతే ఇబ్బందులలో ఉన్నానో నన్ను బలపరచువానిని గూర్చి నేను వెదకుతుంటాను. ఒక భాగములో దేవుడు నన్ను సహాయము చేయమని నాకు అనుగ్రహించినప్పుడు,నేను బలహీనమైన సహొదరున్ని ప్రోత్సహించగలను. పరిశుద్దజీవితము అనేది ఈలోకములో దేవుని ప్రేమను ప్రకటించుట ఉద్దేశమై యున్నది.

హెబ్రీ పత్రిక రచయిత దీనిని మంచిగా అర్ధంచేసుకున్నాడు.

“కొందరు మానుకొనుచున్నట్లు సమాజముగా కూడుకొనుట మానక ఒకనినొకడు హెచ్చరించుచు, ఆదినము సమీపించుట మీరు చూచిన కొలది, మరి యెక్కువగా అలాగుచేయుచు ప్రేమచూపుటకును సత్కార్యములు చూయుటకును, ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము ” (హెబ్రీ 10:24,25)

శ్రమనొందుచున్నవారి విశ్వాసమును కాపాడుటకొరకు ప్రోత్సహించుచు, ఆయన ఈవిధంగా చెప్పినాడు, ఒకనినొకడు బలపరచుకొనుడి, మీరు కూడుకుంటున్నది, ఒకనినొకరు ప్రోత్సహించుకొనుటకే, మరియొక బాషాంతరములో ఒకనినొకడు ప్రేమిచుకొనుచూ మంచి పనులయందు ప్రోత్సహించుకొనుడి, సంఘము యొక్క పనిలో భాగముగా లోతైన ప్రేమకలిగి పరిశుద్ధ జీవితమును జీవించుటకు ప్రోత్సహించుకొనుడి, నీవు ఎప్పుడైతే పరిశుద్ధునిగా భావించకపోతే, తోటి సహోదరులద్వారా నిన్ను ఎక్కడ ఉంచాడో అక్కడు బలపరచబడుటకు దేవునికి నిన్ను నీవే అప్పగించుకొనుము. నీవు సార్వత్రిక సంఘములో ఒక సభ్యుడవు, దేవుడు నిన్ను ఒక కారణము కొరకు అక్కడు ఉంచినాడు, పరిశుద్ధజీవితమును జీవించుటకు నిన్ను ప్రోత్సహించునట్లు నీ సహోదరునికి అవకాశమిమ్ము.

**ఆమె ఆ రహస్యమును తెలుసుకుంది**

**ఫాన్ని క్రోస్‌బీ**

ఫాన్ని క్రోస్‌బీ 2 నెలల వయస్సు కలిగినప్పుడు, డాక్టర్ తప్పు వలన ఆమె గ్రుడ్డిదానిలా మారిపోయింది, కొన్ని నెలల తరువాత తన తండ్రి చనిపోయినాడు, తన తల్లి పనిచేయుటకు చాలా దూరము ఈ ఫాన్నిని విడచి వెళ్ళేది, ఈ ప్రతికూల ప్రపంచములో జీవితం చాలా కష్టమని గ్రహించింది. ఫాన్ని క్రీస్తుకొరకు పాటలు పాడుతూ సాక్ష్యమిస్తు ఉండేది, ఆమె పూర్తిగా దేవుని చిత్తానికి తన్నుతాను అప్పగించుకుండి, ఆమె చాలా అందముగా ఉండేది, అయితే తన సొంత చిత్తాన్ని దేవుని పరిపూర్ణ చిత్తము కొరకు అంకితం చేసింది.



నీ సేవకై నన్ను దహించుమా ప్రభువా
దైవీకమై కృపయొక్క శక్తితో
నా ప్రాణము నీవైపు స్థిరమైన నిరీక్షణ కలిగి చూచుచు
నా చిత్తము నీలో పోగొట్టుకోనివ్వు.

పరిశుద్ధత అనేది దేవుని కొరకు మరియు మన పొరుగువారికొరకైన పరిపూర్ణ ప్రేమ, తన సమయమును ధనమును పేదవారకి, మరియు దిక్కులేనివారికి కేటాయించిది. వారు జీవించుటకు అవసరము లేనికి అన్నీ వారు దేవుని నిమిత్తమై ఇతరులకు ఇచ్చివేసినారు, ఆమె తనపొరుగువారిని మరియు దేవునిని ప్రేమిచింది. దినదినము ఫాన్ని క్రీస్తు సారూప్యములోనికి దేవుని ప్రేమలో ఎదిగింది.

వారు వాగ్దానము చేసినట్లు దేవున్ని ముఖాముఖి చూస్తాము అనే వాగ్దానము నెరవేరింది. వేరే ఎవరో తన పరిస్థితి విషయమై జాలిపడినప్పుడు, ఫాన్ని ఈవిధంగా చెప్పింది, నేను దేవునిలో సంతోషిస్తున్నాను, ఎందుకంటే నేను పరలోకము వెళ్ళినప్పుడు, మొట్టమొదటిగా నేను చూసేది దేవుని ముఖమే!! నేను ఆయనను ముఖాముఖీగా చూస్తాను.

**నా రక్షకుడు మొట్ట మొదటి వాడు**

ఎప్పుడైతే నా జీవితము ముగిస్తుందో మరియు నేను నా చెమట పోటులను దాటునప్పుడు
నేను కాంతివంతమైన మహిమగల ఉదయమును చూస్తానో
నేను ఆవలికి వెళ్ళినప్పుడు నేను నా విమోచకున్ని చూస్తాను
మరియు ఆయన మొదటి నవ్వు నన్ను ఆహ్వానిస్తుంది.
పట్టణపు ద్వారము గుండా ఒక త్రాడులాంటి తెల్లని కాంతిలో
కన్నీరు రాలని ప్రాంతమునకు ఆయన నన్ను నడిపిస్తాడు,
సంతోషకరమైన పాట కాలంలో నేను సంతోషములో కలసిపోతాను,
కాని నేను నా రక్షకున్ని మొదటిగా కలుస్తాను.



Image: "Francis Jane Crosby, 1820-1915" by W.J. Searle, retrieved from the Library of Congress Prints and Photographs Division, http://hdl.loc.gov/loc.pnp/cph.3b17084, "no known restrictions."

### పాఠము - 11 ఒక్క పేజీలో ...

√ పరిశుద్ధత అనేది విడదీయలేని దేవునితో సహవాసము

√ ఆదికాండము 3నుండి పత్రికల వరకు, దేవునికి మానవునికి మధ్య సంబందమును తిరిగి తీసుకువస్తాను అను వాగ్దానము చేయబడింది.ఈ వాగ్దానము ప్రకటన గ్రంధములో నెరవేర్చబడినాయి.

√ ప్రకటన గ్రంధములో పరిశుద్ధ జనాంగము విడతీయలేని సంబంధము పరిశుద్ధుడైన దేవునితో కలిగిఉంటారు.

√ సంఘ సిద్ధపాటు పరలోకములో దేవునితో సహవాసము చేయుటకు సిద్దపాటు, ఈ భూమిపై ఉన్న సంఘము పరలోకములో నిత్యము ఉండు సంఘమునకు సాదృశ్యము, దీనిని బట్టి, అందుకే అక్కడ సంఘము కోసము ఇక్కడ ఆధునిక పద్దతిలో వెతుకుతుంటాము.

### పాఠము ఎసైన్మెంట్

1) ఒకరు నీకు ఈవిధంగా చెప్పారనుకుందాము, నేను క్రీస్తును ప్రేమిస్తాను, కాని సంఘమును కాదు, 1-2 పేజీలు ఈ వ్యక్తి యేసుప్రభువుని ప్రేమ యేసుప్రభువు యొక్క వధువు లోనికి నడిపిస్తుందని ఏవిధంగా చూపిస్తావు, పరిశుద్ధ హృదయము ఏవిధంగా ప్రేమ దేవుని సంఘము కొరకు ప్రేరేపిస్తుందో చూపించుము, సంఘములో ఒక భాగముగా ఉన్నప్పుడు పరిశుద్ధతలో ఎందుగుటకు అది ఏవిధంగా తోడ్పడుతుందో చూపించుము.

2) ప్రకటన 21:2,3 వచనాలను ఉటంకిస్తూ తరువాత క్లాసును ప్రారంభించుము.

# పాఠము - 12

## పరిశుద్ధ జీవితము సాధ్యమేనా?

**పాఠము యొక్క లక్ష్యము :**

ఈ పాఠము యొక్క ముగింపులో విధ్యార్థి తప్పకుండా

1) మనలను పరిశుద్ధులుగా చేయుటలో దేవుని ఆజ్ఞ గూర్చిన వాగ్దానము నెరవేరినది అన్న విషయమును గ్రహించాలి.

2) పరిశుద్ధులుగా ఉండుటకు దేవుడు పిలచిన పిలుపుకు పూర్తిగా లోబడాలి.

3) దినదినము పరిశుద్ధతలో ఎదుగుటకు సమర్పించుకొనుము.

4) 1థెస్సలోనీయులకు 5: 23,24 వచనాలను ధ్యానించండి.

**పౌలు : పరిశుద్ధతను కోరుకున్న వ్యక్తి**

క్రీస్తు శకము 34లో తార్సులో ఉన్న సౌలును మనము నీవు పరిశుద్ధుడువా ? అని అడిగినట్లయితే, సౌలు ఇచ్చే జవాబు ఏమిటి? అవును నేను పరిశుద్ధుడను ఎందుకంటే ధర్మశాస్త్రము ప్రకారము నేను సున్నతి చేసుకున్నాను అని జవాబిస్తాడు.నేను పరిశయుడను, నేను ప్రతీరోజు ధర్మశాస్త్రమును చదువుతాను, నేను నీతిమంతుడను, (ఫిలిప్పి. 3:4-6) " సౌలు భక్తుడు తాను ప్రతీరోజు ధర్మశాస్త్రమును చదువుటను బట్టి తాను పరిశుద్ధుడుగా భావించుచున్నాడు. ఆయన మంచిపనుల ద్వారా దేవుని సంతోషాన్ని పొందుకోవాలి అని కోరినాడు.

కాని దమస్కు మార్గములో సౌలు భక్తుడు పునరుత్థానుడైన యేసుప్రభువుతో ముఖాముఖీగా మాట్లాడుతున్నాడు. అప్పుడు తాను తన నీతి మురికి గుడ్డలు వంటివి అని గ్రహించినాడు. ఆయన అబద్ద బోదకుడుగా ఎదిరించబడలేదు, గాని నిజమైన మెస్సయ్యతో ఎదిరించబడినాడు. తాను పరిపూర్ణమైన ప్రేమగల నియమమైన దేవునిపట్ల మరియు తమ పొరుగువారిపట్ల కలిగిఉండుటలో ఓడిపోయినాడు. ధమస్కు మార్గములో సౌలుభక్తుడు పరిశుద్ధత కలిగి ఉండుటకు నూతన మార్గమును కనుగొన్నాడు. ధర్మశాస్త్రమును బట్టి నా సొంత క్రియల వలన కలిగినది కాదు, గాని క్రీస్తునందువిశ్వాసముంచుట వలన వచ్చినది. దేవుని నుండి కలిగిన పరిశుద్ధత విశ్వాసము మీద ఆధారపడి ఉంటుంది. (ఫిలిప్పీ 3:9)

క్రీస్తు శకము 60లో పౌలుతో సంభాషించినట్లయితే, పౌలుకు ఇప్పుడు తెలుసు క్రీస్తునందు విశ్వాసము ద్వారానే మనము నీతిమంతులముగా చేయబడినాము. అంటే నీవు పరిశుద్ధునిగా ఉండలేవా? దీని అర్ధం నీవు పాపములో ఉన్నా దేవుడు నిన్ను పరిశుద్ధునిగా చూస్తాడా?

పౌలు బక్తుడు ఆశ్చర్యముతో స్పందిస్తాడు, ఇది తప్పు, క్రీస్తునందు విశ్వాసము ద్వారా మాత్రమే మనము నీతిమంతులముగా తీర్చబడగలము, కాని దేవుడు మనలను పాపపు స్థితిలోనే ఉండనీయడు, నా సాక్ష్యమును చదవండి, నా గురి ఏమనగా నేను ఆయనను ఆయన పునరుత్థాన బలము ఎరగాలి, మరియు మరణములో సమానానుభవము కలిగిఉండాలి. నా గురి క్రీస్తువలే మరాలి. విశ్వాసము ద్వారా రక్షణ నాకు పాపములో ఉండుటకు అనుమతినివ్వదు. విశ్వాసము ద్వారా రక్షణ నాకు క్రీస్తువలే ఉండుటకు శక్తినిస్తుంది. పరిశుద్ధాత్మలో జీవించుట ద్వారా దేవుడు తన పిల్లలు పరిశుద్ధముగా జీవించుటకు శక్తిని అనుగ్రహిస్తాడు. (ఫిలిప్పీ 3:10)

♦ *నీవు పరిశుద్ధతను గూర్చి ఏమి నేర్చుకున్నావో జ్ఞాపకముచేసికో! పరిశుద్ధత యొక్క అందము యొక్క చిత్రము నీ దగ్గర ఏమైనా ఉన్నదా? దేవుని ప్రజలకు పరిశుద్ధత అనేది వాగ్దానము చేయబడినది అని నీవు నమ్ముతున్నావా?*

ఈ కోర్సులో దేవుడు తన ప్రజలను పరిశుద్ధులుగా ఉండుమని ఆజ్ఞ ఇస్తున్నట్లు చూడగలము, కాని అనేకమంది ఈ మాటలను చదివి ఇలా స్పందిస్తారు,- ఇది అసాధ్యము! నేను పరిశుద్ధునిగా ఉండలేను, క్రైస్తవుడు తన దైనందిన జీవితంలో నిరీక్షణ విషయములో ఓడిపోతూ విసుగు చెందువాడుగా ఉండుటలేదా? మన పరిశుద్ధ జీవితములోని ఆయన ఈవులను అనుభవించలేకపోవులేదా? లేదా తన ప్రజల జీవితాలలో దేవునియొక్క గొప్ప ఉద్దేశాలలో సంతోషించలేకపోవం

లేదుకదా?

దేవుని మాట పరిశుద్ధ జీవితం సాధ్యమే అని సాక్ష్యమిస్తుంది. హానోకు నుండి థెస్సలోనిక లోని అన్యులు మార్పువరకు పరిశుద్ధత సాధ్యమని పరిశుద్ధ గ్రంథము బోధిస్తుంది.

లేవీకాండములోను మరియు 1పేతురు పత్రికలో దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు,“ నేను పరిశుద్ధుడనై యున్నప్రకారము మీరును పరిశుద్ధులై యుండుడి. ” ( లేవీ. 19: 2, 1పేతు. 1:15,16). దేవుడు ఎవరూ అని ఈ వాక్యము తెలియజేయుచున్నది, ఆయన పరిశుద్ధుడు, ఆయన ఆజ్ఞ మనము ఏమికాగలమో కూడా చెపుతున్నది, మనము పరిశుద్ధులము కాగలము.

చరిత్రలోని ప్రతీ క్రైస్తవుడు పరిశుద్ధత అనేది సాధ్యమని తెలియజేయబడినది. ప్రతీ తరములో దేవుని పిల్లలు పరిశుద్ధులుగా ఉండుట అనేది వారి సదావకాశముగా భావిస్తున్నారు. పరిశుద్ధాత్మ శక్తి మీద ఆధారపడిన ప్రజలు సంతోషకరమైన జీవితాలు కొనసాగిస్తున్నారు. వారు దేవుని ప్రేమలో విడిపోని మనస్సు ద్వారా, పొరుగువారిని ప్రేమించుటలో వారి జీవితాలలో దేవుని యొద్దనుండి సమాధానమును పొందుకోగలుగుతున్నారు.

పరిశుద్ధ జీవితము అనేది సాధ్యమని మన దేవుడు పరిశుద్ధత కొరకు ఆసక్తిని కలిగిస్తాడు. ప్రతీ విశ్వాసి దేవునితో నడచుటకు ఆకలిని కలిగి ఉంటారు. నిజమైన విశ్వాసి దేవునితో సన్నిహిత సంబంధము కలిగి ఉండుటకు ఇష్టపడుతుంటారు. నిజమైన విశ్వాసి క్రీస్తువలే ఉండుటకు ఇష్టపడుతుంటాడు. తనతో సహవాసం ఆధారపడి

ఉండుట్లు దేవుడు తన పిల్లల హృదయాలలో ఆకలిని కలిగి ఉండునట్లు నాటుతాడు, మన ప్రేమగల పరలోకపు తండ్రి మనలో ఉన్న ఆకలిని తృప్తిపరచుకొను మార్గము మనకు అనుగ్రహించకుండా మనలో ఆకలిని పుట్టించడు పరిశుద్ధత అనేది ప్రతీ విశ్వాసిలో దేవుడు అనుగ్రహించు సంతోషకరమైన ఒక మంచి అవకాశము.

**పరిశుద్ధ హృదయము నీ కొరకేనా?**

అనేక సం॥రాల క్రితము ఒక పేదవాడు ఒక ఓడ ద్వారా సముద్రమును దాటినట్లు ఒక కలను కనినాడు, ఒక టికెట్ కొనుటకు తాను అనేకసం॥రాలుగా డబ్బును దాచుకుంటూ వచ్చినాడు. టికెట్‌కు చెల్లించిన తరువాత తన దగ్గరకొంచెం డబ్బు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఓడలో ఉన్నవారికి మంచి భోజనము వడ్డిస్తారని తాను విన్నాడు. కాని ఆయనకు తెలుసు ఆ ఆహారము చాలా ఖరీదైనదని, కాబట్టి తన డబ్బును ఆదా చేసుకొనుటకు తన పెట్టెలో ఒక బ్రెడ్ తెచ్చుకున్నాడు.

ప్రతీరోజు ఆ ఓడలో ఉన్న ప్రజలు భోజనమునకు వెళుతున్నప్పుడు, తన గదిలోనికి వెళ్ళి తన దగ్గర ఉన్న బ్రెడ్ మరయు చీస్ తింటూ వచ్చినాడు. తాను ఓడలో ఉన్నందుకు ఎంతో సంతోషించినాడు. కాని తాను కూడా ఆ మంచి ఆహారము తినుటకు ఎంతో ఇష్టపడినాడు. తాను ఓడ ప్రయాణపు చివరి దినాన ఆ మంచి ఆహారము తినాలి అని నిర్ణయము చేసుకున్నాడు. తన దగ్గర కలిగి ఉన్న డబ్బు అంతయూ తీసుకున్నాడు, ఆహారానికి సరిపోతాయిఅనుకున్నాడు, అయితే అక్కడ ఒక వ్యక్తి నీవు ఎప్పుడునుండి ఉంటున్నావు? ఈ వారమంతయూ నీ కోసము ఆహారమును సిద్దము చేసి ఉంచినాము. నీ ఆహారమునకు ఉన్న డబ్బు నీ టికెట్ లోనే తీసుకున్నాము. డబ్బులు చెల్లించబడినాయి.

అనేకమంది క్రైస్తవులు ఈవిధంగానే ఉంటారు. పరిశుద్ధతలో జీవించుట దేవునిలో సమాధానముతో సంతోషించుట అనేవి దేవునికి పూర్తిగా లోబడుటలో ఉన్నది. మరియు పరిశుద్ధాత్మ దేవుని శక్తిలో విజయవంతమైన జీవితము ఉన్నది. ఇవన్నియూ యేసుప్రభువు శిలువలో మరణించుట ద్వారా కలిగినవి. యేసుప్రభువు పూర్తిగా వెలను చెల్లించినాడు. కాని మనము ఈ ఆవకాశాలన్నిటికి దూరముగా జీవిస్తాము.

పరిశుద్ధమైన హృదయము అందరికి అందుబాటులో ఉన్నప్పుడు, క్రైస్తవులు ఎందుకు ఈ సంతోషమును పొందుకోలేకపోతుంటారు.? కొన్నిసార్లు బైబిల్ ఈవిధంగానే బోధిస్తుందన్న అపార్థముతో సాతాను మనలను మోసపుచ్చుటకు మనమే అవకాశమిస్తున్నాము. దేవుడు తన పిల్లలకు అందుబాటులో ఉంచిన సంతోషమును పొందనివ్వకుండా సాతానుడ ఈ క్రింద చెప్పబడిన విధంగా మోసపరచుచుంటాడు.....

√ **<u>పరిశుద్ధ జీవితము ఆసాధ్యము :</u>**

పరిశుద్ధ హృదయము అసాధ్యమని అనేక మంది క్రైస్తవులు నమ్ముతుంటారు. వారు లేఖనములలోని ఆజ్ఞలను

మరియు వాగ్దానములను చదువుతుంటారు. కాని వారు ఈవిధంగా అనుకుంటారు - అబ్రాహాము విషయము అలా ఉంచండి నేను మాత్రము దేవునికి స్నేహితునిగా ఉండలేను.

మరికొంతమంది ఈవిధంగా చెపుతారు. పరిశుద్ధ హృదయము అసాధ్యమని వారి బాధతోకూడిన అనుభవములోనుండి చెపుతుంటారు. వారు పరిశుద్ధ జీవితమును జీవించుటకు ప్రయత్నించినారు. మరియు వారు ఓడిపోయినారు. ఎందుకంటే ఒక వేళ వారు పరిశుద్ధ జీవితమును జీవించుటకు కొన్ని నియమాలను పెట్టుకొని ఉంటారు. వ్యక్తిగత క్రమశిక్షణ ద్వారా పాపపు జీవితాన్ని అదుపుచేయుటకు ప్రయత్నించి ఉంటారు. వారు పరిశుద్ధమైన హృదయముతో వారు సాక్ష్యమిచ్చి ఉండవచ్చు. ఈ దినము వారు ప్రభువు పరిశుద్ధుడై యుండు లాగున మనము పరిశుద్ధులుగా ఉండుట అసాధ్యము అని చెపుతున్నారు.

ఒక వ్యక్తి పక్షి పాడినట్లు శబ్దము చేయుటకు నేర్చుకున్నాడు అనుకోండి, రాబిన్ మంచిగా పాడుతున్నాడు అని ఎవరైనా చెప్పవచ్చు, అయితే తాను ఆ పక్షిచేయు శబ్దమను మాత్రమే చేయగలడు గాని ఆ పక్షియొక్క పాటలోని అర్థమునుగాని లేక ఆ రాగంలోని భావమును గాని అతనికి తెలియదు బాహ్యముగా మాత్రమే శబ్దము చేయగలుగుతున్నాడు. గాని వాస్తవితలో రాబిన్ లేడు.

అనేకమంది క్రైస్తవులు మాటలలో కొన్ని పనులలో పరిశుద్ధులుగా ఉండుట నేర్చుకున్నారు గాని, వారి హృదయాలలో ఎలాంటి అనుభవాలు ఉండవు, వారు వాస్తవానికి దూరముగా జీవిస్తున్నారు. త్వరలో ఈలాంటి జీవితము నిరుత్సాహానికి, విసుకుకు దారితీస్తుంది.

సాతానుడు ఆడుతున్న అబద్ధానికి జవాబు ఏమిటి? దేవుని వాగ్దానములో మనము విశ్వాసముంచాలి. మన ప్రేమగల తండ్రి తన ఆజ్ఞలను లోబడుటకు శక్తిని అనుగ్రహిస్తాడని మనము నమ్మాలి.

అవును నీవు నేను దేవుని పరిపూర్ణతను పొందుకోలేని బలహీనులమే, కాని దేవుడు మనలను పరిశుద్ధులుగా ఉండుమని ఆజ్ఞ ఇచ్చినాడు. ఈ మాటను మనము కొట్టిపారవేయకుండా ఆ ఆజ్ఞను నెరవేర్చుటకు శక్తిని అనుగ్రహించుమని దేవునిని వేడుకోవాలి.

**√ <u>నేను పరిశుద్ధ హృదయమును కలిగి ఉండుటకు ఆసక్తి చూపించలేకపోతున్నాను.</u>**

విచారకరమైన విషయము ఏమనగా కొంతమంది క్రైస్తవులు పరిశుద్ధత కోసం ఆసక్తి చూపకుండా ఉండలేకున్నారు. వారు క్రైస్తవులుగా ఉండుటకు ఇష్టపడుతున్నారు, కాని వారికి ఏమాత్రము క్రీస్తులో ఎదగాలి అనే ఆసక్తి కనపడుటలేదు,

ఈ క్రైస్తవులముగా చెప్పుకునేవారు కొంత పరిశుద్ధముగా జీవించుటకు ఇష్టపడుతుంటారు, కాని ఇష్టపూర్వకమైన పాపములో జీవించుటకు ఇష్టపడుతుంటారు. క్రైస్తవుడనని చెప్పుకుంటూ అబద్ధములు ఆడుతుంటాడు. మనము దర్శించినట్లుగా జిమ్మీ కొంతమంది అబద్ధము మాట్లాడు విషయములో జాగ్రత్తగాఉంటారు. వారి ప్రవర్తన చాలా ప్రేమా పూర్వకముగా ఉంటుంది.వారి పనులు దేవునిని సంతోషపెట్టునవిగా కనపడుతాయి.వారు పరిశుద్ధ హృదయము పరిశుద్ధ చేతులు కలిగిఉంటారు.

జిమ్మీ పరిశుద్ధతను బట్టి వారికి ఉన్న ఆసక్తిని గూర్చి ఈవిదంగా మాట్లాడుచున్నాడు - పరిశుద్ధముగా ఉండుటకు నేను అంతగా పట్టించుకోను, నా పాస్టర్ గారు ఈ విధంగాచెప్పినాడు, నా పాపములకు పశ్చాత్తాపపడి, నేను యేసుప్రభువును నా రక్షకునిగా ఒప్పుకొనినట్లయితే నాకు పరలోకం ఉంటుంది అని చెప్పినాడు. పరలోకానికి వెళ్ళు విషయములో మాత్రమే నేను జాగ్రత్తను కలిగి ఉంటాను, దానికన్నా నాకు ఏమీ వద్దు.

ఈ జిమ్మీ సమస్య ఏమిటి? తాను పరిశుద్ధత కొరకు ఏమీ ఆసక్తిగా లేడు, జిమ్మీకి క్రైస్తవుడుగా ఉండుట అనగా ఏమిటో కొంచమైనా అవగాహన ఉందా? అని నాకు భయమేస్తుంది తిరిగి జన్మించిన ప్రతీ క్రైస్తవుడు క్రీస్తువలే ఉండాలి అనే ఆసక్తిని కలిగి ఉంటాడు. నిజమైన క్రైస్తవుడు పరిశుద్ధత కొరకు ఆకలిగొంటాడు.

నీవు ఒక వేళ పరిశుద్ధత విషయములో ఆకలిగా లేకపోతే దానికి జవాబు ఏమిటి? ఒక వేళ నీవు తిరిగి జన్మించిన వ్యక్తివి కావచ్చు, గతములో నీకు అనేకమైన చేదు అనుభవాలు కలిగిఉండవచ్చు, పరిశుద్ధులము అని చెప్పుకొను వేషదారులను

చూసి అసహనానికి గురి అయి ఉండవచ్చు, లేక లేఖనాలలో పరిశుద్ధ హృదయమును గూర్చినీవు ఒక వేళ చూసి ఉండవచ్చు, అలాగైతే పరిశుద్ధత కొరకు ఆసక్తిని అనుగ్రహించమని దేవునిని అడగాలి.

**√ నేను తగినంత పరిశుద్ధత కలిగిన వాడను**

నేను తగినంత పరిశుద్ధుడను అని చెప్పుకొనుట ఒక వేళ అతి ప్రమాధకరమైన అబద్దము అయి ఉంటుంది. కొంతమంది క్రైస్తవులు తాము వేసుకొను దుస్తులను బట్టి, వారి నమ్మకాలను బట్టి సంఘములో ఉన్న సభ్యత్వమును బట్టి వారు తగినంత పరిశుద్ధులము అని అనుకుంటారు. ఒక సారి నేను అలా ఒప్పింపబడితే ఇక ఎన్నడు ఆత్మీయకంగా ఎదుగలేము.

పరిశుద్ధత గల వ్యక్తి యొక్క తిరుగు లేని గుర్తు ఏమనగా తాను పరిశుద్ధతలో ఎదుగుతుంటాడు. లేఖనములలో గాని మరియు చరిత్రలోగాని నేను చాలినంత పరిశుద్ధుడను అని చెప్పి క్రీస్తువలే ఎదిగిన ఒక్క వ్యక్తిని గూడా నేను చూడలేదు. తాను ఎల్లప్పుడు ఆత్మీయ ఎదుగుదల కోసమే ఎదురుచూస్తుంటాడు.

దేవునికి దగ్గరగా నడచే స్త్రీగాని, పురుషులుగాని ఈవిధంగా చెపుతారు, దేవునితో నడచుటలో నేను సంతోషముగా ఉన్నాను, అయితే నేను ఇంకా దగ్గరగా దేవునితో నడిస్తే బాగుండు అని అనుకుంటారు, పరిశుద్ధుడు దేవుని సహవాసములో సంతోషించుట నేర్చుకుంటాడు, కాని తాను ఇంకా దేవునితో సహవాసం చేస్తూ దగ్గరగా నడవాలి అని చూస్తుంటారు. తాను క్రీస్తువలే మారుటలో సంతోషిస్తూ, మరియు ఇంకా క్రీస్తువలే మారుటకు ఆసక్తిని కనపరుస్తుంటారు.

పరిశుద్ధత యొక్క పనికి జవాబు ఏమిటి? నీవు ఒక వేళ తప్పుడు ఆలోచనలతో తృప్తిచెందుతున్నట్లయితే, పేయుత అనేది దేవుని ముఖములోని పరిపూర్ణమైన పరిశుద్ధతయైయున్నది. నీవు దేవుని పరిపూర్ణ పరిశుద్ధతను చూసినట్లయితే, నీవు ఎన్నటి సగము పరిశుద్ధతలో సంతృప్తిచెందవు, యెషయా ఎప్పుడైతే సింహాసనాసీనుడైన దేవునిని చూశాడో అప్పుడు తానేమిటో తెలుసుకున్నాడు.

" అయ్యో నేను అపవిత్రమైన పెదవులు గలవాడను, అప విత్రమైన పెదవులు కలిగిన ప్రజల మద్య నివసించువాడు, నేను నశించితిని రాజును సైన్యములకదిపతియునగు యెహొవాను నేను కన్నులారా చూచితిననుకొంటిని". ( యెష. 6:3)

ఎప్పుడైతే యెషయి పరిపూర్ణమై దేవుని పరిశుద్ధతను చూసినాడో తనకు కావలసిన పరిశుద్ధతను తాను గ్రహించ గలిగినాడు. మనకు ఉన్న సగం పరిశుద్ధత మన కొరతను తెలియజేయుచున్నది. అప్పుడు మనము పరిశుద్ధత కొరకైన గొప్ప ఆకలిని కలిగిఉంటాము. దేవునిని మనము ఎంతగా చూస్తామో అంత ఎక్కువగా క్రీస్తులా మారాలనుకుంటాము.

**పరిశుద్ధతకు మార్గము**

మనము ఏవిదంగా క్రీస్తువలే మారుతాము? ఒక విశ్వాసిగా దేవుని సంపూర్ణతను
కోరుకునే నీవు, ఈ మంచి వరమును ఏవిదంగా పొందకోగలవు? పరిశుద్ధ హృదయమునకు
మార్గమేది?

మనము పరిశుద్ధత మార్గమును తెలుసుకొనుటకు కష్టపడనవసరము లేదు, దేవుని వాక్యమే దానిని తెలియజేయుచున్నది.

**♦ పవిత్రతత ప్రారంభము**

నీవు నూతనముగా జన్మించిన ఆ సమయములోనే, పరిశుద్ధాత్మదేవుడు నీలో నివసించుచున్నాడు, ఆ సమయము నుండి నీవు చీకటిలో నుండి వెలుగులోనికి నడచుచున్నావు, ఆత్మలో నడవాలి. ఆ దినము మొదలుకొని నూతన నిబంధ నిన్ను పరిశుద్ధునిగా పరిగణలోనికి తీసుకుంటుంది.

నీవు శోధనలచేత ఇబ్బందులు పడుతున్నప్పటికి పరిశుద్ధాత్మ దేవుడు ప్రతీ దినము ఇష్టపూర్వకమైన పాపమునుండి మనకు విజయము చేకూర్చుతుంటాడు. నీవు క్రీస్తులో జీవించుకొలది నీవు రూపాంతరము చెందుతుంటావు, దేవుడు నీకు చేసిన వాటివిషయమై సంతోషించు.

**♦ పవిత్రతతలో సంతోషించు**

నీవు క్రీస్తును వెంబడిస్తున్నప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు నీలోని ఆత్మను రూపాంతరపరుస్తుంటాడు. నీవు ఆత్మలో నడచుచున్నప్పుడు, నీవు ఏమాత్రము శరీరకోర్కెలచేత ఆకర్షించబడవు, పాత శోధనలు నిన్ను విడచిపోతాయి, దేవునికి లోబడినప్పుడు సంతోషము నీలో నిలుస్తుంది.

ఏది ఏమైనా నీవు కొన్ని విషయాలలో ఇబ్బందులకు గురి అవుతుంటావు, అయితే నీవు దేవునికి లోబడాలి, కొంత దేవుని ఆజ్ఞలకు మరియు నీ సొంత కోర్కెలకు మధ్య కొంత పోరాటము జరుగుతుంది. నీ స్వార్ధానికి దేవుని ఆజ్ఞకు మధ్య పోరాటము ఉంటుంది కాబట్టి నీవు పూర్తిగా దేవునిని, నీ పొరుగువానిని ప్రేమిచలేకపోతుంటావు, అప్పుడు నీవు విడిపోయిన హృదయము ఉన్నది అని అర్ధంచేసుకుంటావు.

♦ **పరిశుద్ధ హృదయము**

నీవు ఏ ఏ విషయాలలో లోతుగా పవిత్రపరచబడాలో దేవుని తెలియజేయుచుంటాడు. 1 థెస్స. లో వ్రాయబడినట్లు నీవు ఆకలి కలిగి ఉంటావు. నిజముగా పౌలు భక్తుడు ప్రార్ధించినది కోరుకొనుటకు ఇష్టపడుతుంటావు. దేవుని సమాధానము నిన్ను సంపూర్తిగా పవిత్రపరచునుగాక! నీవు దేవునిని అడుగుట ప్రారంభిస్తావు. నాజీవితములో మీరు చేయుటకు ఇంకా ఏమైనా ఉందా? నేను పవిత్రముగా చేయబడగలనా? నీవు సంపూర్తిగా లోబడుటకు నాలో ఏమైనా ఇంకా రూపాంతరము చెందవలసినవి ఏమైనా ఉన్నాయా?

చరిత్రలో క్రైస్తవులందరూ తమకు పరిశుద్ధ హృదయమును ఇవ్వుమని అడిగినారు. 1థెస్స. 5:23 ను ఆధారము చేసుకొని, కొంతమంది సంపూర్ణ పవిత్రత అనేమాటను వాడుతున్నారు. దీని అనుభవము కొరకు ఇతరులు లోతైనా జీవితము అని పిలచుచున్నారు. జాన్ వెస్లీ పరిపూర్ణ ప్రేమ అనే మాటను వాడుతున్నాడు. ఇది క్రీస్తు పోలికలోనికి ఎదగాలి అనుకునే ప్రతీ దేవుని కుమారుల సాధారణ ఆకలియై ఉన్నది.

నీవు ఈ లోతైన పవిత్రత కొరకు ప్రార్ధిస్తున్నావా? నీవు దేవుడు నడిపించే మూడు ప్రాతాలను కనుగొంటావు, ఒక అవిశ్వాసిగా ఇది నేరారోపణ కాదు, ఇప్పుడు నీవు దేవుని బిడ్డవు, దీనికి బదులుగా నీవు పరిశుద్ధమైన హృదయము కలిగి ఉండుటకు ఇది దేవుని పిలుపై యున్నది.

♦ **పరిపూర్ణ విధేయత కొరకు దేవుడు పిలచుచున్నాడు**

కొంతమంది విశ్వాసులు దేవునికి సంపూర్తిగా లోబడకుండుటను బట్టి పరిశుద్ధ హృదయమును కలిగి ఉండుటకు ఇబ్బంది పడుతుంటారు, అవిధేయత కలిగిన కొన్ని విషయాలను బట్టి , దేవునితో సన్నిహిత సంబందమును కలిగి ఉండలేకపోతుంటాము.

ఏ నిజమైన క్రైస్తవుడు ఇష్టపూర్వకంగా దేవుని ఆజ్ఞలకు అవిధేయత చూపించలేడు. ఏది ఏమైనా కొన్ని విషయాలలో నిర్లక్ష్యము చూపుటకు వివిధ కారణాలను కలిగి ఉన్నారు. దేవా నేను విధేయత చూపించలేను అని చెప్పరు, ఇది అంత ప్రాముఖ్యమని నేను అనుకోలేదు, అని అనుకుంటూ ఊరకనే దేవునికి అవిధేయతను కలిగియుంటారు. దేవుని ఎదుట మనము పరిశుద్దులుగా ఉండాలంటే అన్ని విషయాలలో మనము దేవునికి లోబడుతుండాలి.

పడిపోయిన వారిమిగా మనలను మనమే మన పాపములను బట్టి మోసపుచ్చుకున్నవారమౌతాము. ఎందుకంటే కీర్తనా కారుడు ఈ విధంగా ప్రార్ధిస్తున్నాడు.

"దేవా నా హృదయమును పరిశోదించి నన్ను తెలిసికొనుము, నన్ను పరీక్షించి నా ఆలోచన తెలిసికొనుము, నీ కాయాసకరమైన మార్గము నా యందున్న దేమో చూడుము, నిత్య మార్గమున నన్ను నడుపుము.'' (కీర్త 11923,24)

ఈ కీర్తనా కారుడు తన హృదయములో ఉన్నదేదో తెలియజేయమని ప్రార్ధిస్తున్నాడు. ఆయనకు తెలుసు మన హృదయము పూర్తిగా మనకు తెలియదని, కాని మనము పరిపూర్ణముగా దేవునితో నింపబడుటకు వెదకాలి, మనలోఉన్న ప్రతీ పాపపు కోణమును తెలియజేయుమని దేవునిని అడుగుదాము.

దావీదు ఈ విదంగాప్రార్ధించినాడు " రహ్యామందు నేను చేయుచున్న తప్పులను క్షమించి నన్ను నిర్దోషిగా తీర్చుము. (కీర్త 19:12). మనలను నుండి మన రహస్యపాపములు దాచిపెడతామని ఆయనకి తెలుసు. దేవుడు మాత్రమే మన

హృదయ చీకటి స్థలాలలో తన వెలుగును ప్రకాశింపజేసి తెలుసుకుంటాడు.

నీవు దేవునిని వెదకుతున్నప్పుడు, నీవు దేవుని పోలికను ప్రతిబింబించుటకు ఆటంకముగా ఉన్న నీ స్వభావమును దేవుడు నీకు తెలియజేయుట చూస్తావు. ఎందుకనగా నీవు యేసుప్రభువు వలే ఉండుటకు ఇష్టపడుతున్నావుకాబట్టి. నీవు నీ ఇష్టపూర్వకముగా నీ పాపములను ఒప్పుకొని దేవునికి సంపూర్తిగా లోబడుము.

♦ **దేవుడు హృదయము సమర్పణకు పిలుస్తాడు**

నీవు పరిశుద్ధ హృదయము కొరకు వెదకుతున్నావా? నీ జీవితములో ప్రతీ విషయములో ఆయనకు లోబడాలి అని ఇష్టపడుతున్నాడు. ఇది బాహ్య శోధనలకు వద్దు అని చెప్పుటకన్నా ఎక్కువ, ఇది దేవునికి నిన్ను నీవు ప్రతిష్టించుకొనుట వంటిది. నీ ఇష్టమంతయూ దేవుని ఇష్టముకొరకు లోబడుట వంటిది.

రోమాలో ఉన్నటువంటి కొరింధీయులకు దేవునికి అంగీకారమును పరిశుద్ధమైన సజీవ యాగముగా తమను సమర్పించుకోమని పౌలు పిలుపునిచ్చాడు. (కీర్త 12:1)ఈ క్రైస్తవులు దేవునికి విదేయత చూపించి జీవిస్తున్నారు. కాని పౌలు భక్తుడు లోతైన సమర్పణను కలిగి ఉండుమని పిలునిస్తున్నాడు. నిత్యమైన అవును అని దేవునికి చెప్పుమని పిలుపునిస్తున్నాడు. పూర్తిగా సమర్పించుకోమని చెప్పినాడు.

దేవుని చిత్తానికి పూర్తిగా సమర్పించుకోవటంలోని ప్రాముఖ్యతను గూర్చి ఓస్వాల్డ్ చాంబర్స్ చూపించినాడు.

యేసుప్రభువుతో ఒకటిగా ఉండుటకు తన పాపములను మాత్రమే కాదు, తాను చూచుచున్న ప్రతీ దానిని విడచి పెట్టాలి. దేవుని ఆత్మచేత తిరిగి జన్మించుట అనగా మనము తీసుకొనుటకు ముందు ఇతరులను పోనివ్వాలి. వేయుచున్న ప్రతీ అడుగు యొక్క విధానములో మనము మన హక్కులను విడచిపెట్టవలసి వస్తుంది. మనము పొందుకన్నవన్ని ఒక్కోసారి విడచిపెట్టవలసి వస్తుంది. మన జీవితము మన కోర్కెలు అన్నీ యేసుప్రభువుని మరణములో చూసుకోగలుగుతున్నావా? కష్ట పరిస్థితులగుండా వెళ్ల వలసి వస్తుంది. నీకు కలిగియున్నవన్నియూ దేవునికి సమర్పించాలి. ఆతరువాత దేవుడు నీ చేత చేయదలసినవన్నీ చేయిస్తాడు.

జార్జ్ మాత్సన్ అనే స్కాటిష్ ప్రిస్బిటేరియన్ పాస్టర్‌గారు, తన హృదయము దేవుని చిత్తాన్ని తిరస్కరించేవానిగా తన్ను తాను కనుగొన్నాడు. తాను ఒకానొకప్పుడు చెదరిపోని మనస్సు కలిగి తన సొంత ఇష్టానుసారముగా దేవుని చిత్తానికి సమర్పించుకున్నాడు. సమర్పించుకోమని తాను ప్రసంగించినాడు.

పూర్తిగా సమర్పించుకొనుటలో నిజమైన విజయమును పొందుకుంటామని మాత్సన్ కనుగొన్నాడు. మనలను మనము దేవునికి సమర్పించుకున్నప్పుడు, ఆయన మనలను పాపమునుండి విడిపిస్తాడు. మనము ఎప్పుడైతే బలహీనులముగా ఉన్నామో అప్పుడే బలవంతులము. దేవునికి పూర్తిగా సమర్పించుకున్నప్పుడే మనము గొప్పవిజయాన్ని సాధించగలము.

<u>**విశ్వాసములో తనను నమ్ముటకు దేవుడు పిలచుకున్నాడు.**</u>

నీవు పూర్తిగా దేవునికి సమర్పించున్నట్లయితే, నీ హృదయమును విశ్వాసము ద్వారా పవిత్రపరచుటకు నమ్ముతావు విశ్వాసము ద్వారా కృపచేత పరిశుద్ధులుగా చేసెను.

పాపివిగా ఏమిలేకుండానే నీవు క్రీస్తువద్దకు వచ్చావు, నీవు తన కనికరము పై నిన్ను నీవు వేసుకుంటావు. విశ్వాసము ద్వారా తన ఉచిత రక్షణను పొందుకుంటున్నావు. మరియు ఆయన నిన్ను నూతన సృష్టిగా చేసినాడు.

అదేవిధముగా నీవు పరిశుద్ధ హృదయము కొరకు ఆసక్తి చూపించాలి. విశ్వాసము ద్వారా నీవు క్రీస్తునొద్దకు రావాలి. పరిశుద్ధునిగా ఉండుటకు నిన్ను పిలచిన దేవుడు నిన్ను పరిశుద్ధపరుస్తాడు. తన వాగ్దానము నీకొరకే అని నీవు విశ్వసించాలి. పౌలు భక్తుని ప్రార్ధన ఏమనగా దేవుని సమాధానము మిమ్ములను సంపూర్తిగా పవిత్రపరచునుగాక! నీ జీవితంలో యధార్ధత ఉండగలదా? నీవు దేవుని వాగ్దానాలను నమ్మగలవు, నిన్నుపిలచినవాడు నమ్మదగినవాడు గనుక ఆలాగుచేయును. (1థెస్స. 5:23,24.)

<u>**యెషయా 6లో ఉన్న పవిత్రపరచుట**</u>

యెహెూవా పరిశుద్దుడు పరిశుద్దుడు అని దూతలు కేకలు వేయుచుండగా, దేశమంతయూ భయపడవలసిదేవుని

ముందు యెషయా భయపడి తన అపవిత్రతను చూసుకున్నాడు.

యెషయా తన సొంత హృదయమును చూసుకున్నప్పుడు, అయ్యో నేను నశించిపోయినాను,ఎందునగా నేను అపవిత్రమైన పెదవులు కలిగినవాడను అని యెషయా కేకలు వేసినాడు, ఆయన తన లోతైన హృదయములోనుండితాను ఎంత పాపపూరితమైన వ్యక్తిత్వము తన్ను తాను చూసుకున్నాడు. అయితే దేవుడు ఈ భయంకరమైన స్థితిలో దేవుడు అతనిని విడిచిపెట్టలేదు.

సెరాపులలో ఒకడు నాదగ్గరకు వచ్చి, బలిపీఠము మీదనుండివ కారుతో ఒక నిప్పును చేతపట్టుకొని నా యొద్దకు ఎగిరి వచ్చి నా నోటికి దానిని తగిలించి ఇది నీ పెదవులను తగిలెను గనుక నీ పాపమునకు ప్రాయచిత్తమాయెను, నీ దోషము తొలగి పోయెను అనెను.

పవిత్రపరచుట కొన్నిసార్లు బాధను కలిగిస్తుంది. యెషయా పెదవులకు దూత నిప్పును తగిలించుట నీవు ఎప్పుడైనా చూసావా? ఇది కృప కాదు, పవిత్రపరచుట అనేది బాధకలిగించేదిగా ఉంటుంది.

ఏది ఏమైనా ఈ కథ మనకు ఆశ్చర్యకరమైన ప్రోత్సాహముతో కూడిన సత్యమును నేర్పిస్తుంది. దేవునికి మనము అనుమతి ఇచ్చినట్లయితే ఆయన మనలను పరిశుద్ధులునుగా చేస్తాడు. యెషయను కాల్చటం ఇక్కడ దేవుని

ఉద్దేశము కాదు, పవిత్రపరచాలి. తన ప్రజలను గూర్చిన దేవుని ప్రణాళిక నెరవేరుతుంది, మనము పవిత్రులము కాగలము.

♦ **పరిశుద్ధతలో ఎదుగుచూ ఉండుట**

పౌలు భక్తుడు ఈవిధంగా ప్రార్ధించినాడు. సమాధాన కర్తయగు దేవుడే మిమ్మును సంపూర్తిగా పరిశుద్ధ**పరచు**డునుగాక ! ఇంకా ప్రార్ధిస్తూ, మీ ఆత్మయు జీవమును శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందారహితముగాను సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడునుగాక. ( 1థెస్స 5 :23), నీవు దేవునితో నడచుచన్న కొలది, నీవు నిరంతరం దేవుని పోలికలోనికి ఎదుగుతుంటావు, నీవు పరిశుద్ధతలో పరిపక్వత చెందుతుంటావు. నీవు నిరంతరం సంతోషముగా దేవునికి చిత్తానికి లోబడుతుంటావు.

నీ వివాహదినమును గూర్చి ఆలోచించు, నీ వివాహదినమును ఒక ఒప్పందము చేస్తావు, ఆతరువాత ప్రతీ దినము నేను ఈరోజు వివాహము చేసుకున్నాను ఈదినము కూడా ఆ ఒప్పందము ఫలభరితముగా ఉందా? అని అడుగవు.

నీవు ఏనాడైతే నీ వాగ్దానమునుండి మరలుతావో అప్పుడే నీ ఒప్పందమును మీరినట్లు.

నీవు చేసిన ఒప్పందమును అనుసరించి నీవు జీవిస్తుంటావు. నీకు ఒక నిర్ణయము తీసుకోవలసి వస్తే నీ భాగస్వామి మీద ప్రేమతో వ్యవహరిస్తావు. నీ ప్రతీ దినము నీవు చేసిన ప్రతీ ఒప్పందము ప్రకారం జీవిస్తుంటావు.

ఇదే విధంగా మనము దేవునితో చేసిన ప్రతీ ఒప్పందము ప్రకారం మనము లోబడుతుండాలి. నీవు ప్రతీ దినము ఆయనను అడుగవలసిన అవసరము లేదు. "నేను ఇంకా దేవునికి లోబడుతున్నాను." దీనికి బదులుగా నీవు చేసిన ఒప్పందమును బట్టి ప్రతీరోజు నీవు దేవునికి లోబడుతుండాలి.

ఒక గొప్ప స్కాటిష్ ప్రసంగీకుడు హొరిటస్ బోనర్ పరిశుద్ధతలో నిరంతరం ఎదుగుటను గూర్చి ఈవిదంగా వ్రాసినాడు.

పరిశుద్ధ జీవితము అనేది, అనేక చిన్నవిషయాలతో కూడుకున్నది. చిన్న చిన్న మాటలు ప్రసంగముతో సమానము కాదు, చిన్న కార్యములు అద్భుతాలు కావు, యుద్ధాలు కావు, కాని ఈ చిన్న విషయాలు గొప్ప జీవితాన్ని చేస్తాయి.

ఇది దైనందిన పరిశుద్ధ జీవితము, నీ సొంత శక్తితో నీ పరిశుద్ధ జీవితాన్ని కొనసాగించలేవు. కాని పరిశుద్ధాత్మ నింపుదలను బట్టి జీవింగలవు. పరిశుద్ధ జీవితము అనేది దేవునితో చెదరిపోని ప్రేమతో కూడిన సంబంధమునకు సంబందించినది. ఆయన కొరకు ఆసక్తి వంటిది. ఇది అన్నిటిని కోరుకుంటుంది. ఈ ఆసక్తి దేవునితో సన్నిహిత సంబందమునకు దారితీస్తుంది.

మానవ చరిత్రలో మానవుడు దేవునికి వేరుగావ్యక్తిగతముగా జీవించుటకు ప్రయత్నిస్తున్నాడు. సాతానుడు

వాగ్దానముతో హవ్వను శోదించింది. "నీవు దేవతల వలే ఉంటావు" బాబేలు దగ్గర ప్రజలందరూ తమకోసము ఆకాశమునంటువరకు ఒక పట్టణమును కట్టుటకు ప్రారంబించినారు. మనము "పేరుసంపాదించుకుందాము రండి" స్వార్ధముతో దేవునినుండి వేరుగా వ్యక్తిగతముగా జీవించుటకు ఇష్టపడుచున్నాడు. దీనికి వేరుగా పరిశుద్ధ జీవితము జీవించాలంటే దేవునిమీద పూర్తిగా ఆధారపడవలసినదే!

పరిశుద్ధత దేవునికి సొంతమైనది. నీవు పరిశుద్ధముగా జీవించినట్లయితే దేవునితో నిరంతరము సంబందము కలిగి ఉండగలము, నా సొంత బలముతో నేను పరిశుద్ధునిగా ఉన్నాను అని నీవు ఏనాడు చెప్పలేవు. దీనికి బదులుగా పరిశుద్ధాత్మ దేవుడు నేను పరిశుద్ధముగా జీవించుటకు బలపరచినాడు. నేను దేవుని పోలికలోనికి రూపాంతరము చెందుతున్నాను. సంపూర్ణముగా దేవునిని ప్రేమించే హృదయమును కలిగి ఆయనకు లోబడుతుంటాము. దేవునిప్రేమనుబట్టి నేను నా పొరుగువానిని ప్రేమించిచుచున్నాను. దేవుడు దేనికొరకైతే నన్ను పిలచినాడో పరిశుద్ధాత్మ దేవుడు ఆ పరిశు ద్ధునిగా నన్ను మార్చుచుచున్నాడు. ఇదే పరిశుద్ధ జీవితము.

**<u>ప్రతీ దినము ఆచరణాత్మకమైన పరిశుద్ధ జీవితమును కలిగి ఉండుట</u>**

నమ్మకమైన పరిశుద్ధ జీవితమును జీవించుటకు జీవితకాలమంతయూ పడుతుంది. మనస్సును పరిశుద్ధముగా ఉ ంచుకొనుట పరిశుద్ధముగా ఉండుటలో పరాకాష్టకాదు. మనము నడచుచున్న విమానములోని పైలెట్‌లాంటివాళ్ళము

కాని ఆ విమానమును నింపుకొనుటకు ముందు ఎన్నో సరిచేసుకోవలసి వస్తుంది.

క్రైస్తవుల ఆత్మీయ మరణము అనేది వ్యక్తిగత నిరంతర మరణములో జీవించుట వంటిది. మన యాగము సజీవయాగము. అనగా మనకు మనమే చనిపోవుట. అనగా అనేక ఆత్మీయ సత్యాలను నేర్చుకొనుచుంటాము, కాని

మనము దేవునినుండి దూరముగా ఉండకుండా చూసుకోవాలి. మన పవిత్రమైన

హృదయము కలిగిఉండుట పరిశుద్ధత కలిగిఉండుటలో పరాకాష్టకాదు. పరిశుద్ధమైన

హృదయము కలిగి ఆయనకు లోబడుతున్నట్లయితే మన యాత్రలో ఎదుగుచుంటాము.

కాని జీవితకాలమంతయూ ఎదుగవలసి యున్నది.

ఆత్మ నింపుదల కలిగిన జీవితము పవిత్రత ఎగుదుదలలో ఉన్న జీవితము. దేవుని ఆత్మ వలన మనము మహిమనుండి అధిక మహిమకు మారుతుంటాము. పరిశుద్ధమైన జీవితములో ఆధారపడాలి అని అనుకొను వారికి ఇది ఒక ఆచరణాత్మకమైన సలహా.

**<u>1. ఆత్మీయకంగా విరువబడినవానిగా ఉండిపోవుట</u>**

నిజమైన పరిశుద్ధజీవితము అనగా నిరంతరము పశ్చాత్తాపపడుట. దేవుడు నిరంతరము స్వష్టపరచుచు క్రీస్తు సారూప్యములోనికి మనలను స్థిరపరచుట. దేవునిని సంతోషపెట్టు ఒక మార్గము ఏమనగా మన పొరపాట్లను వెంటనే గ్రహించి మన మార్గములో దేవుని వెలుగుతో నడచుట.

**<u>2. దేవుని శిక్షను అంగీకరించుము.</u>**

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక గ్రంధకర్త తిరస్కరించుటకన్నా అంగీకరించుటను గూర్చి స్పష్టముగా తెలియజేసాడు. పరలోకపు తండ్రియొక్క శిక్ష మనలను తన పరిశుద్ధతలోనికి పాలుపొందుకునేలా చేస్తుంది. ఎవ్వరు కూడావైవీక గద్దింపును అంగీకరించరు. ప్రత్యేకముగా సరిచేసుకొనుటకు కొన్ని పొరపాట్లు కలిగిన సాదారణ వ్యక్తుల ద్వారా వచ్చిన గద్దింపును అంగీకరించరు. మనలో ప్రతీ ఒక్కరము బాధాకరమైన వివిధ క్లిష్టస్థితులలోనే ఉంటాము. మరి ముఖ్యముగా తప్పుడు భాగస్వామిగాని లే ఆత్మీయ నాయకులుగాని మనమీద కొన్నిసార్లు అదికారులనుగా నియమిస్తాడు. దేవుని సారూప్యములోనికి వచ్చుటకు క్రమశిక్షణ అనేది కరుకు స్వభావాలను సరిచేసే ఒకానొక శక్తివంతమైన ఆయుదం.

మనము సరిచేసుకోవలసిన స్థానానికి మనము వెళ్ళకపోయినట్లయితే, ఒక వేళ వారు ఆత్మీయ పరిపక్వతలో తక్కువ వారు కావచ్చు, మనము ఎక్కువస్థాయి గలపరిశుద్ధతలో ఉంటాము.

**3. దినదినము సజీవయాగముగా నిన్ను నీవే సమర్పించుకో**

మన శరీరములను మన కోర్కెలను, ఆకలితో సహా "సజీవయాగముగా'' మనలను మనము సమర్పించుకోమని పౌలుభక్తుడు తెలియజేయుచున్నాడు. మన శరీరములను అనీతికి సాధనములుగా ఉండనీయక దేవుని కృప వలననీతికొరకైన సాధనములుగా ఉండునట్లు రూపాంతరము చెందునుగాక.

క్రైస్తవజీవితము యొక్క చిత్రములో దేవునికి నిరంతరము ఫలించె వారిగా ఉండాలి అని పౌలు భక్తుడు చూపిస్తున్నాడు. ఆయన ఈ విదంగా చెప్పినాడు. నీవు మరణించినావు నీ జీవము క్రీస్తుతో కూడా దేవునియందు దాచబడియున్నది. ఇంకా చెప్పుచూ ఆజ్ఞాపించుచున్నాడు, నీలోని శరీరకార్యాలను చంపివేయుడి, దీనిని చేసినట్లయితే గొప్ప గొప్ప దేవుని కృపను అనుగ్రహిస్తావు.

**4. దినదినము దేవుని వాక్యమును ధ్యానించాలి**

క్రీస్తుయొక్క వ్యక్తిత్వము అనేది ఏదో ఒక్క క్షణం ఉండేది కాదు, ఇది నిరంతరము దేవుని వాక్యమును ధ్యానించి లోబడే ప్రక్రియ. వారు వాక్యము ద్వారా పవిత్రపరచబడతారని యేసుప్రభువు శిష్యులతో చెప్పినాడు. నేనుమీతో మాట్లాడిన వాక్యము ద్వారా మీరు పవిత్రపరచబడినారు. వాక్యముద్వారా పవిత్రులుగా ఉండాలిని యేసుప్రభువు ప్రార్థించినాడు. సత్యములో వారిని పవిత్రపరచుము. దేవుని వాక్యమునకు ప్రతీరోజు లోబడుట ద్వారా పవిత్రపరచుచున్నాడు.

**5. నీవే క్రీస్తును ధరించుకొనుము**

మన ఇష్టపూర్వకముగానే మనకు మనము క్రీస్తుయొక్క వ్యక్తిత్వమును ధరించుకొనుట ద్వారా పవిత్రమైననీతిమును పొందుకుంటాము. "క్రీస్తును ధరించుకొనుడి'', ధరించుకొనుట అనగా యేసుప్రభువులా ఆలోచించుట. ఆయనఆత్మను అనుకరించుట, ఆయనలా ప్రవర్తించుట. ఆ యేసుప్రభువు యొక్క పరిశుద్ధ ప్రేమలో, సంతోషములో, సమాధానములో, క్షమించుటలో, సాత్వీకములో, దీనమనస్సులో, దయలో,కనికరములో, మంచితనములో, మరియు ఆశానిగ్రహములో విశ్వాసులు దినదినము యేసుప్రభువులో ఉండుటకు నిర్ణయించుకోవాలి.

**6. శరీరము కొరకు ఏ లాభామును చేకూర్చుకొనవద్దు.**

మనము క్రీస్తును ధరించుకున్న తరువాత శరీరకంగా వేటిని కోరుకోకూడదు, ఆత్మపూర్ణులకు స్వార్థపూరితమైన కోర్కెలు కలుగుట సాధ్యమేనా? అది సాధ్యముకాకపోతే, పౌలు ఈ మాటలు పలికేవాడేకాదు, మనము జీవించినంతకాలము విధేయత కలిగిఉండుటకు కోరుకోవాలి, ప్రతీ ఆత్మ ప్రతీ వ్యక్తిని అదుపుచేస్తుంది కాబట్టి దైవీకంగా జాగ్రత్తకలిగి మనలను మనము ఫలభరింతంగా ఉండునట్లు చూసుకోవాలి, మరియు ప్రార్ధనా పూర్వకముగా ఉండాలి. శరీరము శిలువ వేయబడకపోతే, అది మరలా ఆత్మీయ జీవితాన్ని నాశనం చేసే అవకాశం ఉంది, ఇది ఎలా ఉంటుందంటే ఒక ఆఫ్రికా వ్యక్తి తన కాళ్ళ చుట్టూ మాంసమును ఉంచుకొని కుక్కలు కరవ కుండా ఉండాలనుకోవటం లాంటిది.

**7. ప్రతీ దినము నీ మనస్సును నూతన పరచుకో**

మనస్సు అనేది నీ జీవితానికి ఆజ్ఞ ఇచ్చే కేంద్రమై ఉన్నది, మరియు నూతన పరచబడుటకు రహస్యమై యున్నది. తాను తన మనస్సులో ఇది జరగాలి అని అనుకుంటాడు, నీ మనస్సు నీ శరీరమంతటిపై అధికారము కలిగి ఉండి నీవు ఏవిదంగా ఉండాలో ఆవిదంగా ఉండునట్లు చేస్తుంది అంతటి అధికారము దానికి ఉన్నది. " మీరు ఈ లోకమర్యాదను అనుసరింపక ఉత్తమమును, అనుకూలమైన దేవుని చిత్తమేదో తెలుసుకొనునట్లు మీ మనస్సు మారి నూతన మగుట వలన రూపాంతరము పొందుడి'' అని పౌలు భక్తుడు చెప్పినాడు.

**8. దేవుడిచ్చిన సర్వాంగ కవచమును ధరించుకొనుడి**

సాతాను యొక్క తంత్రములకు వ్యతిరేకముగా నిలబడాలన్నదే దేవునియొక్క పరిపూర్ణ ప్రణాళికయై యున్నది. దేవుని వాక్యమును రక్షణకు భద్రత కలుగునట్లు విశ్వాసము, నీతి,సత్యము అనే దేవుని సర్వాంగ కవచమునుఅనుదినము ధరించుకోవాలి. సాతానుతో మాత్రమే కాదు కాబట్టి ఎల్లప్పుడు ఆ కవచమును ధరించుకునే ఉండాలి.

**పరిశుద్ధాత్మ యొక్క జాగ్రత్త కలిగి నిరంతరము ఫలించాలి.**

నీవు పరిశుద్ధముగా ఉండాలంటే, నీ జీవితంలో ప్రతీ గదిని పవిత్రపరచునట్లు పరిశుద్ధాత్మ దేవునిని ఆహ్వానించాలి. నీవు జీవించే గది, నైతిక, లైగికమునకు సాదృశ్యమైన పడుకునే గది, అతి ఆకలికి సాదృశ్యమైన నీ కిచ్చన్, నీ ఆర్థిక వివరాలతో కూడిన గదిని దేవునికి అప్పగించాలి. కొన్ని సార్లు మనము పరిశుద్ధముగా ఉండుటకు ఓడిపోతుంటాము ఎందుకంటే, పరిశుద్ధాత్మ ద్వారా క్షణ క్షణం ఫలభరితంగా ఉండుటలో జాగ్రత్త కలిగి ఉండలేకపోతుంటాము. మరియు తండ్రి వాగ్దానమును ఇవ్వటానికి ఇష్టపడే క్రీస్తును ఆడుగాలి. మనము ఆడుగలేకపోవుటకు కారణం మన భయం కడా కావచ్చు, మనము భయపడవలసిన అవసరం లేదు, యేసుప్రభువు ఆశ్చర్యకరమైన వాగ్దానము ఇచ్చినాడు. అలాగైతే సాతాను ఎవరు? నీ పిల్లలకు మంచి ఈవులను ఇచ్చుటకు నేర్చుకొనుము. పరలోకమందున్న నీ తండ్రి మరియెక్కువగా పరిశుద్ధాత్మను నిశ్చయముగా అనుగ్రహించును.( లూకా 11:13).

**10. కృపలో జీవించు**

యేసుప్రభువు ఈ విధంగా చెప్పినాడు, నేను నిజమైన ద్రాక్షావల్లిని, తీగెలు మీరు, ఎవరైతే నాయందు నిలిచియుంటాడో వాడు బహుగా ఫలించును. నాకు వేరుగా మీరు ఏమీ చేయలేరు, మనము ద్రాక్షావల్లిలో ఉన్నాము కాబట్టి పరిశుద్ధులుగా ఉన్నాము. ద్రాక్షావల్లిమాత్రమే ఫలములను ఇస్తుంది, మనము బహుగా ఫలించేది మనముమంచివారము అని కాదు, గాని క్రీస్తులో ఉన్నాము కాబట్టి.

దేవునితో నడచుటకు అనేకమంది క్రైస్తవులు బహుగా కష్టపడుతుంటారు, వారి ఆత్మీయ స్థాయినిబట్టి ఇంకా దేవుడు కోరుకునే వాటిని అంచనా వేసే వాటిలో ఓడిపోతుంటారు.

మరికొంతమంది క్రైస్తవులు దేవుని చేత కడుగబడి పరిశుద్ధులుగా మార్చబడిన తరువాత సామాజిక భావోద్రేకాలతో కూడిన అనుభవాలను కలిగి ఉండాలని నేర్పించబడినారు. దేవుని కన్నా వారి బావోద్రేకాలనే చూసుకొనుటకు నేర్పబడినారు. ఏది ఏమైనా క్రీస్తుతో అంటుకట్టబడినట్లయితే మాత్రమే ఫలబరితముగా ఉండగలమని తెలుసుకోవాలి. మనము ఆత్మలో నడిపించబడుచున్న కొలది ఎడతెగక ప్రార్ధన చేయాలి, వాక్యముతో మనలను పోషించుకోవాలి, క్రీస్తును ఆరాదించుటలో పాల్గోనాలి, తప్పులను ఒప్పుకోవాలి, మరియు వెలుగులో నడచుకోవాలి, దేవుడు క్రీస్తుపోలికలోనికి మనలను మార్చుతుంటాడు, ఒక వారంలోనో లేక ఒక నెలలోనో అభివృద్ధి కనపడకపోవచ్చు, కాని మనము ఒక్కసారి 5సంIIలకు పూర్వం మనపరిస్థితి ఏమిటి అని ఆలోచిస్తే తప్పకుండా అభివృద్ధిని చూడగలము.

విశ్వాసులందరిని పరిశుద్ధులుగా మర్చే పనిని ప్రారంభించిన దేవుడు తప్పకుండా దానిని ముగిస్తాడని పౌలు భక్తుడు బలపరచుచున్నాడు. నేను దీనిని నమ్ముతున్నాను, మీలో దేవుని ప్రారంభించిన పని క్రీస్తు రాకడ దినము వరకు సంపూర్తి చేస్తాడు. (ఫిలిప్పీ 1:6)

పరిశుద్ధ హృదయము మరియు జీవితము ఒక ప్రయాణము, ఈ పది బైబిల్ పరమైన పద్దతులు, పరలోకగృహమును చేర్చువరకు మిమ్మలను ప్రతీ విధమైన శోధనల నుండి, ఉపద్రవములనుండి భద్రపరుస్తాయి.

**నీవు ఆ రహస్యాన్ని కనుగొన్నావా?**

ప్రతీ పాఠములో పరిశుద్ధ జీవితమునకు మాదిరిగా ఉన్న ఒక చరిత్రకారుని గూర్చి చదివినాము, వారిలో కొందరు ప్రఖ్యాతిగాంచిన క్రైస్తవులు, వారిలో కొందరు చిన్నవారైనను పరిశుద్ధజీవితమును జీవించినవారే!

ఇప్పుడు ఇది నీ సమయము, నీవు పరిశుద్ధ హృదయము కొరకు ఆకలి కలిగి ఉన్నావా? నీవు దేవునితో దగ్గరసంబంధం కలిగి ఉండుటకు కోరుకొనుచున్నావా? నీవు నీ పరలోకపు తండ్రి వలే కనపడుటకు ఇష్టపడుతున్నావా? అయితే నీవు పరిశుద్ధునిగా ఉండగలవు.

నీవు ఆత్మనింపుదల కొరకు ( సంపూర్ణ ఆత్మ) ఆకలి కలిగినావా? నీవు దేవునిని చెదరిపోని హృదయముచేత సేవించాలని అనుకుంటున్నావా? నీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడైనట్లు నీవు కూడా పరిపూర్ణుడుగా ఉండెదవు జీవితంలో నీ దేవునిని మరియు నీ పొరుగువారిని పరిశుద్ధాత్మ శక్తి ద్వారా ప్రేమించెదవు.

నిర్ణయము నీదే, నిన్ను నీవు దేవునికి పూర్తిగా సమర్పించుకుంటావా? అలా అయితే దేవుడు నిన్ను తనకు దగ్గరగా నడిపించుకొనుచున్న కొలది నీ జీవితంలో తన చిత్తాన్ని నెరవేర్చుకుంటుంటాడు. ఆయన నిన్ను తన స్వారూప్యములోనికి నిన్ను మార్చుకొనుచున్న కొలది,నీవు సంతోషాన్ని అనుభవించెదవు. దేవునికి నిత్యము స్వాస్థ్యముగా ఉన్న నీ హృదయము సమాధానముతో నిండియుంటుంది. నీవు ఆత్మ పూర్ణులుగా ఉంటూ నీజీవితాన్ని విజయవంతముగా నడిపించుకుంటావు, దేవుని కృపవలన నీవు పరిశుద్ధ జీవితాన్ని జీవించగలవు.

**పాఠము ఎసైన్మెంట్**

1) 1 థెస్స. 5:23,24 వాక్యభాగమును చదువండి.

2) ప్రతీ పాఠములో మనము పరిశుద్ధ ప్రార్ధన చేసినాము, ఈ పాఠము చివరిలో పరిశుద్ధత కొరకు నీ సొంత ప్రార్ధన వ్రాయుము. ఆయన స్వారూప్యములోనికి నిరంతరం మారునట్లు దేవునిని నడిపించమని ఆడగాలి. నీ జీవితంలో తన చిత్తానికి తాను స్వాధీనములోనికి పూర్తిగా సమర్పించుకో. నిన్ను రక్షించిన దేవుడు తన స్వారూప్యములోనికి పూర్తిగా నిన్ను నడిపించునట్లు ప్రార్ధన చేయుము.

**పాఠము 12 ఒక్క పేజీలో ...**

√ ప్రతీ నిజమైన దేవుని బిడ్డలో పరిశుద్ధజీవితము సాధ్యమవుతుంది.

- ☐ పరిశుద్ధ జీవితము సాధ్యమని దేవుని వాక్యము తెలియజేయుచున్నది
- ☐ పరిశుద్ధ జీవితము సాధ్యమని క్రైస్తవ చరిత్ర అంతయూ సాక్ష్యమిస్తుంది
- ☐ పరిశుద్ధ జీవితము కొరకైన ఆకలి కలిగి ఉండునట్లు దేవుడు మనకు అనుగ్రహించినాడు

√ పరిశుద్ధతకు మార్గము దేవుని వాక్యము చూపిస్తుంది.

- ☐ మన నూతన జన్మయొక్క సమయములో దేవుడు మనలను పరిశుద్ధులుముగా చేసినాడు. ఇది ప్రధానమైన అర్పణ
- ☐ మనము క్రీస్తును వెంబడించుచుండగా మనము పవిత్రతలో ఎదుగుతుంటాము.
- ☐ దేవుడు మనకు పవిత్రమైన హృదయమును ఇవ్వాలనుకుంటున్నాడు.ఆయన పిలుపులో పరిశుద్ధత ఉంది.
- ☐ సంపూర్ణముగా లోబడుటకొరకైన పిలుపు
- ☐ సమర్పణ కలిగిన హృదయము కొరకైన పిలుపు
- ☐ పరిపూర్ణ విశ్వాసము కొరకైన పిలుపు
- ☐ మనము పరిశుద్ధమైన హృదయము కలిగి ఉండిన తరువాత క్రీస్తు స్వారూప్యములోనికి మార్చబడాలి.

√ మనము దినదినము పరిశుద్ధతలో ఫలించుటకు కొన్ని మార్గములు

- ☐ ఆత్మ విషయమై దీనత్వము కలిగి ఉండాలి.
- ☐ దేవుని యొక్క శిక్షను అంగీకరించాలి.
- ☐ సజీవయాగముగా నిన్ను నీవు దినదినము దేవునికి సమర్పించుకో
- ☐ దినదినము దేవుని వాక్యమును ద్యానించు
- ☐ క్రీస్తును ఎల్లప్పుడు ధరించుకొనుము
- ☐ దినదినము నీ మనస్సును నూతనపరచుకొనుము
- ☐ దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుము.
- ☐ పరిశుద్దాత్మదేవుడు అనుగ్రహించు జాగ్రత్తను కాపాడుకొనుము.
- ☐ దేవుని కృపలో జీవించు.